

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

epaper.vaartha.com WWW.VAARTHA.COM



తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

విశాఖపట్నం fb.com/vaartha

Published from Visakhapatnam,Vijayawada, Hyderabad, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem,Srikakulam

21-8-2024 బుధవారం సంపుటి: 30 సంచిక: 203 పేజీలు: 12 వెల: 6.50


హర్యానా ఎన్నికల్లో ఫొగాట్ సిస్టర్స్ పోరు

కేజ్రీవాల్ జ్యుడీషియల్ కస్టడీ 27 దాకా పొడిగింపు

5లో

## వైద్య సిబ్బంది భద్రత కోసం జాతీయ టాస్క్‌ఫోర్స్



### కోల్‌కతా హత్యాచారఘటన విచారణలో సుప్రీం కోర్టు

### ప్రముఖ సర్జన్ మేజర్ ఆర్తి సారిన్ నాయకత్వంలో ఎన్టీఎఫ్

### హైదరాబాద్‌కు చెందిన డా.నాగేశ్వర్ రెడ్డి సహా పదిమంది సభ్యులు

### మూడు వారాల్లో నివేదికకు ఆదేశం

**న్యూఢిల్లీ, ఆగస్టు 20:** దేశవ్యాప్తంగా ఆసుపత్రుల్లో పనిచేస్తున్న వైద్యులు, నర్సింగ్ సిబ్బందికి భద్రత, రక్షణ ఇతర మౌలిక సౌకర్యాల ఏర్పాటుకోసం సుప్రీంకోర్టు మంగళవారం పది మంది సభ్యులతోకూడిన ఒక టాస్క్‌ఫోర్స్ కమిటీని నియమించింది. ఈ కమిటీకి ఎన్టీఎఫ్ అనిపిలుస్తున్న ఈ కమిటీకి ప్రముఖ సర్జన్ మేజర్ ఆర్తి సారిన్ నాయకత్వం వహిస్తారు. ఈ కమిటీ ఆధ్వర్యంలోనే వైద్యులు, నర్సింగ్ సిబ్బందిబద్రతకు మార్గదర్శకాలను రూపొందిస్తారు. ముందు తాత్కాలిక నివేదికను మూడు వారాల్లోపు అందచేయాలని, తుదినివేదికను రెండునెలల్లోపు అందచేయాలని సుప్రీం కోర్టు ఆదేశించింది. ఆర్జీకార్ ఆసుపత్రిలో ట్రైనీ పోస్టుగ్రాడ్యుయేట్ డాక్టర్ హత్యాచారం కేసుపై సుమోటోగా విచారణ చేసిన సుప్రీంకోర్టు ఈసంఘటనపై తీవ్ర వ్యాఖ్యలు చేసింది. ఘోరమైన, హేయకరమైన జగుప్సాకర సంఘటన అని రాష్ట్ర యంత్రాంగం ఘోరంగా విఫలం అయిందని సర్వోన్నత న్యాయ స్థానం కోల్‌కత్తా పోలీసులపై ఆగ్రహం >>2

## పంచాయతీరాజ్ వ్యవస్థలో భారీ సంస్కరణలు

### ఉపాధి హామీ పనుల ద్వారా గ్రామాల అభివృద్ధి

### 23న రాష్ట్ర వ్యాప్తంగా గ్రామసభలు

### డిప్యూటీ సీఎం పవన్‌తో కలిసి సమీక్ష జరిపిన సీఎం చంద్రబాబు





మంగళవారం పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధిపై సమీక్షనిర్వహిస్తున్న సీఎం చంద్రబాబు. చిత్రం డిప్యూటీ సీఎం పవన్, అధికారులు

**విజయవాడ, ఆగస్టు 20 ప్రభాతవార్త ప్రతినిధి:** పంచాయతీరాజ్ వ్యవస్థలో అనుహ్యమైన సంస్కరణలను తీసుకుని వస్తామని ఏపీ సీఎం నారా చంద్రబాబు నాయుడు ప్రకటించారు.గ్రామ పంచాయతీలనుంచి జిల్లా పరిషత్తుల వరకు ఎలాంటి అవినీతికి తావు లేకుండా వ్యవస్థ పటిష్టంగా ఉన్నప్పుడే మహాత్ముడు కలలుగన్న గ్రామ స్వరాజ్యం స్థాపించడం సాధ్యమవుతుందని ముఖ్యమంత్రి అన్నారు.అయిదేళ్ళ తీవ్ర నిర్లక్ష్యానికి గురైన గ్రామీణ వ్యవస్థను అత్యంత పటిష్టం చేస్తామన్నారు. గ్రామాల్లో ఆధునీక వ్యవస్థలను అందుబాటులోకి తీసుకుని వస్తామన్నారు.ఉపాధి హామీ పనుల ద్వారా గ్రామాల అభివృద్ధి చేస్తున్నట్లు తెలిపారు. ఈ నెల 23 నుంచి గ్రామాల్లో నిర్వహించే సభలపై ప్రజలకు అధికారులు అవగాహన కలిగించాలన్నారు.ఒకే రోజున 13, 326 పంచాయతీల్లో నిర్వహణ గ్రామాల్లో చేపట్టాల్సిన ఉపాధి హామీ పనులపై గ్రామ సభల్లో చర్చించి ఆమోదం. గత ప్రభుత్వం ఉపాధి పథకాన్ని నిర్వీర్యం చేసింది. కలసికట్టుగా పనిచేస్తేనే అనుకున్న లక్ష్యాలను సాధించగలం. గ్రామ సభల్లో ప్రజలందరూ పాల్గొనేలా చూడాలి. గ్రామ స్వరాజ్యం సాధించాలంటే అధికారుల సహాయం, సహకారాలు అవసరం. గత ప్రభుత్వం ఉపాధి హామీ పథకాన్ని నిర్వీర్యం చేసిందని పథకాన్ని సమర్థంగా అమలు చేసి, అనుకున్న లక్ష్యాలను సాధించాలంటే జిల్లా స్థాయి అధికారుల నుంచి, మండల, గ్రామస్థాయిలో ఉన్న అధికారులు వరకు ప్రతి ఒక్కరి సహాయ, సహకారాల అవసరమన్నారు. మనందరం కలిసికట్టుగా పనిచేస్తే పథకం అమల్లో దేశంలోనే మన రాష్ట్రం మొదటి స్థానంలో ఉంటుందని ఆశాభావం వ్యక్తం చేశారు. మంగళవారం మధ్యాహ్నం వెలగపూడిలోని రాష్ట్ర సచివాలయంలో ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ తో కలిసి పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధిపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఉపాధి హామీ పథకంలో చేపట్టనున్న పనుల ఆమోదం కోసం ఈ నెల 23న చేపట్టనున్న గ్రామ సభలకు సంబంధించి అధికారులతో పలు కీలకంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు మాట్లాడుతూ ఉపాధిహామీ పథకం ద్వారా రూ. వేలకోట్లు నిధులు వెచ్చిస్తున్నాం. ప్రతి రూపాయినీ బాధ్యతతో ఖర్చు చేయాలి. >>2

## అమరావతి నిర్మాణానికి ప్రపంచ బ్యాంక్ సాయం

### సీఎం చంద్రబాబుతో చర్చలు జరిపిన ఎడిబి, హెచ్‌క్యూ ప్రతినిధులు

### రూ.15వేల కోట్ల రుణానికి ప్రపంచబ్యాంక్ సుముఖం

**విజయవాడ ఆగస్టు 20 ప్రభాతవార్త ప్రతినిధి:** అమరావతి రాజధాని అభివృద్ధిలో భాగంగా ప్రపంచబ్యాంకు ప్రతినిధులతోను,ఏడీబీ-హెచ్‌క్యూ ప్రతినిధులతో ఏపీ చంద్రబాబు నాయుడు మంగళవారం సమావేశం అయ్యారు.వారితో ఒక దార్శినీకతత్తో నిర్మిస్తున్న రాజధానికి నిర్మాణంలో ఈ సంస్థలు భాగస్వామ్యం కావాలని ఈ సమావేశంలో ఆయన కోరారు.ఇందుకు ఆ బ్యాంకుల ప్రతినిధులు ఎంతో సానుకూల రీతిలో స్పందించారని ఆయన స్పష్టం చేసారు. ప్రపంచ స్థాయి నగరం అమరావతి అభివృద్ధికి అవసరమైన పెటుబడిని రుణంగా అందించాలని వారిని కోరినట్లు తెలిపారు.ఈ సమాచారాన్ని సీఎం చంద్రబాబు తన ఎక్స్ సామాజిక మాధ్యమ వేదిక వెల్లడించారు.పెట్టుబడులకు అమరావతిలో ఉన్న అవకాశాలను వారికి వివరించినట్లు తెలిపారు. రాజధాని నిర్మాణం కోసం కేంద్రం రూ.15 వేల కోట్లు రుణం ఇప్పించేందుకు ముందుకు వచ్చింది. అమరావతికి రుణం ఇచ్చే అంశంలో ప్రపంచ బ్యాంకు సుముఖంగా ఉంది.ఆ దిశలో బ్యాంకు నుంచి కీలక సమాచారం.అమరావతికి అత్యున్నతస్థాయి ప్రపంచ బ్యాంకు బృందం రాష్ట్రానికి వస్తోందని ఇప్పటికే ప్రకటించారు.ఆ మేరకు 14 మంది సభ్యులతో కూడిన బృందం రానున్నట్లు సీఆర్‌డీఏకు సమాచారం ఇచ్చారు. ఈ నేపథ్యంలో ఈ రోజు ప్రపంచబ్యాంకు ప్రతినిధులతోను,ఏడీబీ-హెచ్‌క్యూ ప్రతినిధులతో ఏపీ చంద్రబాబు నాయుడు అమరావతి రాజధానికి ప్రాజెక్టుల వారీగా ఎంత మేర రుణం ఇవ్వగలుగుతామన్నది ఈ బృందం నిర్ణయిస్తుంది. అమరావతి రాజధానిలో కీలక ప్రాజెక్టులకు లోన్ కాంపోనెంట్ ఎంపరంగా ఉన్న ఇబ్బందులను అధిగమించి ముందుకు వెళ్లేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయి. దీంతో ఈ బృందానికి సవివర నివేదికలను అందించేందుకు వీలుగా సీఆర్‌డీఏ కమిషనర్ భాస్కర్ కొద్ది రోజులుగా వివిధ శాఖల అధికారులతో కీలక సమావేశాలు నిర్వహిస్తున్నారు. సీఆర్‌డీఏ విభాగాలను సమీక్షిస్తున్నారు. ఈ సమీక్షల్లో అమరావతిలో శాశ్వత ప్రభుత్వ



మంగళవారం సీఎం చంద్రబాబు నాయుడితో ప్రపంచబ్యాంకు,ఏడీబీ-హెచ్‌క్యూ ప్రతినిధులు

తెంత ఇవ్వాలన్నది 14 మంది సభ్యులతో కూడిన అత్యున్నత కమిటీ నిర్ణయిస్తుంది. ప్రధానితో సీఎం చంద్రబాబు సమావేశం సమయంలోనూ ఈ అంశం చర్చకు వచ్చింది. రాజధానిలో న్యాయ కాంప్లెక్స్‌లో భాగంగా నిర్మించే సచివాలయ టవర్లు, హైకోర్టు ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ, ఐఏఎస్, ఎన్‌జీఓ,సెక్రటరీలు, జడ్జిల భవనాలు, ప్రభుత్వ టైప్-1,టైప్-2భవనాలు, ఎల్పి >>2



## 80% రాయితీపై విత్తనాలు అందించండి

### రైతు ఆదాయం తగ్గకుండా చర్యలు: మంత్రి అచ్చెన్నాయుడు

**విజయవాడ ఆగస్టు 20 ప్రభాతవార్త:** రాయలసీమ జిల్లాల్లోని ఏ ఒక్క రైతు ఆదాయం తగ్గకుండా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని రాష్ట్ర వ్యవసాయ శాఖామాత్యులు కింజరాపు అచ్చెన్నాయుడు అధికారులను ఆదేశించారు. సీమ జిల్లాల్లో ఖాళీగా ఉన్న వ్యవసాయ భూముల్లో సాగు ప్రోత్సహించడంతోపాటు రైతులకు మేలు చేకూర్చేందుకు 80శాతం రాయితీపై విత్తనాలు అందించాలని అధికారులను ఆదేశించారు. వెలగపూడి రాష్ట్ర సచివాలయంలో వ్యవసాయశాఖామాత్యులు కింజరాపు >>2

## సంక్షేమ హాస్టళ్లలో నిర్లక్ష్యం సహించం

### బాధ్యులైన అధికారులపై కఠిన చర్యలు: మంత్రి సవిత

**విజయవాడ ఆగస్టు 20 ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రవ్యాప్తంగా ఉన్న బీసీ వెల్ఫేర్ హాస్టళ్ల గురుకులాల నిర్వహణలో అధికారులు, వార్డెన్లు నిరంతరం అప్రమత్తంగా ఉండాలని నిర్లక్ష్యం వహించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని రాష్ట్ర బీసీ సంక్షేమ, చేనేత మరియు జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత హెచ్చరించారు. రాష్ట్ర సచివాలయంలోని నాలుగో బ్లాక్‌లో ఉన్న తన కార్యాలయంలో బీసీ సంక్షేమ శాఖాధికారులతో మంగళవారం ఆమె సమావేశమయ్యారు. హాస్టళ్లల్లో హాస్టల్లోకి రానివ్వొద్దన్నారు. విద్యార్థు లను కూడా బయటకు వెళ్లకుండా చూడాల న్నారు. హాస్టళ్ల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలన్నారు. సురక్షితమైన నీటినే తాగునీటిగా అందించాలన్నారు. ప్రభుత్వం సూచించిన మెనూ ప్రకారం రుచిరమైన భోజనం, అల్పాహారం అందించాలన్నారు. పాడైపోయిన, పాచిపోయిన ఆహారాన్ని విద్యార్థులకు అందివ్వొద్దన్నారు. వార్డెన్లు రాత్రిళ్ల హాస్టళ్లలోనే బస చేయాలని మంత్రి తెలిపారు. జిల్లా అధికారులు ఎప్పటిక ప్పుడు హాస్టళ్లను



మంగళవారం సచివాలయంలో అధికారులతో సమీక్ష నిర్వహిస్తున్న మంత్రి సవిత

విద్యార్థులను కంటికి రెప్పలా కాపాడు కోవాలన్నారు. ఎట్టి పరిస్థితుల్లోనూ బయట ఆహారం సందర్శిస్తూ కింది స్థాయి సిబ్బందిని పర్యవేక్షిస్తూ ఉండాలని మంత్రి స్పష్టం >>2



## పోలవరానికి కొత్త డిపిఆర్ ఆమోదమే కీలకం

### ఇంకా రాని కేంద్ర కేబినెట్ ఆమోదం

### ఆగిన రూ.1615.47 కోట్ల నిధులు

**విజయవాడ ఆగస్టు 20 ప్రభాతవార్త ప్రతినిధి:** పోలవరం ప్రాజెక్టులో కొత్తడీపీఆర్‌కు కేంద్ర మంత్రి మండలి ఆమోదముద్ర పడే దిశలో అడుగులు ముందుకు పడుతున్నాయి. కొత్త డీపీఆర్‌కు కేంద్ర కేబినేట్ ఆమోదం లభించకపోవడంతో ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వం ఖర్చు చేసిన రూ.1,615.47 కోట్ల విడుదల ఆగిపోయింది. పోలవరం ప్రాజెక్టు అథారిటీ, కేంద్ర జలసంఘం, సాంకేతిక సలహా మండలి, రివైజ్డ్ కాస్ట్ కమిటీ, పెట్టుబడుల అనుమతి మండలి ఆమోదాలు పొంది ఉంది కేంద్ర మంత్రిమండలి ఆమోదం కోసం వేచి చూ స్తోంది. చంద్రబాబు ప్రభుత్వం తొలి దశ, మలిదశ అన్న జోలికి పోకుండా పోలవరం ప్రాజెక్టులో 45.72 మీటర్ల స్థాయికి నీళ్లు నిలబెట్టడానికి తగిన భూసేకరణ, పునరావాసం సహా అన్నింటికీ విభజన చట్టం ప్రకారం కేంద్ర ప్రభుత్వమే నిధులివ్వాలనే దృక్పథంతో ముందుకెళ్తోంది. పోలవరం పనులు ముందుకు తీసుకెళ్లాలంటే నిధులు తక్షణావసరం. అందుకే ప్రస్తుత డీపీఆర్ ఆమోదం పొందడంతో పాటు పోలవరంలో 45.72 మీటర్ల స్థాయికి నీళ్లు నిలబెట్టేలా అవసరమైన అన్ని పనులకూ నిధులు ఇచ్చేలా మరో డీపీఆర్‌కు ఇప్పుడే అడుగులు వేయాల్సి ఉంటుంది. గతంలో 2010-11 ధరలతో రూ.16,010.45కోట్లకు డీపీఆర్ ఆమోదం పొందింది. ఆ ప్రకారం నిధులన్నీ కేంద్ర తిరిగి చెల్లించింది. తొలిదశ పేరుతో సిద్ధం గా ఉన్న రూ.30,436.95 కోట్ల డీపీఆర్ కేంద్ర ఆమోదం పొందితే రాష్ట్రానికి రూ.12,157 కోట్లు అందుతాయి. ముఖ్యమంత్రి చంద్రబాబు ఇటీవల ఢిల్లీ వెళ్లినప్పుడు దీనిపై పధాని మోదీ, కేంద్ర ఆర్థిక, జలవనరుల శాఖల మంత్రులు నిర్మలా సీతారామన్, పాటిల్‌లతో చర్చించారు. ప్రస్తుతం పోలవరంతొలిదశ పేరుతో రూ.30, 436.95 కోట్లకు కొత్త డీపీఆర్ సిద్ధంగా >>2

## ఇక హెచ్‌సిఎల్ విస్తరణ!

### అంతర్జాతీయ ట్రెండ్స్‌కు అనుగుణంగా అధునాతన సాంకేతిక సేవలు

### మరో 15వేల ఉద్యోగాల కల్పన

### మంత్రి లోకేష్‌తో హెచ్‌సిఎల్ ప్రతినిధులు చర్చలు



మంగళవారం మంత్రి లోకేష్‌తో భేటీ అయిన హెచ్‌సిఎల్ ప్రతినిధులు

**మంగళగిరి,ఆగస్టు 20,ప్రభాతవార్త :** ప్రముఖ సాఫ్ట్‌వేర్ సంస్థ హెచ్‌సిఎల్ ఆంధ్రప్రదేశ్‌లో తమ కార్యకలాపాల విస్తరణకు సిద్ధమైంది.గత టిడిపి ప్రభుత్వ హయాంలో ఆంధ్రప్రదేశ్‌లో కార్యకలాపాలు ప్రారంభించిన హెచ్‌సిఎల్ ప్రస్తుతం 4,500మందికి ఉద్యోగలు కల్పించింది.రాష్ట్రంలో భారీ ఎత్తున విస్తరణ చేపట్టాలని నిర్ణయించినట్లు హెచ్‌సిఎల్ కార్పొరేట్ వైస్ ప్రెసిడెంట్ శ్రీమతి శివశంకర్,అసోసియేట్ వైస్ ప్రెసిడెంట్ శివ ప్రసాద్ వెల్లడించారు.హెచ్‌సిఎల్ సంస్థ ప్రతినిధులు మంగళవారం ఉండవల్లిలోని నివాసంలో రాష్ట్ర విద్య,ఐటి,శాఖలమంత్రి నారా లోకేష్‌తో సమావేశమయ్యారు.ఏపిలో విస్తరణ ద్వారా మరో 5500వేల మందికి ఉద్యోగాలు కల్పించాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు హెచ్‌సిఎల్ ప్రతినిధులు తెలిపారు.ఫేజ్2లో భాగంగా నూతన కార్యాలయ భవనం నిర్మాణం చేపట్టి మరో 10వేల మందికి ఉద్యోగాలు కల్పిస్తామని చెప్పారు.ఐటిలో ప్రస్తు తం అంతర్జాతీయంగా చోటుచేసుకున్న ట్రెండ్స్‌కు అనుగుణంగా అధునాతన సాంకేతిక సేవలను అందుబాటులోకి తేవడం ద్వారా పెద్దఎత్తున ఉద్యోగాలు కల్పించడానికి ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామన్నారు.రాష్ట్రప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టబోతున్న స్కిల్ సెన స్, స్కిల్ డెవలప్‌మెంట్‌లో తాము కూడా భాగస్వామ్యం వహిస్తామని తెలిపారు.రాష్ట్రంలో 20లక్షల మందికి ఉద్యోగాలు కల్పించాలన్న ప్రభుత్వ లక్ష్యానికి తమవంతు సహాయ సహకారాలు అందిస్తామని చెప్పారు.ఈ సందర్భంగా విస తరణకు కావాల్సిన కొన్ని అనుమతులు,గత ప్రభుత్వం నిలిపివేసిన రాయితీలు విడుదల చేయాలి ్సందిగా హెచ్‌సిఎల్ ప్రతినిధులు మంత్రిని కోరారు.

**విడతల వారీగా రాయితీలు విడుదల చేస్తాం.**

మంత్రి నారా లోకేష్ స్పందిస్తూ గత టిడిపి హయాంలో అనేక రాష్ట్రాలు పోటీపడగా, తాను స్వయంగా వెళ్లి హెచ్‌సిఎల్ ఛైర్ పర్సన్ శివనాడార్‌తో మాట్లాడి గన్నవరంలో క్యాంపస్ ఏర్పాటుకు ఒప్పించానని చెప్పారు. రికార్డు టైమ్‌లో అనుమతులు,భూ కేటాయింపులు చేసి,యుద్ధ ప్రాతిపదికన కార్యకలాపాలు ప్రారంభిచేలా చేయడం తనకు మంచి అనుభూతి నిచ్చిందన్నారు. గన్నవరం వైపు వెళ్లిన ప్రతిసారీ యువతకు 4,500మందికి ఉద్యోగాలు కల్పించామన్న సంతృప్తి, సంతోషం కలిగేవని చెప్పారు. అయితే ఆ తర్వాత వచ్చిన ప్రభుత్వ అసమర్థత కారణంగా సంస్థ కార్యకలాపాలు ముందుకు సాగలేదు. 20వేల మందికి ఉద్యోగాలు కల్పించా ల్సిన సంస్థ కేవలం 4500మంది వద్దనే >>2

## మంకీ పాక్స్‌పై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అప్రమత్తం

**విజయవాడ ఆగస్టు 20 ప్రభాతవార్త ప్రతినిధి:** ప్రపంచ దేశాలను భయాందోళనకు గురిచేస్తున్న మంకీ పాక్స్‌పై ప్రపంచ ఆరోగ్య సంస్థ హెల్త్ ఎమర్జెన్సీ ప్రకటించిన నేపథ్యంలో కేంద్రం అప్రమత్తమైంది.ఈ వ్యాధికి సంబంధించి గ్రామీణ స్థాయి నుంచి జాతీయ ఆరోగ్య సంస్థ ద్వారా విస్తృత ప్రచారం చేస్తోంది. ఇందుకు సంబంధించి ఏపీ వైద్య ఆరోగ్యశాఖకు కీలకాదేశాలు జారీ చేసింది. దాంతో రాష్ట్ర వైద్యఆరోగ్యశాఖ ఈ విషయంలో కట్టుదిట్టమైన చర్యలు చేపట్టింది. మంకీపాక్స్ గురించి క్షేత్రస్థాయి నుంచి ప్రజలకు అవగాహన కలిగిస్తుంది. దద్దుర్లు ఉన్న రోగులను గుర్తించి, వారికి వైద్యం అందించడానికి ఐసోలేషన్ వార్డులు సిద్ధం చేయాలని అధికారులకు ఆరోగ్యమంత్రిత్వశాఖ ఆదేశాలు జారీ చేసినట్లు సమాచారం. అలాగే ఢిల్లీలో మూడు నోడల్ ఆస్పత్రులను సిద్ధం చేస్తున్నట్లు తెలుస్తోంది. విమానాశ్రయాల్లో తగిన జాగ్రత్తలు తీసుకోవాలని అవసరమైతే అనుమానితులకు ఆర్‌టి-పిసిఆర్ వ్యాధి నిర్ధారణ పరీక్షచేయాలని మంత్రిత్వశాఖ ఆదేశించింది. ఆఫ్రికాలో ఈ ఏడాది 18వేలకు పైగా మంకీపాక్స్ కేసులు నమోదయ్యాయి. పొరుగుదేశం పాకిస్తాన్‌లోనూ మంకీపాక్స్ కేసులు వెలుగుచూశాయి. మంకీపాక్స్ కేసుల్లో మరణాలరేటు 1నుంచి 10 శాతం >>2

21-8pg2exHMNWJQE.qxd:21-8pg2exHMNWJQE.qxd 1/1/02 7:06 AM Page 1





ప్రధాని మోడీ, మలేసియా ప్రధాని అన్వర్ ఇబ్రహీం సమక్షంలో మంగళవారం ఒప్పందాలు కుదిరిన దృశ్యం

# అమరావతి నిర్మాణానికి ప్రపంచ బ్యాంక్ సాయం

>> ఎస్ ఇన్ఫ్రా, ట్రంక్ ఇన్ఫ్రా, రాజధాని సంబంధిత ప్రాజెక్టులు, ప్రతిపాదిత ప్రాజెక్టులన్నింటిపైనా సమగ్ర సమాచారాన్ని ఆయా విభాగాలు సిద్ధం చేసేలా నిర్దేశించారు. దాదాపుగా ఆయా శాకలు నివేదికలన్నీ సిద్ధం చేసినట్టుగా తెలుస్తోంది. అమరావతి రాజధాని ప్రాజెక్టుల ప్రస్తుత స్థితిగతులను ఇంతకు ముందు వచ్చిన ప్రపంచ బ్యాంకు ఫోర్‌మెన్ బృందం రెండు రోజుల పాటు అమరావతిలో పర్యటించి ప్రాథమిక పరిశీలన జరిపింది. ఆ తర్వాత ముఖ్యమంత్రి చంద్రబాబుతో కూడా భేటీ అయ్యింది. అమరావతి ప్రణాళికల గురించి బృంద సభ్యులకు చంద్రబాబు వివరించారు. ఈ బృందం వెళ్లిపోయిన వెంటనే రుణాన్ని నిర్ణయించే కీలక బృందం రాకకు సంబందించిన సమాచారం వచ్చింది. ఈ కమిటీకి సీఆర్‌డీఏ నుంచి ఆయా ప్రాజెక్టుల వారీగా ఎంతెంత నిధులు అవసరమన్న లెక్కలు ఇవ్వాల్సి ఉంటుంది. ప్రాజెక్టుల వారీగా సీఆర్‌డీఏ కూడా రుణం ఎంత అవసరమన్న లెక్కలను కూడా సంబంధిత విభాగాలతో సిద్ధం చేయిస్తోంది. ఈ నేపథ్యంలో ఏడీబీ -హెచ్‌క్యూ ప్రతినిధులతో సీఎం చంద్రబాబు మరో పర్యాయం సమావేశం అయ్యే అవకాశం ఉంది.

# ఇక హెచ్‌సిఎల్ విస్తరణ!

>>ఆగిపోయింది. పూర్తిస్థాయి అనుమతులు, రాయితీలు ఇవ్వకుండా నిలిపివేసి ఇబ్బందులు పెట్టారు. ఇప్పుడు రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం ఏర్పాటైంది. ఐదేళ్ళలో 20లక్షల ఉద్యోగాల కల్పన మా లక్ష్యం, మీ కంపెనీ పూర్తిస్థాయి సామర్థ్యంతో కార్యకలాపాల విస్తరణకు సంపూర్ణ సహకారం అందిస్తాం, ఇందుకు అవసరమైన అన్ని అనుమతులను త్వరితగతిన క్లియర్ చేస్తాం, గత ప్రభుత్వంలో పెండింగ్ పెట్టన రాయితీలు విడతల వారీగా చెల్లిస్తాం. మరో 15,500మందికి ఉద్యోగాలు కల్పించడమే లక్ష్యంగా మీరు పని చేయండి, అందుకు అవసరమైన పూర్తి సహకారం మేము అందిస్తామని మంత్రి లోకేష్ పేర్కొన్నారు. ఐటీలో వస్తున్న అధునాతన మార్పులకు అనుగుణంగా యువతకు నైపుణ్య శిక్షణ ఇచ్చి, ఉద్యోగావకాశాలు కల్పిస్తున్నందుకు హెచ్‌సిఎల్ సంస్థ ప్రతినిధులను అభినిందించారు.

# 80% రాయితీపై విత్తనాలు అందించండి

>> అచ్చెన్నాయుడు రాయలసీమలోని 8 జిల్లాల వ్యవసాయ ఉన్నతాధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. రాష్ట్రంలో డిమాండ్ ఉన్న పంటలకు, రైతులు కోరుకునే రకాల విత్తనాలు సిద్ధం చేయడంతో పాటు అటువంటి విత్తనాలకు రాయితీ కల్పించే విధంగా చర్యలు తీసుకోవాలని మంత్రిగారు అధికారులను ఆదేశించారు. సాగుకు దూరంగా ఉన్న భూముల్లో ప్రత్యామ్నాయ పంటల సాగుపై క్షేత్ర స్థాయిలో పరిశీలించి రైతులకు సూచనలివ్వాలని అధికారులకు తెలియజేశారు. ప్రత్యామ్నాయ పంటల వాస్తవ అంచనాలను రూపొందించాలని రైతులకు సాధారణ సాగులో ఆదాయం తగ్గకుండా ప్రత్యమ్నాయ పంటలను సూచించాలని మంత్రి తెలిపారు. రైతులకు ప్రభుత్వం పూర్తి స్థాయిలో అండగా ఉంటుందన్నారు. కౌలు రైతుల ప్రయోజనాలను పూర్తిగా పరిరక్షిస్తుందన్నారు. విత్తనాలు కచ్చితంగా రైతులకు రాయితీపై ఇవ్వాలన్నారు. ఎక్కడ అలసత్వం ఉండకూడదన్నారు. ఆక్వారంగంలోను ప్రభుత్వం మంచి సంస్కరణలను అమలు చేస్తుందన్నారు. ఆక్వా సాగుదారులకు లాభాలు లభించే విధంగా ఉత్పత్తులకు గిట్టుబాటు ధరను కల్పిస్తోందన్నారు. వ్యవసాయ సంచాలకులు బుడితి రాజశేఖర్ ప్రభుత్వ ప్రత్యేక ముఖ్య కార్యదర్శి, ఎస్. ఢిల్లీరావు ఐఏఎస్ డైరెక్టర్ ఆంధ్రప్రదేశ్ విత్తనాభివృద్ధి సంస్థవారు డా. పాలడుగు సత్యనారాయణ, వ్యవసాయ పరిశోధనా సంచాలకులు మరియు కమీషనర్ కార్యాలయ ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# పంచాయతీరాజ్ వ్యవస్థలో భారీ సంస్కరణలు

>> ఏ ఉద్దేశంతో పథకం ప్రారంభమైందో ఆ లక్ష్యాన్ని అందుకోవాలి. జిల్లా స్థాయి అదికారుల నుంచి, మండల గ్రామ స్థాయిలో ఉన్న అధికారులు ఈ పథకం పనులు అమలులో బాధ్యత తీసుకోవాలి. ఒక రోజు 13,326 పంచాయతీల్లో గ్రామ సభలు మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా ఏ పనులు చేపట్టి అభివృద్ధి చేసుకోవాలో తీర్మానించుకోవడానికి సరైన వేదిక గ్రామ సభ. మీ ఊరికి ఏ పనులు అవసరమో మాట్లాడుకొని తీర్మానించుకొనే అవకాశం దీని ద్వారా ఉంది. అందుకే ఈ నెల 23 వ తేదీన 13,326 పంచాయతీల్లో గ్రామ సభలు నిర్వహించాలని నిర్ణయించాం. 2024-25 ఆర్థిక సంవత్సరంలో గ్రామాల్లో చేపట్టాల్సిన పనులపై గ్రామ సభలో చర్చించి ఆమోదం తీసుకుంటాం. రెండు రోజుల ముందే గ్రామ సభపై సమాచారాన్ని తెలియజేయాలి. ప్రజల భాగస్వామ్యంతో ఈ సభలు నిర్వహించడం అవసరం. తద్వారా ప్రజలకు వారి గ్రామాల అభివృద్ధిలో భాగమవుతారు. ఉపాధి హామీ పనులు కూలీలు, రైతులకు ఉపయోగపడేలా ఉత్పాదక పెంపొందించేలా ఉండాలి. నిర్ధేశించిన నాణ్యతా ప్రమాణాల ప్రకారం పనులు నిబద్ధతతో పూర్తి చేయాలి. ప్రజలకు మేలు చేయాలని బలమైన సంకల్పంతో ప్రభుత్వం పని చేస్తోంది. అవినీతి పాల్పడితే ఏ స్థాయి అధికారినైనా వదలం. ప్రతి ఒక్కరిపై క్రమశిక్షన చర్యలు తీసుకుంటాం. బాద్యతయుతంగా పనిచేసే అధికారులను ప్రోత్సమిస్తాము అన్నారు. ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ మాట్లాడుతూ గ్రామాభివృద్ధికి అవసరమైన అన్ని పనులుపైన గ్రామ సభలో కచ్చితంగా చర్చలు జరగాలన్నారు. ఉపాధి హామీపనులకోసం కేంద్రం ఇటీవల రూ.20,080 కోట్ల రూపాయలు కేటాయించిన విషయాన్ని ప్రస్తావిస్తూ కచ్చితంగా ప్రతి వ్యవసాయ కూలీకి వంద రోజులు పని దినాలు ఉండి తీరాలన్నారు. ఈ కార్యక్రమంలో సచివాలయంనుంచి పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శ్రీ శశిభూషణ్ కుమార్, కమిషనర్ శ్రీ కృష్ణ తేజ, ఉన్నతాధికారులు పాల్గొన్నారు. 26 జిల్లాల నుంచి జడ్పీ సీఈవోలు, డి.పి.ఓ.లు, డ్వామా పీడీలు, మండలాల్లో ఎంపీడీఓలు, ఈవో పిఆర్డీలు, పంచాయతీ కార్యదర్శులు, ఉపాధి హామీ పథకం ఏపీఓలు పాల్గొన్నారు.

# వైద్య సిబ్బంది భద్రత కోసం జాతీయ టాస్క్‌ఫోర్స్

>> వ్యక్తం చేసింది. అల్లరిమూకలను ఆసుపత్రిలోకి అనుమతించడం, పైగా విధ్వంసం జరుగుతున్నా చర్యలు తీసుకోలేకపోవడం వంటివాటిని తీవ్రంగా పరిగణించింది. ఎన్టీఎఫ్ ఈ క్రింది మార్గదర్శకాలు అనుసరించాలని కూడా సూచించింది. లింగవివక్ష ఆధారిత హింసను చూడాలని, ఇన్‌టర్న్లు, రెసిడెంట్; నాన్‌రెసిడెంట్ డాక్టర్లకు హుందాగా పని వాతావరణం ఉండేలా చూడాలని, అత్యవసర గదులకు అదనపు సెక్యూరిటీ, ఆయుధాలు తీసుకురాకుండా బ్యాగేజి స్క్రీనింగ్, పరిమితికి మించి రోగుల సహాయకులను అనుమతించకూడదని, వైద్యులకు రెస్ట్‌రూమ్‌లు మహిళలకు వేరుగా ఉండాలని, ముఖకవళికల గుర్తింపుతోకూడిన బయోమెట్రిక్స్ ఉండాలని, ఆసుపత్రుల్లోని అన్ని ప్రాంతాల్లోను తగినంత లైటింగ్ ఉండాలని, అన్ని ముఖ్యప్రాంతాల్లోను సిసిటివి కెమేరాలు ఏర్పాటుచేయాలని, రాత్రి పదినుంచి ఉదయం ఆరు గంటలవరకూ వైద్యనిపుణులకు రవాణా సదుపాయం ఖచ్చితంగా ఉండాలని, సమస్యలు, ఫిర్యాదులు, సంక్షోభాల పరిష్కారానికి వర్క్‌షాపుల నిర్వహణ, త్రైమాసికం వారీగా ఆసుపత్రిలోని భద్రతపై సమీక్షలు చేయాలని, పోలీస్‌ఫోర్స్‌ను అదనంగా ఏర్పాటు చేయాలని, వైద్యసంస్థలకు పోష్ చట్ట వర్తించేవిధంగా ఐసిసి ఏర్పాటు కావాలని వైద్య నిపుణులకోసం అత్యవసర నెంబరు కేటాయించాలని ఆదేశించింది. శాంతియుతంగా నిరసన చేస్తున్న ఆందోళనకారులపై దాడులు చేయడాన్ని సహించబోమని పోలీసులపైనా, ప్రభుత్వంపైనా నిరసనలు చేసినంతమాత్రాన వారిపై దాడులను ఉపేక్షించేదిలేదని హెచ్చరించింది. ఎట్టిపరిస్థితుల్లోను ప్రభుత్వ శక్తియుక్తులు వారిపై పనిచేయకూడదని సుప్రీం హెచ్చరికలు జారీచేసింది. ఎన్టీఎఫ్‌లో సర్జన్ వైస్ అడ్మిరల్ ఆర్ సారిన్, డా. నాగేశ్వర్‌రెడ్డి, డా. ఎం.శ్రీనివాస్, డాక్టర్‌ప్రతిమా మూర్తి, డాక్టర్ గోవర్ధన్ దత్‌పూరి, డాక్టర్ సౌమిత్ర రావత్, ప్రొఫెసర్ అనితా సక్సేనా, ప్రొఫెసర్ పల్లవి సప్రే, డీన్ గ్రాండ్ మెడికల్ కాలేజ్ ముంబయి, ఎయిమ్స్ న్యూరాలజీ విబాగం నుంచి డాక్టర్ పద్మా శ్రీవాస్తవలను కమిటీలో ఎక్స్ అఫీషియో సభ్యులుగా నియమించింది. కేంద్ర ప్రభుత్వ కేబినెట్ కార్యదర్శి, హోంశాఖ కార్యదర్శి, ఆరోగ్యశాఖ కార్యదర్శి, నేషనల్ మెడికల్‌మిషన్ ఛైర్మన్; నేషనల్ బోర్డ్ ఆఫ్ ఎగ్జామినర్స్ ప్రెసిడెంట్‌లు కూడా సభ్యులుగా ఉంటారు. ఈనెల 22వ తేదీకల్లా ప్రగతి నివేదిక అందచేయాలని సుప్రీం సిబిఐని ఆదేశించింది.

పశ్చిమబెంగాల్ ప్రభుత్వం తర పున సీనియర్ న్యాయవాది కపిల్ సిబాల్ మా ట్లాడుతూ మొత్తం 37 మంది నిందితులను అరెస్టు చేసారని, 50 ఎఫ్ఐఆర్‌లను నమోదు చేసినట్లు తెలిపారు.

# సంక్షేమ హాస్టళ్లలో నిర్లక్ష్యం సహించం

>> చేశారు. ప్రభుత్వ ఆదే శాలను బేఖాతరు చేస్తూ ఇష్టారాజ్యంగా వ్యవహరించే అధికారులపై కఠిన చర్యలు తీసుకుంటామని మంత్రి సవిత హెచ్చ రించారు. ఈ సమావేశంలో బీసీ సంక్షేమ శాఖ డైరెక్టర్ మల్లికార్జున, బీసీ గురుకులం కార్యదర్శి కృష్ణమోహన్ తదితరులు ఉన్నారు.



రాజీవ్ గాంధీ జయంతి సందర్భంగా మంగళవారం న్యూఢిల్లీలోని వీర్‌భూమి వద్ద నివాళులర్పిస్తున్న రాహుల్ గాంధీ

# మంకీ పాక్స్‌పై కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు అప్రమత్తం

>> వరకు ఉంది. డబ్ల్యూహెచ్ ఓ ప్రకారం మంకీపాక్స్ వైరస్ మనిషి శరీరం లోపలికి ప్రవేశించిన తర్వాత 1 నుంచి 21 రోజుల్లో ఎప్పుడైనా లక్షణాలు బయటపడవచ్చు. పొక్కులు, జ్వరం , గొంతు ఎండిపోవడం తల, కండరాల నొప్పులు వెన్ను నొప్పి నిస్సత్తువ వంటివి సాధారణంగా కనిపిస్తాయి. ఇవి దాదాపు 2 నుంచి 4 వారాలపాటు కొనసాగవచ్చు. ఇది సదరు వ్యక్తి ఇమ్యూనిటీ పవర్‌పై ఆధారపడి ఉంటుంది. కొంతమందికి నోరు, కళ్లు, గొంతు, ప్రైవేట్ భాగాలపై పొక్కులు రావొచ్చు. మంకీపాక్స్ లాగా కనిపించే దద్దుర్లు ఉన్న వ్యక్తుల దగ్గరికి వెళ్లకుండా జాగ్రత్త పడాలి. మంకీపాక్స్ వైరస్ సోకిన జంతువు లేదా వ్యక్తితో సంబంధం ఉన్న బట్టలు దుప్పట్లు లేదా ఇతర వస్తువులను తాకకుండా చూసుకోవాలి. అదేవిధంగా ఎప్పటికప్పుడు సబ్బు నీటితో చేతులను శుభ్రంగా వాష్ చేసుకుంటూ ఉండాలి. ఒకవేళ చేతులు కడుక్కోవడానికి ఆల్కహాల్ ఆధారిత హ్యాండ్ శానిటైజర్‌ని యూజ్ చేయాలి. చివరగా దీని బారిన పడకుండా ఉండాలంటే ఈ వ్యాధి లక్షణాలను తెలుసుకొని, అప్రమత్తంగా ఉండాలి. మంకీపాక్స్‌కు సంబంధించిన లక్షణాలు కన్పించినా, తక్షణం సమీప వైద్యశాలల్లోను, వైద్యఆరోగ్యశాఖ కార్యకర్తలకు సమాచారం అందించాలని ఏపీ వైద్యఆరోగ్యశాఖా మంత్రి సత్యకుమార్ యాదవ్, వైద్యఆరోగ్యశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ముద్దా తిరుమల కృష్ణబాబు తెలిపారు.

# పోలవరానికి కొత్త డీపీఆర్ ఆమోదమే కీలకం

>> ఉంది. తొలి దశ డీపీఆర్‌ను ఆమెదించే క్రమంలో గత ప్రభుత్వంలో చర్చల సందర్భంగా నాటి కేంద్ర ఆర్థికశాక కార్యదర్శి సోమనాథ్ పోలవరం ప్రాజెక్టుకు ఒక ముందు కొత్తగా మరో డీపీఆర్ ఆమోదించబోమని పేర్కొన్నట్లు తెలిసింది.

# తుమ్మా విజయ్‌కుమార్‌పై విచారణ పూర్తి

**విజయవాడ.ఆగస్టు20,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీ సమాచార పౌర సంబంధాల శాఖ మాజీ కమీషనర్ తుమ్మా విజయ్‌కుమార్‌రెడ్డిపై విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్సు మెంట్ విభాగం విచారణ పూర్తి చేసింది. సంబంధిత ప్రాథమిక నివేదికను ప్రభుత్వానికి సమర్పించింది. అధికారాన్ని దుర్వినియోగం చేసి గత అయిదేళ్ళలో ఆయన పలు అవకతవకలకు పాల్పడ్డారని, నిబంధనలు ఉల్లంఘించారని నివేదిక ఆరోపించినట్లు సమాచారం. అప్పటి ప్రభుత్వ అనుకూల సామాజిక మాధ్యమ విభాగాల్లో పనిచేసిన వారికి ప్రభుత్వ ఖజానా నుంచి వేతనాలు చెల్లించడం, నిధుల దారి మళ్ళింపు తదితరంశాలపై నివేదికల పొందు పరిచినట్లు తెలిసింది. విజయ్‌కుమార్‌రెడ్డితో పాటు మరి కొందరు అధికారుల ప్రమేయంపైనా నివేదికలో వివరించారు. తుమ్మా విజయకుమార్‌రెడ్డి ప్రభుత్వం హారిచాణా ప్రభుత్వ సర్వీసుల్లో ఉన్నట్లు సమాచారం. తుమ్మాపై విజిలెన్స్ నివేదిక ఆధారంగా తగిన దర్యాప్తు జరిపి, కఠినచర్యలు తీసుకోవాలని ఏపీ సీఎం చంద్రబాబునాయుడు స్వయంగా ఆదేశించినట్లు సమాచారం.

సమాచార శాఖలో తమ్మా పని తీరుపై అసెంబ్లీ సమావేశాల్లో అధికార పార్టీ శాసనసభ్యుడు తెనాలి శ్రావణ్‌కుమార్ పలు ప్రశ్నలు లేవనెత్తారు. ఈ సందర్భంలో తుమ్మాపై విజిలెన్స్ విచారణకు ఆదేశించినట్లు సమాచార శాఖా మంత్రి కొలుసు పార్ధసారథి వెల్లడించారు.

THE GOVERNMENT OF BODOLAND
Results of 20/08/2024
M.R.P. ₹.2/-

FUTURE SERIES Dr No:8
1st Prize Rs.100000/- 101463
2nd Prize Rs.7000/- 02064
3rd Prize Rs.3500/-
13704 38450 46529 66113 66193
72889 80114 82908 84565 92443
4th Prize Rs.200/-
0060 0407 3015 3584 3977
5383 5751 7290 8307 9597
5th Prize Rs.100/-
0448 1184 1537 1546 4602
5132 5438 7134 8519 9780
6th Prize Rs.50/-
0095 1230 2827 4746 6760 8597
0150 1406 2888 4947 6805 8600
0179 1620 2912 4977 6846 8824
0331 1636 3014 5200 6974 9140
0348 1741 3205 5205 7107 9260
0396 2035 3405 5325 7268 9294
0530 2065 3473 5347 7319 9371
0589 2312 3484 5410 7411 9466
0606 2344 3532 5727 7546 9475
0618 2374 3633 5743 7566 9501
0674 2511 3723 5861 7633 9569
0785 2614 4134 6028 7635 9572
0834 2639 4229 6053 7780 9689
1000 2775 4275 6085 7843 9715
1018 2776 4465 6392 8073 9991
1045 2781 4613 6624 8300
1174 2805 4724 6688 8304

SINGAM SERIES Dr No:8
1st Prize Rs.100000/- 606877
2nd Prize Rs.7000/- 19992
3rd Prize Rs.3500/-
00190 15146 26395 31466 62603
65948 85834 91194 96960 99512
4th Prize Rs.200/-
0012 0290 0372 1608 2939
3459 6101 6574 7853 8534
5th Prize Rs.100/-
1031 1640 2731 3224 4348
5462 6119 8273 8510 9143
6th Prize Rs.50/-
0128 1812 3567 5683 7390 8681
0253 1835 3568 5746 7409 8771
0311 1878 3665 5779 7448 8850
0429 2028 3808 5853 7539 8880
0617 2113 3880 5930 7624 8935
0619 2223 3982 6297 7803 8967
0677 2440 4401 6374 7899 9028
0783 2454 4430 6462 8059 9267
0956 2480 4485 6561 8060 9348
1010 2520 4495 6573 8097 9473
1049 2656 4789 6657 8241 9574
1058 2850 4990 6664 8283 9589
1167 2903 5143 6841 8423 9607
1221 3112 5277 6857 8477 9775
1413 3160 5549 7167 8505 9912
1661 3243 5584 7365 8661
1693 3402 5632 7368 8666

KUIL SERIES Dr No:8
1st Prize Rs.100000/- 098941
2nd Prize Rs.7000/- 09523
3rd Prize Rs.3500/-
05901 43847 52570 52753 63767
64514 66033 82850 92114 93982
4th Prize Rs.200/-
0146 1536 2096 2678 3602
5345 5878 6135 6669 9872
5th Prize Rs.100/-
0177 0270 1953 3018 3313
3341 3668 3881 6951 7524
6th Prize Rs.50/-
0083 2503 3896 5452 6271 8312
0195 2549 4012 5488 6570 8314
0562 2863 4094 5515 6642 8479
0620 3100 4152 5549 6887 8574
1252 3214 4252 5637 7243 8715
1271 3274 4423 5787 7708 8900
1293 3275 4507 5818 7747 8965
1296 3367 4522 5844 7922 8974
1470 3415 4824 5879 7926 9190
1474 3500 4938 5899 7937 9250
1707 3575 4980 5924 8024 9300
1735 3578 5106 5942 8067 9381
1829 3587 5227 5991 8172 9738
1850 3596 5232 6176 8220 9924
1958 3599 5347 6238 8262 9935
2402 3673 5394 6260 8263
2448 3812 5442 6268 8266

ROSA SERIES Dr No:8
1st Prize Rs.100000/- 195289
2nd Prize Rs.7000/- 91233
3rd Prize Rs.3500/-
10182 11980 26607 30756 38242
55972 60015 78402 85021 96044
4th Prize Rs.200/-
0603 0734 2006 2805 3553
3683 4495 8589 8603 9435
5th Prize Rs.100/-
0344 2032 2250 2737 5542
6072 6110 6811 7182 8836
6th Prize Rs.50/-
0346 1567 2912 4998 6767 8612
0348 1631 2954 5118 6781 8859
0441 1650 3158 5335 7053 8948
0456 1719 3192 5389 7059 9123
0751 1773 3569 5494 7325 9368
0752 1838 3571 5659 7433 9418
0796 1839 3888 5727 7583 9423
0822 1974 3926 5730 7585 9443
0829 1975 3959 5864 7597 9446
0965 2125 4074 5917 7828 9569
1059 2170 4280 6128 7854 9633
1116 2208 4282 6364 8007 9659
1175 2290 4456 6375 8206 9907
1188 2315 4642 6387 8316 9932
1240 2492 4686 6449 8413 9939
1286 2536 4863 6551 8416
1390 2797 4869 6650 8531

DEAR SERIES Dr No:8
1st Prize Rs.100000/- 741744
2nd Prize Rs.7000/- 09436
3rd Prize Rs.3500/-
12116 31502 31618 38259 43676
46406 50896 55138 56171 78851
4th Prize Rs.200/-
0562 2084 2889 3040 4387
4435 4570 6070 7425 9469
5th Prize Rs.100/-
0759 0875 1241 4119 5529
6283 7230 7751 8991 9003
6th Prize Rs.50/-
0249 2242 4194 5516 7333 8909
0368 2249 4339 5605 7371 9005
0423 2617 4382 5806 7374 9031
0449 2681 4455 5875 7415 9059
0459 2951 4478 5998 7518 9243
0543 3235 4506 6160 7681 9255
0557 3254 4521 6188 7726 9288
0858 3303 4608 6242 7737 9355
1009 3306 4688 6337 7771 9592
1035 3474 4691 6469 7938 9596
1529 3588 4740 6527 8119 9736
1791 3592 5002 6618 8258 9803
1870 3716 5055 6649 8345 9815
1894 3721 5177 6916 8630 9856
2009 3796 5238 6977 8646 9948
2012 3803 5243 7109 8815
2043 3957 5336 7287 8837

THANGAM SERIES Dr No:8
1st Prize Rs.100000/- 997943
2nd Prize Rs.7000/- 20747
3rd Prize Rs.3500/-
20872 37821 41793 43820 61703
64456 78473 78566 87268 96999
4th Prize Rs.200/-
2227 2333 2526 3461 4971
5410 7297 7422 8878 9058
5th Prize Rs.100/-
3012 4387 5163 5416 5629
6334 8462 8478 8787 8969
6th Prize Rs.50/-
0270 2580 4223 5869 6850 8595
0324 2795 4425 6015 6920 8640
0329 2877 4467 6091 6949 8698
0485 2897 4563 6095 7075 8715
0699 3015 4630 6120 7155 8844
1174 3102 4669 6127 7458 8893
1548 3243 4731 6152 7486 9090
1561 3395 4760 6208 7519 9096
1646 3471 4803 6268 7561 9142
1660 3539 4843 6341 7577 9143
1982 3604 4877 6424 7594 9240
2134 3688 4991 6428 7846 9330
2139 3717 5012 6517 7961 9336
2198 3984 5122 6528 8049 9702
2270 4141 5400 6542 8192 9901
2346 4151 5548 6661 8233
2508 4208 5819 6745 8490

THE GOVERNMENT OF BODOLAND
Results of 20/08/2024
M.R.P. ₹.2/-

ABBLE SERIES Dr No:8
1st Prize Rs.100000/- 869916
2nd Prize Rs.7000/- 84956
3rd Prize Rs.3500/-
05864 45441 59433 63895 70430
70699 79814 90116 90580 96180
4th Prize Rs.200/-
0005 0963 1124 2164 2725
3887 4833 6185 7234 7910
5th Prize Rs.100/-
0164 0662 0696 1341 3080
3686 4304 6409 7119 7979
6th Prize Rs.50/-
0109 1364 2982 5130 7241 8705
0128 1381 3160 5252 7363 8784
0212 1422 3197 5432 7399 8840
0224 1472 3222 5511 7477 8872
0295 1474 3393 5676 7553 8956
0453 1477 3583 6195 7603 9048
0619 1599 3627 6203 7768 9097
0723 1715 3689 6212 7785 9256
0742 1831 4046 6599 8137 9440
0834 1970 4157 6871 8228 9443
0844 2142 4277 6960 8342 9488
0873 2177 4453 6973 8380 9599
0913 2363 4599 7051 8398 9923
0973 2502 4622 7134 8409 9962
1133 2677 4652 7184 8455 9969
1148 2912 4867 7214 8469
1167 2930 4894 7216 8581

NALLANERAM SERIES Dr No:8
1st Prize Rs.100000/- 939331
2nd Prize Rs.7000/- 43822
3rd Prize Rs.3500/-
11248 21685 29175 41777 59052
81589 83617 85038 90062 91406
4th Prize Rs.200/-
0379 1143 3086 4550 6104
6144 6574 7951 8582 9202
5th Prize Rs.100/-
1076 1155 3287 4513 4521
7315 8655 8910 9038 9185
6th Prize Rs.50/-
0168 1843 3488 4866 6267 7690
0205 1853 3559 4880 6311 7773
0267 1944 3654 5093 6432 7940
0367 1986 3797 5196 6626 7947
0612 2128 3895 5292 6685 7975
0719 2206 4091 5405 6697 8353
0742 2234 4160 5407 6736 8471
0964 2733 4172 5472 6817 8533
1068 2829 4183 5488 6952 8760
1194 2952 4221 5584 7094 8880
1378 3113 4237 5826 7138 8888
1429 3131 4354 5934 7248 9246
1463 3245 4433 5960 7507 9305
1481 3248 4795 6085 7533 9471
1521 3413 4813 6134 7571 9806
1550 3437 4824 6137 7609
1765 3443 4865 6168 7631

KUMARAN SERIES Dr No:8
1st Prize Rs.100000/- 346804
2nd Prize Rs.7000/- 54901
3rd Prize Rs.3500/-
00842 01010 05816 37436 45872
50106 53617 58684 67686 82960
4th Prize Rs.200/-
1274 1931 2351 2380 3198
4661 7068 7589 8248 9571
5th Prize Rs.100/-
1265 1403 1458 3530 3925
4164 4869 5827 5921 9101
6th Prize Rs.50/-
0143 1759 2987 4410 7198 8841
0253 1866 3379 4848 7297 8912
0415 1883 3512 4881 7505 8920
0485 1905 3536 4943 7517 8991
0596 1974 3567 4990 7522 9238
0646 2021 3578 4998 7569 9258
0819 2037 3706 5074 7696 9304
0891 2058 3812 5257 7791 9429
0921 2127 3848 5616 7819 9503
0943 2281 3941 5708 8016 9564
1229 2307 4000 6018 8103 9573
1348 2373 4059 6466 8243 9576
1388 2392 4073 6776 8528 9702
1397 2512 4169 6872 8544 9788
1452 2602 4194 7055 8582 9932
1533 2734 4270 7082 8625
1630 2809 4353 7155 8722

VISHNU SERIES Dr No:8
1st Prize Rs.100000/- 352146
2nd Prize Rs.7000/- 10687
3rd Prize Rs.3500/-
09294 25612 28142 33556 40331
43131 56161 74411 85273 88585
4th Prize Rs.200/-
1113 1494 3726 4808 5401
7201 7836 8187 8971 9442
5th Prize Rs.100/-
0580 0696 1047 1587 2681
2813 4631 8188 8372 9553
6th Prize Rs.50/-
0176 1716 2809 5279 6866 8621
0303 1775 3100 5319 7031 8661
0343 1906 3376 5385 7103 8673
0391 1998 3466 5470 7121 8871
0448 2040 3779 5540 7154 9051
0648 2061 3829 5546 7170 9160
0735 2080 3831 5730 7307 9287
0777 2228 4072 5780 7366 9451
0782 2331 4078 6273 7488 9507
0795 2341 4602 6409 7712 9518
0992 2455 4691 6441 7973 9711
1134 2495 4799 6531 8117 9717
1188 2601 4915 6532 8137 9733
1205 2602 4993 6534 8140 9774
1249 2657 5130 6551 8153 9872
1362 2694 5259 6620 8295
1692 2753 5274 6639 8325

SWARNALAXMI SERIES Dr No:8
1st Prize Rs.100000/- 598697
2nd Prize Rs.7000/- 87693
3rd Prize Rs.3500/-
19373 19842 21742 32483 32756
43189 54947 65363 65966 76456
4th Prize Rs.200/-
1275 2134 5074 5441 7261
7703 7781 8202 8530 9154
5th Prize Rs.100/-
0233 0242 3902 4563 4935
5536 6194 7739 9570 9605
6th Prize Rs.50/-
0071 1840 3997 5617 7446 8402
0250 2016 4025 5836 7466 8517
0401 2054 4137 5866 7570 8593
0512 2238 4368 5941 7588 8617
0651 2291 4562 6151 7657 8658
1027 2377 4573 6152 7698 8877
1033 2431 4599 6201 7765 8932
1044 2453 4871 6217 7803 9101
1076 2621 4917 6271 7815 9190
1140 2690 4922 6429 7969 9319
1144 2790 4928 6847 7985 9391
1199 2794 5049 6970 8055 9577
1325 3195 5156 6990 8108 9617
1391 3364 5173 7109 8261 9682
1652 3398 5359 7175 8332 9864
1689 3506 5439 7194 8335
1718 3596 5489 7417 8342

LION SERIES Dr No:8
1st Prize Rs.100000/- 153327
2nd Prize Rs.7000/- 75917
3rd Prize Rs.3500/-
18209 29595 29730 31885 42634
53728 64949 75312 86650 97540
4th Prize Rs.200/-
1330 2021 2116 3570 4318
5892 7173 9223 9436 9843
5th Prize Rs.100/-
0329 2664 3219 3826 4308
5151 5961 6160 6462 8820
6th Prize Rs.50/-
0003 1776 3791 5144 6634 8873
0119 1979 3883 5198 7015 9029
0273 2050 3899 5253 7058 9038
0398 2354 4024 5297 7211 9103
0438 2430 4238 5400 7478 9228
0625 2451 4261 5524 7496 9233
0636 2584 4468 5578 7597 9276
0677 2602 4493 5640 7727 9317
0733 2680 4530 5777 7740 9507
0782 2824 4591 6011 7809 9557
0856 2885 4598 6116 7842 9591
1019 2968 4701 6118 7948 9738
1030 3109 4796 6435 8042 9768
1215 3273 4845 6489 8083 9828
1253 3534 4971 6498 8185 9895
1524 3646 5043 6599 8456
1586 3750 5112 6621 8798

# ఎపి హైకోర్టులో డీఎస్‌జీగా పసల పొన్నారావు



**విజయవాడ ఆగస్టు 20 ప్రభాతవార్త ప్రతినిధి:** ఏపీ హైకోర్టులో కేంద్ర ప్రభుత్వం తరపున వాదనలు వినిపించేందుకు డిప్యూటీ సొలిసిటర్ జనరల్ గా న్యాయవాది పసల పొన్నారావు నియమితులయ్యారు. కేంద్ర న్యాయశాఖ సోమవారం ఈ మేరకు ఉత్తర్వులు జారీచేసింది. పొన్నారావు మూడేళ్లపాటు ఈ పదిలో కొనసాగుతారు. సోమవారం సాయంత్రం హైకోర్టు ప్రాంగణంలోని తన ఛాంబర్లో పొన్నారావు సతీమణి మహాలక్ష్మితో కలిసి పూజలు చేసి, బాధ్యతలు చేపట్టారు. ఈ నేపథ్యంలో పలువురు న్యాయవాదులు పొన్నారావును శాలువాతో సత్కరించారు. ఎస్సీ సామాజిక వర్గానికి చెందిన వ్యక్తి డీఎస్‌జీగా నియమితులవడం హైకోర్టు చరిత్రలో ఇదే తొలిసారి. పొన్నారావు స్వగ్రామం తిరుపతి జిల్లా శ్రీకాళహస్తి మండలం వీఎం పల్లి. పసల మహాలక్ష్మమ్మ మోహన్‌రావు దంపతులకు జన్మించారు. 2005లో న్యాయవాదిగా పేరు నమో దు చేసుకొని అప్పటి నుంచి ప్రాక్టీసులో క్రియాశీలకంగా ఉన్నారు. పలు సంస్థలకు స్టాండింగ్ కౌన్సిల్‌గా వ్యవహరించారు.

# ఎపిలో సిబిఐ విచారణకు సాధారణ అనుమతి,గెజిట్ నోటిఫికేషన్ విడుదల

**విజయవాడ,ఆగస్టు20,ప్రభాతవార్తప్రతినిధి:**ఏపీలో సీబీఐ విచారణ పరిధిని విస్తరిస్తూ ప్రభుత్వం కొనసాగింపు ఉత్తర్వులు పెంచింది. ఇందుకు అనుగుణంగా నోటీఫికేషన్‌ను జారీ చేసిది ఢిల్లీ ప్రత్యేక ఎస్టాబ్లిష్‌మెంట్ చట్టం 1946 సెక్షన్ ప్రకారం విచారణ పరిధిని పెంచుతూ ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. సీబీఐ విచారణకు సాధారణ సమ్మతినిస్తూ గెజిట్ నోటిఫికేషన్ విడుదల చేసింది. సీబీఐ పరిధిలో నిర్దేశించిన నేరాల విచారణ కోసం రాష్ట్ర ప్రభుత్వం సాధా రణ అనుమతినిచ్చింది. కేంద్ర ప్రభుత్వ ఉద్యో గులు, ప్రభుత్వ రంగసంస్థల్లో అవినీతికి పాల్ప డిన ఉద్యోగులపై నేరుగా విచారణ చేసేందుకు అనుమతినిచ్చింది. రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు విషయంలో ప్రభుత్వ అనుమతితోనే విచారణ చేపట్టేలా నోటిఫికన్ విడుదల చేసింది.

# ఆసుపత్రుల్లో విజిటర్ల సంఖ్యపై పరిమితి విధించండి

## వైద్యుల భద్రతపై సుప్రీం కీలక సూచనలు!

**న్యూఢిల్లీ,ఆగస్టు 20:** బెంగాల్ హత్యాచార ఘటన వేళ వైద్యుల భద్రతపై ఆసుపత్రులకు సుప్రీం కీలక సూచనలు చేసింది. దేశవ్యాప్తంగా సంచనలం సృష్టించిన కోల్‌కత్తా వైద్యురాలి హత్యాచార ఘటన కేసును సుమోటోగా స్వీకరించిన సుప్రీం కోర్టు మంగళవారం విచారణ జరిపింది. ఈ సందర్భంగా వైద్య సిబ్బంది భద్రత విషయమై ఆసుపత్రులు తీసుకోవాల్సిన చర్యలు ప్రతిపాదించింది. అలాగే నిరసన వ్యక్తం చేస్తోన్న వైద్యులు తిరిగి వీధుల్లోకి రావాలని ఈ సందర్భంగా కోరింది. సీఐఎస్ఎఫ్, సీఆర్‌పీఎఫ్ బలగాలు ఘటన జరిగిన ఆర్‌జీ కార్ ఆసుపత్రి వద్ద భద్రత కల్పించాలని ఆదేశించింది. ఆసుపత్రుల్లో అత్యవసర సేవలు అందించే గది వద్ద అదనపు భద్రతా ఏర్పాట్లు అవసరం కావొచ్చు, ఆసుపత్రుల్లో ప్రమాదకరవస్తువులు రాకుండా బ్యాగేజీ స్క్రీనింగ్ చేయలి. పేషంట్లు కాకుండా లోపలికి వచ్చే విజటర్స్ సంఖ్యపై పరిమితి ఉండాలి. రద్దీని నిర్వహించడానికి సెక్యూరిటీ ఏర్పాటు చేయాలి, లింగంలో సంబంధం లేకుండా వైద్యులు, నర్సులకురెస్ట్ రూమ్‌ల వసతి కల్పించాలి. అక్కడ బయోమెట్రిక్, షేషియల్ రికగ్నిషన్ ఏర్పాట్లు ఉండాలి, ఆసుపత్రి ప్రాంగంలోని అన్ని ప్రాంతాల్లో సరిపడా వెలుతురు ఉండాలి. అలాగే సీసీ కెమెరాలను అమర్చాలి, రాత్రి పది నుండి తెల్లవారు జామున ఆరుగంటట మధ్య రవాణా సదుపాయం కల్పించాలి. బాధ ,సంక్షోభ పరిస్థితులను ఎదుర్కొనేందుకు వర్క్‌షాపులను నిర్వహించాలి.

భద్రతా ఏర్పాట్లకుసంబంధించి ప్రతిమూడు నెలలకొకసారి ఆడిట్ చేపట్టాలి. వైద్యసంస్థలకు వర్తిస్తుంది కాబట్టి అంతర్గత ఫిర్యాదు కమిటీని ఏర్పాటు చేయాలి. వైద్య నిపుణులకు అత్యవసర పరిస్థితుల కోసం హెల్ప్‌లైన్ నెంబర్స్ అందుబాటులో ఉంచాలి. 'మహిళలు ఉద్యోగాలకుఏ వెళ్లే పరిస్థితి లేకపోతే.. పనిచేసే ప్రదేశంలో భద్రత లేకపోతే వారికి మనం సమానత్వాన్ని నిరాకరిస్తున్నట్టే. ఈ రోజుల్లో చాలా మంది యువ డాక్టర్లు 36 గంటలు ఏకధాటిగా పనిచేస్తున్నారు. వారికి పని ప్రదేశంలో భద్రత కల్పించడం కోసం ఓ జాతీయ ప్రొటోకాల్‌ను రూపొందించడం అత్యవసర్ణ అని విచారణ సందర్భంగా సప్రీం కోర్టు టాస్క్‌ఫోర్సును ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపింది. వైద్యుల భద్రత కోసం తీసుకోవాల్సిన చర్యలపై మూడు వారాల్లోగా మధ్యంతర నివేదిక ఇవ్వాలని ధర్మాసనం ఈ కమిటీని సూచించింది. అలాగే రెండు నెలల్లోగా తుది నివేదిక సమర్పించాలని వెల్లడించింది.

## వారం - వర్జ్యం

తేది : 21-08-2024, బుధవారం
శ్రీ క్రోధి నామ సంవత్సరం,
శ్రావణమాసం, దక్షిణాయనం,
వర్షఋతువు, కృష్ణపక్షం,
విదియ సా.5.07,
పూర్వాభాద్ర రా.12.33,
వర్జ్యం ఉ.8.51-10.17,
దు.ఉ.11.54-12.45,
శుభసమయం : ఉ.5.30-6.15,
సా.5.20-6.00,
రాహుకాలం - మ.12.00-1.30

## వార్తాఫలం

**మేషం :** వృత్తి, వ్యాపారాలలో లాభాలు పొందుతారు. ఉద్యోగాలలో పదోన్నతులు పొందుతారు.

**వృషభం :** కళాకారులు, రాజకీయ నాయకులు సన్మానాలు, సత్కారాలు పొందుతారు. వస్తులాభం.

**మిథునం:** గృహ నిర్మాణ ఆలోచనలు కలిసి వస్తాయి. ఆర్థిక పరిస్థితి గతం కంటే మెరుగు పడుతుంది.

**కర్కాటకం :** వివాదాలకు, కోప తాపాలకు దూరంగా వుండటం అన్ని విధాల మంచిది. సోదరుల కలయిక.

**సింహం:** సన్నిహితుల సాయంతో పనులు పూర్తి చేస్తారు. ఆరోగ్యం పట్ల మెలుకవ చాలా అవసరం.

**కన్య :** సంతానానికి అన్ని విధాలా బాగుంటుంది. సేవ కార్యక్రమాలలో చురుకుగా పాల్గొంటారు.

**తుల :** విద్యార్థులకు, నిరుద్యోగులకు అనుకోని అవకాశాలు లభిస్తాయి. వాటిని సద్వినియోగం చేసుకోండి.

**వృశ్చికం:** సేవ కార్యక్రమాలలో చురుకుగా పాల్గొంటారు. వృత్తి, వ్యాపారాలలో అభివృద్ధి సాధిస్తారు.

**ధనుస్సు:** పారిశ్రామిక, కళారంగాల లోని వారికి ప్రభుత్వం నుండి కీలక సమాచారం అందుతుంది.

**మకరం:** ఆర్థిక లావాదేవీలు లాభసాటిగా సాగుతాయి. భూములు క్రయ విక్రయాలలో లాభాలు పొందుతారు.

**కుంభం:** కీలక నిర్ణయాలలో సొంత ఆలోచనలు శ్రేయస్కరం. సంగీత, సాహిత్యాలపై ఆసక్తి చూపుతారు.

**మీనం:** సంతానం నుండి ధన, వస్తు లాభాలు పొందుతారు. సంఘంలో గౌరవ మర్యాదలు పొందుతారు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

21-8Pg3exHMNWJQE.qxd:21-8Pg3exHMNWJQE.qxd 1/1/02 5:55 AM Page 1



# బిసి వెల్ఫేర్ హాస్టళ్ల నిర్వహణలో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు



**- రాష్ట్ర బిసి సంక్షేమ,చేనేత, జౌళి శాఖల మంత్రి ఎస్.సవిత**

**సచివాలయం,ఆగస్టు 20,ప్రభాతవార్త :** రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న బిసి వెల్ఫేర్ హాస్టళ్ళు, గురుకులాల నిర్వహణలో అధికారులు,వార్డెన్లు నిరంతరం అప్రమత్తంగా ఉండాలని,నిర్లక్ష్యం వహించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని రాష్ట్ర బిసి సంక్షేమ,చేనేత మరియు జౌళి శాఖల మంత్రి ఎస్.సవిత హెచ్చరించారు. రాష్ట్ర సచివాలయంలోని నాలుగో బ్లాక్‌లో ఉన్న తన కార్యాలయంలో బిసి సంక్షేమ శాఖాధికారులతో మంగళవారం ఆమె సమావేశమయ్యారు. హాస్టళ్ళల్లో విద్యార్థులను కంటికి రెప్పలా కాపాడుకోవలన్నారు.ఎట్టి పరిస్థితుల్లోనూ బయట ఆహారం హాస్టల్లోనికి రానివ్వొద్దన్నారు.విద్యార్థులను కూడా బయటకు వెళ్ళకుండా చూడాలన్నారు.హాస్టళ్ళ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలన్నారు.సురక్షితమైన నీటినే తాగునీటిగా అందించాలన్నారు.ప్రభుత్వం సూచించిన మెనూ ప్రకారం...రుచికరమైన భోజనం,అలా హారం అందించాలన్నారు. పాడైపోయిన, పాచిపోయిన ఆహారాన్ని విద్యార్థులకు అందివ్వొద్దన్నారు. వార్డెన్లు రాత్రిళ్ళు హాస్టళ్ళలోనే బస చేయాలని మంత్రి తెలిపారు. జిల్లా అధికారులు అధికారులు ఎప్పటికప్పుడు హాస్టళ్ళను సందర్శిస్తూ...కిందిస్థాయి సిబ్బందిని పర్యవేక్షిస్తూ ఉండాలని మంత్రి స్పష్టంచేశారు.ప్రభుత్వ ఆదేశాలను బేఖాతరు చేస్తూ ఇష్టారాజ్యాంగా వ్యవహరించే అధికారులపై కఠిన చర్యలు తీసుకుంటామని మంత్రి సవిత హెచ్చరించారు.ఈ సమావేశంలో బిసి సంక్షేమ శాఖ డైరెక్టర్ మల్లికార్జున,బిసి గురుకులం కార్యదర్శి కృష్ణమోహన్ తదితరులు ఉన్నారు.

# బావిలో దూకి ఇద్దరు యువతులు ఆత్మహత్య

**పాచిపెంట (ఉమ్మడి విజయనగరం జిల్లా) ఆగస్టు 20 ప్రభాతవార్త :** ఉమ్మడి విజయనగరం జిల్లా పాచిపెంట మండల పరిధిలోని బొర్రమామిడి పంచాయతీ బొడ్డపాడు గ్రామంలో విషాదకర సంఘటన చోటు చేసుకుంది. నేల బావిలో దూకి ఇద్దరు యువతులు ఆత్మహత్యకు పాల్పడ్డారు. పోలీసులు, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం బొడ్డపాడు గ్రామానికి చెందిన సి.బి నంబరమ్మ (24) అనే మహిళకు అదే గ్రామానికి చెందిన ఓ వ్యక్తితో కొద్ది రోజుల క్రితం వివాహం కుదిరింది. అయితే ఇటీవల ఆ వివాహ సంబంధం తప్పిపోవడంతో తీవ్ర మనస్థాపానికి గురైన సంబరమ్మ ఆత్మహత్య చేసుకోవాలని నిర్ణయించుకుంది. ఈ విషయాన్ని తనతో పాటు తన ఇంట్లో నివాసం ఉంటున్న వరసకు చెల్లి అయిన లక్ష్మి (18)తో చెప్పింది. నువ్వు లేకపోతే నేను కూడా బతకలేనని ఇద్దరం కలిసి చనిపోదామని లక్ష్మి చెప్పడంతో సోమవారం అర్ధరాత్రి ఒక చున్నీని చేతులకు కట్టుకుని బావిలో దూకి ఆత్మహత్యకు పాల్పడ్డారు. మృతదేహాలను వెలికి తీసి శవ పంచనామా నిమిత్తం సాలూరు ఏరియా ఆసుపత్రికి తరలించినట్లు ఎస్.ఐ నారాయణరావు పేర్కొన్నారు. గిరిజన యువతుల ఆత్మహత్యతో చుట్టుపక్కల గిరిజన గ్రామాల్లో తీవ్ర విషాద ఛాయలు అలుముకున్నాయి.

# డ్వాక్రా సంఘాల ద్వారా చెత్తతో బయోగ్యాస్

**మంత్రి కొండపల్లి ఆదేశం**

**విజయవాడ ఆగస్టు 20 ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రంలో వివిధ రకాలుగా వచ్చే చెత్త నుంచి డ్వాక్రా సంఘాల ద్వారా బయోగ్యాస్ ఉత్పత్తికి ప్రణాళికలు సిద్ధం చేయాలని అధికారులను సెర్ప్, ఎన్ఆర్ఐ సాధికారిత శాఖ మంత్రి కొండపల్లి శ్రీనివాస్ ఆదేశించారు. ఇందుకోసం ముందుగా ఒక మండలాన్ని పైలట్ ప్రాజెక్టుగా తీసుకొని, బయోగ్యాస్ ఉత్పత్తి కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని సూచించారు. అక్కడ ప్రాథమికంగా ఎదురయ్యే సవాళ్లను అధిగమించిన తర్వాత రాష్ట్ర వ్యాప్తంగా అన్ని మండల కేంద్రాల్లో డ్వాక్రా సంఘాల ద్వారా బయోగ్యాస్ ఉత్పత్తి చేపట్టాలని స్పష్టం చేశారు.



ఈ మేరకు విజయవాడలోని సెర్ప్ కార్యాలయంలో మంత్రి అధికారులతో సమీక్ష నిర్వహించారు. మహిళా ప్రయోజనాలను అన్నింటిని సీఎం చంద్రబాబు నేతృత్వంలో అమలు చేస్తామని తెలిపారు.డ్వాక్రా సంఘాల పటిష్టతతో ప్రభుత్వ మహిళలకు అందించనున్న సంక్షేమ కార్యక్రమాలను అమలులోకి తీసుకొస్తామన్నారు.

# మాజీ మంత్రి బాలినేని శ్రీనివాసరెడ్డి అభ్యర్థనను తోసిపుచ్చిన హైకోర్టు

**నేటికి కేసు విచారణ వాయిదా**

**విజయవాడ ఆగస్టు 20 ప్రభాతవార్త ప్రతినిధి:** ఒంగోలులో ఈ నెల19వ తేదీన నిర్వహించదలచిన మాక్ పోలింగ్ ప్రక్రియను నిలుపుదల కోరుతూ మాజీ మంత్రి బాలినేని శ్రీనివాసరెడ్డి చేసిన అభ్యర్ధనపై హైకోర్టు ప్రతికూలరీతిలో స్పందించింది.ఆయన అభ్యర్దనను తోసిపుచ్చింది. ఈ దశలో మధ్యంతర ఉత్తర్వులివ్వలేమని తేల్చిచెప్పింది. పూర్తి వివరాలు సమర్పించాలని కేంద్ర ఎన్నికల సంఘాన్ని ఆదేశిస్తూ విచారణను నేటికి వాయిదా వేసింది. హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ నిమ్మగడ్డ వెంకటేశ్వర్లు ఈ మేరకు ఉత్తర్వులిచ్చారు. అయితే ఈ కేసును నేడు విచారించే సమయంలో ఎన్నికల కమీషన్ తరపు న్యాయవాది పిటిషనర్ వాదన సరికాదన్నారు.దీనిపై ఇప్పటికే ఎన్నికల కమీషన్ మాక్ పోలింగ్‌కు ఆదేశాలు ఇచ్చిందని స్పష్టం చేసారు.ఎన్నికల ఫలితాల్లో రెండు మూడు స్థానాల్లో నిలిచిన అభ్యర్థుల వినతి మేరకు ఈవీఎం, వీవీప్యాట్ల తనిఖీ, పరిశీలన చేయవచ్చని సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పునకు బిన్నంగా మాక్ పోలింగ్ నిర్వహించేందుకు వీలుగా 2024 జులై 16న ఈసీ టెక్నికల్ స్టాండర్డ్ ఆపరేటింగ్ ప్రొసీజర్‌ను జారీచేసిందని పేర్కొంటూ బాలినేని హైకోర్టులో వ్యాజ్యం వేశారు. దానిని రద్దు చేయాలని కోరారు. పిటిషనర్ తరపు న్యాయవాది ఆలపాటి వివేకానంద వాదనలు వినిపించారు. మాక్ పోలింగ్ నిర్వహణ సుప్రీం తీర్పునకు విరుద్ధంగా ఉందని అన్నారు. ఒంగోలులో మాక్ పోలింగ్ నిర్వహిస్తున్నారని, ఆ ప్రక్రియను ఆపాలని మంగళవారం పిటిషనర్ తరపు న్యాయవాదులు హైకోర్టును కోరారు. న్యాయమూర్తి స్పందిస్తూ ఈసీ వైఖరి తెలుసుకోకుండా మధ్యంతర ఉత్తర్వులు ఇవ్వలేమని తేల్చిచెప్పారు. సుప్రీం కోర్టు ఉత్తర్వులకు విరుద్ధంగా వ్యవహరిస్తుంటే దేశ సర్వోన్నత న్యాయస్థానాన్ని ఆశ్రయించాలని సూచించారు.

# 30లోపు పెండింగ్ పత్రాలు సమర్పించాలి

**విజయవాడ ఆగస్టు 20 ప్రభాతవార్త ప్రతినిధి:** బీఎస్సీ నర్సింగ్ జీఎన్ఎం విద్యార్థులు పెండింగులో ఉన్న సర్టిఫికెట్‌లను ఈ నెల 30 లోపు సమర్పించాలని ఏపీ నర్సెస్, మిడ్‌వైఫ్ కౌన్సిల్ ఓ ప్రకటనలో కోరింది. హిమ్స్. ఎపి.ఎన్ఐసి.ఇన్ వెబ్‌సైట్‌లోని జాబితాను పరిశీలించి అవసరమైన పత్రాలను ఏపీఎన్ఎంసీ కార్యాలయానికి వ్యక్తిగతంగా లేదా పోస్టుద్వారా పంపించాలని పేర్కొంది.

# రాష్ట్ర చలనచిత్ర, నాటక, టివి రంగాభివృద్ధిసంస్థ చైర్మన్‌గా నాగబాబు!

**విజయవాడ,ఆగస్టు20,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీ చలనచిత్ర,నాటక,టీవీరంగాభివృద్ధి సంస్థ చైర్మన్ పదవి కొణిదేల నాగేంద్రబాబు(నాగబాబు)వరించే అవకాశాలు అధికంగా ఉన్నట్లు సమాచారం. ఏపీలో నామినేట్ పదవుల కేటాయింపు సీఎం నారా చంద్రబాబు సమక్షంలో కీలక కసరత్తు జరిగింది. నామినేట్ పదవుల్లో టీడీపీ.జనసేన, బీజేపీలకు ప్రాధాన్యతను కల్పించాలని నిర్ణయించారు. జనసేన అధినేత,ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్,బిజెపి ఏపీ చీఫ్ పురందేశ్వరి,మంత్రి సత్యకుమార్ యాదవ్‌లు కొన్ని పేర్లను ప్రతిపాదించారు.ఒక రకంగా నామినేటెడ్ పోస్టుల తొలి జాబితా పూర్తయినట్లేనని చెబుతున్నారు.జాబితాను సీఎం చంద్రబాబు ఈ రాత్రికి, రేపు విడుదల చేసే అవకాశం ఉంది.ఈ నేపథ్యంలో జనసేన ప్రధాన కార్యదర్శి,గుణచిత్ర నటుడు నాగేంద్రబాబు కీలకపదవి లభించనున్నట్లు ఎన్‌డీఏ వర్గాల్లో కథనాలు వెలుగులోకి వస్తున్నాయి.ఏపీ చలనచిత్ర,నాటక,టీవీరంగాభివృద్ధి సంస్థ చైర్మన్ పదవి నాగబాబును వరించనున్నట్లు ఆ కథనాలు చెబుతున్నాయి.నాగబాబు మెగా స్టార్ ఒకప్పటి కేంద్రమంత్రి చిరంజీవి సోదరుడు.పవన్ కల్యాణ్ ఆయనకు తమ్ముడు,2014లో జనసేన పార్టీ ఏర్పడిన దగ్గర నుంచి పవన్ కల్యాణ్‌కు అండగా ఉంటున్నారు.2019లో నరసాపురం నుంచి లోక్‌సభకు పోటీ చేసి.

కొద్దిపాటి తేడాతో ఓటమి పాలయ్యారు.మొన్నటి సార్వత్రి ఎన్నికల్లో ఆయన అనకాపల్లి నుంచి జనసేన అభ్యర్ధిగా లోక్‌సభకు పోటీ చేయాలనుకున్నారు.పొత్తుల్లో భాగంగా ఆ సీటు బిజెపికి కేటాయించడంతో పోటీకి దూరంగా ఉన్నారు.నామినేటేడ్ పదవుల్లో ఆయనకు ప్రాధాన్యత ఉంటుందని,తొలి నుంచి కథనాలు వున్న ఇప్పుడు ఎపీ చలనచిత్ర, నాటక,టీవీ రంగాభివృద్ధి సంస్థ చైర్మన్ పదవికి ఆయనను ఎంపిక చేసారంటున్నారు.

# రాష్ట్రంలో చలన చిత్రాభివృద్ధికి ముందుకొచ్చిన తెలుగు ఫిల్మ్ ఛాంబర్ ఆఫ్ కామర్స్

**మంత్రి కందుల దుర్గేష్**



**విజయవాడ ఆగస్టు 20 ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రంలో తెలుగు చలనచిత్రాభివృద్ధికి తెలుగు ఫిల్మ్ ఛాంబర్ ఆఫ్ కామర్స్, తెలుగు నిర్మాతల మండలి ముందుకొచ్చిందని రాష్ట్ర సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేష్ తెలిపారు. తెలుగు సినీ పరిశ్రమ నుంచి ఒక బృందం త్వరలో అమరావతిని సందర్శించనుంది. చిత్ర పరిశ్రమ అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం నుంచి కావలసిన సహకారం, ప్రోత్సాహకాలు, అనుమతులు తదితర అంశాలపై ఆ బృందం చర్చించనుంది. ప్రకృతి రమణీయతకు, సుందరమైన ప్రదేశాలకు నెలవైన ఏపీలో తెలుగు చలన చిత్ర పరిశ్రమ అభివృద్ధికి ప్రభుత్వం కృతనిశ్చయంతో ఉందని, రాష్ట్రానికి రావాలని ఇటీవల తాము లేఖపై తెలుగు ఫిల్మ్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ సానుకూలంగా స్పందించిందని పర్యాటక, సినిమాటోగ్రఫి మంత్రి కందుల దుర్గేశ్ వివరించారు..

ఏపీలో తెలుగు సినీ పరిశ్రమ అభివృద్ధికి సంసిద్ధతను వ్యక్తం చేస్తూ మంత్రికి సమాధానంగా తిరిగి లేఖ రాసింది. మీ ఆహ్వానం సంతోషాన్ని కలిగించింది. తెలుగు చిత్ర పరిశ్రమ నుంచి ఎపెక్స్ కమిటీ త్వరలో అమరావతికి రానుంది. ఏపీలో పరిశ్రమ అభివృద్ధికి చర్చించి, ప్రత్యేక కార్యాచరణతో ముందుకెళదాం. చిత్ర నిర్మాణాలకు ఏకగవాక్ష విధానంలో వివిధ అనుమతులు తదితర అంశాలపై చర్చిద్దాం అని తెలుగు ఫిల్మ్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ రాసిన లేఖలో వివరించారు. ఏపీలో సినిమా రంగ అభివృద్ధికి అన్ని చర్యలు తీసుకుంటామన్నారు.

# మరణించిన ఏకలవ్య టీచర్ల కుటుంబాలకు రూ.15లక్షల ఆర్థికసాయం, ఉద్యోగం

**- గుర్తింపులేని పాఠశాలలు,వసతి గృహాలను నడిపే వారిపై కఠిన చర్యలు**

**- రాష్ట్ర స్త్రీ,శిశు సంక్షేమ,గిరిజన సంక్షేమ శాఖ మంత్రి గుమ్మిడి సంధ్యారాణి**



సచివాలయంలో విలేకరులతో మాట్లాడుతున్న గిరిజన సంక్షేమ శాఖ మంత్రి సంధ్యారాణి

**సచివాలయం,ఆగస్టు 20,ప్రభాతవార్త :** సాలూరు నియోజకవర్గం పాచిపెంట మండలంలో ఏకలవ్య పాఠశాలకు చెందిన ఇద్దరు ఉపాధ్యాయులు వాగుదాటుతూ మృతి చెందడంపై రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తీవ్ర సంతాపాన్ని తెలియ జేస్తూ ఒక్కొక్క కుటుంబానికి రూ.15లక్షల ఆర్థికసాయం, ఉద్యోగాన్ని ప్రకటించడం జరిగిందని రాష్ట్ర స్త్రీ,శిశు సంక్షేమ,గిరిజన సంక్షేమ శాఖ మంత్రి గుమ్మిడి సంధ్యారాణి తెలిపారు.మంగళవారం రాష్ట్ర సచివాలయంలో ని పబ్లిసిటీ సెల్లో ఆమె పాత్రికేయులతో మాట్లాడుతూ మూడురోజుల క్రితం సాలూరు నియోజకవర్గం పాచిపెంట మండలంలో ఏకలవ్య పాఠశాలకు చెందిన మహేష్ (29),ఆర్తి(26) అనే ఉపాధ్యాయులు వాగు దాటుతూ దురదృష్టవశాత్తు మృతి చెందడం జరిగిందన్నారు.నిన్నరాత్రి ఆర్తి పార్థివ దేహం,ఉదయం మహేష్ పార్థివ దేహం దొరికాయన్నారు.ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు ఆయా పార్థివ దేహాలను విమానంలో తీసుకెళ్ళి వారి కుటుంబ సభ్యులకు అప్పగించడం జరిగిందన్నారు.కేంద్ర సాయంగా రూ.10లక్షలు, రాష్ట్రసాయంగా రూ.5లక్షలు మొత్తం రూ.15 లక్షలను ఒక్కొక్క కుటుంబానికి అందజేయడం జరుగుతుందన్నారు.అదేవిధంగా ఆయా కుటుంబాలకు చెందినవారికి ఉద్యోగం కూడా ఇవ్వడంతోపాటు అన్ని విధాలుగా అండగా నిలిచేందుకు ప్రభుత్వం సిద్దంగా ఉందని ఆమె తెలిపారు.అనకాపల్లి జిల్లా కోటవురట్ల మండలంలోని ప్రైవేటు వసతి గృహంలో ముగ్గురు చిన్నారులు కలుషిత ఆహారానికి మృతిచెందిన ఘటనపై ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తీవ్ర సంతాపాన్ని తెలియజేస్తూ బాధిత కుటుంబాలకు రూ.10లక్షల చొప్పున ఆర్థికసాయాన్ని ప్రకటించడం జరిగిందని మంత్రి తెలిపారు.ఈ ఘటనపై పూర్తిస్థాయిలో విచారణ జరిపి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారన్నారు.

ఆ ప్రైవేటు వసతి గృహంలో ఉన్న విద్యార్థులందర్ని దగ్గర్లోని ప్రభుత్వ వసతి గృహంలో చేర్పించి విద్య నభ్యసించే అవకాశాన్ని కల్పించాలని ముఖ్యమంత్రి సూచించారన్నారు.

# దేశంలో పెరుగుతున్న 'డ్యుయల్ ఇన్‌కం నో కిడ్స్' జంటలు

**విజయవాడ ఆగస్టు 20 ప్రభాతవార్త ప్రతినిధి:** భార్య భర్తలు ఇద్దరూ ఉద్యోగులు చేస్తూ, సంపాదిస్తూ పిల్లలు వద్దు అనుకుని జంటలు దేశంలోను,రాష్ట్రంలో అధికమవుతున్నాయి.స్థుల జనోత్పత్తి బాగా తగ్గుతుంది.ఇది పెరగాలని రాజకీయ నాయకులు పిలుపునిస్తున్న నేపథ్యంలో అసలు పిల్లలను కనాలి అని అనుకోని జంటల సంఖ్యపెరగడం ఆందోళనకరంగా మారుతుందని సామాజిక సేవా సంస్థలు వ్యాఖ్యానిస్తున్నాయి.భార్య,భర్త ఆదాయపరులై పిల్లలే వద్దుకునే జంటలను డ్యుఅల్ ఇన్‌కం నో కిడ్స్ అని పిలుస్తారు. ఈ జంటలు తమ వ్యక్తిగత లక్ష్యాలు, ఆర్థిక స్వాతంత్ర్యం, ప్రయాణాలు వంటి ఇతర అంశాలపైననే ఎక్కువగా దృష్టి పెడతారు. విదేశాల్లో ఈ జీవనశైలి చాలా కాలంగా ప్రాచుర్యంలో ఉంది. అయితే, తాజాగా లెన్సెట్ సంస్థ చేసిన అధ్యయనం ప్రకారం, భారతదేశంలో కూడా డ్యూఅల్ ఇన్‌కం నో కిడ్స్ జంటల సంఖ్య గణనీయంగా పెరుగుతున్నట్టు తెలుస్తోంది. జననాల రేటులో తగ్గుదల ఈ పరిణామం దేశంలోని జననాల రేటును ప్రభావితం చేస్తోంది. 1950 లో భారతదేశంలో సగటున ఒక మహిళకు 6.18 మంది పిల్లలు జన్మించేవారు. అయితే 2021 నాటికి ఈ సంఖ్య 1.91 కి తగ్గింది. ఈ తగ్గుదలకు డ్యుఅల్ ఇన్‌కం నో కిడ్స్ జంటల పెరుగుదలతో పాటు, విద్యా స్థాయి పెరగడం, మహిళల ఆర్థిక స్వాతంత్ర్యం పెరగడం వంటి అనేక అంశాలు ఉన్నాయి. లాన్సెట్ నివేదిక హెచ్చరిక: లాన్సెట్ నివేదిక ఈ పరిణామం భవిష్యత్తులో భారతదేశానికి పలు సవాళ్లను తీసుకువచ్చే అవకాశం ఉందని హెచ్చరిస్తోంది. వృద్ధ జనాభా పెరగడం కార్మిక శక్తి తగ్గడం, ఆర్థిక వ్యవస్థపై ఒత్తిడి పెరగడం వంటి సమస్యలు తలెత్తే అవకాశం ఉంది. సామాజిక ఆర్థిక పరిణామాలు డ్యుఅల్ ఇన్‌కం నో కిడ్స్ జంటల పెరుగుదల సామాజిక ఆర్థిక వ్యవస్థపై గణనీయమైన ప్రభావం చూపుతోంది.

# మహిళలకు రక్షణ కల్పించాలి - రైల్వే ఎంప్లాయిస్ సంఘ్



మహిళా డాక్టర్ అత్యాచార ఘటనను నిరసిస్తూ ఆందోళన చేస్తున్న రైల్వే ఎంప్లాయిస్ సంఘ్

**గుంతకల్లు రైల్వే, ఆగస్టు 20 ప్రభాతవార్త** ప్రభుత్వ కార్యాలయాల్లో, వైద్యాలయాలలో పని చేస్తున్న మహిళా సిబ్బందికి పూర్తి రక్షణ, భద్రతలను కల్పించాలని దక్షిణ మధ్య రైల్వే ఎంప్లాయిస్ సంఘ్ గుంతకల్లు డివిజనల్ కార్యదర్శి కె.ప్రభాకర్‌డిమాండ్ చేశారు. ఈ నెల 09న కలకత్తాలోని ఆర్‌జికర్‌ఓ ఆసుపత్రిలో జరిగిన హత్యాచారం ఘటనకు పాల్పడిన దోషులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేస్తూ మంగళవారం స్థానిక రైల్వే డివిజనల్ ఆసుపత్రి వద్ద ఆందోళన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నిర్భయ, దిశ వంటి చట్టాలు అమలులో ఉన్నప్పటికీ మహిళలపై హత్యాచారాలు ఆగడం లేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. మహిళలు పని చేస్తున్న కార్యాలయాల్లో సిసి కెమెరాలు ఏర్పాటు చేయాలని రక్షణ భద్రతలను కల్పించాలని ఆయన కోరారు. దోషులకు శిక్ష పడే వరకు తమ పోరాటం, ఆందోళన కార్యక్రమాలను ఉధృతం చేస్తామన్నారు. ఈ ఆందోళన కార్యక్రమంలో రైల్వే ఆసుపత్రి వైద్యులు, పారా మెడికల్ సిబ్బంది ఉన్నారు.

# తిరుమల సమాచారం

## కలియుగవైకుంఠంలో 27న గోకులాష్టమి ఆస్థానం - 28న ఉట్లోత్సవం



**తిరుమల,ఆగస్ట్ 20ప్రభాతవార్తప్రతినిధి:** ద్వాపరయుగంలో శ్రీకృష్ణభగవానుడుగా ఆనాడు తన జన్మ దినాన్ని గోపికలు, ద్వారకవాసుల మధ్య వేడుకగా జరుపుకున్నట్లు, కలియుగవైకుంఠం తిరుమలలో శ్రీవేంకటేశ్వరస్వామి చెంత గోకులాష్టమి ఆస్థానం అత్యంత కన్నులపండువగాజరగనుంది. ఈనెల 27వతేదీ మంగళవారం శ్రీకృష్ణజన్మాష్టమి సందర్భంగా ఆలయంలో గోకులాష్టమి ఆస్థానం నిర్వహించనున్నారు. గోగర్భమ్‌డ్యామ్ సమీపంలోని ఉద్యానవనంలో కాళీయమర్ధనుడికివిశేష అభిషేకాలు జరిపిస్తారు. అదేరోజు రాత్రి వెంకన్న ఆలయంలోని బంగారువాకిలిలో ముఖమండపంలో రాత్రి 8గంటల నుండి 10గంటల వరకు గోకులాష్టమి ఆస్థానం జరుగుతుంది. ఈ సందర్భంగా ఆరోజు బంగారుసర్వభూపాల వాహనంపై శ్రీకృష్ణస్వామిని వేంచేపుచేసి నివేదనలు సమర్పిస్తారు. ఉగ్రశ్రీనివాసమూర్తికి,శ్రీదేవిభూదేవి అమ్మవార్లకు శ్రీకృష్ణస్వామికి ఏకాంత తిరుమంజనం నిర్వహిస్తారు. అనంతరం ద్వాదశారాధనం చేస్తారు.

**-28న ఉట్లోత్సవం:**

గోకులాష్టమి మరుసటిరోజు ఉట్లోత్సవం అత్యంత వేడుకగా జరిపిస్తారు. ఆలయ నాలుగుమాఢవీధుల్లో ఉట్లను ఏర్పాటుచేస్తారు. స్థానికులతోబాటు ఆలయ అర్చకులు, శ్రీదేవిభూదేవిసమేత మలయప్పస్వామి, శ్రీకృష్ణస్వామి వేర్వేరు తిరుచ్చిలపై తిరుమాఢవీధుల్లో విహరిస్తారు. యువకులు ఎంతో ఉత్సాహంతో 28వతేదీ బుధవారం సాయంత్రంఉట్లను కొడుతూ స్వామికి ఆనందం కలిగిస్తారు. ఈ సందర్భంగా ఆలయంలో జరిగే ఆర్జితసేవలు ఆర్జితబ్రహ్మోత్సవం, సహస్రదీపాలంకార సేవలను టిటిడి రద్దుచేసింది.

# చంద్రబాబు పాలనలో టిటిడి విశేషమైన సేవలు

**- నవంబర్‌లో దివ్యాంగజన్ దివ్యదర్శనానికి టిటిడి సానుకూలత**



**తిరుమల,ఆగస్ట్ 20ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్‌లో మళ్ళీ ముఖ్యమంత్రిగా అనుభవజ్ఞులు, పరిపాలనదక్షత కలిగిన చంద్రబాబునాయుడు రావడంతో ధార్మికసంస్థ టిటిడిలో విశేషమైన సేవలు భక్తులకు అందుతున్నాయని అష్టోత్తరశత చుక్కల చారిటబుల్‌ట్రస్ట్ సంస్థాపక అధ్యక్షుడు వేనుచుక్కల తెలిపారు. టిటిడిలో సామాన్యభక్తులకు సేవలందించడంలో అధికారులు మరింత ముందంజలో ఉంటడం ఆనందంగా ఉందన్నారు. అన్నప్రసాదాల నాణ్యతే గాక లడ్డూప్రసాదం నాణ్యత ఎంతో మెరుగైందన్నారు. హైదరాబాద్‌కు చెందిన అష్టోత్తరశత చుక్కల చారిటబుల్‌ట్రస్ట్ ఆధ్వర్యంలో నవంబర్ 26నుండి 30వతేదీ వరకు జరిగే "దివ్యాంగజన్ దివ్యదర్శనం-నాడునాడు వెంకన్న కడకు"399మంది నిరుపేదలు, దివ్యాంగులతో చేపట్టే యాత్రలో తిరుమలకు వచ్చిన వారికి వసతి, దర్శనం కల్పించాలని టిటిడి ఇఒ జె.శ్యామలరావును కలిసి విజ్ఞప్తిచేయడం జరిగిందన్నారు. వినతిని శ్రద్ధగా వినిపించుకున్న ఇఒ తగిన విధంగా సహకారం అందిస్తామని, ఈ యాత్రలో పాల్గొనేవారికి వసతి, దర్శనం కల్పిస్తామని భరోసా కల్పించారన్నారు. మా యాత్రకు టిటిడి సహకారం అందించనుండటం ట్రస్ట్ అంకితభావ సేవలకు నిదర్శనమని వేనుచుక్కల తెలిపారు. ప్రతినిధులతో కలసి మంగళవారం ఉదయం శ్రీవారిని దర్శించుకున్నారు. ఆలయం వెలుపల యాత్ర ఏర్పాట్లు గురించి మీడియాప్రతినిధులకు తెలిపారు.

# త్వరలో కర్నూలులో హైకోర్టు బెంచ్

**- రాష్ట్రానికి చంద్రబాబే బ్రాండ్ అంబాసిడర్: మంత్రి భరత్**



**తిరుమల, ఆగస్ట్ 20ప్రభాతవార్త ప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ లో టిడిపి కూటమి ప్రభుత్వం ఏర్పాటైన తరువాత అభివృద్ధివైపు అడుగులు వడివడిగా ముందుకు కదులుతున్నాయని, ఆ దిశలో కర్నూలులో హైకోర్టుబెంచ్ త్వరలోనే ఏర్పాటవుతుందని రాష్ట్రమంత్రి భరత్ తెలిపారు. ఆంధ్రకు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడే బ్రాండ్ అంబాసిడర్‌గా నిలిచారన్నారు. బాబు ఎక్కడ ఉంటే అభివృద్ధి అక్కడ జరుగుతుందని అన్నారు. చంద్రబాబు ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం చేయగానే పారిశ్రామికవేత్తలు ఏపిలో పెట్టుబడులు పెట్టడానికి ఆసక్తిచూపుతున్నారన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో హైదరాబాద్ అభివృద్ధి చంద్రబాబు ముందుచూపేనని, ఆయన నాటిన విత్తనమేనని ఉద్ఘాటించారు. మంగళవారం ఉదయం కుటుంబంతో కలసి తిరుమలకు వచ్చిన ఆయన విఐపి బ్రేక్‌లో స్వామివారిని దర్శించుకున్నారు. ఆలయ అధికారులు దర్శనం ఏర్పాట్లుచేసి, స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.

# ఆ తొమ్మిది రోజులు దాతలకు గదుల కేటాయింపు రద్దు

**- అక్టోబర్ 4న,12న దాతలకు దర్శనాలు లేవు**

**తిరుమల,ఆగస్ట్ 20ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగవైకుంఠం తిరుమలలో కొలువైన శ్రీవేంకటేశ్వరస్వామికి ఏడాదిలో తొమ్మిదిరోజులు వేడుకగా జరిపించే బ్రహ్మోత్సవాలను పురస్కరించుకుని తొమ్మిదిరోజులు దాతలకు గదుల కేటాయింపు టిటిడి రద్దుచేసింది. అక్టోబర్ 4వతేదీ నుండి 12వరకు సాలకట్ల వార్షిక బ్రహ్మోత్సవాలు జరుగుతాయి. భక్తుల సౌకర్యార్థం, పలురకాలుగా సేవలకు అవసరమైన నిధులు విరాళాల రూపంలో దాతలు వివిధ ట్రస్ట్‌లకు, పథకాలకు భారీగా వితరణ చేశారు. దాతలకు టిటిడి వసతి, దర్శనాల్లో అగ్రస్థానం కల్పిస్తుంది. ఈ నేపథ్యంలో బ్రహ్మోత్సవాలకు సామాన్యభక్తులు అశేషసంఖ్యలో విచ్చేస్తారు కావున దాతలకు ఎటువంటి సౌకర్యాలు కల్పించడం జరగదు. ఈ ఏడాది కూడా దాతలకు బ్రహ్మోత్సవాల సమయంలో గదుల కేటాయింపు టిటిడి రద్దుచేసింది. అలాగే అక్టోబర్ 4వ తేదీ శుక్రవారం ధ్వజారోహణం, 12వతేదీ శనివారం చక్రస్నానం రోజుల్లో దర్శనాలు కూడా ఉండవని టిటిడి తెలిపింది. మిగిలిన రోజుల్లో దాతలకు స్వామివారి దర్శనం కల్పిస్తారు. దాతలు ఈ విషయాలను గమనించి సహకరించాలని టిటిడి విజ్ఞప్తి చేసింది.

# తిరుపతి జిల్లాలో పరిశ్రమల ఏర్పాటు ఆనందదాయకం

**-సెల్‌కాన్ సిఎండి గురుస్వామినాయుడు**

**తిరుమల,ఆగస్ట్ 20ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్‌లో పరిశ్రమల ఏర్పాటుకు అనువైన పరిస్థితి ఉందని, తిరుపతి జిల్లాలో కొత్త పరిశ్రమలు వస్తుండటం సంతోషమని సెల్‌కాన్ మొబైల్స్ ఎండి గురుస్వామి నాయుడు తెలిపారు. మంగళవారం కుటుంబంతో కలసి ఆయన స్వామిని దర్శించుకున్నారు.



# సిఎం చంద్రబాబునాయుడు స్పీడ్‌డూయింగ్ బిజినెస్ అద్భుతం

## ఇసిఎల్ ఎండి సురేష్ కండేవాల్



ఇసిఎల్ సమావేశంలో పాల్గొన్న కండేల్‌వ్వాల్, జిల్లా కలెక్టర్ ఎస్ వెంకటేశ్వర్లు

**శ్రీకాళహస్తిరూరల్,ఆగస్టు 20 ప్రభాతవార్త** ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ప్రకటించిన నూతన పారిశ్రామిక పాలసీ 'స్పీడ్ డూయింగ్ బిజినెస్'విధానం ప్రసంశనీయమని ఇసిఎల్ ఎండి సురేష్ కండేవాల్, జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్ వెంకటేశ్వర్లు అన్నారు. మంగళవారం శ్రీకాళహస్తి మండలంలోని ఎలక్ట్రోస్టీల్ కాస్టింగ్ లిమిటెడ్ కంపెనీ చేపట్టిన సిఎస్ ఆర్ నిధులతో చేపట్టిన సామాజిక కార్యక్రమాల అభివృద్ధి సభలో వక్తలు ఈ అభిప్రాయాలను వ్యక్తం చేసారు. ఇసిఎల్ 25వ వార్షికోత్సవంను అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఎస్ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ పరిశ్రమల ప్రాంతాల్లోని యువతలో స్కిల్ డెవలప్‌మెంట్ పెంచే ఇంటింటి సర్వే కార్యక్రమాలు చేపట్టాలన్నారు. పబ్లిక్ ప్రైవేటు భాగస్వామ్యంతో సామాజిక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాలని కలెక్టర్ పిలుపు నిచ్చారు.

**యువతలోని ప్రతిభను వెలికి తీయటానికి సిఎం చొరవ:** ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన బహిరంగ సభలో జిల్లా కలెక్టర్ డాక్టర్‌ఎస్ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఆయా పరిశ్రమల పరిధిలోని యువతలో నిగూఢంగా ఉన్న ప్రతిభను వెలికి తీసి ఉపయోగించుకొనుటకు సామాజికాభివృద్ధికి ఉపయోగపడేలా చేసుకుంటున్నారన్నారు. యువతలో స్కిల్ డెవలప్‌మెంట్ పెంపొందించి తద్వారా ఉపాధి అవకాశాలు కల్పించేలా చేయాలని లక్ష్యంగా ప్రణాళికలు రూపొందించి అమలు చేయటం అభినందనీయం అన్నారు. శ్రీకాళహస్తిలోని ఎలక్ట్రోరల్ స్టీల్ కాస్టింగ్ ప్లాంట్ నందు నిరుద్యోగ యువతకు చదువు పూర్తిగా మానేసిన యువతకు శిక్షణ ఇచ్చి వారికి కంపెనీలో ఉపాధి అవకాశాలు కల్పించాలని మేనేజ్‌మెంట్‌కు కలెక్టర్ సూచించారు. ముఖ్యమంత్రి పబ్లిక్ ప్రైవేటు పార్టనర్ షిప్ విత్ పీపుల్ ఇవ్వాల్మెంట్ విధానంలోపలు కార్యక్రమాలు చేపట్టాలని కోరారు. ఈజ్‌ఆఫ డూయింగ్ బిజినెస్ మాత్రమే కాదని స్పీడ్ ఆప్ బిజెనెస్ కూడా చాలా ముఖ్యం అని ముఖ్యమంత్రి సూచించారని కలెక్టర్ వివరించారు. త్వరలో స్కిల్ సెన్సెస్ జరపనున్నట్లు తెలిపారు.

**సామాజిక కార్యక్రమాలకు ప్రాధాన్యత : ఖండేవాల్** సామాజిక కార్యక్రమాలకు ఇసిఎల్ చొరవ చూపుతుందని ఎసిఎల్ మేనేజింగ్ డైరెక్టర్ సురేష్ ఖండేల్వాల్ అన్నారు. సిఎస్‌ఆర్ కార్యక్రమాల ద్వారా శ్రీకాళహస్తి, పరిసర ప్రాంతాల్లోని ప్రజలకు స్వయం ఉపాధి శిక్షణ కార్యక్రమాలు చేపట్టిన వారికి జీవనోపాధిని కల్పించటం, వైద్య ఆరోగ్యపరమైన సేవా కార్యక్రమాలు, మహిళా సాధికారతను పెంపొందించే పలు కార్యక్రమాలు చేపడుతున్నామని గత కొన్ని సంవత్సరాలుగా కంటి పరీక్షా శిబిరాలు నిర్వహిస్తున్నట్లు వివరించారు. గ్రామాల్లో ఆర్వోప్లాంట్ల ఏర్పాటు ప్రతిభ కనబరచిన విద్యార్థిని విద్యార్థులకు ప్రశంసా పత్రాలతోపాటు ప్రోత్సాహకాలను అందిస్తున్నట్లు కలెక్టర్ దృష్టికి తెచ్చారు. ఎసిఎల్‌లో 6వేల మంది కార్మికులు ఉద్యోగులు పని చేస్తున్నారని సురేష్ ఖండేల్వాల్ వివరించారు. సుమారు 300 పశువులను కబేళాలలకు తరలించకుండా వాటి సంరక్షణకు గోశాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

కరోనా సమయంలో ఆక్సిజన్ ప్లాంట్ ఏర్పాటు చేసి సామాజిక సేవాకార్యక్రమాలుగా అందించామని వివరించారు. శ్రీకాళహస్తిలోని ఇసిఎల్ సీనియర్ జనరల్‌మేనేజర్ దొరైరాజ్ మాట్లాడుతూ తమ కంపెనీ ఒక్క వ్యాపార పరంగానూ, వ్యాపార ధోరణితో కాకుండా సామాజిక బాధ్యతలను తీసుకున్నామన్నారు.

# పూర్ణాహుతితో పవిత్రోత్సవాలు సంపూర్ణం


ఆలయ ఈవోకు, దాతలు నిత్యాన్నదాన విరాళం అందచేస్తున్న దృశ్యం


ఆశీర్వచన మండపంలో కమిటీ కుర్రోళ్లు చిత్రబృందానికి అమ్మవారి చిత్రపటం అందచేస్తున్న ఆలయ ఈవో

**ఇంద్రకీలాద్రి, ఆగస్టు 20, ప్రభాత'వార్త' :** దుర్గమ్మ ఆలయంలో 18 నుండి 20 వరకు 3రోజులు పవిత్రోత్సవాలు పరిపూర్ణమైన సందర్భంగా మంగళవారం కూష్మాండబలి, 10.30 గంటలకు పూర్ణాహుతి, కలశోద్వాశన, మార్జన, మహదాశీర్వచనముతో ఆలయ వేద పండితులు కార్యక్రమం పరిపూర్ణం గావించారు. ఆలయ ఈవో కెఎస్ రామారావు దంపతులు కార్యక్రమంలో పాల్గొన్నారు. అలాగే 23న నిర్వహించే శ్రీ వరలక్ష్మి వ్రతాలకుఆర్జితసేవ అనంతరం ఉచిత సేవకు హాజరయ్యేవారు అప్లికేషన్లు స్వీకరించవలసినదిగా ఆహ్వానించారు

**- దుర్గమ్మ సేవలో కమిటీ కుర్రోళ్లు చిత్రబృందం :** దుర్గమ్మ ను మంగళవారం చిత్రనటి, నిర్మాత కొణిదెల నిహారిక కమిటీ కుర్రోళ్లు చిత్రబృందంతో సహా అమ్మవారికి ఆలయమునకు రాగా, ఆలయాధికారులు వీరికి స్వామి అమ్మవార్ల దర్శనానంతరం వేదాశీర్వచనం అందచేసి అమ్మవారి శేషవస్త్రం, ప్రసాదము, చిత్రపటము అందచేశారు.

**- నిత్యన్నదాన పథకమునకు విరాళం :** శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానంలో నిత్య అన్నదాన పథకమునకు రాజమండ్రి, వెంకటేశ్వరనగర్‌కు చెందిన బూరుగుపల్లి శ్రీనివాసరావు రూ.1,25,000/-లు, బి వెంకట్ తిమ్మరాజు గారి పేరున రూ.1,25,000/-లు, బి.శివరామకృష్ణ ప్రసాద్ మరియు బూరుగుపల్లి శ్రీ రామారావు పేరున రూ.1,25,000/-లు, నితీష్ కృష్ణ పేరున రూ.1,25,000/-లు మొత్తం రూ.5,00,000/- లు అన్నదాన విరాళమును ఆలయ ఈవో కెఎస్ రామారావుకు అందచేశారు. దాతలకు శ్రీ స్వామి అమ్మవార్ల దర్శనానంతరం వేదపండితులు ఆశీర్వచనం చేసి అమ్మవారి చిత్రపటం, శేషవస్త్రం, ప్రసాదము అందచేశారు.

# భూవివాదాలను త్వరగా పరిష్కరించండి

## మంత్రి నారా లోకేష్ 'ప్రజాదర్బార్'కు క్యూ కట్టిన ప్రజలు



**మంగళగిరి,ఆగస్టు 20,ప్రభాతవార్త :** భూవివాదాలపై ప్రజల నుండి ఎక్కువ విజ్ఞప్తులు వస్తున్నందున ఆయా సమస్యల సత్వర పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని విద్య,ఐటి,ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ ఆదేశించారు. ఉండవల్లిలోని నివాసంలో 28వ రోజు మంత్రి నారా లోకేష్ ప్రజాదర్బార్‌కు మంగళగిరితోపాటు రాష్ట్రవ్యాప్తంగా ప్రజలు పెద్దఎత్తున తరలివచ్చారు. తమ సమస్యలను విన్నవించారు. ఆయా విజ్ఞప్తులను పరిష 2రిస్తామని మంత్రి హామీ ఇచ్చారు. అమరావతి నిర్మాణం కోసం పెదవడ్లపూడికి చెందిన 40మంది వృద్ధులు కలసి సేకరించిన రూ.28వేల విరాళాన్ని ప్రజాదర్బార్‌లో మంత్రి లోకేష్‌ను కలసి అందజేశారు. ఈ సందర ్భంగా వారికి మంత్రి అభినందనలు తెలిపారు. మంగళగిరి నియోజకవర్గం నుంచి వచ్చిన విన్నపాలు చెరువు ఆక్రమణలు తొలగించండి. -పెదవడ్లపూడికి చెందిన రైతులు మంత్రి నారా లోకేష్ ను కలసి వైకాపా అండతో గ్రామంలోని ఉప్పలపాటి చెరువు కట్టను కొంతమంది ఆక్రమించారని, దీంతో వ్యవసాయ పనులకు తీవ్ర ఆటంకం ఏర్పటుతోందని ఫిర్యాదు చేశారు. ఆక్రమణలు తొలగించి రహదారి సౌకర్యం కల్పించాలని విజ్ఞప్తి చేశారు. -దివ్యాంగుడైన తనకు ఎలాంటి ఆధారం లేదని, ఆరి ్థక సాయం చేసి ఆదుకోవాలని మంగళగిరికి చెందిన షేక్ మౌలాలి విజ్ఞప్తిచేశారు. -బికామ్ కంప్యూటర్స్ చదివిన తనకుఉద్యోగం కల్పించి ఆదుకోవాలని దుగ్గిరాలకు చెందిన చల్లపల్లి వినోద్‌కుమార్ విజ్ఞప్తి చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా వచ్చిన వినతులు మాజీమంత్రి కాకాణి అండతో భూమిని కబ్జా చేశారు. -నెల్లూరు జిల్లా సైదాపురం రెవెన్యూ పరిధిలో వంశపారంపర్యంగా వచ్చిన తన రెండెకరాల భూమిని మాజీమంత్రి కాకాణి గోవర ్ధన్‌రెడ్డి అండతో కబ్జాచేశారని, విచారించితగిన న్యాయం చేయాలని నెలూ ్లరుకు చెందిన రావిళ్ల శ్రీనివాస నాయుడు విజ్ఞప్తిచేశారు. -పోలీయో వ్యాధితో మంచానికే పరిమితమైన తనకు ఆర్థికసాయం చేసి ఆదుకోవాలని గుంటూరు జిల్లా తెనాలికి చెందిన ఎమ్. మల్లి కార్జునరావు విజ్ఞప్తి చేశారు -పుట్టుకతో దీర్ఘ కాలిక చర ్మవ్యాధి బారిన పడిన తమ కుమారుడికి పెన్షన్ మంజూరు చేసి ఆదుకోవాలని పల్నాడు జిల్లా సత్తెనపల్లికి చెందిన మద్దిగుంట జగదీష్ చంద్రప్రసాద్ కోరారు. -స్టీల్ ఎక్ ్సచేంజ్ ఇండి యా లిమిటెడ్ యాజ మాన్యం సేకరించిన 18సెంట్ల స్థలానికి నష్టపరి హారం చెల్లించ లేదని విచారించి తగిన న్యాయం చేయాలని విజయవాడకు చెందిన కళ్ళేపల్లి కృష్ణ విజ్ఞప్తి చేశారు. పార్ట్‌టైమ్ జాబ్ ఆశచూపి నకిలీ బ్యాంక్ అకౌంట్ ద్వారా రూ. 16లక్షల వరకు సైబర్ మోసానికి పాల్ప డ్డారని, విచారించి తగిన న్యాయం చేయాలని తిరుపతి జిల్లా కామకూరుకు చెందిన వి.గురేష్ విజ్ఞప్తి చేశారు.

# కవిత బెయిల్ పిటిషన్‌పై విచారణ వాయిదా

**హైదరాబాద్, ఆగస్టు 20, ప్రభాతవార్త:** ఢిల్లీ లిక్కర్ స్కాంలో అరెస్టయి తీహాడ్ జైల్లో వున్న బిఆర్ఎస్ ఎంఎల్సి కవిత బెయిల్ పిటిషన్‌పై సుప్రీం కోర్టులో విచారణ మరోసారి వాయిదా పడింది. గత వారం కవిత పిటిషన్‌పై విచారించిన సుప్రీం కోర్టు దీనిపై కౌంటర్ దాఖలు చేయాలని సిబిఐ. ఈడీని ఆదేశించడం తెలి సిందే. అయి తే ఇందులో సిబిఐ మాత్రమే కౌంటర్ దాఖలు చేయగా ఈడీ దాఖలు చేయలేదు. కవిత బెయిల్ పిటిషన్‌పై మంగళవారం జరిగిన విచారణ సందర్భంగా ఈడీ తరపు న్యాయవాదులు హాజరై తమకు మరింత గడువు కావాలని సుప్రీం కోర్టును కోరారు. ఈ నెల 23వ తేదీలోపు కచ్చితంగా కౌంటర్ దాఖలు చేయాలని సుప్రీం కోర్టు ఈ డీని ఆదేశించింది. అనంతరం దీనిపై తదుపరి విచారణను ఈ నెల 27వ తేదీకి వాయిదా వేసింది. కవిత బెయిల్ పిటిషన్‌పై సుప్రీం కోర్టులో మంగళవారం జరిగిన విచారణపై బిఆర్ఎస్ శ్రేణులు ఆశతో ఎదురుచూసినా నిరాశ తప్పలేదు. కవితకు బెయిల్ వస్తుందని వారు ఎదురుచూసినా చివరకు విచారణ వాయిదా పడడంతో వారు నిరాశ చెందారు.

**కేజ్రీవాల్ కస్టడీ మరోవారం పొడిగింపు :** ఇదిలావుండగా ఢిల్లీ లిక్కర్ స్కాంలో అరెస్టయి తీహాడ్ జైల్లోనే వున్న ఢిల్లీ సిఎం అరవింద్ కేజ్రీవాల్ జుడిషియల్ కస్టడీని ఢిల్లీ హైకోర్టు మరో వారం రోజులు పొడి గించింది. కేజ్రీవాల్ కస్టడీ ముగియడంతో జైలు అధికారులు మంగళవారం నాడు వర్చువల్ ద్వారా ఢిల్లీ హైకోర్టు న్యాయమూర్తి ఎదుట హాజరు పరిచారు. ఈ కేసును విచారించిన న్యాయమూర్తి కేజ్రీవాల్ రిమాండును ఈ నెల 27వ తేదీ వరకు పొడిగించారు. కేజ్రీవాల్‌కు మధ్యంతర బెయిల్‌ను రెండవసారి ఇచ్చేందుకు ఢిల్లీ హైకోర్టు సహా సుప్రీం కోర్టు నిరాకరించిన సంగతి తెలిసిందే.

## ప్రైవేటు రుణాలకు వడ్డీ రేటు ఖరారు మనీ లెండర్స్ యాక్ట్‌పై సర్కార్ దృష్టి

**హైదరాబాద్, అగస్టు 20, ప్రభాతవార్త:** అధిక వడ్డీలతో రైతుల నడ్డి విరుస్తున్న ప్రైవేటు వ్యాపారులు, సంస్థల ఆగడాలకు చెక్ పెట్టేందుకు రాష్ట్ర సర్కార్ సిద్ధమవుతోంది. రైతులకు ఇచ్చే పంట రుణాలకు ఎంత వడ్డీని వసూలు చేయాలనే దానిపై రేటును నిర్ణయించనుంది.

దీనికి సంబంధించి వడ్డీ వ్యాపారులు ఇష్టారాజ్యంగా వడ్డీ వసూలు చేయకుండా రైతులకు ఉపశమనం కలిగించేలా నిర్దిష్ట మార్గదర్శకాలను రూపొందించేందుకు కసరత్తు జరుగుతోంది.

# పారిశ్రామిక రంగంలో మహిళల పాత్ర కీలకం

## ఔత్సాహిక మహిళా పారిశ్రామిక వేత్తలకు ప్రభుత్వ మద్దతు

### చిన్న, మధ్య తరహా పరిశ్రమల శాఖ మంత్రి కొండపల్లి శ్రీనివాస్

**సచివాలయం. ఆగస్టు 20. ప్రబాతవార్త:** దేశ ఆర్థిక, సామాజిక అభివృద్ధికి చిన్న మధ్య తరహా పారిశ్రామిక రంగంలో మహిళల పాత్ర కీలకమని, పారిశ్రామిక రంగ స్వరూపాన్ని మార్చడంలో మహిళ పారిశ్రామిక వేత్తలకున్న సామర్థ్యాన్ని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం గుర్తించి అందుకు అనుగుణంగా చర్యలు చేపడుతుందని చిన్న మధ్య తరహా పరిశ్రమల శాఖ మంత్రి కొండపల్లి శ్రీనివాస్ అన్నారు. కె.యల్ విశ్వవిద్యాలయంలో రెండు రోజులు జరుగుతున్న జాతీయ స్థాయి మహిళా మేధో సంపత్తి వ్యాపార సదస్సును మంత్రి జ్యోతి ప్రజ్వలనతో ప్రారంభించారు. అనంతరం మంత్రి కొండపల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ ఔత్సాహిక మహిళా పారిశ్రామిక వేత్తల స్ఫూర్తికి మద్దతునివ్వడమే కాకుండా అనుగుణమైన వ్యవస్థను రూపొందించడానికి తమ ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. వ్యాపారంలో మహిళలకు సాధికారత కల్పించడం, వారికి అవసరమైన వనరులు, శిక్షణ మరియు ఆర్థిక సహాయాన్ని పొందేలా చేయడం కోసం రాష్ట్ర ప్రభుత్వం అనేక కార్యక్రమాలు, పథకాలను రూపొందిస్తుందన్నారు. పోటి మార్కెట్‌లో మహిళా పారిశ్రామిక వేత్తలు విజయం సాధించడానికి ప్రభుత్వం నుండి సహకారం ఎప్పుడూ ఉంటుందని మంత్రి హామీ ఇచ్చారు. వ్యాపార వాతావరణంలో మేధో సంపత్తి యొక్క ప్రాముఖ్యత ప్రపంచీకరణ నేపథ్యంలో వ్యాపార విజయానికి కీలకమైన సాధనంగా ఉందన్నారు. మహిళ విజయమే ప్రభుత్వ విజయమని, మహిళల ఎదుగుదల దేశం యొక్క అభివృద్ధికి గీటురాయి అన్నారు. ఈ సమ్మిట్ గొప్ప విజయాన్ని సాధించాలని వ్యవస్థాపక ప్రయాణంలో కొత్త శిఖరాలను చేరుకోవాలని ఆకాంక్షించారు. అనంతరం పలువురు రూపొందించిన నూతన ఆవిష్కరణలను మంత్రి పరిశీలించి అభినందించారు. ఈ సదస్సుల ఎలిప్ అధ్యక్షురాలు కన్నెగంటి రమాదేవి, నారీ శక్తి అవార్డు గ్రహీత కనకాల రమాదేవి, కె.యల్.యు కార్యదర్శి కోనేరు కాంచనలత, పారిశ్రామికవేత్త కె.శేషుబాబు, పలువురు ఔత్సాహిక మహిళా పారిశ్రామిక వేత్తలు, కె.యల్.యు సిబ్బంది, విద్యార్దినులు, తదితరలు పాల్గొన్నారు.

# కక్కలపల్లి టమోటా మార్కెట్‌లో అక్రమాలు తేల్చండి

## - డిఆర్ఓ రామకృష్ణారెడ్డిని కలిసిన సిపిఎం జిల్లా నేతల బృందం


డిఆర్ఓకు వినతిపత్రం అందజేస్తున్న దృశ్యం

**అనంతపురం, ఆగస్టు 20 ప్రభాతవార్త బ్యూరో** అనంతపురం రూరల్ మండలం కక్కలపల్లి వద్ద ఉన్న టమోటా మార్కెట్‌లో అక్రమాలు చోటు చేసుకుంటున్నాయని, విచారణ జరిపి తగిన చర్యలు తీసుకోవాలని, కష్టపడి పండించిన అన్నదాతలను ఆదుకోవానలి సిపిఎం జిల్లా కార్యదర్శి రాంభూపాల్ నేతృత్వంలో సిపిఎం నేతల బృందం మంగళవారం అనంతపురం డిఆర్ఓ రామకృష్ణారెడ్డి కలిసి వినతిపత్రం సమర్పించింది. ఆ వినతిపత్రంలో వివరాలు ఇలా ఉన్నాయి. అనంతపురం జిల్లాలో సుమారు 23 వేల హెక్టార్లలో టమోటా పంట సాగు చేస్తున్నారు. పండించిన పంటను రైతులు అనంతపురం నగరానికి సమీపంలో ఉన్న కక్కలపల్లి మ ఆర్కెట్,మదనపల్లి, పలమనేరు మార్కెట్లలో అమ్మకాలు జరుపుకుంటున్నారు. గతరెండు మూడు రోజులు కక్కలపల్లి మార్కెట్ వద్ద రైతులు పెద్ద ఎత్తున ఆందోళనలు చేస్తున్నారు. మండీ వారు వసూలు చేస్తున్న పది శాతం కమిషన్, అసోషియేషన్‌పేరిట లారీల నుండి చేస్తున్న భారం తమపై పడుతుందని, బయటి నుంచి వ్యాపారులను, లారీలను రానివ్వడం లేదని రైతులు చెబుతున్నారు. వీటిపై తమరు జోక్యంచేసుకుని సమగ్రంగా విచారణ జరిపించి పరిష్కరించాలని కోరుతున్నాము. అనంతపురంరూరల్‌లోని కక్కలపల్లి వద్ద 28 టమోటా మార్కెట్‌లో వ్యాపారస్తులు, లారీ అసోషియేషన్ యాజమాన్యాల మధ్య విభేదాలు రావడంతో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. టమోటా కొనుగోలులో కొందరి పెత్తనం జరుగుతున్నట్లు లారీ అసోషియేషన్ పేరుతో లారీకి రూ.500, స్తానిక మండీల మెయింటినెన్స్ పేరుతో 500 నుంచి 2500 వరకు అక్రమంగా వసూలు చేస్తున్నట్లు ఆరోపణలున్నాయి. వీటిపై రైతులు ఆందోళనకు దిగడంతో వ్యాపారస్తులు మూడు రోజుల నుంచి వేలం వేసే సమయంలో రైతులను ఇబ్బందులకు గురి చేస్తున్నారు. జిల్లాలో ఉన్న టమోటా రైతులకు గిట్టుబాటు ధర కల్పించి రైతులను ఆదుకోవడానికి ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని సీపీఎం జిల్లానేతలు కోరారు. ఈ సందర్భంగా వారు.. ప్రభుత్వమే టమోటా మార్కెట్ ఏర్పాటుచేసి రైతులకు గిట్టుబాటు ధర వచ్చే విధంగా చర్యలు తీసుకోవాలి, ప్రస్తుతం మార్కెట్‌లో తీసుకుంటున్న 10 శాతం కమిషన్‌ను గరిష్టంగా తగ్గించాలి, ధర తక్కువ ఉన్న సమయంలో కమీషన్ మూడు నాలుగు శాతానికి మించకుండా ఉండాలి, ఒకసారి వేలం వేసి ధర నిర్ణయించిన తర్వాత ధర తగ్గించకుండా చర్యలు తీసుకోవాలి, జిల్లాలో టమోటా పంట ఆధారిత పరిశ్రమలు ఏర్పాటు చేయాలి, మార్కెట్ శాఖ అధికారులు రెగ్యులర్‌గా పర్యవేక్షణ చేయాలి తదితరాలను డిమాండ్ చేశారు.

# సెప్టెంబర్ 14న జాతీయ లోక్ అదాలత్

## - రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ మెంబర్ సెక్రటరీ ఎమ్.బబిత



**సచివాలయం,ఆగస్టు 20,ప్రభాతవార్త :** రాష్ట్ర న్యాయసేవాధికార సంస్థ ఆధ్వర్యంలో వచ్చేనెల 14వ తేది రాష్ట్రవ్యాప్తంగా నున్న అన్ని న్యాయ స్థానాల ఆవరణలో జాతీయలోక్ అదాలత్ ను నిర్వహిస్తున్నట్లు రాష్ట్ర న్యాయ సేవాధికార సంస ్థ మెంటర్ సెక్రటరీ (డిస్ట్రిక్టు అండ్ సెషన్స్ జడ్జి) ఎం.బబితా తెలిపారు. జాతీయ న్యాయ సేవాధికార సంస్థ,రాష్ట్ర ఉన్నత న్యాయస్థానం ప్రధాన న్యాయమూర్తి,రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ ప్రధాన పోషకులు జస్టిస్ ధీరజ్‌సింగ్ ఠాకూర్ మరియు కార్యనిర్వాహక అధ్యక్షులు,న్యాయమూర్తి జస్టిస్ జి.నరేందర్ ఇందుకు సంబంధించి ఇప్పటికే ఆదేశాలను జారీచేయడం జరిగిందని ఆమె తెలిపారు. మంగళవారం రాష్ట్ర సచివాలయం దగ్గర్లోని రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ కార్యాలయంలో ఆమె పాత్రికేయులతో మాట్లాడుతూ కోర్టులో పెండింగ్‌లో ఉన్న అన్ని రకాల రాజీపడదగిన క్రిమినల్‌కేసులు,చెక్ బౌన్స్ కేసులు,మోటారు వాహన ప్రమాద నష్ట పరిహార కేసులు,లేబర్ కేసులు,సివిల్ కేసులు మరియు కోర్టుల ముందుకు రాని రాజీ పడదగిన తగాదాలు ఈ లోక్ అదాలత్ ద్వారా పరిష్కరించుకోవచ్చని ఆమె తెలిపారు. లోక్ అదాలత్ అవార్డులు లేని అంతిమతీర్పు,లోక్ అదాలత్ లో కేసులు పరిష్కరించుకోవటం ద్వారా సామరస్య పూర్వకమైన పరిష్కారాన్ని త్వరితగతిన పొందటంతో పాటు పెండింగ్‌లోఉన్న రాజీపడని కేసుల్లో చెల్లించిన కోర్టు ఫీజును కూడా వాపసు పొందవచ్చని ఆమె తెలిపారు. ప్రజలు కక్షిదారులు అందరూ తమ దగ్గరలోని కోర్టు ఆవరణల్లో నిర్వహించే జాతీయ లోక్ అదాలత్ లను సది ్వనియోగం చేసుకోవాలని ఆమె విజ్ఞప్తి చేశారు. న్యాయ సేవాధికార సంస్థ ద్వారా బడుగు,బలహీన వర్గాల వారు ఉచితంగా న్యాయ సేవలు పొందవచ్చని ఆమె తెలిపారు. రాష్ట్రంలోని ఏ ప్రాంతం నుండి అయినా వారి వారి సమస్యలను జాతీయ టోల్ ఫ్రీ నెంబర్ 15100కు తెలియజేసిన తగు సలహా సహాయము అందించడం జరుగుతుందన్నారు. ఏపి రాష్ట్ర న్యాయ సేవాధకార సంస్థ రాష్ట్రవ్యాప ్తంగా ఉన్న వివిధ న్యాయసేవాధికార సంస ్థల ద్వారా వివిధ న్యాయ సహాయ కార్యక్రమాలను నిర్వహిస్తున్నారన్నారు. మహిళలు,షెడ్యూలు కులములు మరియు తెగలు,పిల్లలు,కార్మికులు,మొదలైన వారు ఉచిత న్యాయ సహాయానికి అర్హులన్నారు. వీరితోపాటు సంవత్సర ఆదాయం మూడులక్షలకు మించనివారు కూడా అర్హులని ఆమె తెలిపారు. వివిధ ప్రభుత్వ,ప్రైవేట్ రంగాలకు చెందినవసతి గృహాల్లో నివసిస్తున్న జువైనల్స్,విభిన్న ప్రతిభావంతులు,వృద్ధులు,అనాధల సమస్యలతో పాటు వసతి గృహాల నిర్వహణలో ఏమైన లోపాలుంటే వాటి నివారణకు తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆమె తెలిపారు. జైళ్ళలో ఉన్న వారికి వృత్తి నైపుణ్య కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుంది. దాదాపు 93మంది ఖైదీలకు వృత్తి నైపుణ్య శిక్షణ ఇవ్వడం జరిగిందని ఆమె తెలిపారు.

# ప్రైవేటు రుణాలకు వడ్డీ రేటు ఖరారు మనీ లెండర్స్ యాక్ట్‌పై సర్కార్ దృష్టి

**హైదరాబాద్, అగస్టు 20, ప్రభాతవార్త:** అధిక వడ్డీలతో రైతుల నడ్డి విరుస్తున్న ప్రైవేటు వ్యాపారులు, సంస్థల ఆగడాలకు చెక్ పెట్టేందుకు రాష్ట్ర సర్కార్ సిద్ధమవుతోంది. రైతులకు ఇచ్చే పంట రుణాలకు ఎంత వడ్డీని వసూలు చేయాలనే దానిపై రేటును నిర్ణయించనుంది. దీనికి సంబంధించి వడ్డీ వ్యాపారులు ఇష్టారాజ్యంగా వడ్డీ వసూలు చేయకుండా రైతులకు ఉపశమనం కలిగించేలా నిర్దిష్ట మార్గదర్శకాలను రూపొందించేందుకు కసరత్తు జరుగుతోంది. ఇందుకు గాను గతంలో రూపొందించిన మనీ లెండర్స్ యాక్ట్‌ను పగడ్బందీగా అమలు చేయడంపై దృష్టి సారించింది. ప్రస్తుతం జాతీయ, గ్రామీణ బ్యాంకులు, ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘాలు పంట రుణాలకు వసూలు చేస్తున్నవడ్డీ రేటు గరిష్టంగా 1.5 శాతం నుండి 2 శాతం కన్నా ఎక్కువకూడదనే ప్రాథమిక నిర్ణయం తీసుకోనుంది.

# నేడు సినీనటుడు చిరంజీవి తిరుమలకు

## - రేపు పుట్టినరోజున శ్రీవారి ఆశీస్సులు

**తిరుమల,ఆగస్ట్ 20ప్రభాతవార్తప్రతినిధి:** మాజీకేంద్రమంత్రి, సినీనటుడు మెగాస్టార్ చిరంజీవి నేడు తిరుమలకు రానున్నారు. గురువారం ఆయన పుట్టినరోజు వేడుకలను తిరుమలలో ఏడుకొండలవేంకటేశ్వరస్వామి చెంత జరుపుకునేందుకు కుటుంబసభ్యులతో నేటి సాయంత్రం తిరుమలకు వస్తున్నారు. ఆయన గురువారం ఉదయం ఇక్కడే వెంకన్నను దర్శించుకుని ఆశీస్సులందుకోనున్నారు. ఈ సందర్భంగా తిరుమలలో పటిష్టభద్రత, ఏర్పాట్లు చేస్తున్నారు.

# జగనన్న కాలనీలో జంట అనుమానాస్పద మృతి

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, ఆగస్టు 20, ప్రభాతవార్త:** కాకినాడ జిల్లా జగ్గంపేట జగనన్న కాలనీలో గత ఆరు నెలలుగా భార్య భర్తలుగా ఉండే ఒక జంట మృతి స్థానికంగా కలకలం రేపింది. వారు నివాసం ఉండే ఇంటిలో సోమవారం త్రాడుకు వేలాడుతూ విగత జీవులుగా కనిపించారు. స్థానికులు, బంధువులు తెలిపిన వివరాల ప్రకారం..జగ్గంపేట టవర్ కాలనీకి చెందిన పిండి నానాజీ (25) కోటపాడుకు చెందిన కన్నబత్తుల సాయ ప్రసన్న (22) తో గత కొన్నేళ్లుఆ సహజీవనం చేస్తున్నాడు. గత ఆరు నెలలుగా జగనన్న కాలనీలోని వేర్వేరు ఇళ్లలో అద్దె కు ఉండేవారు. ఇటీవలే మూడు నెలల క్రితం ఒకే ఇంట్లో సహజీవనం సాగిస్తున్నారు. ఇరువురి మధ్య సోమవారం ఘర్షణ జరిగిందని స్థానికుల సమాచారం. వీరు తాళ్లతో ఉరి వేసుకోవడం వింతగా ఉందని చెప్తున్నారు. సమాచారం మేరకు స్థానిక పోలీసులు ఘటనా స్థలానికి చేరుకున్నారు. కేసు నమోదు చేసి మృతదేహాలకు పంచనామా నిర్వహించి పోస్టుమార్టం నిమిత్తం పెద్దాపురం ప్రభుత్వాసు పత్రికి తరలించారు. జగ్గంపేట ఎస్సై రఘు నందన్ రావు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# సిబిఐ రైల్వే లంచం కేసులో మరో ముగ్గురికి మధ్యంతర బెయిల్

## సొంతపూచీ కత్తుపై.. షరతులతో బెయిల్ మంజూరు

**గుంతకల్లు రైల్వే, ఆగస్టు 20 ప్రభాతవార్త** రైల్వే గుత్తేదారుల నుంచి అక్రమంగా లంచం తీసుకుంటూ పట్టుబడ్డారన్నఆరోపణలపై జులై 05న సిబిఐ అరెస్టు చేసిన కేసులో మరో ముగ్గురు నింధితులకు, సొంత పూచికత్తుపై షరతులతో కూడిన మధ్యంతర బెయిల్‌ను హై కోర్టు న్యాయమూర్తి డా.వి.ఆర్‌కె.కృపాసాగర్ మంగళవారం మంజూరు చేశారు. తదుపరి విచారణను రెండు వారాలకు వాయిదా వేశారు. ఈ కేసులో ఇప్పటికే నింధితులైన ఏ-1, ఏ-2లకు ( ఈ నెల 02న మధ్యంతర బెయిల్ మంజూరైన విషయం తెలిసిందే). ఇదే కేసులో ఏ-03 నింధితుడికి కూడా అవినీతి నిరోధక చట్టం 1988, సెక్షన్ 17-ఏ కింద మధ్యంతర బెయిల్ మంజూరు క ఆగా, మిగిలిన మరో ఇద్దరు ఏ-04, ఏ-05 నింధితులకు రెగ్యులర్ బెయిల్ మంజూరు చేసింది. వీరితోపాటు నింధితులైన మరో ఇద్దరు గుత్తేదారులకు కూడా హైకోర్టు బెయిల్ మంజూరు చేసినట్లు హై కోర్టు వర్గాల సమాచారం. ఏ-03, ఏ-04, ఏ-05 నింధితులు ఒక్కొక్కరు రూ.30వేల రూపాయలు చొప్పున కర్నూలులోని సిబిఐ కోర్టులో డిపాజిట్ చేయడంతోపాటు ఒక్కొక్కరు ఇద్దరేసి ష్యూరిటీలను ఇవ్వాల్సి ఉంటుంది. ఈ ముగ్గురు నింధితులు కూడా ప్రతి శుక్రవారం ఉదయం 11:00 గంటల నుంచి మధ్యాహ్నం 2:00 గంటల వరకు సిబిఐ కై విచారణ నిమిత్తం అందుబాటులో ఉండాలని, అధికారిక విషయాలలో, పరిపాలన పరమైన అంశాలలో ఎలాంటి జోక్యం చేసుకోరాదని, న్యాయమూర్తి నింధితులను ఆదేశించారు.

21-8pg5.qxd:21-8pg5.qxd 1/1/02 5:56 AM Page 1




# హార్యానా ఎన్నికల్లో ఫొగాట్ సిస్టర్స్ పోరు





**చండీఘడ్,ఆగస్టు 20 :** హర్యానా ఎన్నికల్లో వినేశ్ ఫొగాట్ పోటీ చేసే అవకాశాలున్నట్లు తెలుస్తోంది. సోదరి బబిత ఫొగాట్‌పై ఆమెను నిలబెట్టేందుకు సన్నాహాలు జరుగుతున్నట్లు సమాచారం. అధిక బరువు కారణం అనర్హత వేటు పడడంతో స్టార్ రెజ్లర్ వినేశ్ ఫొగాట్ ఒలింపిక్స్ కల చెదిరింది. అనంతరరం భారమైన హృదయంలో కుస్తీకి వీడ్కోలు పలికింది. దీంతో ఆమె భవిష్య ప్రయాణం ఏంటంటే దానిపై సర్వత్రా ఆసక్తి నెలకొంది. ఈ క్రమంలోనే ఆమె ప్రత్యక్షరాజకీయాల్లో రానున్నట్లు తాజాగా వార్తలు వెలువడుతున్నాయి. హరియాణా అసెంబ్లీ ఎన్నికల్లో ఆమె పోటీ చేసే అవకాశాలున్నట్లు తెలుస్తోంది. తన సోదరి బబిత ఫొగాట్‌పై ఆమెను నిలబెట్టేందుకు సన్నాహాలు జరుగుతున్నట్లు సమాచారం. 'అవును ఆమె రాజకీయాల్లోకి ఎందుకు రాకూడదు. హరియాణా అసెంబ్లీ ఎన్నికల్లో వినేశ్ వర్సెస్ బబితా ఫొగాట్ పోటీ ఉండొచ్చు. రాజకీయాల్లోకి రాబోనని గతంలో ఆమె ప్రకటించింది. అయితే, ఇప్పటికే కొన్ని రాజకీయ పార్టీలు ఆమెను సంప్రదించి సర్ది చెప్పే ప్రయత్నాలు చేస్తున్నాయి. ఏ పార్టీలో చేరనున్నారనేది మాత్రం ప్రస్తుతానికి స్పష్టత లేద్ను అని ఫొగాట్ కుటుంబానికి అత్యంత సన్నిహిత వర్గాలు మీడియాకు వెల్లడించాయి. అంతేగాక మరో రెజ్లర్ బజరంగ్ పునియా కూడా ఆ అసెంబ్లీ ఎన్నికల్లో పోటీచేసే అవకాశాలున్నట్లు తెలిపాయి. ఇటీవల వినేశ్ ఫొగాట్ కూడా అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేసే అవకాశాలున్నట్లు తెలిపాయి. ఇటీవల వినేశ్ ఫొగాట్ స్వదేశానికి చేరుకున్న సమయంలో ఎయిర్‌పోర్టువద్ద కాంగ్రెస్ ఎంపీ దీపిందర్ హుడా ఆమెను సాదరంగా స్వాగతించిన సంగతి తెలిసిందే. గతంలోనూ దీపిందర్ హుడా మాట్లాడుతూ వినేశ్‌ను రాజ్యసభకు పంపాలనే అభిప్రాయం వ్యక్తంచేశారు. ఈ క్రమంలోనేఆమె కాంగ్రెస్‌లో చేరొచ్చనే ఉహాగానాలు వినిపిస్తున్నాయి. గతంలో వినేశ్ సోదరి బబితా 2019లో బీజేపీలో చేరిన సంగతితెలిసిందే. ఆ ఏడాదిలో జరిగిన దాద్రి స్థానంనుంచి పోటీ చేసిన ఓటమి పాలయ్యారు. త్వరలో జరగబోయే ఎన్నికల్లో మరో సారి ఆమెకు కమలం పార్టీ టికెట్ ఇవ్వనున్నట్లు ప్రచారం జరుగతోంది. ఒకవేళ తాజా కథనాలు నిజమైతే ఈ సారి హరియాణా అసెంబ్లీ ఎన్నికల్లో ఫొగాట్ సిస్టర్స్ పోరు దేశవ్యాప్తంగా ఆకస్తికరంగా మారనుంది. హరియాణాలో అక్టోబర్ 1న అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి.



## ఎంపాక్స్ 'కొవిడ్' కాదు..

### వ్యాప్తి నియంత్రించొచ్చు: డబ్ల్యుహెచ్ఓ

**న్యూఢిల్లీ, ఆగస్టు 20:** కరోనా సృష్టించిన కలవరాన్ని మరిచిపోతున్న తరుణంలో తాజాగా ఎంపాక్స్ కలకలం రేపుతోంది. ఆఫ్రికా దాటి పలు దేశాలకు ఈ వైరస్ వ్యాప్తి చెందుతోంది. ఈ ఆందోళన సమయంలో ప్రపంచ ఆరోగ్య సంస్థ చెప్పిన మాట కాస్త ఊరటనిస్తోంది. ఎంపాక్స్ కొవిడ్ కాదని, దాని వ్యాప్తిని నియంత్రించవచ్చని తెలిపింది. డబ్ల్యుహెచ్ఒలో యూరప్ రీజినల్ డైరెక్టర్‌గా విధులు నిర్వహిస్తున్న హాన్స్ క్లుగే మీడియాతో మాట్లాడుతూ ఎంపాక్స్ వ్యాప్తిని నియంత్రించేందుకు, నిర్మూలించేందుకు నిర్ణయాత్మక చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ సమయంలో ప్రపంచం స్పందించే తీరు కీలకమని వ్యాఖ్యానించారు. దీనిని కలిసికట్టుగా ఎదుర్కోవాలి. మనం ఈ వైరస్‌ను నియంత్రిస్తామా మరోసారి నిర్లక్ష్యం, భయం వైపు వెళ్లామా అనేది మన స్పందనపై ఆధారపడి ఉంటుంది. రానున్న ఏళ్లలో ఐరోపా, ప్రపంచానికి ఇది మరో పరీక్షే' అని హెచ్చరించారు. ఇదిలా ఉంటే మంకీపాక్స్‌పై పూర్తిస్థాయిలో అప్రమత్తంగా ఉండాలని దేశంలోని అంతర్జాతీయ విమానాశ్రయాలకు కేంద్ర ఆరోగ్యశాఖ ఆదేశాలు జారీ చేసిన సంగతి తెలిసిందే. అంతేకాదు బంగ్లాదేశ్, పాకిస్తాన్ సరిహద్దుల్లోని నౌకాశ్రయాల దగ్గర కూడా నిఘా పెంచాలని, మంకీపాక్స్ లక్షణాలు ఉన్న వారెవరైనా కనిపిస్తే వెంటనే తెలపాలని పేర్కొంది. మంకీపాక్స్ వైరస్ సోకిన వారిని ఐసోలేషన్‌లో ఉంచేందుకు, చికిత్స చేసేందుకు వీలుగా దేశ రాజధాని ఢిల్లీలోని రామ్‌మనోహర్‌లోహియా, సఫ్దర్‌జంగ్, లేడీ హార్డింగ్ ఆసుపత్రులను ఆరోగ్యమంత్రిత్వశాఖ గుర్తించింది. రాష్ట్రప్రభుత్వాలు కూడా మంకీపాక్స్ నోడల్ కేంద్రాలుగా తమ పరిధిలోని కొన్ని ఆసుపత్రులను గుర్తించాలని పేర్కొంది. ప్రపంచ ఆరోగ్య సంస్థ గణాంకాల ప్రకారం 2022 నుంచి ఇప్పటి వరకు 116 దేశాలకు ఎంపాక్స్ వైరస్ విస్తరించింది. మొత్తం 99,176 కేసులు నమోదయ్యాయి. ఇటీవల కాంగోలో వేగంగా వ్యాపిస్తోంది. ఈ యేడాది ప్రపంచవ్యాప్తంగా ఇప్పటికే 15,600 కేసులు నమోదు కాగా 537మరణాలు సంభవించాయి. భారత్‌లో 2022నుంచి ఇప్పటివరకు 30 ఎంపాక్స్ కేసులు రికార్డయ్యాయి. మార్చి 2024లో చివరి కేసు గుర్తించినట్లు కేంద్ర ప్రభుత్వం వెల్లడించింది. ఆ తర్వాత దేశంలో ఎటువంటి ఎంపాక్స్ కేసులు కొత్తగా నమోదు కాలేదని తెలిపింది. మరోపక్క పొరుగున ఉన్న పాకిస్థాన్‌లో నలుగురిలో ఈ వైరస్‌ను గుర్తించారు.



## జమ్మూ కాశ్మీర్‌లో నేడు ఖర్గే, రాహుల్ పర్యటన

**న్యూఢిల్లీ, ఆగస్టు 20:** జమ్మూ కాశ్మీర్ అసెంబ్లీకి ఎన్నికల నగారా మోగింది. ఈ అసెంబ్లీ ఎన్నికల్లో గెలుపు కోసం ఆ రాష్ట్రంలోని ప్రాంతీయ పార్టీలే కాదు జాతీయ పార్టీలు సైతం వ్యూహాత్మంగా పావులు కదుపుతున్నాయి. అలాంటి వేళ.. ఈ నెల 21, 22 తేదీల్లో జమ్మూ కాశ్మీర్‌లో కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గేతోపాటు ఆ పార్టీ అగ్రనేత రాహుల్‌గాంధీ పర్యటించనున్నారు. జమ్మూ, శ్రీనగర్‌లోని పార్టీ కీలక నేతలతోపాటు పార్టీ శ్రేణులతో వారు భేటీ కానున్నారు. ఈ ఎన్నికల్లో పార్టీ విజయావకాశాల కోసం తీసుకోవాల్సి న చర్యలపై వారితో వీరిరువురు చర్చిస్తారు. ఈ మేరకు పార్టీ ప్రధాన కార్యదర్శి కెసి వేణుగోపాల్ ఎక్స్ వేదికగా వివరించారు. బుధవారం మధ్యాహ్నం ఖర్గే, రాహుల్ జమ్మూ చేరుకుంటారు. అనంతరం వారు పార్టీ శ్రేణులతో సమావేశవుతారు. ఆ తర్వాత శ్రీనగర్ చేరుకుని పార్టీ కీలక నేతలతో భేటీ కానున్నారని వివరించారు. ఈ ఎన్నికల్లో ఇతర పార్టీలతో కాంగ్రెస్‌పార్టీ జత కట్టే అవకాశముందని కెసి వేణుగోపాల్ స్పష్టం చేశారు. అధికారంలోకి రాకుండా బిజెపిని నియంత్రించే క్రమంలో ఈ నిర్ణయం తీసుకునే అవకాశముందని పేర్కొన్నారు. మరోవైపు నాలుగు రాష్ట్రాలు.. హర్యానా, మహారాష్ట్ర, జమ్మూ కాశ్మీర్, జార్ఖండ్ అసెంబ్లీలకు ఎన్నికలు జరగనున్నాయి.

# థానెలో ఇద్దరు చిన్నారులపై లైంగిక దాడి

### నలుగురు పోలీసుల సస్పెన్షన్

### స్కూలు ప్రిన్సిపాల్, టీచర్, అటెండెంట్ కూడా..

### బద్లాపూర్ రైల్వేస్టేషన్‌వద్ద విద్యార్థుల తల్లితండ్రుల ఆందోళన



**థాణె, ఆగస్టు 20:** దేశవ్యాప్తంగా వివిధప్రాంతాల్లో అన్నెం పున్నెం ఎరుగని చిన్నారులపై అకృత్యాలు పెరిగిపోతున్నాయి. నాలుగేళ్ల వయసున్న నర్సరీ బాలికలపై లైంగిక దాడి జరిగిందన్న ఆరోపణలపై విద్యార్థుల ఆగ్రహావేశాలు కట్టలు తెంచుకున్నాయి. వేలాదిగా నిరసనకారులు బద్లాపూర్ లోకల్ రైల్వే స్టేషన్‌కు చేరుకుని రైళ్లన్నింటినీ నిలిపివేసారు. ఆరుగంటలపాటు కొనసాగించిన ఈ నిరసన కారణంగా రైళ్ల రాకపోకలు ఆలస్యమయ్యాయి. నిందితులను ఉరితీయండి అంటూ పెద్దపెట్టున నినాదాలుచేసారు. ఈ ఘాతుకానికి 23 ఏళ్ల క్లీనర్ పాల్పడినట్లు దర్యాప్తులో తేలింది. అంతేకాకఉండా చిన్నారుల తల్లితండ్రులను పోలీస్ స్టేషన్‌లో ఎఫ్‌ఐఆర్ నమోదుచేయడంకోసం 11 గంటలకుపైగా వేచి చూడాల్సి వచ్చిందని ఆరోపించారు. ఈ ఘటనపై విచారణచేసిన పోలీసు ఉన్నతాధికారులు ముగ్గురుని సస్పెండ్‌చేసారు. కోల్‌కత్తాలో వైద్య విద్యార్థినిపై హత్యాచారం సంఘటన మరువకముందే దేశంలో పలుప్రాంతాల్లో ఇలాంటి సంఘటనలు నమోదవుతున్నాయి. యూపిలో ఒక నర్సుపై అత్యాచారంచేసిన ఘటన వెలుగులోకివచ్చింది. మహారాష్ట్ర అసెంబ్లీలోని ప్రతిపక్షనేత విజయ్ వడెట్టివార్ మాట్లాడుతూ ఈ సంఘటన కోల్‌కత్తా వైద్యవిదార్థిని హత్యాచారం కంటే హీనమైనదని పేర్కొన్నారు. మూడున్నరేళ్లు, నాలుగేళ్ల బాలికలపై ఈ ఘోరం జరిగిందని పోలీస్ స్టేషన్‌కువెళితే వారు 11 గంటలపాటు కూర్చోవాల్సి వచ్చిందని ఆయన విమర్శించారు. ఇందుకు మహిళా పోలీస్ అధికారిదే బాధ్యతని వెంటనే సస్పెండ్‌చేయాలని డిమాండ్‌చేసారు. కాగా విద్యాసంస్థలోని క్లీనింగ్ సిబ్బంది ఈఘాతుకానికి పాల్పడినట్లు తేలింది. అయితే నిందితుడిని కూడా పోలీసులు అరెస్టు చేసారు. స్కూలు యాజమాన్యం ప్రిన్సిపాల్, క్లాస్ టీచర్, మహిళా అటెండెంట్‌లను సస్పెండ్ చేసింది.

# లేటరల్ ఎంట్రీపై యుపిఎస్‌సి నియామకాల ప్రకటన రద్దు

### యుపిఎస్‌సి ఛైర్మన్‌కు లేఖ రాసిన కేంద్రమంత్రి



**న్యూఢిల్లీ, ఆగస్టు 20:** లేటరల్ ఎంట్రీ విధానంపై మరోసారి విపక్ష, స్వపక్షీయులనుంచి ఒత్తిడి ఎదురుకావడంతో యుపిఎస్‌సి ప్రకటించిన నేరుగా ఎంట్రీ పోస్టుల ప్రకటనను రద్దు చేయాల్సి వచ్చింది. లేటరల్ ఎంట్రీకోసం ఇచ్చిన ప్రకటనను రద్దుచేయాలనియుపిఎస్‌సి అధిపతి ప్రీతిసూదన్‌కు కేంద్ర మంత్రి జితేంద్రసింగ్ లేఖరాసారు. ప్రధానిమోడీనుంచి వచ్చిన ఆదేశాలమేరకు ఈనిర్ణయం తీసుకున్నట్లు అందులో పేర్కొన్నారు. సామాజిక న్యాయంపై మోడీ సర్కారు దృష్టిసారించిననేపథ్యంలో ఈ అంశాన్ని సమీక్షించాల్సి న అవసరం ఉందని అన్నారు. లేటరల్ ఎంట్రీ పద్ధతిలో 45 మంది సంయుక్త కార్యదర్శులు, ఉపకార్యదర్శులు డైరెక్టర్ల నియామకానికి యుపిఎస్సీ ఇటీవల దరఖాస్తులు ఆహ్వానించింది. దీన్ని కాంగ్రెస్ ఎంపి లోక్‌సభ విపక్షనేత రాహుల్ గాంధీ తప్పుపట్టారు. ఈచర్య జాతివ్యతిరేక చర్యగా అభివర్ణించారు. ఎస్సీ,ఎస్టీ, ఒబిసి వర్గాల రిజర్వేషన్లను లాక్కుంటున్నారని ఆరోపించారు. ఉన్నతస్థానాల్లో అణగారిన వర్గాలకు ఇప్పటికే ప్రాతినిధ్యం దక్కడంలేదని, దీన్ని మెరుగుపరిచే బదులు లేటరల్ ఎంట్రీద్వారా వారిని ఆ పదవులకు దూరంచేస్తున్నారని వాదించారు సమాజ్‌వాది, బిఎస్పీ సైతం ఈ విధానం వ్యతిరేకించాయి. బిజెపి తమ అనుయాయయులను పెద్దపదవుల్లో కూర్చోబెట్టేందుకు చేస్తున్న కుట్రగా పేర్కొన్నాయి. జాతివిద్రోహ చర్య అని ఎస్పీచీఫ్ అఖిలేష్ యాదవ్ చెపుతూ అక్టోబరు రెండున ఆందోళన చేపడతామని హెచ్చరించారు. బిఎస్పీ అధినేత్రి లేటరల్ ఎంట్రీలను రాజ్యాంగ విరుద్ధమైన చర్యగా అభివర్ణించారు. ప్రతిపక్షాల విమర్శలను బిజెపికూడా ధీటుగా తిప్పికొట్టింది. లేటరల్ ఎంట్రీ నియామకాల్లో పాటించే నిబంధనలను గుర్తుచేసే పలు ఆదేశాలను ఉటంకించింది. ఈ విధానంలోను రిజర్వేషన్లు కచ్చితంగా పాటించాలంటూ 2020లో కేంద్ర హోంశాఖ విడుదలచేసిన మెమోను గుర్తుచేసింది. రాహుల్ చెప్పేవన్నీ అవాస్తవాలని కొట్టివేసింది. కేంద్ర మంత్రి అశ్విని వైష్ణవ్‌కూడా మాట్లాడుతూ ఉన్నతోద్యోగాల్లో లేటరల్ ఎంట్రీపై కాంగ్రెస్ చేస్తున్న విమర్శలు ద్వంద్వ వైఖరిని సూచిస్తున్నాయి. ఈ విధానాన్ని తీసుకొచ్చింది గత యుపిఎ ప్రభుత్వమేనన్నారు. 2005లో వీరప్పమొయిలీ అధ్యక్షతన నియమించిన రెండో ఎస్సార్సీ సైతం ఈ విధానిన్ని బలంగాసమర్థించిందని దాన్ని అమలుచేసేందుకుఎ న్డీయే ప్రభుత్వం పారదర్శక వ్యవస్థను తీసుకొచ్చిందని అన్నారు.

### 100 మంది బాలికలపై లైంగిక హింస

# 32యేళ్ల నాటికేసులో తొమ్మిది మందికి యావజ్జీవఖైదు



**జైపూర్, ఆగస్టు 20:** రాజస్థాన్‌లోని అజ్మేర్‌లో 1992లో జరిగిన లైంగిక దాడుల కేసుకు సంబంధించి 32 ఏళ్ల తర్వాత అజ్మేర్‌లోని పోక్సో కోర్టు సంచలన తీర్పు చెప్పింది. తొమ్మిది మంది నిందితులకు యావజ్జీవఖైదు శిక్ష విదిస్తూ తీర్పు చెప్పింది. నిందితులు నఫీస్ చిష్టి,నసీమ్ అలియాస్ టార్జాన్, సలీమ్ చిష్టి, ఇక్బాల్ భాటి, సోహైల్ ఘని, సయ్యద్ జమీన్ హుస్సేన్‌లు యావజ్జీవ ఖైదుకు అర్హులేనని శిక్షను ఖరారుచేసింది. మంగళవారం మధ్యాహ్నం రెండు గం టలకు ఈ తొమ్మిది మందికి యావజ్జీవఖైదు విధిస్తున్నట్లు పోక్సోకోర్టు న్యాయమూర్తి తీర్పు వెలువరించారు. అజ్మేర్‌లోని ప్రతిష్టాత్మకమైన మాయోకళాశాలలోని వందమంది బాలికలపై నిందితులు లైంగిక దాడికి పాల్పడి వారి నగ్న ఫోటోలను తీసిబెదిరించి విశృంఖలంగా లైంగిక హింసకు పాల్పడినట్లు అభియోగాలు నమోదయ్యాయి. అప్పట్లో ఈ సంఘటన దేశవ్యాప్తంగా పెనుసంచలనం కలిగించింది. మొత్తం 18 మందిపై ఈకేసు నమోదు అయింది. 32 ఏళ్లక్రితం నమోదయిన ఈకేసులో సుదీర్ఘ విచారణ జరిగింది. వీరిలో తొమ్మిది మందిపై శిక్ష విధించారు. ఒక నిందితుడు ఆత్మహత్యకు పాల్పడ్డాడు. మరొకరిపై మైనర్ బాలుడిపై లైంగిక వేధింపులకు పాల్పడ్డాడన్న అభియోగాలున్నాయి. మరొక నిందితుడు పరారీలో ఉన్నాడని పోలీసులు తేల్చారు. మిగిలిన వారిని అరెస్టుచేసి కోర్టుకు హాజరుపరచగా వారు ఇప్పటివరకూ రిమాండ్‌లోనే ఉంటూ విచారణకు హాజరవుతున్నారు. నిందితుల్లో ఆరుగురిపై విచారణ ఈ ఏడాది జులైలోనే పూర్తి అయింది. ఈకేసుపై తీర్పు ఈనెల 8వ తేదీ విడుదలకావాల్సి ఉంది. అయితే వాయిదాపడింది. అంతకుముందే ఎనిమిదిమంది తమకు విధించినయావజ్జీవ శిక్షపై అప్పీలుచేసుకున్నారు. 2001లో హైకోర్టు నిందితుల్లో నలుగురిని విడుదల చేసింది. మిగిలిన నలుగురిపైనా శిక్షలు ధృవీకరించింది. దీనితో ఈ నలుగురు కూడా సుప్రీంకోర్టుకు అప్పీలుచేసుకోగా 2003లో వీరి పిటిషన్‌ను విచారించిన సుప్రీం ధర్మాసనం వీరి శిక్షను పదేళ్లకు తగ్గించింది. దీనితో నిందితులు అప్పటికే పదేళ్ల శిక్షపూర్తి చేసుకున్నందున వారినిసైతం సుప్రీంకోర్టు రూలింగ్‌తో విడుదలచేసింది. ఈకేసులో కీలక నిందితుడు ఫరూక్ చిష్టి ఆసమయానికి అజ్మేర్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడుగా పనిచేసారు. ఒకఫోటో ల్యాబ్‌నుంచి ఈనగ్న చిత్రాలు లీక్ అవడంతో మొత్తం బట్టబ యలయింది. 32 ఏళ్లపాటు ఈకేసు స్థానిక కోర్టునుంచి జిల్లాకోర్టు,ఆతర్వాత హైకోర్టు, సుప్రీంకోర్టు, ఫాస్ట్‌ట్రాక్‌కోర్టు ఇపుడు పోక్సో కోర్టుకు బదిలీ అయిన ఈ కోర్టులో ఎట్టకేలకు నిందితులకు శిక్ష పడింది. ఆనాడు యువకులుగా ఉన్న నిందితులంతా ఇపుడు 50నుంచి 60 ఏళ్ల వయసుకు వచ్చేసారు. **సంచలన కేసుపై సినిమా:** రాజస్థాన్‌లోని అజ్మేర్‌లో 100 మంది బాలికలపై జరిగిన లైంగిక హింసకు సంబంధించి అజ్మేర్92 పేరిట బాలివుడ్ సినిమా కూడా విడుదలయింది. ఆనాటి ఘట్టాలను కళ్లకు కట్టినట్లు ఈసినిమాలో పొందుపరిచారు. బ్లాక్‌మెయిల్, అత్యాచారం, 250 మంది బాలికలను లోబరుచుకున్న తీరును సినిమాలోచూపించారు. పుష్పేంద్రసింగ్ దర్శకత్వంలో నటులు కరణ్‌వర్మ, సుమిత్‌సింగ్ లీడ్ రోల్స్‌లో నటించారు. ముస్లిం సంఘాలు ప్రత్యేకించి ఖాదిమ్ కమ్యూనిటీనుంచి తీవ్ర వ్యతిరేకత, నిరసనలను ఎ దుర్కొంది. తమ కులాన్ని అవమానిస్తున్నారంటూ పెద్ద ఎత్తున ప్రదర్శనలు జరిపారు. బాధిత బాలికలు జాట్‌లు, జాతవ్ సామాజిక వర్గాలకు చెందినవారు కావడంతో మతవిద్వేషాలకు కూడా బీజం పడింది.

# కేజ్రీవాల్ జ్యుడీషియల్ కస్టడి 27వరకూ పొడిగింపు



**న్యూఢిల్లీ, ఆగస్టు 20:** ఢిల్లీ లిక్కర్‌పాలసీ కేసులో ప్రస్తుతం జుడిషియల్ కస్టడీలో ఉన్న ఢిల్లీ సీఎం అరవింద్‌కేజ్రీవాల్‌కస్టడీని ఈనెల 27వ తేదీ వరకూ పొడిగిస్తూ కోర్టు ఆదేశాలిచ్చింది. సిబిఐ దాఖలుచేసిన కేసులో పూర్వాపరాలు పరిశీలించిన ఢిల్లీకోర్టు మంగళవారం ఆయన జ్యుడిషియల్ కస్టడీని ఈనెల 27వరకూ పొడిగిస్తున్నట్లు ప్రకటించింది. ప్రత్యేక న్యాయమూర్తి కావేరి బవేజా ఈమేరకు ఉత్తర్వులు జారీ చేసారు. విడియో కాన్ఫరెన్స్ ద్వారా కేజ్రీవాల్‌ను జడ్జి ఎదుట హాజరుపరిచారు. ఆయన జ్యుడీషియల్ కస్టడీ గడువు తీరిపోవడంతో సిబిఐ అధికారులు మరోసారి కేజ్రీవాల్‌ను న్యాయమూర్తి ఎదుట హాజరుపరిచారు.

అలాగే ఈకేసులో సిబిఐ దాఖలుచేసిన అనుబంధ ఛార్జి షీట్‌ను ఈనెల 27వ తేదీ విచారణలోనే పరిగణనలోనికి తీసుకుంటుందని అంచనా.



# సిక్కింలో కొండచరియలు విరిగిపడి నేలమట్టమైన పవర్ స్టేషన్

**గ్యాంగ్‌టక్, ఆగస్టు 20:** సిక్కింలో గత కొన్ని రోజులుగా భారీ వర్షాలు కురుస్తున్నాయి. దీంతో కొండచరియలు విరిగిపడుతున్నాయి. మంగళవారం ఉదయం తీస్తా డ్యామ్‌కు చెందిన ఓ పవర్‌స్టేషన్‌పై కొండచరియలు విరిగిపడి ఆ భవనం నేలమట్టమైంది. అయితే అందులో ఎవరూ లేకపోవడంతో పెనుప్రమాదం తప్పింది. తీస్తా స్టేజ్ 5 డ్యామ్‌కు చెందిన 510 మెగావాట్ల సామర్థ్యం ఉన్న పవర్ స్టేషన్ ఇది. జాతీయ హైడ్రోఎలక్ట్రిక్ పవర్ కార్పొరేషన్ దీన్ని నిర్వహిస్తోంది. సిక్కింలోని బలూతర్‌లో ఓ కొండకు ఆనుకుని ఉన్న ఈ విద్యుత్ ప్లాంట్ గత కొన్ని వారాలుగా కొండచరియల ముప్పును ఎదుర్కొంటోంది. ఈ క్రమంలో కొన్ని రోజు క్రితం పవర్ స్టేషన్‌ను ఖాళీ చేయించి అక్కడి కార్యకలాపాలను తాత్కాలికంగా నిలిపివేశారు. ఈ క్రమంలోనే మంగళవారం కొండచరియలు విరిగిపడగా భవనం సగభాగం పూర్తిగా నేలమట్టమైంది. అదృష్టవశాత్తూ ఎలాంటి ప్రాణనష్టం సంభవించలేదు. ఆస్తినష్టంపై అధికారులు అంచనా వేస్తున్నారు. ఇందుకు సంబంధించిన దృశ్యాలు వైరల్ అవుతున్నాయి.

# బంగ్లాదేశ్ మాజీ ప్రధాని షేక్ హాసీనాపై మరో రెండు కేసులు



**ధాకా, ఆగస్టు 20:** బంగ్లాదేశ్ మాజీ ప్రధాని షేక్ హసీనాపై రెండు హత్యకేసులు నమోదయ్యాయి. ప్రభుత్వ ఉద్యోగాల్లో వివాదాస్పద రిజర్వేషన్ కోటాకు వ్యతిరేకంగా ఇటీవల జరిగిన అల్లర్లలో ప్రాణాలు కోల్పోయిన ఇద్దరు వ్యక్తుల తరఫున ఫిర్యాదులు రావడంతో ఆమెపైనా, మరికొందరు మాజీ మంత్రులపైనా ధాకా మెట్రోపాలిటన్ మెజిస్ట్రేట్ కోర్టులో అభియోగాలు మోపారు. హసీనా పార్టీ కార్యకర్తలు జరిపిన కాల్పుల్లో తన సోదరుడు ప్రాణాలు కోల్పోయాడని ఒకరు, గుర్తు తెలియని వ్యక్తులు తన కుమారుడిని పొట్టనపెట్టుకున్నారని మరొకరు ఈ ఫిర్యాదుల్లో పేర్కొన్నారు. వీటితో కలిపి హసీనాపై 15 ఫిర్యాదులు వచ్చినట్లయింది. బంగ్లాదేశ్ అంతర్జాతీయ నేరాల ట్రెబ్యునల్‌లోనూ తాజాగా ఒక ఫిర్యాదు దాఖలైనట్లు తెలుస్తోంది. మరోపక్క బంగ్లాదేశ్ తాత్కాలిక ప్రభుత్వం ధాకాలోని అన్ని పోలీస్ స్టేషన్ల అధికారుల్ని అప్రాధాన్య పోస్టుల్లోకి బదలీ చేసింది.

# మోర్గాన్ స్టాన్లీ బాస్ సముద్రంలో గల్లంతు

### మునిగిన యాట్ ప్రయాణికుల్లో ఆయన పేరు!



**రోమ్, ఆగస్టు 20:** సిసిలీ వద్ద సముద్రంలో బోల్తాపడిన బయేసియాన్ అనే విలాసవంతమైన యాట్‌లో హైప్రొఫైల్ వ్యక్తులు ఉన్నట్లు తెలుస్తోంది. ఇప్పటికే ఈ ప్రమాదంలో అటానమీ కార్పొరేషన్ వ్యవస్థాపకుడు మైక్ లించ్ ఆచూకీ గల్లంతైన విషయం తెలిసిందే. తాజాగా ఈ పడవలో మోర్గాన్ స్టాన్లీ బ్యాంక్ ఇంటర్నేషనల్ ఛైర్మన్ జోనాథన్ బ్లూమర్, ఆయన సతీమణి, క్లిఫ్‌ఫోర్డ్ ఛాన్స్ లాయర్ క్రిస్ మోరవిల్లో కూడా ఉన్నట్లు తెలుస్తోంది. ఈ విషయాన్ని సిసిలీ సివిల్ ప్రొటెక్షన్ విభాగాన్ని ఉటంకిస్తూ బిబిసి వెల్లడించింది. మిగిలిన నలుగురు ఎవరనే విషయం బయటకు రావాల్సి ఉంది. దాదాపు 56 మీటర్ల పొడవున్న బయేసియాన్ అనే విలాసవంతమైన యాట్ మొత్తం 22 మందితో ప్రయాణం మొదలుపెట్టింది. వీరిలో బ్రిటన్, అమెరికా, కెనడా వాసులు ఉన్నారు. స్థానిక కాలమానం ప్రకారం సోమవారం సాయంత్రం 5 గంటల సమయంలో తీవ్రమైన సుడిగాలి కారణంగా పడవ బోల్తాపడింది. ప్రమా దం నుంచి 15 మందిని కాపాడారు. షిప్ కుక్ మృతదేహాన్ని వెలికితీశారు. ఈ ట్రిప్‌ను తన సహోద్యోగుల కోసం లించ్ ప్లాన్ చేసినట్లు ఆయన ప్రతినిధి వెల్లడించారు. అమెరికా ఓ మోసం కేసులో లించ్ ఇటీవలే నిర్దోషిగా బయట పడ్డారు.

**గంటల వ్యవధిలో లించ్ కో-డిఫెండెంట్ రోడ్డు ప్రమాదంలో మృతి:** లించ్‌పై అమెరికా టెక్ దిగ్గజం హెచ్‌పీ సాఫ్ట్‌వేర్ చౌర్యంపై గతంలో కేసు వేసింది. ఈ కేసులో లించ్‌తోపాటు ఆరోపణలు ఎదుర్కొన్న స్టీఫెన్ చాంబర్‌లైన్ కూడా నేడు యాదృచ్ఛికంగా ప్రాణాలు కోల్పోయాడు. యాట్ మునిగిన గంటల వ్యవధిలోనే ఈ ఘటన జరిగింది. కేంబ్రిడ్జ్ షైర్‌లో స్టీఫెన్ శనివారం జాగింగ్ చేస్తుండగా ఓ కారు ఢీకొంది. ఈ ఘటనలో అతడు తీవ్రంగా గాయపడి లైఫ్ సపోర్టింగ్ వ్యవస్థపై ఆస్పత్రిలో ఉన్నాడు లించ్ మరణించిన గంటల వ్యవధిలోనే అతడు కూడా ప్రాణాలు వదిలాడు.

**బ్రిటన్ సాంకేతిక దిగ్గజం మైక్ లించ్ గల్లంతు**

ఇటలీలోని సిసిలీ ద్వీపం సమీపంలో సంభవించిన పడవ ప్రమాదంలో బ్రిటన్ సాంకేతిక దిగ్గజం మైక్ లించ్ (59), మరో ఐదుగురు గల్లంతయ్యారు. బ్రిటన్, అమెరికా, ఫ్రాన్స్, జర్మనీ తదితర దేశాల ప్రయాణికులు, సిబ్బందితో వెళుతున్న విలాసవంతమైన సూపర్ యాట్ సెయిల్‌బోట్ పోర్టిసెల్లో నౌకాశ్రయానికి సమీపంలో ప్రతికూల వాతావరణం కారణంగా మునిగిపోయింది. ఈ ప్రమాదంలో ఒకరు మరణించారు. మైక్ లించ్ భార్య ఏంజెలా, యేడాది వయసున్న ఓ చిన్నారి, మరో 13 మందిని కాపాడినట్లు సహాయక బృందాలు తెలిపాయి. బ్రిటన్‌కు చెందిన 56 మీటర్ల 'బేసియన్' పడవలో 12 మంది ప్రయాణికులు, పది మంది సిబ్బంది ఉన్నట్లు ఇటలీ తీరరక్షక దళం అధికారులు తెలిపారు. సోమవారం ఉదయం 5 గంటల సమయంలో నీటిపై ఏర్పడిన సుడిగాలి కారణంగా సముద్రం అల్లకల్లోలంగా ఉన్న సమయంలో ఈ దుర్ఘటన చోటు చేసుకున్నట్లు వెల్లడించారు.

# దీదీవైపు వేలు చూపించేవారి వేళ్లు విరిచేయండి

### ప్రతిపక్ష నేతల విమర్శలపై టిఎంసి మంత్రి వ్యాఖ్యల వివాదం



**కోల్‌కత్తా, ఆగస్టు 20:** మమతా బెనర్జీపై విమర్శలు చేసేవారి వేళ్లు విరిచేయండి అంటూ సీనియర్ టిఎంసి మంత్రి ఉదయన్‌గుహా చేసిన వ్యాఖ్యలు ఇపుడు కొత్త వివాదానికి దారితీసాయి. పశ్చిమబెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ రాజీనామా చేయాలని ఆర్జీకార్ ఆసుపత్రిలో జరిగిన హత్యాచార సంఘటనలో శాంతిభద్రత వైఫల్యానికి పూర్తి బాధ్యత వహించి రాజీనామా చేయాలని బిజెపి తదితర పార్టీలనుంచి డిమాండ్లు వస్తున్న సంగతి తెలిసిందే. ఈ విమర్శల నేపథ్యంలో బెంగాల్ టిఎంసి సీనియర్ నాయకుడు మంత్రి ఉదయన్ గుహా చేసిన వ్యాఖ్యలు ఇపుడు కొత్త వివాదాన్ని రేపాయి. మమతా దీదీవైపు ఎవరు వేలు చూపిస్తున్నారో వారి వేళ్లు విరిచేయండి అంటూ ఆయన పిలుపు ఇవ్వడం విమర్శల పాలయింది. ఆయన వ్యాఖ్యలుచేసిన విడియోకూడా వైరల్ కావడంతో కాంగ్రెస్ పార్టీకిచెందిన ప్రియాంక శర్మ ఈ విడియోపై విమర్శలుచేస్తూ పోలీసులకు ట్యాగ్ చేసారు. కోల్‌కత్తాపోలీసులు ఏంచేస్తున్నారు? మీరు ఎఫ్‌ఐఆర్ ఫైల్‌చేసారా? నోటీసులు ఇచ్చారా అంటూ సోషల్‌మీడియాలో పెస్టుచేసారు. ఈ మంత్రి సీఎంవైపు వేలు చూపిస్తే వేళ్లు విరిచేస్తామని బహిరంగంగానే వ్యాఖ్యలుచేస్తున్నారని ఆమె ఆరోపించారు. అలాగే టిఎంసి ఎంపి అరూప్ చక్రవర్తి కూడా వివాదాస్పద వ్యాఖ్యలు చేసారు. ఆర్జీకార్ ఆసుపత్రిలో ఆందోళనచేస్తున్న వైద్యులపై ప్రజలు తిరగబడితే మేం రక్షణ కల్పించలేమని వ్యాఖ్యానించారు. అయితే అర్ధరాత్రి వేళ ఆసుపత్రి సెమినార్‌రూమ్‌లో ఈవిధ్వంసం జరగడంతో సాక్ష్యాలు కనిపించకుండా కుట్ర చేసేందుకేనన్న ఆరోపణలు వెల్లువెత్తాయి. అయితే మంత్రి వినోద్‌గుహా తన వ్యాఖ్యల్లో పశ్చిమబెంగాల్‌ను బంగ్లాదేశ్‌వలే కానీయబోమని అందుకు ఎలాంటి ప్రణాళికలకైనా సిద్ధమేనని అన్నారు. ఎంపి అరూప్ చక్రవర్తికూడా ఒక బహిరంగ సభలో మాట్లాడుతూ మీరు ఇదేవిధంగా కొనసాగిస్తూ మీఇళ్లకు వెళ్లి సమయం గడుపుతుంటే ఆసుపత్రిలోరోగులు చనిపోతే ప్రజలు తిరగబడే ప్రమాదం ఉందని, ఆసమయంలో మేం మీకు బాసటగా రాలేమని వ్యాఖ్యానించారు. ఇదిలా ఉంటే 11వ రోజు కూడా ఆసుపత్రివద్ద నిరసన ప్రదర్శనలు కొనసాగాయి. బాధిత కుటుంబానికి న్యాయంచేయాలంటూ బెంగాల్ వ్యాప్తంగా ఈ నిరసనలు కొనసాగాయి.

## కండ్లకలక లక్షణాలను అనుసరించి చికిత్సా విధానం ఉంటుంది

### ఎల్వీ ప్రసాద్ కంటి వైద్యులు డా॥ హిమబిందు అల్లూరి



ఆరిలోవ, ఆగస్టు 20, ప్రభాతవార్త

కండ్లకలక లక్షణాలను అనుసరించి చికిత్సా విధానం ఉంటుందని, వైరల్ కండ్లక లక రెండు వారాలలో నయమవుతుందని ఎల్వీ ప్రసాద్ కంటి వైద్యులు డాక్టర్ హిమబిందు అల్లూరి ఒక ప్రకటనలో తెలిపారు. కండ్లకలకను సాధారణంగా పింక్ ఐ అని పిలుస్తారని, వాపు లేదా ఇన్ఫెక్షన్, కనురెప్పను లైన్ చేస్తూ, కనుగుడ్డు యొక్క తెల్లని భాగాన్ని కప్పివేస్తుందని, ఈ వ్యాధి లక్షణాలను అనుసరించి చికిత్సా విధానం ఉంటుంది అన్నారు. కన్ను ఎర్రబడటం, దురద లేక మంటగా ఉండటం, కన్ను ఉబ్బటం, కంటి నుంచి నీరు కార టం, ఒక్కొసారి చూపు సరిగా కనపడక వాయటం వలన కండ్లకలక సమయంలో కన్ను గులాబీ లేదా ఎరుపు రంగులో కనిపిస్తుందన్నారు. కండ్లకలక వ్యాప్తిని నివారించుటకు పరిశుభ్రత ద్వారా అవసరమని, సోపు, నీటితో క్రమం తప్పకుండా చేతులు కడగటం వల్ల ఇన్ఫెక్షన్ వ్యాప్తిని నిరోధించ వచ్చున్నన్నా రు. మీ కళ్ళను తుడవడానికి తువ్వాలను మళ్లీ మళ్లీ వాడకుండా శుభ్రమైన టిష్యూ పేపర్లు వాడాలని తెలిపారు.

## జాతీయ నులిపురుగుల నివారణ వారోత్సవాలపై అవగాహన

### డాక్టర్ కుప్పిలి సురేష్‌బాబు



మధురవాడ, ఆగస్టు 20, ప్రభాతవార్త

జాతీయ నులిపురుగుల నివారణ వారోత్సవాలలో భాగంగా దవిపి ఎంసపి అసోసియేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో జరిగిన సామాజిక సేవలో అవగాహనలో భాగంగా సామాజిక ప్రజా వైద్యులు డాక్టరు కుప్పిలి సురేష్‌బాబు మాట్లాడుతూ సాధారణంగా సూక్ష్మజీవుల వలన వచ్చే అనేక వాధ్యులకు ఎదుర్కొనుటకు మన శరీరములో వ్యాది నిరోధక శక్తి తక్కువ ఉంటుంది. ఫలితంగా అనేక ఇన్ఫెక్షన్లు నులిపురుగుల సమస్యలు వచ్చును ముఖ్యంగా పిల్లలు 1సంవత్సరం నుంచి 19సంవత్సరములవరకు అనేక రోగాలను ఎదుర్కొంటున్నారని గణాంకాల ఆంచనా, అయితే ఈ పేగు పురుగలు మూడు రకాలుగా ఉంటాయి అయితే అవి ఏలికపాములు, నులిపురుగులు, కొంకి పురుగులు, మన శరీరంమీద ఆధారపడి పరాన్నజీవులుగా ఉంటాయి ప్రతి రోజు అనేక వేలాది గుడ్లు పెడతాయి అంటే దీని లక్షణాలు ఏవి అనగా... పిల్లలు పెద్దలు కూడా ఈ నులిపురుగులను కలిగి ఉంటారు. మరీ ఎక్కువ కాలం వరకు దీని గురించి తెలుసుకోలేరు దీనివలన పిల్లల్లో బరువు తగ్గడం, శారీరక మానసిక ఎదుగుదల లేకపోవడం అలసట, అతిసారము, కడుపులో నొప్పి. విరోచనాలు పిల్లల్లో ఆకలి లేకపోవడం శారీరక దృఢత్వం లేకపోవడం ఏకాగ్రత లేకపోవడం ముఖ్యంగా రక్తహీనత, పోషక ఆహారము శరీరమునకు అందకపోవడం ఆసనలో దురదారావడం జరుగును నివారణ ఎలా అనగా వ్యక్తి గత, పరిసరాల పరిశు భ్రత ముఖ్యమైనది మల విసర్జన, తరువాత చేతులు సబ్బుతో కడుక్కోవాలి బహరంగ విసర్జన చేయ రాదు. చెప్పులు బూట్లు వాడాలి మరుగుదొడ్లు వాడాలి, ఈ నులిపురుగులను నివారంచటకు ప్రభుత్వం ప్రజలు స్వచ్ఛంద సంస్థలు సంయుక్తంగా పనిచేయాలి.



## కాలుష్యరహిత ఇందనంగా హైడ్రోజన్


### గీతం సదస్సులో నిపుణుల వెల్లడి

విశాఖపట్నం, ఆగస్టు 20, ప్రభాతవార్త

కర్బన ఉద్గారాలను తగ్గించి కాలుష్యరహిత సమాజం ఏర్పడాలంటే ప్రత్యామ్నాయ ఇందన వనరుల హైడ్రోజన్‌ను పరిగణించాలని గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం ఇనిస్టిట్యూట్ ఆఫ్ సైన్స బిఎస్‌సిఇ సంయుక్తంగా నిర్వహిస్తున్న సింథటిక ఫ్యూయ ల్స్ రెండు రోజుల అంతర్జాతీయ సమావేశాలలో రెండవ రోజైన మంగళవారం నిపుణులు అభిప్రాయ పడ్డారు. భారత్ అమెరికా సహ వివిధ దేశాల నుంచి సమావేశాలలో పాల్గొన్న శాస్త్రవేత్తలు అణువిద్యు త్తుతో పాటు ప్రత్యామ్నాయ ఇందన వనరులను అభివృద్ధి చేసుకోవలసిన అవసరాన్ని అందుకు గల మార్గాలను తమ ప్రసంగాలలో వివరించారు. ఎన్‌టిపిసి నిపుణులడు రిత్విక్ ఘోష్ మాట్లాడుతూ అణు విద్యుత్తు ఉత్పాదనతో పాటు న్యూక్లియర్ పవర్‌ప్లాంట్‌లలో విడుదల అయ్యే నీటి అవిరి నుంచి కూడా హైడ్రోజన్ ఇందనాన్ని ఉత్పత్తి చేయవచ్చునని తెలిపారు. స్టీల్ పరిశ్రమతో పాటు షిప్పింగ్ ఏవియేషన్ రవాణా, ఎరువల కార్మాగారాలలో హైడ్రోజన్ ఇందనానికి డిమాండ్ ఉందని వెల్లడించారు. ప్రస్తుతం దేశంలో ఉన్న వివిధ చమురు కంపెనీల ఎల్‌పిజి పైపు లైన్ల ద్వారా హైడ్రోజన్ ఇందనాన్ని సమాంతరంగా అవసరమైన ప్రాంతాలకు రవాణా చేయవచ్చునని అభిప్రాయపడ్డారు. హెక్స గాన్ ఎజిలిటి సంస్థ విశ్రాంత అధికారి రవీంద్ర వశిష్ట మాట్లాడుతూ ప్రపంచంలో యురోపియన్ యూనియన్ అమెరికా చైనా దేశాలలో హైడ్రోజన్ ఇందన నిల్వ కంటైనర్‌లు పైపు లైన్ల ద్వారా సరఫరాపై అధ్యయ నాలుఏ జరుగు తున్నాయని తెలిపారు. భారతదేశంలో పైపులైన్ల ద్వారా హైడ్రోజన్ ఇందనాన్ని సరఫర చేయడం సురక్షి తం అని పేర్కొన్నారు. సమావేశాల ముగింపు సందర్భంగా జరిగిన కార్యక్రమంలో విటి ఇండియా న్యూక్లియర్ ఎనర్జీ పాట్నర్‌షిప్ డైరెక్టర్ ప్రొఫెసర్ మైనేని గణపతి ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ పెట్రోలి యం ఎనర్జీ మాజీ డైరెక్టర్ ప్రొఫెసర్ వివిఎస్ఆర్‌కె ప్రసాద్, ఎల్ అండ్‌టి సంస్థ ముంబై అధికారి టి వెం కటేష్, ఆఫ్ పెట్రోలియం ఎనర్జీ మాజీ డైరెక్టర్ ప్రొఫెసర్ కెవిఎస్ కృష్ణ వివిధ దేశాల నుంచి శాస్త్రవేత్తలు ఐఐటి బాబా అణుశక్తి పరిశోధనా కేంద్రం నిపుణులు గీతం విభాగాధిపతులు విద్యార్థులు పాల్గొన్నారు.

## కామాంధులను కఠినంగా శిక్షించాలి

### బీచ్‌రోడ్డులో ఈమా నిరసన ర్యాలీ




విశాఖపట్నం, ఆగస్టు 20, ప్రభాతవార్త

కలకత్తాలో ఓ వైద్యురాలిపై జరిగిన ఘోర అత్యాచారం, దారుణ హత్య కేసులో నిందితులను కఠినంగా శిక్షించాలని ఈవెంట్ మేనేజర్స్ అసోసియేషన్ ఈమా విశాఖ చాప్టర్ డిమాండ్ చేసింది. దేశంలో మహిళలకు రక్షణ లేకుండా పోతుందని ఇంట్లో నుంచి బయటికి వెళ్లే గృహిణిలు యువతలు ఆఖరికి బాలికలతో సహా ఎవ్వరికీ రక్షణ లేకుండా పోతుందని ఆవేధన వ్యక్తం చేశారు. బీచ్ రోడ్డులోని కాళీమాత గుడి వద్ద నుంచి వైఎంసీఏ వరకు నగరంలో గల ఈవెంట్ మేనేజర్లు, కళాకారులు యాంకర్లు, సింగర్లు, ఈవెంట్ రంగానికి చెందిన పలు విభాగాల ప్రతినిధులు రోటరీ సభ్యులు భారీ స్థాయిలో కొవ్వొత్తుల ర్యాలీ చేపట్టారు. ఈమా చేపట్టిన ఈనిరసన కార్యక్రమానికి పలు వర్గాల నుంచి మద్దతు లభించింది. దేశంలో నానాటికి ఆడవారిపై లైంగికదాడులు విపరీతంగా పెరుగుతున్నాయని కామాంధు లు రెచ్చి ప్రవర్తిస్తున్నారని నిరసన కారులు ఆందోళన వ్యక్తం చేశారు. అలాగే డ్రగ్స్ మాఫియా ఆగడాలపై ఆ యువతి వ్యతిరేక పోరాటం చేసినం దుకు గానుఈ దారుణ సంఘటన జరిగిందని దీని వెనుక ఉన్న బడా రాజకీయవేత్తల బండారాన్ని కూడా బట్టబయలు చేయాలని డిమాండ్ చేశారు. ఈమా విశాఖ అధ్యక్ష కార్యదర్శులు సందీప్ కుమార్, షరీఫ్‌ఖాన్, ఇతర కార్యవర్గ సభ్యుల నేతృత్వంలో జరిగిన ఈ కొవ్వొత్తుల నిరసన ర్యాలీ కార్యక్రమంలో పలువురు ప్రముఖ ఈవెంట్ మేనేజర్లు కళాకారులు, రోటరీ క్లబ్ ప్రతినిధులు వైజాగ్ సౌండ్‌స అండ్ లైటింగ్స్ క్యాటరింగ్ సప్లియర్స్ వైజాగ్ డాన్సర్స్ అసోసియేషన్ పాల్గొన్నారు.

## జోన్-3 డివిజన్ పరిధిలో మొట్టమొదటి స్మార్ట్ విద్యుత్ మీటర్ అమరిక

### జోన్ 3ఈఈ పోలాకి శ్రీనివాసరావు




మధురవాడ, ఆగస్టు 20, ప్రభాతవార్త

జోన్ 3 ఈఈ పోలాకి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో జోన్-3 డివిజన్ పరిధిలో మొట్టమొదటి స్మార్ట్ విద్యుత్ మీటర్ ను విశాలాక్షినగర్‌సెక్షన్‌లో సర్వీస్ నెంబర్ ఐ027/345530 అంగన్వాడీ కేంద్రానికి అమర్చటం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏపీఈపీడిసిఎల్, ఆదాని గ్రూప్ సిబ్బంది పాల్గొన్నారు.

## సంక్షేమ వసతి గృహాలను అధికారుల బృందం తనిఖీలు


రాజవొమ్మంగి, అగష్టు 20, ప్రభాతవార్త



అనకాపల్లిజిల్లా కోటవురట్ల మండలం కైలాసపట్నంలో ఓ హాస్టల్‌లో కలుషిత ఆహారాన్ని తిని 59 మంది విద్యార్థులు ఆసుపత్రుల్లో వైద్యసేవలు పొందుతుండగా, ముగ్గురు విద్యార్థులు మరణించిన విషయం తెలిసిందే. అల్లూరి జిల్లా కలెక్టర్ దినేష్‌కుమార్ ఆదేశాలుతో పోలీసు, రెవిన్యూ, మండల అభివృద్ధి, విద్య, ఐసిడియస్ శాఖల అధికారుల బృందం మంగళవారం మండల కేంద్రంలో గల వసతి గృహాలను ఆకస్మిక తనిఖీలను చేసారు. ఎపి గిరిజన సంక్షేమ బాలికోన్నత కళాశాల, ఎపిఆర్ ప్రాథమికోన్నత బాలికల పాఠశాల, ప్రభుత్వ కళాశాల, కళాశాల హాస్టల్, గిరిజన సంక్షేమ బాలురు, బాలికల వసతి గృహాల్లో వంటషెడ్, నిత్యావసర వస్తువులు నిల్వ ఉంచే గది, బోజనశాల, మరుగుదొడ్లు అన్నీ క్షుణ్ణంగా తనిఖీలను నిర్వహించారు. వివరాలను ఉన్నతస్థాయి అధికారులకు తెలుపుతామన్నారు. ఈకార్యక్రమంలో ఇన్‌చార్జి తహశీల్దారు అల్లు సత్యనారాయణ, యంపిడిఓ లోకుల యాదగిరేశ్వరరావు, సిఐ సన్యాసినాయుడు, యంఇఓలు కె.సత్యనారాయణదొర, తూము సూరయ్యరెడ్డి, సిడిపిఓ లండా దేవమణి, రాజవొమ్మంగి పిహెచ్‌సి డా.సుష్మ, సిఆర్పీ డి.శ్రీనివాస్, హెడ్‌కానిస్టేబుల్ మధన్, ప్రధానోపాధ్యాయులు, వార్డెన్లు పాల్గొన్నారు.

## మెగాస్టార్ జన్మదిన వేడుకల పోస్టర్ ఆవిష్కరణ

### ఈ నెల 21వ తేదీ సాగర తీరంలో అభిమానుల పండుగ హాజరపుతున్న ఎమ్మెల్యేలు, ఇతర ప్రజా ప్రతినిధులు




విశాఖపట్నం ఆగస్టు 20, ప్రభాతవార్త

కంచర్ల అచ్యుతరావు ఉపకార ట్రస్ట్ చైర్మన్ చిరంజీవి యువత విశాఖ జిల్లా ఆధ్వర్యంలో మెగాస్టార్ చిరంజీవి జన్మదినాన్ని పురస్కరించుకొని ఈ నెల 21వ తేదీన సాయంత్రం నుంచి సాగర తీరంలో నిర్వహించే వేడుకల పోస్టర్ ను జనసేన పార్టీ కార్యాలయంలో ఆవిష్కరించారు. మంగళవారం ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా తెలుగుశక్తి అధ్యక్షడు బివి.రామ్, జనసేన వైద్య విభాగం అధ్యక్షుడు బొడ్డేపల్లి రఘూ, కార్పొరేటర్ కందుల నాగరాజు హాజరైయ్యారు.

## మావోయిస్టు కుంట ఏరియా కమిటి దళ సభ్యుడి లొంగుబాటు

చింతూరు, ఆగస్టు 20, ప్రభాతవార్త

చింతూరులో పోలీసుల ఎదుట సిపిఐ(మావోయిస్టు) పార్టీకి చెందిన దళసభ్యుడు మడివి గంగా లొంగిపోయా డు. ఛత్తీస్‌ఘడ్‌లోని సుకుమా జిల్లా కుంట ఏరియా కమిటీ లో పనిచేస్తున్న మడివి గంగా మంగళవారం చింతూరు ఎయస్‌పి పంకజ్‌కుమార్ మీనా ఎదుట సరెండర్ కావటంతో విలేఖరుల సమావేశం ఏర్పాటు చేశారు. చింతూరు ఎయస్‌పి కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఎయస్‌పి మాట్లాడుతూ ప్రభుత్వ చేపడుతున్న అభివృద్ది సంక్షేమ పథకాలతో మావోయిస్టు దళాలల్లో పనిచేస్తున్న వాళ్ళు ఆకర్షితులు అవుతున్నారని,క్యాంపులు పెరగటంతో పోలీసుల కదలికలు పెరిగిపోవటం,మావోయిస్టు దళాల్లో ఆదివాసీలపై వివక్షతతో పెరగటం వల్ల దళాల్లో పనిచేయటానికి విసుగుచెంది మడివి గంగా లొంగిపోయాడని,అతని తలపై ఉన్న రివార్డును అతనికి అందజేసి,సమాజంలో స్వేచ్ఛగా జీవించటానికి అవకాశం కల్పిస్తామని ఎయస్‌పి తెలిపారు. 2018లో మావోయిస్టులతో పరిచయం ఏర్పడి మిలిషియా సభ్యుడిగా చేరిన గంగాను 2024లో ప్రమోషన్ మీద కుంట ఏరియా కమిటి దళసభ్యుడిగా తీసుకున్నారని,16జనవరి 2024లో ధర్మారం సిఆర్‌పియఫ్ క్యాంపుపై దాడిఘటనలో పాల్గొన్నాడని,ఈ ఘటనలో ముగ్గురు మావోయిస్టులు మృతిచెందారని,ఆ తరువాత 30జనవరి 2024లో టేకులగూడ దాడిలో ఇద్దరు జవాన్లు,ఇద్దరు మావోయిస్టులు మృతిచెందిన ఘటనలో గంగా పాల్గొన్నాడని తెలిపారు. లొంగిపోయిన వారిపై ఎటువంటి కేసులు లేకుండా ప్రశాంతంగా జీవించవచ్చని ఆయన తెలిపారు.ఈ సమావేశంలో చింతూరు సిఐ గజేంద్రకు మార్,య స్.ఐ.శ్రీనివాస్ పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఆసుపత్రుల వద్ద వాచ్‌మెన్‌లు ఏర్పాటు చేయాలని పిఓకు

### అర్జీ : నోరి దత్తాత్రేయ

రాజవొమ్మంగి, అగష్టు 20, ప్రభాతవార్త

ఇటీవల కలకత్తాలో ట్రైనీ డాక్టరుపై అత్యాచారాన్ని పరిగణిలోకి తీసుకుని రంపచోడవరం డివిజన్‌లో గల అన్ని ప్రభుత్వ ఆసుపత్రుల వద్ధరాత్రివేళల్లో వాచ్‌మెన్‌లను ఏర్పాటు చేయించాలని సామాజిక కార్యకర్త, న్యాయవాధి నోరి దత్తాత్రేయ, ఆదివాసీనేతలు పి.చెల్లన్నదొర, ఇ.నాగన్నదొరలు ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి కట్టా సింహాచలంకు వినతిపత్రంను ఇచ్చారు. ఒక్కో పిహెచ్‌సికి 14 మంది ఉద్యోగులు ఉండాలనే నిబందనల ప్రకారం రాత్రివేళల్లో విధులకు హాజరయ్యే మహిళా ఉద్యోగులకు రక్షణ అవసరమని అర్జీలో పేర్కొన్నారు. ప్రతీ పిహెచ్‌సి వద్ద రాత్రివేళల్లో పోలీసు గస్తీని నిర్వహించడానికి ఏర్పాట్లు చేస్తామని పిఓ తెలుపారని దత్తాత్రేయ వెల్లడించారు. పిఓ నిర్ణయం పట్ల కృతజ్ఞతలు తెలిపారు. ఈకార్యక్రమంలో నోరి దత్తాత్రేయ, పి.చెల్లన్నదొర, ఇ.నాగన్నదొర పాల్గొన్నారు.

## జిల్లా కలెక్టర్ చొరవతో ఆరుగురు విద్యార్థులను కార్పోరేట్ ఆస్పత్రులకు తరలింపు



పాడేరు, ఆగస్ట్20, ప్రభాతవార్త:

కలుషిత ఆమారం తిని అనారోగ్యం పాలైనపలువురు విద్యార్థులు వేర్వేరు ఆస్పత్రుల్లో చికిత్స పొందుతున్న విషయం విధితమే.సోమవారం సాయంత్రం పాడేరు జిజిహెచ్‌లో చికిత్స పొందుతున్న ఎనిమిది మంది విద్యార్థులను అల్లూరి జిల్లాకలెక్టర్ ఎఎస్ దినేష్‌కుమార్ పరామర్శించి ఆవేధన చెందారు.అప్పటికే నర్సీపట్నంలో చికిత్స తీసుకుంటున్న 15 మంది విద్యార్థుల పరిస్థితి ఆందోళన కరంగా ఉండటంతో కెజిహెచ్‌కు తరలించిన విషయం తెలుసుకున్న కలెక్టర్‌మరింత ఆవేధనకు గురై రాత్రి 11 గంటలకు హుటాహుటిన నేరుగా కెజిహెచ్‌కు వెళ్లి అక్కడ చికిత్సలు పొందుతున్న విద్యార్థులు వారి తల్లిదండ్రులను కలెక్టర్ పరామర్శించారు.తెల్లవారు జాము మూడు గంటల వరకూ అక్కడే ఉండి డాక్టర్లతో చర్చించిన తర్వాత అందులో ఐదుగురు పరిస్థితి సీరియస్‌గా ఉందని తెలుసుకున్న కలెక్టర్ చొరవ తీసుకుని విశాఖ నగరంలో ప్రముఖ కార్పోరేట్‌ఆస్పత్రులైన మెడికవర్‌కు ముగ్గురు కిమ్స్‌కు ఇద్దరు ఇద్దరినీ,రెయిన్‌బోకు ఒకరిని తరలించి మెరుగైన అత్యవసర చికిత్సలు అందించాలని కలెక్టర్ దినేష్‌కుమార్ ఆదేశించారు.అంతటితో ఆగకుండా మంగళవారం ఉదయాన్నే బయలు దేరి కిమ్‌స ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న ఇద్దరినీ పరామర్శించారు.ఈ ఘటనలో వివిద ఆస్పత్రుల్లో చికిత్స పొందుతున్న వారందరి ఆరోగ్యాన్ని ఎప్పటి కప్పుడూ ట్రాక్ చేస్తూ అవసరం మేరకు దగ్గరలోని ఆస్పత్రులకు పంపించి చికిత్సలు అందించడంలో కలెక్టర్ ప్రత్యేక చొరవ తీసుకున్నారని విద్యార్థుల తల్లిదండ్రులు,వారి సంరక్షకులు కలెక్టర్ దినేష్‌కుమార్‌ను అభినందించారు.అలాగే ఈ అంశంలో ఎప్పటి కప్పుడు వివరాలను అప్‌డేట్ చేస్తూ వారి ఆరోగ్యం మెరుగుకు కృషి చేసిన జెసి అభిషేక్,ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి వి.అభిషేక్,డిఎంఅండ్‌హెచ్‌ఓ డాక్టర్‌జమాల్ భాషా,సిబ్బందిని జిల్లా కలెక్టర్ అభినందించారు.

## పాడేరు ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి వి.అభిషేక్ బదిలీ నిలుపుదల..?



పాడేరు,ఆగస్ట్20,ప్రభాతవార్త:

పాడేరు ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి వి.అభిషేక్‌ను చిత్తూరు జాయింట్‌కలెక్టర్‌గా బదిలీ చేస్తూ రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నీరబ్ కుమార్ ప్రసాద్ ఉత్తర్వులు జారీ చేసినవిషయం విదితమే.అయితే బదిలీ అయిన ప్రాజెక్టు అధికారి అభిషేక్ ని మరో ఏడాది పాటు పాడేరు ఐటిడిఏ ప్రాజెక్టు అధికారిగా కొనసాగించే అవకాశాలు ఉన్నట్టు విశ్వసనీయ వర్గాల ద్వారా తెలుస్తోంది.పాడేరు ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి అభిషేక్‌ను మరో ఏడాది పాటు కొనసాగించాలని రాష్ట్ర గిరిజన సంక్షేమశాఖ మరియు మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి గుమ్మడి సంధ్యారాణి స్వయంగా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడును కోరినట్టు విశ్వసనీయ వర్గాల ద్వారా తెలిసింది.అయితే మంత్రి సంధ్యారాణి అభ్యర్ధనపై సిఎం చంద్రబాబు అనుకూలంగా ఉన్నట్టు సమాచారం.పిఓ బదిలీపై రెండు మూడు రోజుల్లో ఒక క్లారిటీ రానుంది.ప్రస్తుతం పిఓ అభిషేక్ బదిలీ నిలుపుదల చేసినట్టు తెలుస్తోంది.పాడేరు సబ్‌కలెక్టర్‌గా, ఐటిడిఏ ప్రాజెక్టు అధికారిగా మూడున్నర యేళ్లగా ఏజెన్సీలో అభిషేక్ విధులు నిర్వహిస్తూ వివాద రహితుడుగా పాలన చేస్తూ వస్తున్నారు.

## ఎన్‌డిఏ పాలన ఆంధ్ర రాష్ట్రష అభివృద్ధి

### 23న ఉపాధి గ్రామసభలను అందరూ వినియోగించుకోండి : మండల బిజెపి అధ్యక్షులు టి.సూరిబాబు



రాజవొమ్మంగి, అగష్టు 20, ప్రభాతవార్త

ఎన్‌డిఏ పాలన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అభివృద్ధి జరుగుతుందని రాజవొమ్మంగి మండల బిజెపి అధ్యక్షులు తాము సూరిబాబు అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రినారా చంద్రబాబునాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్ కలిసి తీసుకుంటున్న నిర్ణయాలు అభినందనీయమన్నారు.గత ప్రభుత్వంలో ఉపాధిహామీనిధులుతో అనేక కార్యక్రమాలు చేపట్టి వాటిని వైసిపి పార్టీ కార్యకర్తలకు అప్పగించడంతో అభివృద్ధిలో అక్రమాలు జరిగాయని పత్రికా ప్రకటనలో ఆరోపించారు. ఈనెల 23 తేదీన రాష్ట్రం మొత్తం ఒకే రోజున ఉపాధిహామీ పనుల గుర్తిం పుకు గ్రామసభలు నిర్వహించడం హర్షణీయమని అన్నారు.ఈగ్రామసభల్లో38 రకాలు పనులకు రైతులు దరకాస్తులు చేసుకోవచ్చు నని సూరిబాబు తెలియజేస్తున్నారు. గ్రామాలకు రోడ్లు, పశుపోషణకు షెడ్లు, పశుగ్రాసాలు పెంపకంతో బాటు అనేక ఉపాధిహామీ అనుబంద పనులకు అర్జీ ఇవ్వవచ్చునని, అందరూ ఈగ్రామసభలను సద్వినియోగం చేసుకోవాలనిసూరిబాబు కోరుతున్నారు.

## మద్రిపాలెంలో బ్యాంక్ ఆఫ్ బరోడా నూతన శాఖ ప్రారంభం

విశాఖపట్నం, ఆగస్టు 20, ప్రభాతవార్త

బ్యాంక్ ఆఫ్‌బరోడా విశాఖపట్నం రీజియన్ పరిధిలో మంగళవారం విశాఖలోని మద్రిపాలెం వద్ద నూతన శాఖను ప్రారంభించింది. ఈ శాఖను ఇండియన్ నేవీ సీఎండిఇ అనూప్ జోయ్, కమాండర్ హరి ఇ ప్రారంభించారు. ఈ సందర్భంగా బ్యాంక్ విశాఖపట్నం రీజనల్ హెడ్ పి ఎం పదాన్ మాట్లాడుతూ విశాఖ రీజియన్ పరిధిలో ఇది 42వ బ్రాంచియని, ఖాతాదారులకు నమ్మకమైన సేవలను అందిస్తూ బ్యాంక్ దినదినాభివృద్ధి చెందుతుందని అన్నారు. ఈకార్యక్రమంలో బ్యాంక్ డిప్యూటీ రీజనల్ మేనేజర్ సతీషా సాలుంకే, బ్రాంచ్ మేనేజర్ ఎం మహేష్ కుమార్ పాల్గొన్నారు.

## సరిహద్దుల్లో.. ఎంపాక్స్‌అలర్ట్

7వ పేజీ తరువాయి..

కోసం దేశవ్యాప్తంగా 32 ల్యాబ్‌లలో అవసరమైన సదుపాయాలను అందుబాటులోఉంచినట్లు వెల్లడించారు.

### డబ్ల్యూహెచ్‌ఓ వివరణ...

ఈ ఆందోళన సమయంలో ప్రపంచ ఆరోగ్య సంస్థ చెప్పిన మాట కాస్త ఊరటనిస్తోంది. కోవిడ్ కాదని దాని వ్యాప్తిని నియంత్రించొచ్చని తెలిపింది. డబ్ల్యూహెచ్‌ఓలో యూరప్ రీజినల్ డైరెక్టర్‌గా విధులు నిర్వహిస్తున్న హాన్స్ క్లుగే మీడియాతో మాట్లాడుతూ ఎంపాక్స్ వ్యాప్తి ని నియంత్రించేందుకు నిర్మూలించేందుకు నిర్ణయాత్మక చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ సమయంలో ప్రపంచం స్పందించే తీరు కీలకమని వ్యాఖ్యానించారు. దీనిని కలిసికట్టుగా ఎదుర్కోవాలని మనం ఈ వైరస్‌ను నియంత్రి స్తామా మరోసారి నిర్లక్ష్యం భయం వైపు వెళ్తామా అనేది మన స్పందనపై ఆధారపడి ఉంటుంది. రాను న్న ఏళ్లలో ఐరోపా, ప్రపంచానికి ఇది మరో పరీక్షే అని హెచ్చరించారు. మంకీపాక్స్ పై పూర్తిస్థాయిలో అప్రమత్తంగా ఉండాలని దేశంలోని అంతర్జాతీయ విమానాశ్రయాలకు కేంద్ర ఆరోగ్యశాఖ ఆదేశాలు జారీ చేసిన సంగతి తెలిసిందే. దీంతోపాటు బంగ్లాదేశ్, పాకిస్థాన్ సరిహద్దుల్లోని నౌకాశ్రయాల వద్ద కూడా నిఘా పెంచాలని మంకీపాక్స్ లక్షణాలు ఉన్న వారెవరైనా వైరస్ సోకిన వారిని ఐసోలేషన్‌లో ఉంచేందుకు చికిత్స చేసందుకు వీలుగా దేశరాజధాని ఢిల్లీలోని రామ్ మనోహన్ లోహియా తెలిపారు.

### వైరస్‌ను ఎదుర్కొనేందుకు సిద్ధం...

కోవిడ్‌ను ఎదుర్కొనడంతో వైరస్‌ను ఎదుర్కొనేందుకు ఒక అంచనాతో ఉన్నామని వైద్యాధికారులు తెలుపుతున్నారు. ఎంపాక్స్ వైరస్ కూడా ఒక వ్యక్తి నుండి మరో వ్యక్తి వస్తుందని వ్యాధి సోసిన వ్యక్తిని ఐసో లేషన్‌లో ఉంచి వైరస్‌ను మందులు ద్వారా నాశినం చేయగలిగితే మరో వ్యాక్తికి సోకే ప్రమాదం తప్పుతుందని తెలిపారు. ఉమ్మడి విశాఖజిల్లాలో ఇప్పుడికి మూడు ఆసుపత్రులు ఐసోలేషన్‌తోపాటు వైద్యంకోసం ఏర్పాటు చేసినట్లు వైద్యాధికారులు తెలిపారు.

## ప్రపంచ దోమల దినోత్సవం సందర్భంగా పిహెచ్‌సి ఆధ్వర్యంలో ర్యాలీ



కూనవరం, ఆగస్టు 20, ప్రభాతవార్త:

ప్రపంచ దోమల దినోత్సవం సందర్భంగా అల్లూరి జిల్లా కూనవరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో మంగళవారం రోజున ర్యాలీ నిర్వహించారు. ర్యాలీ అనంతరం మా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక వైద్యాధికారి డాక్టర్ సునీల్ కుమార్ మాట్లాడుతూ దోమల పెరగకుండా ప్రతి ఒక్కరూ పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని, ముఖ్యంగా నీరు నిల్వ లేకుండా చూసుకోవాలని అన్నారు. ఫ్రైడే డ్రై డే పాటించాలని, దోమల వలన సంభవించే మలేరియా, డెంగ్యూ, చికెన్ గున్యాల నుండి రక్షణ పొందాలంటే దోమల నివారణ అవసరమని, దోమల తెరలు వినియోగించుకోవాలని, దోమకాటు గురికాకుండా చూసుకోవాలని అన్నారు. ఇదే రోజున అనగా ఆగస్టు 20-1897వ సంవత్సరంలో సర్‌రోనాల్డ్ రాస్ ఆడ ఫీనాలిస్ దోమలో మలేరియా కలుగజేసే ప్లాస్మోడియం యొక్క లైంగిక జీవిత దశను కనుగొనడం జరిగిందని, అందువలన ఆయన గౌరవార్థం ప్రపంచ దోమల దినోత్సవాన్ని జరుపుకుంటున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారులు డాక్టర్ రాజీవ్, సూపర్‌వైజర్ శ్రీనివాస్, వెంకటేష్, ఆశాకార్యకర్తలు, స్థానిక హైస్కూల్ విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

## 'ఇన్ఫినిటి వ్యూ గ్లాస్ రూఫ్' చూపించిన ఎంజి విండ్సర్

ఆరిలోవ, ఆగస్టు 20, ప్రభాతవార్త

జేఎస్ డబ్ల్యూ ఎంజి మోటార్ ఇండియా తమ సరికొత్త వీడియోలో, ఎంతో అంచనాలు వేయబడిన ఎంజి విండ్సర్, భారతదేశపు మొదటి ఇంటెలిజెంట్ క్రాస్ ఓవర్ యుటిలిటీ వెహికల్ ఇన్ఫినిటి గ్లాస్ రూఫ్‌ను చూపించిందని కారులోని విలాసవంతమైన క్యాబిన్‌తో బయటి వాతావరణాన్ని నిరంతరంగా మిశ్రమం చేసి గొప్ప విలక్షణమైన డిజైన్ ఈ అవిష్కరణ ఉందని సంస్థ మీడియా ప్రతినిధి తెలిపారు. ప్రయాణికులకు మనోహరమైన వీక్షణ మాత్రమేకాకుండా విలక్షణమైన ఫీవర్ విలాసాన్ని చేర్చడమే కాకుండా స్థలం బావాన్ని కూడా మెరుగుపరుస్తుందని, సిఐఎన్ శ్రేణిలో మొదటి ఏరో-టికెజ్ సీట్లు ఇటీవల వెల్లడించిన తరువాత ఈ టీజర్ విడుదలైందన్నారు. ఇది ఇప్పటికి సౌకర్యం, విభాసం కోసం కొత్త ప్రమాణం నెలకొల్పించి. ఇంటిలిజెంట్ సిఐఎన్ దిగ్గజపు నిర్మణపరమైన కళాత్మకత రాచరికపు వారసత్వం, ఎంజి విండ్సర్ సూక్ష్మమైన కళాపనితరం శ్రేష్టతకు నిబద్ధతను ప్రద ర్శిస్తుందని, సిఐఎన్‌లు పరిపూర్ణమైన ఎరోడైనమిక్ డిజైన్, విశాలమైన ఇంటిరియర్స్ యొక్క ఇచ్చినమైన మిశ్రమాన్ని అందిస్తాయన్నారు.


# వార్త CLASSIFIEDS

VAARTHA CLASSIFIEDS

**CHANGE OF NAME**

★ I, **Konki Sivaiah** S/o Konki Parasayya, R/o 15-124, Bapuji Nagar, Madhurawada, Vizag changing my name from Konki Sivaiah to Konki Shivaiah S/o Konki Parasayya henceforth being called as **Konki Shivaiah** for all purposes.

(Ro.No.20429)

**గమనిక**

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగినరీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో "వార్త" దినపత్రికకు ఏ విధమైన సంబంధం లేదు.

**SBI భారతీయ స్టేట్ బ్యాంక్**

రిటైల్ అసెట్స్ సెంట్రల్ ప్రాసెసింగ్ సెంటర్-2, ఎక్సోటికా, హేమా'స్ ట్విన్ ట్లిస్, 3వ అంతస్తు, డోర్ నెం. 39-11-76/2/1, బిర్లా జంక్షన్, మురళీనగర్, విశాఖపట్నం-530007. ఫోన్: 0891-2561535. ఇ-మెయిల్: sbi.18241@sbi.co.in

**స్వాధీనత ప్రకటన**

(రూల్-8(1) (స్థిరాస్తి కొరకు)

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 ప్రకారం **భారతీయ స్టేట్ బ్యాంక్, రిటైల్ అసెట్స్ సెంట్రల్ ప్రాసెసింగ్ సెంటర్-2, ఎక్సోటికా, హేమా'స్ ట్విన్ ట్లిస్, 3వ అంతస్తు, డోర్ నెం. 39-11-76/2/1, బిర్లా జంక్షన్, మురళీనగర్, విశాఖపట్నం** యొక్క అధీకృత అధికారి అయిన దిగువ సంతకందారు సెక్షన్ 13(12) కు అనుబంధమైన నిబంధన 3 ప్రకారం సంక్రమించిన అధికారములతో సదరు నోటీసు తేది నుండి 60 రోజులలోగా నోటీసులో పేర్కొనబడిన బకాయి తేది 10.06.2024 నాటికి **రూ. 33,49,187/- (అక్షరాల ముప్పై మూడు లక్షల నలభై తొమ్మిది వేల నూట ఎనభై ఏడు రూపాయలు)** + తేది 11.06.2024 నుండి తదుపరి వడ్డీ, ఖర్చులు, ఛార్జీలు మొ॥నవి మొత్తమును తిరిగి చెల్లించవలసినదిగా **ఋణగ్రహీత: శ్రీ బొడ్డేటి ఆనంద్, తండ్రి: లేటు వెంకట రమణ,** ఫ్లాట్ నెం. GF-3, గ్రౌండ్ ఫ్లోర్, రాహుల్ రెసిడెన్సీ, బ్లాక్ బి, బక్కన్నపాలెం గ్రామం, విశాఖపట్నం-530048. మరియొక చిరునామా: 45-58-18/2, ఎఫ్.నెం.304, సీతారామ్ రెసిడెన్సీ, నరసింహా నగర్, విశాఖపట్నం-530024 వారిని కోరుతూ **తేది. 11.06.2024 న డిమాండ్ నోటీసును జారీచేయడమైనది.**

ఋణగ్రహీత సదరు బకాయి సొమ్మును తిరిగి చెల్లించుటలో విఫలమైనందున ఈ దిగువ సంతకందారు సదరు చట్టంలోని సెక్షన్ 13(4) కు అనుబంధమైన సెక్యూరిటీ ఇంటరెస్ట్ ఎన్‌ఫోర్స్‌మెంట్ చట్టం, 2002 నందలి రూల్ 8 ప్రకారం దిగువ వివరించిన ఆస్తిని తేది **16.08.2024 న నిర్మాణాత్మక స్వాధీనత తీసుకోవడమైనదని** ఋణగ్రహీత/హామీదారు & ప్రజానీకమునకు ఈ నోటీసు ద్వారా తెలియజేయడమైనది.

ఋణగ్రహీత / హామీదారు మరియు యావన్మంది సాధారణ ప్రజానీకమును ఇందుమూలముగా హెచ్చరించునది ఏమనగా సదరు ఆస్తితో ఎవ్వరూ ఎటువంటి లావాదేవీలు జరుపరాదనియు మరియు సదరు ఆస్తితో జరిపే ఏ లావాదేవీలైనా తేది 10.06.2024 నాటికి **రూ. 33,49,187/- (అక్షరాల ముప్పై మూడు లక్షల నలభై తొమ్మిది వేల నూట ఎనభై ఏడు రూపాయలు)** + తేది 11.06.2024 నుండి తదుపరి వడ్డీ, ఖర్చులు, ఛార్జీలు మొ॥నవి భారతీయ స్టేట్ బ్యాంక్, రిటైల్ అసెట్స్ సెంట్రల్ ప్రాసెసింగ్ సెంటర్-2, ఎక్సోటికా, హేమా'స్ ట్విన్ ట్లిస్, 3వ అంతస్తు, డోర్ నెం. 39-11-76/2/1, బిర్లా జంక్షన్, మురళీనగర్, విశాఖపట్నం వారి ఛార్జీకి లోబడి ఉంటాయి.

చట్టం యొక్క సెక్షన్ 13, సబ్ సెక్షన్ (8) నిబంధనల ప్రకారము ఋణగ్రహీతలు తమ తనఖా ఆస్తులను విడిపించుకోవటానికి ఉన్న కాలవ్యవధిని వినియోగించడమునకై శ్రద్ధ వహించవలెను.

**స్థిరాస్తి వివరములు:**

**(సేల్‌డీడ్ డాక్యుమెంట్ నెం. 4818/2013, తేది. 06.11.2013):** గ్రేటర్ విశాఖపట్నం మున్సిపల్ కార్పొరేషన్ మరియు మధురవాడ రిజిస్ట్రేషన్ సబ్ జిల్లా, బక్కన్నపాలెం గ్రామం, పట్టా నెం. 35, 195, 49, 3, 37, 49, 81, 129, 155, 163, 169, 256 & 257, సర్వే నెం.73/1, 2, 3, 74/1, 75/1 నుండి 10లో గల ఫ్లాట్ నెంలు.79, 80 & 86 నందు మొత్తం 834 చ॥గ॥ లేదా 697.307 చ॥మీ॥. **హద్దులు: తూర్పు:** 40 అ॥ రోడ్డు మరియు ఫ్లాట్ నెం.81, **దక్షిణం:** ఫ్లాట్ నెం.81 మరియు ఫ్లాట్ నెం.87, **పడమర :** ఫ్లాట్‌నెం.78 మరియు 30 అ॥ రోడ్డు, **ఉత్తరం:** 30అ॥ రోడ్డు మరియు ఫ్లాట్ నెం.78. మొత్తం 834 చ॥గ॥ స్థలంలో 534 చ॥గ॥ స్థలంలో అవిభాజ్యపు మరియు అనిర్దేశపు 40 చ॥గ॥ లేదా 33.44 చ॥మీ॥ వాటాతో "రాహుల్ రెసిడెన్సీ", బ్లాక్-బి, గ్రౌండ్ ఫ్లోర్‌లో ప్లింత్ ఏరియా 1250 చ॥అ॥ (ఉమ్మడి ఏరియాలు, బాల్కనీలు మరియు స్టిల్ట్ ఫ్లోర్‌లోని కారు పార్కింగ్ ఏరియా కలుపుకొని) గల **ఫ్లాట్ నెం.జిఎఫ్3. హద్దులు: తూర్పు:** శూన్యాకాశం, **దక్షిణం:** శూన్యాకాశం, **పడమర:** ఉమ్మడి వరండా, **ఉత్తరం:** శూన్యాకాశం.

తేది: 16.08.2024
ప్రదేశం: విశాఖపట్నం

సం/- అధీకృత అధికారి,
భారతీయ స్టేట్ బ్యాంక్, RACPC-2

**పంజాబ్ నేషనల్ బ్యాంక్**
(భారత ప్రభుత్వ రంగ సంస్థ) ... విశ్వాసానికి మరో పేరు !

CIRCLE SASTRA CENTRE : VIZAG
డి.నెం.9-13-45/2/9/1, 8వ అంతస్తు, ఎంవిఆర్ వినాయగర్ సెంటర్, విఐపి రోడ్డు, విశాఖపట్నం-530003.
ఫోన్ : 81144 35036, E-Mail: cs8333@pnb.co.in

**స్థిరాస్తుల అమ్మకం కొరకు అమ్మకం ప్రకటన**

(సెక్యూరిటీ ఇంటరస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 యొక్క రూల్ 8(6)లోని నిబంధనలతో చదువుకోవలసిన సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకము కొరకు ఇ-వేలం అమ్మకం ప్రకటన)

ఇందుమూలముగా నోటీసు జారీచేస్తూ, యావన్మంది ప్రజానీకానికి మరియు ప్రత్యేకంగా ఋణగ్రహీత(లు) & హామీదారు(లు)కు నోటీసు జారీచేస్తూ తెలియజేయునది ఏమనగా, దిగువ సెక్యూర్డు క్రెడిటార్ గారికి తనఖా ఉంచిన / ఛార్జిలో ఉన్న స్థిరాస్తులను నిర్మాణాత్మకంగా / భౌతికంగా / లాంఛనాత్మకంగా బ్యాంకు అధీకృత అధికారిగారు సెక్యూర్డు క్రెడిటార్ గారు స్వాధీనత తీసుకుని వాటిని **"ఎక్కడ ఎలా ఉన్నది అక్కడ అలానే పద్ధతి, అక్కడ ఏమున్నదో అదే పద్ధతిపై"** దిగువ పట్టికలో తెలిపిన తేదీలలో బ్యాంకు / సెక్యూర్డు క్రెడిటార్ గారు సదరు ఋణగ్రహీత(లు) / హామీదారు(లు) నుండి రావలసిన బకాయిలను వసూలు నిమిత్తం ఈ నోటీసు జారీచేస్తున్నారు. ప్రతి ఆస్తికి ఎదుట దిగువ పట్టికలో రిజర్వు ధర & ధరావత్తు వివరములు తెలుపబడినవి.

**బ్రాంచ్ ఆఫీస్: పంజాబ్ నేషనల్ బ్యాంక్, ఆశీల్‌మెట్ట, విశాఖపట్నం : ఋణగ్రహీత పేరు/బ్యాంకుకు మొత్తం బకాయిలు: మెస్సర్స్ వి5 అగ్రో ఫుడ్స్ (అకౌంట్ నెం.10564015010096 & 10567015010089 & 10567011000490 & 10567121000212 & 10567201000293)** (ప్రొప్రయిటర్:శ్రీమతి సిహెచ్.లక్ష్మి, భర్త: సిహెచ్.ఎస్.ఆర్.సి.మూర్తి) ఫ్లాట్ నెం.503, డి.నెం.14-37-18/4, ఎంపైర్ ఎస్టేట్స్, గోఖలే రోడ్డు, మహారాణిపేట, విశాఖపట్నం-530002, **హామీదారులు: 1. కొప్పురవారి మాణిక్యాలరావు,** తండ్రి: కె.నాగేశ్వర రావు, డి.నెం.27-3-12, డైకెస్ ట్యాంక్ రోడ్డు, విశాఖపట్నం - 530002. **2. శ్రీ కొప్పురవారి ప్రవీణ్ కుమార్,** తండ్రి: కె. మాణిక్యాలరావు, డి.నెం.27-3-12, డైకెస్ ట్యాంక్ రోడ్డు, విశాఖపట్నం - 530002. **డిమాండ్ నోటీసు తేది.12-04-2021, బకాయి మొత్తం: తేది.31-03-2021 నాటికి రూ.2,81,84,619.38 పై.** (అక్షరాల రెండు కోట్ల ఎనభై ఒక లక్షల ఎనభై నాలుగు వేల ఆరు వందల పంతొమ్మిది రూపాయల ముప్పై ఎనిమిది పైసలు మాత్రమే) మరియు తదుపరి వడ్డీ మరియు ఇతర ఛార్జీలు మొదలగునవి. (డిమాండ్ నోటీసు తరువాత ఏవైనా చెల్లింపు ఉన్న యెడల మినహాయించబడును).

బయానా చెల్లింపునకు ఆఖరు తేది : 05-09-2024, సాయంత్రం 4 గం॥ల లోపు | బిడ్ పెంపుదల మొత్తం : 10,000/-

ఇ -వేలం తేది మరియు సమయం : 06-09-2024 ఉ॥ 11.00 గం॥ల నుండి సా॥ 5.00 గం॥ల వరకు

| సెక్యూరిటీ / ఆస్తుల వివరాలు మరియు ఆస్తుల యజమాని / తనఖా పెట్టిన వ్యక్తి పేరు | రిజర్వు ధర | బయానా (ఇఎమ్‌డి) |
|---|---|---|
| **ఆస్తి నెం.1: లాంఛనాత్మక స్వాధీనతా తేది : 18-11-2021 : కొప్పురవారి మాణిక్యాలరావు, తండ్రి: కె.నాగేశ్వర రావు గారి పేరున గల ఆస్తి :** విశాఖపట్నం, పరవాడ మండలం, రావాడ రెవిన్యూ గ్రామం, సర్వే నెం.400 భాగంలోని ఉడా అప్రూవ్డ్ లేఅవుట్ యల్‌పి.నెం.29/2006 (ఆర్‌సి నెం.10058/05/యల్3), తేది.24-03-2006 ప్రకారం గల లేఅవుట్ నందు **ప్లాట్ నెం.6** తోగల 267 చ॥గ॥లు లేదా 223.24 చ॥మీ॥ల స్థలం. (**సేల్ డీడ్ నెం.2627/2008** ప్రకారం). **హద్దులు: తూర్పు:** 40 అ॥ల వెడల్పు రోడ్డు, **పడమర:** ప్లాట్ నెం.5, **ఉత్తరం:** ప్లాట్ నెం.7, **దక్షిణం:** 40 అ॥ల వెడల్పు రోడ్డు. | రూ. 10.71 లక్షలు | రూ. 1.08 లక్షలు |
| **ఆస్తి నెం.2: లాంఛనాత్మక స్వాధీనతా తేది : 18-11-2021 : కొప్పురవారి ప్రవీణ్ కుమార్, తండ్రి: మాణిక్యాల రావు గారి పేరున గల ఆస్తి :** విశాఖపట్నం, పరవాడ మండలం, రావాడ రెవిన్యూ గ్రామం, సర్వే నెం.400 భాగంలోని ఉడా అప్రూవ్డ్ లేఅవుట్ యల్‌పి.నెం.29/2006 (ఆర్‌సి నెం.10058/05/యల్3), తేది.24-03-2006 ప్రకారం గల లేఅవుట్ నందు **ప్లాట్ నెం.5**తోగల 358 చ॥గ॥లు లేదా 299.32 చ॥మీ॥ల స్థలం. (**సేల్ డీడ్ నెం.2626/2008** ప్రకారం). **హద్దులు: తూర్పు:** ప్లాట్ నెం.6, **పడమర:** పరవాడ-నునపర్తి రోడ్డు, **ఉత్తరం:** ప్లాట్ నెం.4, **దక్షిణం:** 40 అ॥ల వెడల్పు రోడ్డు. | రూ. 14.36 లక్షలు | రూ. 1.44 లక్షలు |

సెక్యూర్డ్ క్రెడిటర్ వారికి తెలిసినంత వరకు ఉన్న ఎన్‌కంబరెన్స్ వివరములు : బ్యాంక్ రికార్డ్స్ ప్రకారం ఏవిధమైన ఎన్‌కంబరెన్స్ లేవు

**నియమ నిబంధనలు:**

1. సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్సు 2002 లోని నియమ & నిబంధనలను అనుసరించి దిగువ తదుపరి తెలిపిన నిబంధనలను అనుసరించి అమ్మకం జరుపబడును.
2. ఆస్తులను 'ఎక్కడ ఎలా ఉన్నవి అక్కడ అలాగే పద్ధతి, అక్కడ ఏమున్నవో అదే పద్ధతిపై" విక్రయించబడతాయి.
3. అధీకృత అధికారి గారి వద్దగల పైన తెలిపిన షెడ్యూలులోని సెక్యూర్డు ఆస్తికి సంబంధించిన ఉత్తమ వివరముల మేరకు తెలుపబడినవి. కాని సదరు వివరములలోని తప్పులకు, తప్పుడు వివరములకు, వదిలివేయబడుటలకు అధికృత అధికారి గారి సమాధానం తెలుపవలసిన అవసరం లేదు.
4. అమ్మకం ఇ-వేలం పోర్టల్ https://ebkray.in ద్వారా ఆన్‌లైన్‌లో దిగువ సంతకందారు **తేది.06-09-2024 ఉదయం 11.00 గం॥ల నుండి సా॥ 5.00 గం॥ల** వరకు నిర్వహించబడును.
5. అమ్మకం యొక్క పూర్తి వివరములతో నియమ నిబంధనల కొరకు దయజేసి https://ebkray.in, https://eprocure.gov.in/epublish/app & www.pnbindia.in వెబ్‌సైటులు చూడవలెను.

తేది : 20-08-2024
ప్రదేశం : విశాఖపట్నం

SARFAESI చట్టం 2002 లోని రూలు 8(6) ప్రకారం చట్టబద్ధమైన అమ్మకం ప్రకటన

సం/- అధీకృత అధికారి
పంజాబ్ నేషనల్ బ్యాంక్

# శ్రీప్రకాష్‌లో 48వ వ్యవస్థాపక దినోత్సవం సందర్భంగా రక్తదాన శిబిరం





9లో

### పలు కార్యక్రమాల్లో పాల్గొన్న

# ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్

ఫిషింగ్ హార్బర్ పర్యటనలో ఎమ్మెల్యే వంశీ -ఫిషింగ్ హార్బర్ సమస్యల పరిష్కారానికి పక్కా ప్రణాళిక -ప్రభుత్వ సహకారంతో ఫిషింగ్ హార్బర్ ఆధునీకరణ -ఘనస్వాగతం పలికిన స్థానిక మత్స్యకార నేతలు, మహిళలు -సీసీ కెమెరాలు, బోర్‌వెల్, రోడ్స్, వాటర్, సెక్యూరిటీ, పారిశుద్ధ్యంపై పలు సమస్యలు



8

విశాఖపట్నం, ఆగస్టు 20, ప్రభాతవార్త

ఫిషింగ్ హార్బర్ సమస్యల పరిష్కారానికి పక్కా ప్రణాళికతో అబివృద్ధి చేస్తామని దానికి అవసరమైన నిధులు కేటాయిస్తామని దక్షిణ నియోజకవర్గం ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ అన్నారు. మంగళవారం ఉదయం ఆయన ఫిషింగ్ హార్బర్ చేపల మార్కెట్‌లను సందర్శించారు. స్ధానిక నాయకులు బోటు యాజమానులతో మాట్లాడారు స్ధానికంగా ఉన్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. పారిశుద్ధ్య సమస్య, కొత్త మార్కెట్ ఏర్పాటు చేపల స్టోరేజ్‌కు ఏర్పాటు మొదలైన సమస్యల గురించి చర్చించారు. దీనికి అవసరమైన నిధులు కేటాయిస్తామని, కేంద్ర ప్రభుత్వం సహకారంతో హార్బర్‌ను పూర్తిగా ఆధునికరిస్తామని తెలిపారు. అంతకు ముందు గంగమ్మతల్లి అమ్మవారిని దర్శించుకుని పూజలు చేశారు. ఎమ్మెల్యేతోపాటు స్ధానిక నాయకులు పాల్గొన్నారు. మత్స్యకార మహిళలు ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ కి హారితి పట్టి, జనసేన నినాదాలు చేశారు. కార్యక్రమంలో స్ధానిక మత్స్యకార పెద్దలు, కూటమి శ్రేణులు, ఫిషరీస్ సిబ్బంది, ప్రభుత్వ అధికారులు పాల్గొన్నారు. కలుషిత ఆహారం తిని కేజీహెచ్‌లో చికిత్స పొందుతున్న చిన్నారులను దక్షిణ నియోజకవర్గం ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ పరా మర్శించారు. వారి ఆరోగ్య పరిస్థితులపై స్ధానిక వైద్యులతో మాట్లాడి తెలుసుకున్నారు. చిన్నారుల తల్లి దండ్రులతో మాట్లాడి వారి ధైర్యాన్ని కల్పించారు. ఈసందర్భంగా వంశీకృష్ణ శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రస్తుతం ఉన్న 39మంది చిన్నారుల్లో 24మంది క్షేమంగా ఉన్నారని 12మందికి చికిత్స పొందుతున్నారని, అత్యవసరచికిత్స పొందుతున్నారని తెలిపారు. చిన్నారులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా కలెక్టర, వైద్య సిబ్బంది పర్యవేక్షిస్తున్నారు అని హర్షం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో కూటమి శ్రేణులు వైద్య సిబ్బంది పాల్గొన్నారు. వరల్డ్ ఫోటోగ్రఫీ దినోత్సవం సందర్భంగా విశాఖ బీచ్‌లో గల మ్యూజియంలో ఏర్పాటు చేసిన ఫోటో ఎగ్జిబిషన్‌ను ఎమ్మెల్యే వంశీకృష్ణ వీక్షించారు. అనంతరం ఫోటోగ్రాఫర్స్ ఏర్పాటు చేసిన స్టాల్స్‌ను పరిశీలించి వారికి శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో మీడియా మిత్రులు ఫోటోగ్రాఫర్లు పాల్గొన్నారు. అనంతరం రైల్వే న్యూ కాలనీ టిఎస్ఎన్ టవర్స్ వద్ద ఏర్పాటు చేసిన రీస్టార్ట్ అకాడమి ప్రారంభోత్సవ కార్యక్రమంలో వంశీకృష్ణ శ్రీనివాస్ పాల్గొన్నారు. తదనంతరం జనసేన పార్టీ కార్యాలయంలో ప్రజల వద్ద నుంచి ఆర్జీలను స్వీకరించారు.

# సరిహద్దుల్లో.. ఎంపాక్స్ అలర్ట్



**ఎంపాక్స్ కోవిడ్ కాదు -వ్యాప్తి నియంత్రించొచ్చు.. డబ్ల్యూహెచ్ఓ -ఐసొలేషన్‌కోసం ఆసుపత్రులు సిద్ధం.. వైద్యాధికారులు**

విశాఖపట్నం ఆగస్టు 20 , ప్రభాతవార్త

కరోనా సృష్టించిన కలవరాన్ని మర్చిపోతున్న తరుణంలో తాజాగా ఎంపాక్స్ కలకలం రేపుతుంది. ఆఫ్రికా దాటి పలు దేశాలకు ఈ వైరస్ వ్యాప్తి చెందుతోంది. విదేశాలలో వైరస్ పెరుగుతుండడం పొరుగున ఉన్న పాకిస్ధాన్‌లోనూ పలువురికి వైరస్ సోకరడంతో కేంద్ర ప్రభుత్వం అప్రమత్తమైంది. ఎయిర్ పోర్టులు, దేశ సరిహద్దుల వద్ద అలర్ట్ ప్రకటించింది. వైరస్ మన దేశంలోకి ప్రవేశించకుండా జాగ్రత్తలు తీసుకోవాలని అధికా రులకు ప్రభుత్వం మార్గదర్శకాలు విడుదల చేసింది. విదేశాల నుంచి వచ్చే వారిలో ఎంపాక్స్ లక్షణాలు కనిపిస్తే వెంటనే క్వారెంటైన్ చేయాలని పేర్కొంది. ఈ మేరకు ఢిల్లీలోని రామ్ మనోహర్ లోహియా ఆసు పత్రిలో సప్టర్ జంగ్ ఆసుపత్రి లేడీ హార్డింగ్ ఆసుపత్రిలో మంకీపాక్స్ బాధితుల కోసం ప్రత్యేక ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. బాధితులను క్వారెంటైన్ చేయడానికి చికిత్స సదుపాయాలకు ఏర్పాటు చేసింది. ఆదేవిధంగా వైరస్ నిర్ధారణ పరీక్షలమిగతా 6లో

### ఆంధ్రా యూనివర్సిటీ 'ప్లాంట్ ఫర్ మదర్'

# ఇనిషియేటివ్ ప్రారంభం



9లో

# మెరుగైన వైద్యం అందించండి..!

### కేజీహెచ్ సూపరింటెండెంట్ డా.శివానందను కోరిన మాజీ మంత్రి బాలరాజు



9లో

### నేడు భారత్ బంద్‌కు

# రిజర్వేషన్ బచావో సంఘర్ష్ సమితి పిలుపు

### ఏయూలో పరీక్షలు వాయిదా

9లో

# అపారిశుద్ధ్యంకు నిలయంగా పంప్‌హౌస్

**వార్త ప్రభావం**



9లో

# విద్యార్థులు అన్నిరంగాలలో రాణించడానికి నిత్యం కృషి చేయాలి



### ముఖ్య అతిధిగా ప్రముఖ సినీ నేపథ్య గాయకుడు కృష్ణ

విశాఖపట్నం, ఆగస్టు 20, ప్రభాతవార్త

శ్రీప్రకాష్ విద్యాసంస్థలు 48వ వ్యవస్థాపక దినోత్సవ వేడుకలలో భాగంగా రెండు రోజుల పాటు శ్రీప్రకాష్ విద్యాసంస్థల వివిధ శాఖల విద్యార్థుల మద్య గాతా రహే మేరా దిల్ పేరిట పాటల పోటీలను నిర్వహించారు ఈపాటల పోటీల నందు ఆరవ తరగతి నుంచి డిగ్రీ విద్యార్థుల వరకు జూనియర్, సీనియర్ విభాగాలలో పాటల పోటీలు నిర్వహించారు. ఈకార్యక్రమానికి ముఖ్య అతిదిగా ప్రముఖ సినీ నేపథ్య గాయకులు శ్రీకృష్ణ, కీబోర్డు ప్లేయర్ రవిశేఖర్ న్యాయ నిర్ణేతలుగా వ్యవహరించారు ఈసందర్భంగా హాజరైన విద్యార్థులను వారి తల్లిదండ్రులను ఉద్దేశించి ముఖ్య అతిధి కృష్ణ మాట్లాడుతూ కేవలం విద్యనే కాకుండా విద్యార్థుల్లో అంతర్గతంగా దాగి ఉన్న నైపుణ్యాలనువెలికి తీసే ఇలాంటి కార్యక్రమాలు పాఠశాల యాజమాన్యం నిర్వహించడం గొప్ప విషయమని ఆయన తెలిపారు. ఈకార్యక్రమంలో వేటూరి సుందరామూర్తి పాటలను సంగీత దర్శకులు ఆర్‌డి బర్మన్ పాటలను ఎంపిక చేసుకోవడం కార్య క్రమానికి ఎంతో వన్నె తెచ్చిందని ఆయన తెలిపారు. పోటీల నందువిద్యార్థినీ విద్యార్థులు చక్కని ప్రతిభ కనబరిచారని నిత్య సాధన చేస్తే వీరు భవిష్యత్‌లో మంచి గాయకులుగా రాణించగలరనడంలో అతిశయోక్తి లేదని ఆయన తెలిపారు. శ్రీకృష్ణ తనపాటల ద్వారా మిగతా 9లో

# మర్రిపాలెంలో బ్యాంక్ ఆఫ్ బరోడా నూతన శాఖ ప్రారంభం



6లో

### తెదేపా నాయకుడు ఈశ్వరరావుకి

# సీఎం చంద్రబాబు అభినందనలు



విశాఖపట్నం ఆగస్టు 20, ప్రభాతవార్త

తెదేపా నాయకుడు ఈశ్వరరావుకి అభినందనలు సీఎం చంద్రబాబునాయుడు తెలిపారు. తెలుగుదేశం పార్టీ సోషల్ మీడియాలో చురుకుగా పాల్గొనన 47వ వార్డుకి చెందిన ఈశ్వరరావుకి అభినందనలు తెలుపుతూ పంపిన పత్రాన్ని జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు గండి బాబ్జీ క్యాంప్ కార్యాలయంలో మంగళవారం ఈశ్వరరావుకి బాబ్జి అందజేశారు. ఈసందర్భంగా బాబ్జి మాట్లాడుతూ ప్రతి తెలుగుదేశం పార్టీ కార్యకర్త సోషల్ మీడియాలో పాల్గొని ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు కార్యక్రమాలు ప్రజలకి అందే విధంగా తోడ్పడాలని కోరారు.

### మావోయిస్టు కుంట ఏరియా

# కమిటీ దళ సభ్యుడి లొంగుబాటు



6లో

## పశువులకు గాలికుంటు వ్యాధి టీకాలు

ఆనందపురం ఆగస్టు 20, ప్రభాతవార్త :



ఆనందపురం గ్రామంలో మంగళవారం జాతీయ పశు వ్యాధి నియంత్రణ పథకంలో భాగంగా గ్రామంలో 340 పశువులకు పశు వైద్యులు ఉచితంగా గాలికుంటు టీకాలు వేసారు. ఈ కార్యక్రమంలో ఆనందపురం పశు వైద్య అధికారి డాక్టర్ పి. అనిల్ కుమార్ ఆనందపురం పశు వైద్య సిబ్బంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా అనీల్ కుమార్ మాట్లాడుతూ గాలికుంటు టీకాలు వేసుకోవటం వలన పాలు దిగుబడి తగ్గుతుంది అనేది రైతులలో అపోహ మాత్రమే అని అది ఎంత మాత్రం నిజం కాదని పేర్కొన్నారు. టీకాలు వేయడం వల్ల పలు రోగాల నుంచి పశువులను కాపాడుకోవచ్చని చెప్పారు. రైతులందరూ తమ పాడి పశువులకు తప్పకుండా టీకాలను వేయించాలని సూచించారు.

## అంతర్జాతీయ న్యాయ సేవా మండలి ఆర్గనైజింగ్ సెక్రటరీగా రాజ్ కుమార్

భీమునిపట్నం,ఆగస్టు 20, ప్రభాత వార్త:

ఫౌండర్, చైర్మన్ అనూషా రాథోడ్ ఆదేశాలతో తగరపువలస బంగ్లామెట్టకు చెందిన కె.రాజ్ కుమార్‌ను రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీగా నియమించడంతో విజిలెన్స్ కమిటీ జాతీయ కార్యదర్శి భాగం స్వాతిసుధాకర్ చేతులమీదుగా కె.రాజ్‌కుమార్‌కు నియామకపత్రం అందజేశారు.

## మృతి చెందిన చిన్నారుల కుటుంబాలకు రూ.10 లక్షల నష్టపరిహారం చెల్లించాలి



డుంబ్రిగుడ రూరల్, ఆగస్టు 20, ప్రభాతవార్త:

అనకాపల్లి జిల్లా కోట ఊర్ల మండలం కైలాస పట్నంలోని క్రిస్టియన్ చర్య ఆధ్వర్యంలో నడుపుతున్న అనాధ పాఠశాల వసతి గృహంలో సమీపంలో ఉన్న వివిధ పాఠశాలల్లో చదువుకుంటున్న ముగ్గురు విద్యార్థులు మృతి చెందిన చిన్నారులకు రూ. 10 లక్షల పరిహారం చెల్లించాలని గిరిజన సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు సూర్యనారాయణ డిమాండ్ చేశారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ ఆదివారం ఉదయం కల్తీ ఆహారం తినడం వల్ల సుమారు 17 మంది గిరిజన విద్యార్థులు వాంతులు విరోచనాలతో వ్యవస్థకు గురయ్యారు. ఇందులో ముగ్గురు చిన్నారులు జాషువా, సద్దు, భవాని నేను చిన్నారులు మృతి చెందారు. తక్షణమే పరిహారం చెల్లించాలని, ప్రభుత్వం ఆదుకోవాలని మరణానికి కారకులైన బాధ్యులపై కఠిన శిక్షించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో గిరిజన సంఘం నాయకులు పాపారావు బలరాం లోకనాథం పాల్గొన్నారు.

## కొణతాలను మర్యాదపూర్వకంగా కలిసిన మినుములూరు సర్పంచ్ చిట్టమ్మ

పాడేరు, ఆగస్టు 20, ప్రభాతవార్త:



అనకాపల్లి ఎమ్మెల్యే, మాజీ మంత్రి కొణతాల రామకృష్ణను మర్యాదపూర్వకంగా మంగళవారం కలిసారు. ఈ సందర్భంగా న్యూఢిల్లీలో తనకు జరిగిన అతిధి మర్యాదలను కొణతాలకు సర్పంచ్ లంకెల చిట్టెమ్మ వివరించారు. కార్యక్రమంలో జనసేన నాయకులు లంకెల విశ్వేశ్వరరావు పాల్గొన్నారు.

## విద్యార్థుల మృతికి కారణమైన ఆశ్రమ నిర్వాహకులపై కఠిన చర్యలు తీసుకోవాలి

బీజేవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి పాంగి మత్స్య కొండబాబు

పాడేరు,ఆగస్టు 20,ప్రభాతవార్త:

ముగ్గురు గిరిజన విద్యార్థుల మరణాలకు కారణమైన కోటవురట్ల క్రైస్తవ మిషనరీ అనాధ ఆశ్రమ నిర్వాహకులపై కఠిన చర్యలు తీసుకోవా లని బీజేవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి పాంగి మత్స్య కొండబాబు డిమాండ్ చేసారు. ఎన్డీఏ కూటమి ప్రభుత్వం మృతి చెందిన విద్యార్థులకు ఒకొక్కరికి 10 లక్షలు చొప్పున నష్టపరిహారం ప్రకటించి ఔదార్యం చాటుకుందన్నారు. సంబంధిత శాఖల ఉన్నత అధికారులు ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా పటిష్ట చర్యలు చేపట్టాలని ఆయన కోరారు.

## మృతి చెందిన విద్యార్థుల కుటుంబాలను ప్రభుత్వం ఆదుకోవాలి




పాడేరు,ఆగస్టు 20, ప్రభాతవార్త:

ఫుడ్ పాయిజన్‌తో మృతి చెందిన మృతుల కుటుంబాలకు ఒక్కొక్క విద్యార్థి కుటుంబానికి రూ.25 లక్షల నష్టపరిహారం ఇవ్వాలని అల్లూరి జిల్లా సిపిఐ జిల్లా కార్యదర్శి పొట్టిక సత్యనారాయణ ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. వారు మంగళవారం మాట్లాడుతూ అనకాపల్లి జిల్లా కోటవురట్ల మండలం కైలాసపట్నంలో ఒక కార్యంలో మిగిలిపోయిన ఆహారం పెట్టి, ఆదివాసీ చిన్నారుల మృతికి కారకులపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో బిమలమ్మ, సింహాచలం, చంటి తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయులతో క్రమశిక్షణగా మెలగాలి

ఎమ్మెల్యే రేగం మత్స్యలింగం



డుంబ్రిగుడరూరల్ ఆగస్టు 20 ప్రభాత వార్త :

విద్యార్థులు ఉపాధ్యాయులతో క్రమశిక్షణగా మెలగాలని స్థానిక అరకు ఎమ్మెల్యే వేగం మత్స్య లింగం విద్యార్థులకు సూచించారు. మండల కేంద్రంలోని స్థానిక గిరిజన ఆశ్రమ బాలికల పాఠశాలలో ఎమ్మెల్యే మంగళవారం సందర్శించారు. కార్యక్రమంలో సర్పంచ్ వెంకటరావు, వైసీపీ నాయకురాలు భవిత, పాపారావు, గణపతి, తదితరులు పాల్గొన్నారు.

## సబ్సిడీపై విత్తనాలను సద్వినియోగం చేసుకోండి



అరకు ఎమ్మెల్యే రేగం మత్స్యలింగం

డుంబ్రిగుడ రూరల్,

ఆగస్టు 20, ప్రభాతవార్త :

గిరిజన రైతులకు రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న సబ్సిడీపై రాజమ విధానాలను ప్రతి గిరిజన రైతు సద్యోగం చేసుకోవాలని అరకు ఎమ్మెల్యే రేగం మత్య లింగం అన్నారు. మంగళవారం మండల పరిషత్ కార్యాలయంలో వ్యవసాయ శాఖ అధికారిని నీలవేణి ఆధ్వర్యంలో అరకు ఎమ్మెల్యే చేతుల మీదుగా రైతులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గిరిజన రైతులు ఆర్థికంగా అభివృద్ధి చెందాలంటే ప్రభుత్వం అందిస్తున్న 90% రాయితీపై రాజ్మా విత్తనాలు పంపిణీ చేస్తున్నట్లు ఆయన తెలిపారు. కార్యక్రమంలో వ్యవసాయ శాఖ అధికారి నీలవేణి, ఎంపీపీ బాగా ఈశ్వరి, జెడ్పిటిసి జానకమ్మ, అరకులోయ జడ్పిటిసి శెట్టి రోషిని, సర్పంచ్ వెంకట్రావు,మండల పార్టీ అధ్యక్షుడు మల్లేశ్వరరావు, వైస్ ఎంపీపీ ఆనందరావు,సీనియర్ వైసీపీ నేత బాకా సింహాచలం,తదితరులు పాల్గొన్నారు.

## 27న ఉచిత నేత్ర వైద్య శిబిరం విజయవంతం చేయండి

డుంబ్రిగుడ, ఆగస్టు20, ప్రభాతవార్త :

ఈనెల 27న విశాఖపట్నం ఎల్వి ప్రసాద్ నేత్ర వైద్య విజ్ఞాన సంస్థ ద్వారా మానవ హక్కుల నేర నిరోధక సంఘం రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు కే. కృష్ణకుమారి ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని స్థానిక పిహెచ్‌సిలో ఉచిత నేత్ర వైద్యశిబిరం నిర్వహిస్తున్నామన్నారు.

## బాధిత కుటుంబాలను ఆదుకోవాలి



ఏబీవీపీ జాతీయ కార్యవర్గ సభ్యుడు అంగనైని ఆనంద్ డిమాండ్

పాడేరు,ఆగస్టు 20,ప్రభాతవార్త:

అనకాపల్లి జిల్లా కోటవురట్ల మండలం కైలాసపట్నం అనాధ ఆశ్రమంలో కలుషిత ఆహారం తిని మృతి చెందిన విద్యార్థుల కుటుంబలకు అన్ని విధాలుగా ప్రభుత్వం ఆదుకోవాలని ఏబీవీపీ జాతీయ కార్యవర్గ సభ్యుడు అంగనైని ఆనంద్ డిమాండ్ చేశారు.

## ఎన్.ఎం.ఎం.ఎస్. పరీక్షకు దరఖాస్తులు

పాడేరు,ఆగస్టు 20,ప్రభాతవార్త:

2024-2025 విద్యా సవంత్సరంలో జరగనున్న నేషనల్ మీన్స్ కమ్ మెరిట్ స్కాలర్షిప్ పరీక్ష (ఎన్.ఎం.ఎం.ఎస్.)కు జిల్లాలో 8వ తరగతి చదువుతున్న విద్యార్థుల నుండి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు జిల్లా విద్యాశాఖ అధికారి పి. బ్రహ్మాజీ తెలిపారు. ఈ పరీక్ష రాయుటకు రాష్ట్రంలోని ప్రభుత్వ, జిల్లా పరిషత్, మునిసిపల్, ఎయిడెడ్, మండల పరిషత్ ప్రాదమికొన్నత పాఠశాలలు, మరియు వసతి సౌకర్యం లేని ఆంధ్రప్రదేశ్ ఆదర్శ పాఠశాలలలో 8వ తరగతి చదువుచూ కుటుంబ వార్షిక ఆదాయం రూ.3,50,000/- లోపు ఉన్న విద్యార్థులు మాత్రమే అర్హులని తెలిపారు. ఈ పరీక్ష డిసెంబర్ 12న జరుగుతుందన్నారు. పరీక్ష రుసుము ఓసి, బిసి విద్యార్థులకు రూ.100లు, యస్.సి., యస్.టి విద్యార్థులకు రూ.50/- చెల్లించాల్సి ఉంటుందని, దరఖాస్తులను జిల్లా కేంద్రం పాడేరులో ఉన్న జిల్లా విద్యాశాఖాధికారి కార్యాలయంలో సంప్రదించాలని జిల్లా విద్యాశాఖాధికారి పి. బ్రహ్మాజీ రావు, అసిస్టెంట్ కమీషనర్ ఆర్. శశి కుమార్ తెలియచేసారు.

## 22న అరకు విద్యుత్ ఉప కేంద్రం మరమ్మతులు

అరకులోయ,ఆగస్టు 20, ప్రభాతవార్త:

అరకు విద్యుత్ ఉప కేంద్రంలో మరమ్మతుల నిమిత్తం గురువారం విద్యుత్ సరఫరాను 09:00 నుండి మధ్యాహ్నం 02:00 గంటల వరకు నిలిపివేయనున్నామని పాడేరు ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఏవిఎన్ ఎం. అప్పారావు ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

## ఘనంగా రాజీవ్ గాంధీ జయంతి



కసింకోట, ఆగస్టు 20 ప్రభాతవార్త:

కసింకోట పంచాయతీ రోడ్‌లో మాజీ ప్రధాని, స్వర్గీయ రాజీవ్ గాంధీ పుట్టిన రోజు వేడుకలను మంగళవారం కాంగ్రెస్ పార్టీ నాయకుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.

## నిర్వాసితులను ఆదుకోకపోవడం అన్యాయం

( నక్కపల్లి , ప్రభాతవార్త ) :



మండలంలో వైజాగ్ చెన్నై ఇండస్ట్రీయల్ కారిడార్‌లో భాగంగా ఏర్పాటు చేస్తున్న పరిశ్రమలకు భూములు, ఇళ్లులు జీవితాలు త్యాగం చేస్తున్న రైతులను, మత్స్యకారులను, దళితులను, నిర్వాసితులను ప్రభుత్వం 2013 భూ సేకరణ చట్టం అమలు చేసి ఆదుకోవాలని కోరుతూ మంగళవారం నక్కపల్లి తహాశీల్దార్ అంబేద్కర్‌కు రాష్ట్ర వైకాపా నాయకులు వీసం రామకృష్ణ ,సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం. అప్పలరాజుల సారధ్యంలో వినతి పత్రం అందజేశారు. ఈసందర్భంగా నాయకులు తాసిల్దార్ తో మాట్లాడుతూ ఈ ప్రాంతం అభివృద్ధి కోసం, పరిశ్రమల కోసం రైతులు భూములు, ఇల్లులు త్యాగం చేసి రావాల్సిన నష్టపరిహారం, ప్యాకేజీ కొరకు సంవత్సరాల తరబడి కార్యాలయాలు చుట్టూ తిప్పడం చాలా అన్యాయమన్నారు. నిర్వాసితుల నాయకులు తాళ్ళ భార్గవ్,గంటా తిరుపతిరావు, ఎం.రాజేష్, వైసిపి జిల్లా నేతలు సురకాసుల గోవిందరావు, జీ.గోవిందరావు,వి.క్రృష్ణ, జీ.గోవిందరావు, తదితరులు పాల్గొన్నారు.

## పిల్లలను ఉన్నతంగా చదివించండి



ఐటీడీఏ పీవో వి. అభిషేక్

అరకులోయ, ఆగస్టు 20, ప్రభాత వార్త :

గిరిపుత్రలను ఉన్నతంగా చదివించాలని ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి వి .అభిషేక్ స్పష్టం చేశారు. అరకులోయ మండలం బొండం పంచాయతీ రేగ గ్రామంలో ఎంపీ లాడ్స్ రు.8.50 లక్షల నిధులతో నిర్మించిన ఎంపీపీ పాఠశాల భవనాన్ని మంగళవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాఠశాలే విద్యార్థుల భవిష్యత్తుఅని అన్నారు. కైలాస పట్టణంలో జరిగిన సంఘటన దురదృష్టకరమని అన్నారు. కార్యక్రమంలో గిరిజన సంక్షేమ శాఖ ఈఈ కె. వేణుగోపాల్, ఏఈ అభిషేక్, ఎంఈఓ భారతీరత్నం, బొండాం గ్రామ సర్పంచ్ డి. భాస్కరరావు, వార్డ్ మెంబర్ శంకర్రావు, ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

## విస్తృతంగా అధికారుల తనిఖీలు




(నక్కపల్లి, ప్రభాతవార్త) :

మండలంలోని స్వచ్ఛంద సంస్థల ద్వారా నడపబడుతున్న ఆశ్రమాలు అందుకు సంబంధించిన వసతి గృహాలు ఎక్కడెక్కడ ఉన్నాయి అనేది వాటి నిర్వాహకులు ఎవరనేది జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు మండల స్థాయి అధికారులు విస్తృతంగా తనిఖీలు నిర్వహిస్తున్నారు. కోట ఊరట్ల మండలం కైలాస పట్నంలో ఉన్న ఒక ఆశ్రమ పాఠశాలలో తిన్న ఆహారం కలుషితమై ముగ్గురు విద్యార్థులు మృతి చెందిన కాకుండా కొంతమంది అస్వస్థతకు గురైన విషయం తెలిసినదే..! ఈ మేరకు జిల్లా అధికారులు ఆదేశాల మేరకు మండలంలోని ఉపమాక శివారు కొండవెనుకపాలెం సమీపంలో ఉన్న ఒక ఆశ్రమ పాఠశాలను గుర్తించి తాసిల్దార్ అంబేద్కర్, ఎండిఓ వి. శ్రీనివాసరావు, ఎంఈఓ నరేష్, ఐ సి డి ఎస్ పి ఓ శ్రీవిద్య, ఐసిడిఎస్ సూపర్వైజర్లు కలసి తనిఖీ చేశారు. ఎంతమంది పిల్లలు ఉన్నారు. వారి నివాస స్థలం ఎలా ఉంది భోజనం చాలా వారికున్న వసతులు అన్నీ సక్రమంగా పరిశీలించడంతోపాటు ఆ పాఠశాలకు అనుమతులు ఉన్నాయా లేదా అనేది క్షుణ్ణంగా పరిశీలించారు. ఆశ్రమ పాఠశాల నిర్వాహకులు ప్రవీణ్ అందుబాటులో లేకపోవడం తో అక్కడ నివాసముంటున్న విద్యార్థులతో ముఖాముఖిగా మాట్లాడారు. ఒకటో తరగతి నుంచి ఇంటర్మీడియట్ వరకు 56 మంది పిల్లలు ఉండగా వారిలో ఆడ పిల్లలు , బాలురు ఉన్నారు. నిర్వాహకుడు ప్రవీణ్ తో అధికారులు ఫోన్ లో సంప్రదించి అనుమతులు లేవు కనుక వేగంగా అనుమతులు కోసం ప్రభుత్వం కు దరఖాస్తు చేసుకుని ఆదేశించారు. త్వరితగతంగా అనుమతుల కోసం దరఖాస్తు చేస్తానని ప్రవీణ్ వారికి చెప్పారు. ఇక్కడ ఉన్న పిల్లలు గొలుగొండ, కోటవురట్ల, కాకినాడ జిల్లా పిఠాపురం వంటి ప్రాంతాల నుండి వచ్చి ఇక్కడ స్థానికంగా చదువు కుంటున్నట్లు గుర్తించారు. అందరూ ఒక చోట ఉండటం వలన నిర్వాహకులకు పలు సూచనలు చేశారు.

## పారిశుధ్య కార్మికులకు రెయిన్ కోట్లు పంపిణీ

గాజువాక,ఆగస్టు 20 ,ప్రభాతవార్త:



జీవీఎంసీ 79వ వార్డు గంజిపేట లంకెలపాలెంలో ప్రముఖ సంఘ సేవకులు మడక రమేష్ నాయుడు ఆధ్వర్యంలో మంగళవా పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న కేఎన్‌ఆర్ ఫౌండేషన్ చైర్మన్ కరణంరెడ్డి నరసింగరావు చేతుల మీదుగా పలువురు జివిఎంసి పారిశుధ్య కార్మికులకు రెయిన్ కోట్లు , ప్రాధమిక పాఠశాల పిల్లలకు పుస్తకాలు పెన్నులు పంపిణీ చేసారు. ఈ సందర్బంగ నరసింగరావు మాట్లాడుతూ మెగా స్టార్ పద్మవిభూషన్ చిరంజీవి పుట్టిన వారోత్సవాల్లో బాగంగా పలు సేవా కార్యక్రమాలు మడక రమేష్ ఆధ్వర్యంలో చేయడం అభినందించవలసిన విషయమని అన్నారు. వర్షాకాలంలో ఉపయోగపడే రెయిన్ కోట్లు అందజేయడం మంచి పరిణామమి అన్నారు. కార్యక్రమంలో నాయకులు ఇల్లపు ప్రసాద్ , గూటూరు శంకరరావు, వెంకటరమణ, దాసరి దేవి, తదితరులు పాల్గొన్నారు.

## బాధిత చిన్నారులకు పరామర్శలు



ప్రభుత్వ స్పందన అభినందనీయం-జిసిసి మాజీ చైర్మన్ ఎంవివి

కొయ్యూరు, ఆగస్టు 20, ప్రభాతవార్త:

విషాహారం తిని అస్వస్థతకు గురై వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్న మండలానికి చెందిన చిన్నారులను పలువురు మండల ప్రజా ప్రతినిధులు, అధికారులు పరామర్శిస్తున్నారు. కోటవురట్ల మండలం కైలాసపట్నం అనాధ హాస్టల్లో సంఘటన జరిగిన తరువాత పాడేరు ఐటీడీఏ పీవో సహా పలువురు జిల్లా అధికారులు ఆసుపత్రులకు చేరుకొని చిన్నారులకు అందుతున్న చికిత్స తీరును ఆరా తీశారు. అంతేగాక మండల అధికార యంత్రాంగం ఎంపీడీవో సీతయ్య, ఏ టి డబ్ల్యూ ఓ క్రాంతి కుమార్, తహసిల్దార్ తిరుమలరావు, అలాగే పోలీస్ శాఖ, వైద్య శాఖ అధికారులు ఎవరికి వారు అప్రమత్తమై, చిన్నారులను ఏరియా ఆసుపత్రికి, కేజీహెచ్ కు తరలించడానికి తమ వంతు చర్యలు చేపట్టారు. ఈ క్రమంలో భాగంగా ఎంపీపీ బడుగు రమేష్ బాబు సోమవారం రాత్రి ఏరియా ఆసుపత్రిలోని చిన్నారులను పరామర్శించి, వారికి మరింత ఉన్నత వైద్యం అందించాలని కోరారు. అలాగే మృతి చెందిన కుటుంబీకులకు ఒక్కొక్కరికి రూ. 50 లక్షలు చొప్పున ఎక్స్ గ్రేషియా చెల్లించాలని డిమాండ్ చేశారు. జిసిసి మాజీ చైర్మన్ టిడిపి నేత ఎంవివి ప్రసాద్ చిన్నారులను పరామర్శించి, బాధిత కుటుంబీకులను ఓదార్చారు, సంఘటన అనంతరం ప్రభుత్వం, యంత్రాంగం స్పందించిన తీరు అభినందనీయం అన్నారు. చిన్నారులు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. జడ్పిటిసి వారా నూకరాజు రెల్లలపాలెం ( పివిటిజి ) గ్రామం వెళ్లి, మృతి చెందిన బాలిక గెమ్మెలి భవాని కుటుంబాన్ని ఓదార్చారు, ప్రభుత్వం ఎక్స్ గ్రేషియా రూ 20 లక్షలు పెంచాలని కోరారు. సామాజిక కార్యకర్త అర్జున్ రెడ్డి ఆసుపత్రుల్లోని చిన్నారులను పరామర్శించి మెరుగైన వైద్యం అందించాలని వైద్యులను కోరారు.

## కెజిహెచ్‌లో చికిత్స పొందుతున్న విద్యార్థులకు పరామర్శ

మాధవధార,ఆగస్టు 20, ప్రభాతవార్త:



కేజీహెచ్‌లో చికిత్స పొందుతున్న విద్యార్థులను చూస్తే వ్యవస్థల మీద నమ్మకం నశిస్తుందని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కాంగ్రెస్ ఓబీసీ డిపార్ట్మెంట్ చైర్మన్ మూల వెంకటరావు అన్నారు. దైవానికి స్వరూపాలైన డాక్టర్లు,నర్సులు చాలా నిబద్ధతతో పిల్లలకు వారు చికిత్స చేస్తున్నారు. రాష్ట్రంలో ప్రైవేట్ సంస్థలు నడుపుతున్న ఆశ్రమాలు, హాస్టల్లో నిర్వహణపై రాష్ట్రంలో ప్రత్యేక నిఘా వ్యవస్థ ఏర్పాటు చేయాలి. పెళ్లిలు,ఇతర వినోద కార్యక్రమాలలో మిగులు ఆహారాన్ని స్వచ్ఛంద సంస్థలో లేదా అనాధ శరణాలయాలకు మిగులు ఆహారాన్ని అందించే పద్ధతిని పూర్తిగా నిషేదించాలి,ఈ విషయమై రాష్ట్రంలో ఉన్న అన్ని ఫంక్షన్ హాల్ లకు బహిరంగ నోటీసు జారీ చేయాలి.భవిష్యత్తులో ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా నియోజకవర్గం స్థాయిలో అధికారిని నియమించి క్షేత్రస్థాయిలో పర్యవేక్షణ చేసేలా రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలు జారీ చేయాలి.ఉదాహరణకు విశాఖపట్నంలో పోలీస్, పబ్లిక్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న పాపా హెూం సంస్థ వారు ఇటువంటి ఆహార నియమాలు పై చాలా నిబద్ధత వ్యవహరిస్తారు.కావున రాష్ట్ర ప్రభుత్వం తరపున రాష్ట్ర ముఖ్యమంత్రి తక్షణమే ప్రైవేట్ సంస్థల తరపున నిర్వహిస్తున్నటువంటి హాస్టల్లో అనాధ శరణాలయాలపై తనిఖీలు నిర్వహించేలా ఆదేశాలు జారీ చేయాలని మూల వెంకట్రావు కోరారు. రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి తక్షణమే విశాఖపట్నం వచ్చి పిల్లలకు,వారి తల్లిదండ్రులకు భరోసా కల్పించాలని రాష్ట్ర కాంగ్రెస్ ఓబీసీ డిపార్ట్మెంట్ చైర్మన్ మూల వెంకటరావు కోరుతున్నట్లు తెలిపారు.

## ఎమ్మెల్యే సుందరపు విజయకుమార్ పుట్టినరోజు వేడుకల్లో "శివ దత్తు"

( నక్కపల్లి, ప్రభాతవార్త ) :



ఎలమంచిలి ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ పుట్టినరోజు వేడుకల్లో జనసేన పార్టీ రాష్ట్ర కార్యదర్శి బోడపాటి శివ దత్తు పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు. ఎలమంచిలిలో ఉన్న క్యాంపు కార్యాలయంలో విజయ్ కుమార్‌కు కలసి ఘనంగా సత్కరించారు. ఆయన్ని కలిసిన వారిలో ఎంపీటీసీ సభ్యులు జనసేన పార్టీ జిల్లా కార్యదర్శి ఆకేటి గోవిందరావు, జిల్లా సహాయ కార్యదర్శి జిల్లా కురందాసు అప్పలరాజు, ఉపమాక్క జనసేన పార్టీ అధ్యక్షులు పాము గణేశ్వరరావు, సేనాపతి బాబురావు, ఎలమంచిలి చంద్రరావు, సతీష్ ,దమ్ము రాజు, సాయి, వాసు, జానీ, లోవరాజు, నానాజీ, దుర్గాప్రసాద్, పులి సత్తిబాబు ,వెంకటరమణ, రంగబాబు, తదితరులు ఉన్నారు.

## సెప్టెంబర్ 15 కల్లా పంట వివరాల నమోదు

కొయ్యూరు, ఆగస్టు 20, ప్రభాతవార్త:



ఈ ఏడాది రైతులు వేసిన వరి పంట వివరాలను సెప్టెంబర్ 15 లోగా ఆయా ప్రాంత రైతు సేవ కేంద్రాలలో విధిగా నమోదు చేసుకోవాలని మండల వ్యవసాయాధికారి ఉమాదేవి తెలిపారు. మండలంలోని చింతలపూడి, మంప, చీడిపాలెం గ్రామ పరిధిలో ఉన్న వరి పంట పొలాలను క్షేత్రస్థాయి లో ఉన్న పరిస్థితి ని వ్యవసాయ విఏఏ, వి హెచ్ ఏ లతో కలిసి ప్రత్యక్షంగా పరిశీలించారు. కార్యక్రమంలో వి హెచ్ ఏ సతీష్, ఉషా, రైతు సేవా కేంద్ర సిబ్బంది పలువురు రైతులు, తదితరులు పాల్గొన్నారు.

## సుందరపు విజయ్ కుమార్ జన్మదిన వేడుకల్లో జనసేన నేత "తోట"



(నక్కపల్లి, ప్రభాతవార్త):

ఎలమంచిలి ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ పుట్టినరోజు వేడుకలు సందర్భంగా జనసేన పార్టీ నేతలు, మాజీ జిల్లా గ్రంథాల సంస్థ చైర్మన్ తోట నగేష్ పాల్గొని ఆయనకు శుభాకాం క్షలు తెలిపారు. జనసేన పార్టీ నాయకులు పేకేటి రాజారావు, నక్కపల్లి టౌన్ అధ్యక్షులు కోసూరు నాని బాబు, తదితరులు శుభాకాంక్షలు తెలిపిన వారిలో ఉన్నారు.

# ఉక్కు ఉద్యోగి మోడేకుర్తికి వెస్ట్ ఎసిపి అభినందన

గాజువాక,ఆగస్టు 19,(ప్రభాతవార్త) :



విశాఖపట్నం స్టీల్ ప్లాంట్ , ఎమ్ ఎమ్ ఎస్ ఎమ్ విభాగం, ఈ సి ఆర్- 3 సెక్షన్ లో జనరల్ ఫోర్ మెన్ గా పనిచేస్తున్న రచయిత,రేడియో,టివి ఆర్టిస్ట్ మోడేకుర్తి వీర వెంకట సత్యనారాయణ గత నాలుగు సంవత్సరాలుగా సింహాచలం శ్రీ వరాహ లక్ష్మీ నృసింహ స్వామి వారి దేవస్థానం లో నిర్వహించే చందనోత్సవం,గిరిప్రదక్షిణ,వైకుంఠ ఏకాదశి ఉత్సవాల సందర్భంగా పోలీస్ కమాండ్ కంట్రోల్ సెంటర్ నుండి స్వచ్ఛందంగా మైక్ అనౌన్సర్ గా భక్తులకు సూచనలు,జాగ్రత్తలు చెబుతూ తన సేవలు అందించారు. అదేవిధంగా ఈ సంవత్సరం కూడా చందనోత్సవం,గిరిప్రదక్షిణ ఉత్సవాలలో అనౌన్సర్ గా భక్తులకు సూచనలు చేస్తూ తన సేవలు అందించినందుకు గాను వెస్ట్ ఎసిపి అన్నెపు నరసింహమూర్తి తన కార్యాలయంలో ,మోడేకుర్తి సత్యనారాయణను ప్రత్యేకంగా అభినందించి, అభినందన పత్రాన్ని అందజేసి ఆయన చేసిన సేవలను ప్రశంసించారు.

# కీటక జనిత వ్యాధులపై అవగాహన ర్యాలీ



పాడేరు, ఆగస్టు 20,ప్రభాతవార్త :

జిల్లా మలేరియా శాఖ ప్రపంచ దోమల దినోత్సవం సందర్భంగా స్థానిక శ్రీ కృష్ణాపురం ప్రభుత్వ గిరిజన సంక్షేమ బాలికల ఆశ్రమ పాఠశాలలో కీటక జనిత వ్యాధులపై అవగాహన సదస్సు,కాన్వెంట్ జంక్షన్ లో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా మలేరియా సహాయ అధికారులు ఏ.జే. సత్యనారాయణ, డి.శేషయ్య మాట్లాడారు. దోమ కాటు వల్ల మలేరియా,, బోదకాలు డెంగ్యూ, చికెన్ గున్యా, మెదడు వాపు వ్యాధి సంక్రమిస్తాయని తెలిపారు. కార్యక్రమంలో సబ్ యూనిట్ అధికారి ప్రభాకర్ టెక్నికల్ సూపర్వైజర్ ప్రసాద్ పాడేరు-2 సచివాలయం వైద్య సిబ్బంది కే. దుర్గ భవాని, బి. ఎలిషా రావు, ఎం. విజయలక్ష్మి మరియు పాఠశాల సిబ్బంది, ఆశ కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# కాంట్రాక్టు అధ్యాపక పోస్టుకు దరఖాస్తుల ఆహ్వానం

(నక్కపల్లి, ప్రభాతవార్త)

నక్కపల్లి గవర్నమెంట్ జూనియర్ కాలేజీ లో అర్థశాస్త్రం బోధించేందుకు లెక్చరర్ ఒకటి ఖాళీ ఉందని అందుకు దరఖాస్తుల ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపాల్ కే శ్రీదేవి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. అర్హత కలిగిన వారు పూర్తి వ్యక్తిగత సమాచారంతో నక్కపల్లి డిగ్రీ కళాశాల నందు హాజరుకావాలని ఆ ప్రకటనలో తెలిపారు.

# ఘనంగా సంస్కృత భాషా దినోత్సవ వేడుకలు

అనకాపల్లి, ఆగస్టు 20, ప్రభాత వార్త :



సంస్కృత భాష పునరుద్ధరణకు గ్రంథాలయాలు, విద్యా సంస్థలు కృషి చేయాలని సంస్కృత భారతి సంస్థ రాష్ట్ర సంపర్క్ విశ్రాంత సంస్కృత అధ్యాపకులు మహీధర్ నాగేశ్వరరావు పిలుపునిచ్చారు. శ్రీ గౌరీ గ్రంథాలయంలో సోమవారం రాత్రి జరిగిన సంస్కృత భాషా దినోత్సవం వేడుకల్లో ఆయన మాట్లాడుతూ 14 ఏళ్ల వయస్సు నిండిన వారు పత్రాలయం ద్వారా ఇంటి నుండే సంస్కృత భాషను నేర్చుకోవచ్చన్నారు. కన్స్యూమర్ ఆర్గనైజేషన్స్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు కాండ్రేగుల వెంకటరమణ మాట్లాడుతూ భారతదేశంలో సంస్కృతి, సంప్రదాయాలకు సంస్కృత భాష జన్మనిచ్చిందన్నారు. జ్యోతిష పండితులు కోమాళ్లపల్లి నందన శర్మ మాట్లాడుతూ భాషలను పుట్టించిన తల్లి సంస్కృత భాష అన్నారు. కార్యక్రమంలో సంస్కృత భారతి సంస్థ ప్రతినిధులు విల్లూరి జ్కె శ్రీమాన్, కొణతాల మార్బుల్ నాయుడు, ఆవుపాటి త్రినాధ్, జయంతి శివప్రసాద్, ఓం ప్రసాద్ పాల్గొన్నారు.

# చెత్త సంపద కేంద్రాల నిర్వహనపై అవగాహన

(నక్కపల్లి , ప్రభాతవార్త):



గౌడిచర్ల గ్రామ పంచాయతీ కార్యాలయ ఆవరణలో సర్పంచ్ అల్లు పార్వతి అధ్యక్షతన చెత్త నుండి సంపద తయారీ విషయంపై పంచాయతీ కార్యదర్శులకు మంగళవారం అవగాహన కల్పించారు కేంద్రంలో డి పి ఆర్ సి జిల్లా కో-ఆర్డినేటర్ నాగలక్ష్మి మండలంలో గల గ్రామ పంచాయతీ కార్యదర్శులకు సంపద కేంద్రం వద్ద వర్మో కంపోస్ట్ తయారీ విధానంలో తడి పొడిచెత్త హరిత రాయబారుల ద్వారా వేరు చేయుటం పైన పలు విషయాలు తెలియజేశారు. కార్యక్రమంలో సర్పంచ్ భర్త అల్లు రమణ,ఎంపిటిసి సభ్యులు నిట్ల దేవి,పంచాయతీ కార్యదర్శులు,గ్రామ పెద్దలు, హరిత రాయబారులు, తదితరులు పాల్గొన్నారు.

# దోమల నియంత్రణపై జీవీఎంసీ అవగాహన కార్యక్రమాలు

(విశాఖపట్నం - ప్రభాత వార్త):



సీజనల్ వ్యాధులైన మలేరియా, డెంగ్యూ, ఫైలేరియా, చికెన్ గునియా మొదలైన వ్యాధులకు కారణమైన దోమల వృద్ధిని అరికట్టేందుకు ప్రజల్లో విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని జివిఎంసి బయాలజిస్ట్ సాంబమూర్తి పేర్కొన్నారు. మంగళవారం జీవీఎంసీ కమిషనర్ పి.సంపత్ కుమార్ ఆదేశాల మేరకు ప్రపంచ దోమల దినోత్సవం సందర్భంగా జీవీఎంసీ, జిల్లా మలేరియా విభాగం సంయుక్తంగా జీవీఎంసీ గాంధీ విగ్రహం నుండి పాత జైల్ రోడ్డు, తదితర ప్రాంతాలలో దోమల నియంత్రణపై అవగాహన ర్యాలీని నిర్వహించడమైనదని ఆయన తెలిపారు. కార్యక్రమంలో జిల్లా మలేరియా అధికారి ఎం.తులసి, జిల్లా మలేరియా సిబ్బంది, జివిఎంసి సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# పారిశుధ్యానికి నిలయంగా పంపు హౌస్

వార్త కథనానికి స్పందించిన అధికారులు



గొలుగొండ, ఆగస్టు 20, ప్రభాతవార్త:

పంప్ హౌస్‌ను కమ్మేస్తున్న అపారశుధ్యం వార్త కథనానికి అధికారులు స్పందించి చెత్తను మొత్తం తరలించారు. చీడిగుమ్మల పంచాయతీ పంప్ హౌస్ చుట్టూ డంపింగ్ యార్డ్ గా మార్చి పంచాయతీ మొత్తం నుంచి సేకరిస్తున్న చెత్తను వేస్తున్నారని వార్తాపత్రికలో వచ్చిన కథనానికి పంచాయతీ అధికారులు హుటాహుటిన తొలగించే కార్యక్రమం చేపట్టారు. తాగునీటి పథకానికి ఇటువంటి అడ్డంకులు లేకుండా పనులు నిర్వహించి ఆ ప్రదేశాన్ని మొత్తం శుభ్రపరిచారు. పంచాయతీ కార్యదర్శి ఆర్ వి సత్యనారాయణ ఈ పనులను దగ్గరుండి మరి శుభ్రపరిచేలా ట్రాక్టర్లు,జెసిబి ఏర్పాటు చేసి చెత్తను మొత్తం పారద్రోలారు. దీంతో అటు ప్రధాన రహదారి ఇటు పంపు హౌస్ వరాహ నది ఒడ్డు మొత్తం పరిశుభ్రంగా మారాయి.

# కోట్నివీధిలో ఘనంగా అమ్మవారి సారె ఊరేగింపు

అనకాపల్లి, ఆగస్టు 20, ప్రభాత వార్త :



పట్టణంలోకోట్ని వీధి లో వెలిసిన శ్రీ మరిడి మాంబ అమ్మవారి పండగ ఈనెల 22 న జరుగనున్న నేపథ్యంలో మంగళవారం ఆలయ చుట్టుపక్కల అన్ని వీధుల్లో మహిళలు ఇంటి వద్ద తయారుచేసిన వివిధ రకాల పిండివంటలతో అమ్మవారికి సారె ఊరేగింపు జరిపారు. కోట్ని వీధి, మల్ల వీధి, పెద్దవీధి ,తాకాశి వీధి, భీముని గుమ్మం ,నాయి బ్రాహ్మణ వీధి, సర్వవారవీధి, కొణతాల వారి వీధి, లక్ష్మీనారాయణ నగర్ లో ఊరేగింపు జరుగింది. ట్రస్ట్ బోర్డ్ చైర్మన్ కోట్ని పూర్ణచంద్రరావు హరినాథ్ (సిల్క్ ) 84 వార్డు ఇంచార్జ్ మాధేం శెట్టి నీలబాబు, తలారిలక్ష్మీప్రసాద్, కోట్నిరామకృష్ణ, ధర్మకర్తలుగా ఇలాపు శ్రీనివాసరావు, నగిరెడ్డి మధు, కోరుకొండ సంతోష్, గొర్లి రవణమ్మ, ఇల్లపు జయశంకర్ , కోట్నిఅయ్యన్న దొర, కోట్ని రాంబాబు. కోట్నిసూరిబాబు డొంక దొరికినాయుడు సాయి, హరి, కొణతాల కృష్ణ, కోట్ని వీధిపంచాయతీ పెద్దలు, మరిడిమాంబ భక్త బృంద సభ్యులు. తదితరులు పాల్గొన్నారు.

# స్టేట్ లెవెల్ మీట్ లాంగ్ జంప్‌లో ద్వితీయ స్థానం

భీముని పట్నం, ఆగస్టు 20, ప్రభాత వార్త:



గుంటూరు జిల్లా నరసరావుపేట లో జరిగిన స్టేట్ లెవెల్ మీట్లో- 2024 గుడిలోవలో ఉన్న సరస్వతి విద్యా విహార్ పాఠశాల లో 10వ తరగతి చదువుతున్న పద్మనాభం గ్రామానికి చెందిన విద్యార్థి ముద్రగడ ధనుష్ లాంగ్ జంప్ లో ద్వితీయ స్థానం పొంది సిల్వర్ మెడల్ తో పాటు ప్రశంసా పత్రాన్ని సాధించుట జరిగినది ఈ సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయులు ప్రిన్సిపాల్, విద్యార్థిని విద్యార్థులు తల్లిదండ్రులు అభినందనలు తెలుపుతూ భవిష్యత్తులో మరిన్ని విజయసేఖరాలను చేరుకోవాలని ఆకాంక్షించారు.

# 27న జోన్-1 (భీమిలి) లో బహిరంగ వేలం

(విశాఖపట్నం - ప్రభాత వార్త): మహా విశాఖపట్నం నగర పాలక సంస్థ జోన్ -1 (భీమిలి) లో ఖాళీగా ఉన్న దుకాణాలకు, రోడ్డు మార్జిన్, మార్కెట్లకు తేదీ 27.08.2024 ఉదయం 11.00 గంటలకు జోన్-1 (భీమిలి) కార్యాలయము నందు బహిరంగ వేలం నిర్వహించబడునని 1వ జోనల్ కమిషనర్ కె.కనకమహాలక్ష్మి పత్రికా ప్రకటన ద్వారా మంగళవారం తెలియజేశారు.వార్డ్ నెంబర్ 3 భీమిలి రోడ్డు జి ౦1 దుకాణం, పెద్ద బజార్ మీసేవ మేడ పైన గల దుకాణంలో 3 సంవత్సరాల కాల పరిమితికి, భీమునిపట్నం రోడ్డు మార్జిన్, లాల్ బహదూర్ శాస్త్రి మార్కెట్, కలిగొట్ల సూర్యనారాయణ నాయుడు మార్కెట్ నందు ఆశీల్లకు ఇచ్చిన తేదీ నుండి 31-03-2025 వరకు గుత్తకు ఇచ్చేందుకు బహిరంగ వేలం నిర్వహించబడునని తెలిపారు.ఆసక్తిగల వ్యక్తులు గాని, సంస్థలు గాని ఈ బహిరంగ వేలంలో పాల్గొనవలసినదిగా కోరడమైనదని తెలిపారు. పూర్తి వివరాలకు జోన్-1, భీమిలి కార్యాలయ పని దినాలలో సంప్రదించగలరని జోనల్ కమిషనర్ తెలిపారు.

# కొయ్యూరు ఎంపీడీవోగా మేరీ రోజ్

కొయ్యూరు, ఆగస్టు 20, ప్రభాతవార్త :

కొయ్యూరు ఎంపీడీవో గా మేరీ రోజ్ మంగళవారం బాధ్యతలు స్వీకరించారు. సార్వత్రిక ఎన్నికలు ముందు ఇక్కడ ఎంపీడీవో గా పని చేసిన మేరీ రోజ్, ఎన్నికల ముందు ప్రభుత్వ నిబంధన ప్రకారం బదిలీ అయ్యారు. అప్పటినుంచి ఇక్కడ లాలం సీతయ్య ఎంపీడీవో గా వ్యవహరిస్తున్నారు. ఇప్పుడు మరలా మేరీ రోజ్ ఎంపీడీవో గా మండలానికి రావడంతో ఇంతవరకు ఇక్కడ బాధ్యతలు నిర్వర్తిస్తున్న లాలం సీతయ్య అనంతగిరి మండల పరిషత్ ఈఓపిఆర్డి గా నియమితులైనట్టు కార్యాలయ వర్గాలు తెలిపాయి.

# అమ్మపేటలో గ్రామకంఠం భూముల ఆక్రమణ పై రెవెన్యూ అధికారులు కొరడా..

గొలుగొండ, ఆగస్టు 20, ప్రభాతవార్త:



అమ్మపేట గ్రామంలో గ్రామ కంఠం భూముల ఆక్రమణపై డిప్యూటీ తాహశీల్దార్ రాజ్ భరత్ ఆక్రమదారులకు పై కొరడా గుప్పించారు. గ్రామకంఠంగా ఉన్న భూమిలో గత ప్రభుత్వంలో జగనన్న కాలనీగా లబ్ధిదారులకు పట్టాలు మంజూరు చేశారు. వీటిని ఆసరాగా చేసుకుని ఇచ్చిన పట్టా భూమికి మించి 56 మంది గ్రామ కంటాన్ని అదనంగా ఆక్రమించారని అందిన ఫిర్యాదు పై రెవెన్యూ అధికారులు చర్యలు చేపట్టారు. గ్రామంలో ఉన్న గ్రామకంఠం భూమిని పరిశీలించి పట్టా పొందిన భూమి కంటే ఎక్కువగా ఆక్రమించిన భూమిని వెంటనే ప్రభుత్వానికి అప్పగించాలని ఆదేశించారు. ఇందుకుగాను 56 మందికి ముందస్తు సూచనలు చేసి గుర్తించిన స్థలాల్లో రెవెన్యూ అధికారులు ప్రభుత్వ స్థలంగా హెచ్చరిక బోర్డులను ఏర్పాటు చేశారు.

# అనధికార వసతి గృహాలపై చర్యలు తీసుకుంటాం

ఐటీడీఏ పీవో వి. అభిషేక్



పాడేరు,ఆగస్టు20,ప్రభాతవార్త:

రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు గిరిజన ప్రాంతంలో అనధికారకంగా నిర్వహిస్తున్న వసతి గృహాలపై చర్యలు తీసుకుంటామని ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి వి అభిషేక్ స్పష్టం చేశారు. కోటవురట్ల మండలం కైలాసపట్నం ప్రైవేటు వసతి గృహంలో కలుషిత ఆహారం తిని అనారోగ్యానికి గురై కేజీహెచ్ లో చికిత్స పొందుతున్న చిన్నారులను మంగళవారం ఆయన పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ పలుషిత ఆహారం తిని అనంతరం స్వగ్రామాలకు వెళ్లిపోవడం వల్ల ఐటీడీఏలో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసి అందర్నీ గుర్తించి ఆసుపత్రులకు తరలించడం జరిగిందని చెప్పారు. గిరిజన సంక్షేమ శాఖ ఉపసంచాలకులు ఐ కొండలరావు, ఎస్ డి సి శర్మ, తదితరులు పాల్గొన్నారు.

# పెండింగ్ అభివృద్ధి పనులు త్వరగా పూర్తిచెయ్యాలి

మెట్రోపాలిటన్ కమీషనర్ కె.ఎస్. విశ్వనాథన్

(విశాఖపట్నం - ప్రభాత వార్త):



మెట్రోపాలిటిన్ పరిధిలో వున్న పార్కుల అభివృద్ధి పనులు, పెండింగ్‌లో వున్న పనులు త్వరగా పుర్తి చెయ్యాలని మెట్రోపాలిటన్ కమిషనర్ కె.ఎస్. విశ్వనాథన్ అధికారులను ఆదేశించారు. మంగళ వారం క్షేత్ర స్థాయి పర్యటనలో భాగంగా మెట్రోపాలిటన్ కమీషనర్ కె.ఎస్.విశ్వనాథన్, వీఎంఆర్డీఏ పార్కును సందర్శించారు...ఈ క్రమంలో పార్కులోని కొన్ని ప్రాంతాలను సందర్శించి ఫేస్ -2 లో ఉన్న స్కేటింగ్ రింక్ చుట్టు తుప్పు పట్టిన హాండ్ రైలింగ్స్ ను తక్షణమే మార్చేవిధంగా చర్యలు తీసుకోవాలని, పరిసరాలు పరిశుభ్రంగా ఉంచాలని, ఖాళీ ఉన్న చోట పచ్చదనం పెంపొందించాలని అదేశాలు జారీ చేశారు. పార్కులో బీచ్ వైపు ఉన్న సరిహద్దు గోడ మీద ఉన్న తుప్పు పట్టిన గ్రిల్స్ స్థానే ఇటుక గోడ నిర్మించాలని, ఫేస్ -1 పిల్లల ఆటల ప్రాంగణంలో ఉన్న పాడైపోయిన ఈపిడిఎం రబ్బర్ ఫ్లోరింగ్ టైల్స్ ను సాధ్యమైనంత త్వరగా మార్చాలని అధికారులను ఆదేశించారు.

క్షేత్ర స్థాయి పర్యటనలో ప్రధాన ఇంజనీర్ భవానీ శంకర్, ఎస్.ఈ బలరామరాజు, కార్యనిర్వహక ఇంజినీర్లు ఎస్.వి.ఎస్.ఎన్ రాజు, రామరాజు, రేంజ్ ఆఫీసర్లు శ్యామల, శివానీ, ఉపకార్యనిర్వాహక ఇంజనీర్ సుధీర్, మురళీకృష్ణ, సహాయ ఇంజనీర్ హసీనా బేగం, సత్యనారాయణ, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు అన్నిరంగాలలో రాణించడానికి నిత్యం కృషి చేయాలి

7వ పేజీ తరువాయి..

ఆహుతులను ఉర్రూతలూగించారు. రవిశేఖర్ కీబోర్డు పై పలు పాటలను వినిపించి అటు విద్యార్థులను ఇటు ప్రేక్షకులను ఉత్సాహపరిచారు. విద్యాసంస్థల సంయుక్త కార్యదర్శి సిహెచ్ విజయ్ ప్రకాష్ మాట్లాడుతూ విలువలతో కూడిన విద్యార్థులను ఉన్నత స్థానాలకు చేరుస్తుందని అటువంటి నిబద్ధతతోనే గత 48వసంతాలుగా పనిచేస్తూన్నాయని ఆయన తెలిపారు. విజేతలకు అతిదులు, శ్రీప్రకాష్ విద్యాసంస్థలు సంయుక్త కార్యదర్శి సిహెచ విజయప్రకాష్ బహుమతులు అందజేశారు. విజేతకు విద్యాసంస్థల అధినేత సిహెచ్‌వికే నరసింహారావు, ట్రెజరర్ సిహెచ్ రామసీత అభినందించారు. కార్యక్రమంలో విద్యార్థులు తల్లిదండ్రులు ఉపాధ్యయులు, ఏపిపిఎస్సి మెంబర్ సోనీవుడ్, తుని పాయకరావు పేటకు చెందిన పలువురు ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీప్రకాష్‌లో 48వ వ్యవస్థాపక దినోత్సవం సందర్భంగా రక్తదాన శిబిరం

విశాఖపట్నం, ఆగస్టు 20, ప్రభాతవార్త

శ్రీప్రకాష్ విద్యాసంస్థల 48వ వ్యవస్థాపక దినోత్సవాన్ని పురస్కరించుకొని శ్రీప్రకాష్ విద్యాసంస్థల అనుబంధ సంస్థ స్పేసెస్ డిగ్రీ కళాశాల ఆధ్వర్యంలో రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈసందర్భంగా విద్యాసంస్థల సంయుక్త కార్యదర్శి సిహెచ్ విజయ్ ప్రకాష్ మాట్లాడుతూ తమ విద్యార్థులు ప్రతీ సంవత్సరం తమ విద్యాసంస్థల వ్యస్థాపకదినోత్సవం సందర్భంగా 2004వ సంవత్సరం నుంచి ఇప్పటివరకూ సుమారు 2200యూనిట్ల రక్తాన్ని ఇచ్చి తమ సేవానిరతి చాటుకున్నారని ఆపదలో ఉన్నవారికి రక్తదానం చేసి ఆదుకునే వారు మరో వ్యక్తి జీవితాన్ని నిలబెట్టినట్లే అని, మంగళవారం జరిగిన రక్తదాన శిబిరం ద్వారా 60యూనిట్లు రక్తాన్ని మదర్‌బ్లడ్ బ్యాంకుకు అందజేశామని తెలిపారు. ఈకార్యక్రమంలో డా. కె సత్యనారాయణ, మదర్‌బ్లడ్ బ్యాంకు డైరెక్టర్ డి.శివగుప్త, స్పేసెస్ డిగ్రీ కళాశాల ఎన్‌సిసి ఎన్ఎస్ఎస్ రోటరాక్టు యంగ్ లీడర్స్ సబల విద్యార్థులు ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# ఆంధ్రా యూనివర్శిటీ 'ప్లాంట్ ఫర్ మదర్' ఇనిషియేటివ్ ప్రారంభం

విశాఖపట్నం, ఆగస్టు 20, ప్రభాతవార్త

రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్ ఆదేశాలను అనుసరించి ఆంధ్రా యూనివర్శిటీ తన 'ప్లాంట్ ఫర్ మదర్' ప్లాంటేషన్ కార్యక్రమాన్ని పెద్ద ఎత్తున విస్తరించనున్నట్టు ప్రకటించింది. ఈ చొరవ విశ్వవిద్యాలయం యొక్క ఆకుపచ్చ పాదముద్రను గణనీయంగా పెంచడం లక్ష్యంగా పెట్టుకుంది. యూనివర్శిటీ క్యాంపస్ ను మోడల్ గ్రీన్ స్పేస్‌గా మార్చేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్టు ఆంధ్రా యూనివర్శిటి వైస్‌చాన్సలర్ ప్రొఫెసర్ జి.శశిభూషణరావు వెల్లడించారు. ఈ ప్రాజెక్టులో విద్యార్థులు, రీసెర్చ్ స్కాలర్‌లు, సిబ్బంది నుండి చురుకైన భాగస్వామ్యాన్ని కలిగి ఉంటుంది. వారు ప్లాంటేషన్ డ్రైవ్‌కు సమిష్టిగా సహకరిస్తారు. తల్లులకు అర్థవంతమైన నివాళిగా రాష్ట్ర ప్రభుత్వం చెట్టపెంపకాన్ని ప్రోత్సహిస్తుందని, ప్రొఫెసర్ రావు చొరవ వెనుక ఉన్న విశాల దృక్పదాన్ని నొక్కి చెప్పారు. విశ్వవిద్యాలయం యొక్క నిబద్ధత ఈ రాష్ట్రవ్యాప్త ప్రోత్సాహాన్ని ప్రతిబింబిస్తుంది. పర్యావరణ సారథ్యాన్ని పెంపొందించడం, పర్యావరణ స్థిరత్వానికి దోహదం చేయడంపై దృష్టిసారిసుతంది.

# మెరుగైన వైద్యం అందించండి..!

విశాఖపట్నం, ఆగస్టు 20, ప్రభాతవార్త

అనకాపల్లి జిల్లా కోటవురట్ల మండలం కైలాసపట్నంలో కలుషిత ఆహారం తిని అస్వస్థతకు గురైన విద్యార్థుల్ని మంగళవారం మాజీ మంత్రి బాలరాజు మరామర్శించారు. ఈ సంఘటనలో ఇప్పటికే ముగ్గురు మృతి చెందడం మరొకరు వెంటిలేటర్‌పై ఉన్నట్టు తెలుసుకున్న బాలరాజు క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందజేయాలని విజ్ఞప్తి చేశారు. కేజీహెచ్‌ను సందర్శించిన ఆయన విషాహారం తిన్న వారి వివరాల్ని ఆరా తీశారు. బాధిత తల్లిదండ్రులతోనూ ఆయన మాట్లాడారు. మొత్తం ఎంతమంది విద్యార్థులు కేజీహెచ్‌కు వచ్చారు. వారి పరిస్థితి ఎలా ఉందన్న విషయాల్ని కేజీహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ శివానందను బాలరాజు అడిగి తెలుసుకున్నారు.

# నేడు భారత్ బంద్‌కు పిలుపు

విశాఖపట్నం, ఆగస్టు 20, ప్రభాతవార్త

ఎస్సీ, ఎస్టీ వర్గీకరణపై సుప్రీంకోర్టు తీర్పును నిరసిస్తూ రిజర్వేషన్ బచావో సంఘర్ష్ సమితి బుధవారం భారత్‌బంద్‌కు పిలుపునిచ్చారు. ర్యాలీలు, నిరసనలు చేపట్టాలని నిర్ణయించింది. దీంతో రాజస్థాన్, మహారాష్ట్ర , యూపీ తదితర రాష్ట్రాల్లో విద్యాసంస్థలకు అధికారులు సెలవు ప్రకటించారు. ఎక్కడా అవాంఛనీయ సంఘటనలు జరగకుండా భద్రతను కట్టుదిట్టం చేశారు.

## ఏయూలో పరీక్షలు వాయిదా..

వివిధ సంఘాల భారతబంద్‌కి పిలుపునిచ్చిన నేపథ్యంలో ఆంధ్రవిశ్వవిద్యాలయం పరిధిలో బుధవారం జరగాల్సిన యూజీ, పీజీ ,ప్రొఫెషనల్ కోర్సుల పరీక్షలను వాయిదా వేసినట్లు అడిషనల్ కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ జె.రత్నం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ పరీక్షలను మరలా ఎప్పుడూ నిర్వహించేది త్వరలో విద్యార్థులు దీనిని గమనించాలని ఆమె సూచించారు.

# 24న జిల్లా పరిషత్ స్థాయీ సంఘసమావేశాలు

## జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణాధికారి ఎం.పోలినాయుడు

విశాఖపట్నం ఆగస్టు 20, ప్రభాతవార్త

జిల్లా పరిషత్ స్థాయీ సంఘ సమావేశాలు ఈ నెల 24న నిర్వహిస్తూన్నాట్లు జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణాధికారి ఎం.పోలినాయుడు ఒకతెలిపారు. జిల్లా ప్రజా పరిషత్ సమావేశ మందిరంలో చైర్ పర్సన్ జె.సుభద్ర అధ్యక్షతన ఈ సమావేశాలు జరుగుతాయని తెలిపారు. ఆగస్టు 24న ఉదయం 10 గంటలకు రెండు, ఐదవ స్థాయీ సంఘాల సమావేశాలు జరుగుతాయని అన్నారు. ఉదయం 11 గంటలకు నాలుగు, మూడవస్థాయీ సంఘ సమావేశాలు జరగుతున్నట్లు పేర్కొన్నారు. మధ్యాహం 12 గంటలకు ఆరు, ఏడు 1వస్థాయీ సంఘాల సమావేశాలు జరుగనున్న నేపథ్యంలో సభ్యులు, సంబంధిత జిల్లా అధికారులందరూ హాజరు కావలసిందిగా ఆయన కోరారు.



# సెప్టెంబర్ 15న 'టెంట్ ఎక్స్పో'

జగదాంబ, ఆగస్టు 20, ప్రభాతవార్త

ది వైజాగ్ పటం ఫంక్షన్ మెటీరియల్స్ ఓనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో సెప్టెంబర్ 15వ తేదీ ఆదివారం ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 5 గంటలవరకు స్థానిక ఎంవిపి కాలనీలో గల గాదిరాజుప్యాలెస్‌లో ఆంధ్రప్రదేశ్‌లోనే తొలి సారిగా 'టెంట్ ఎక్స్పో' భారీ స్థాయిలో ఏర్పాటు చేస్తున్నామని, అంతేకాకుండా సభ్యుల సంక్షేమాన్ని కోరుతూ సమావేశాన్ని నిర్వహించనున్నట్టు అధ్యక్షుడు సిహెచ్‌వి.సుబ్బారావు తెలిపారు. చిన్న వ్యాపారస్తుల దగ్గర నుండి పెద్ద వ్యాపారస్తుల వరకు అందరికీ మెలే జరిగేలా ఈ కార్యక్రమం ఉంటుందన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం సప్లయర్స్ రంగాన్ని చిన్నతరహా పరిశ్రమగా గుర్తించాలని విజ్ఞప్తి చేసారు. ఈ సందర్భంగా కార్యదర్శి బి.సాయి బాబా మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్‌కు సంబంధించి వివిధ జిల్లాల్లో ఏర్పాటైన సంబంధిత సప్లయర్స్ ఆయా అసోసియేషన్ల కార్యవర్గ సబ్యులు అందరు కలిసి సుమారు 1000 మందికి పైగా హాజరవుతున్నట్టు తెలియచేసారు. సప్లయర్స్ రంగంను మరింత బలోపేతం చేసేదిశగా ఈ కార్యక్రమం ఉంటుందని సంయుక్త కార్యదర్శి జి.శ్రీనివాస్, గిరిధర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో సంస్థ ప్రతినిధులు ఎస్.చిట్టిబాబు, జి.శ్రీనివాస్ మీడియా ఇన్‌చార్జి ఎంవిరాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# సుప్రీంకోర్టు జడ్జి శ్రీమహేశ్వరికి వీడ్కోలు చెప్పిన ప్రముఖ న్యాయవాదులు

జగదాంబ, ఆగసు20, ప్రభాతవార్త



సుప్రీంకోర్టు ఆఫ్ ఇండియా జస్టిస్ శ్రీమహేశ్వరి విశాఖపట్నం వచ్చి పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు. అనంతరం ఆమె ఢిల్లీ వెళ్ళేందుకు సాయంత్రం విశాఖ విమానాశ్రయానికి చేరుకోవడంతో రాష్ట్ర బార్‌కౌన్సిల్ వైస్‌చైర్మన్ ఎస్.కృష్ణమోహన్, రాష్ట్ర బార్ కౌన్సిల్ సభ్యుడు బైపా అరుణ్‌కుమార్, సభ్యులు వై.నర్సింగరావు, రాష్ట్ర బార్‌కౌన్సిల్ వైస్ చైర్మన్ కెఆర్‌జి మురళీ, బార్‌కౌన్సిల్ సభ్యులు, అధ్యక్షుడు బెవర సత్యనారాయణ, కార్యదర్శి డి.నరేష్ సాదరంగా వీడ్కోలు పలికారు. ఈ సందర్భంగా వైస్ చైర్మన్ జస్టిస్ మహేశ్వరికి ఒక వినతిపత్రంను అందచేసారు. దీనిలో తెలంగాణలో ఉన్న న్యాయవాదుల సంఖ్యతో పోల్చు కుంటే ఆంధ్రప్రదేశ్‌లో న్యాయవాదుల సంఖ్య అతితక్కువగా ఉందని, ఖాళీగా ఉన్న న్యాయవాదుల పోస్టులను భర్తీచేయాలని వినతిపత్రంలో కోరారు. ఈ విషయమై స్పందించి తప్పకుండా పరిశీలిస్తానని హామి ఇచ్చినట్టు తెలిపారు.

# సంబంధిత అధికారులపై క్రమశిక్షణ చర్యలకు సిఫారసు

## ఎపిఎస్‌సిపిసిఆర్ సభ్యులు సీతారాం



జగదాంబ, ఆగస్టు19, ప్రభాతవార్త

అనకాపల్లి కోటఊరట్లలో గల ఆశ్రమంలో కలుషిత ఆహారం తిని మెరుగైన వైద్యంకోసం నగరంలోని కెజిహెచ్ పిడియాట్రిక్స్ వార్డులో చికిత్స పొందుతున్న దాదాపు 42 మంది బాలలను వారి తల్లిదండ్రులను ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యులు గొండు సీతారాం మంగళవారం కెజిహెచ్‌లో చిన్నారులను పరామర్శించారు. వారికి అందిస్తున్న వైద్యసదుపాయాలపై కెజిహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ శివానంద, పిడియాట్రిక్స్ విభాగాధిపతి డాక్టర్‌చక్రవర్తిల నుండి వివరాలడిగి తెల్సుకున్నారు. మరింత మైరుగైన వైద్యం కోసం మరో ముగ్గురు పిల్లలను ఇతర ఆసుపత్రుల్లో చేర్చినట్టు వైద్యులు సీతారాంకు వివరించారు.ఇటువంటి అనధికార సంస్థలు రాష్ట్రంలో ఎన్నిఉన్నాయో వెంటనే గుర్తించాలని 26 జిల్లాల కలెక్టర్లు, పోలీసు ఎస్పీలతోపాటు ఉన్నతాధికారులకు ఎపిఎస్‌సిపిసిఆర్ అధ్యక్షులు కేసలి అప్పారావు సారధ్యాన తమ కమిషన్ లేఖలు రాయనట్టు తెలిపారు. పిల్లలను పరామర్శించిన వారిలో ఐసిడిఎస్ జిల్లాప్రాజెక్ట్ డైరెక్టర్ జయదేవి, జిల్లా చైల్డ్ వెల్ఫేర్‌కమిటి చైర్‌పర్సన్ ఎంఆర్‌ఎల్‌రాధ, సభ్యులు, సిడిపిఒ శ్రీలత, జిల్లా బాలల సంరక్షణాధికారి లక్ష్మి, పిఒఐసిరమేష్, కెజిహెచ్ వన్‌స్టాప్ సెంటర్ ప్రతినిధి శరణ్య తదితరులున్నారు.

## నకిలీ హాస్టల్ నడిపేవారిపై కఠిన చర్యలు : మంత్రి



సాలూరు, ఆగస్టు 20 ప్రభాతవార్త :

మండలంలోని ప్రైవేటు వసతి గృహంలో ముగ్గురు చిన్నారులు కలుషిత ఆహారం తిని మృతి చెందిన ఘటన రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు తీవ్ర సంతాపాన్ని తెలియజేస్తూ బాధిత కుటుంబాలకు రూ. పది లక్షల చొప్పున ఆర్థిక సహాయాన్ని ప్రకటించడం జరిగిందని మంత్రి గుమ్మిడి సంద్యారాణి తెలిపారు. ఈ ఘటనపై పూర్తిస్థాయిలో విచారణ జరిపే బాద్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారన్నారు. ఈ ప్రైవేటు వసతి గృహంలో ఉన్న విద్యార్థులు అందరినీ దగ్గర్లోని ప్రభుత్వ వసతి గృహం చేర్పించి విద్యనభ్యసించే అవకాశాన్ని కల్పించాలని ముఖ్యమంత్రి సూచించారన్నారు. అదేవిధంగా రాష్ట్ర వ్యాప్తంగా గుర్తింపులేని పాఠశాలలు, వసతి గృహాలు ఏమన్నా ఉంటే వెంటనే వాటిని గుర్తించి, యజమాన్యంపై కఠిన చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి ఆదేశించారని మంత్రి సంద్యారాణి తెలిపారు.

## సమస్యలు పరిష్కరించాలని ఆసుపత్రి సిబ్బంది ఆందోళన



నెల్లిమర్ల,ఆగస్టు 20 ప్రభాతవార్త :

ఆసుపత్రుల్లో పనిచేస్తున్న పారిశుద్యం, భద్రత, చెదపురుగు నివారణ సూపర్‌వైజర్ సిబ్బంది దశల వారీ ఉద్యమానికి మంగళవారం శ్రీకారం చుట్టారు.రాష్ట్ర వ్యాపిత ఉద్యమంలో భాగంగా స్థానిక సామాజిక ఆసుపత్రిలో కూడా సిబ్బంది మంగళవారం నిరసన కార్యక్రమం చేపట్టారు. తమకు బకాయి ఉన్న 5 నెలల జీతం తక్షణమే చెల్లించాలని డిమాండ్‌చేశారు. అలాగే 2021 జూన్ నుంచి రావాల్సిన పిఎఫ్ బకాయిలు మొత్తం చెల్లించాలని, ఇఎస్ఐ కార్డులు ఇవ్వాలని, కాంట్రాక్టు విధానం రద్దు చేసిసి మునిసిపల కార్మికుల మాదిరిగా ఆప్కాస్‌లో చేర్చాలని , ఆసుపత్రులు వైద్య కళాశాలల్లో వర్కర్ల సంఖ్య పెంచి, పని వత్తిడి తగ్గించాలని, జిఓ నం.549,43 ల ప్రకారం వర్కర్లకు సెక్యూరిటీ గార్డులకు సూపర్‌వైజర్లకు జీతాలు పెంపుదల చేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ మేరకు ఆసుపత్రి సూపరింటెండెంట్‌కు వినతి పత్రం సమర్పించారు.

## కేంద్ర మంత్రిని మర్యాదపూర్వకంగా కలిసిన ఎమ్మెల్యే



శృంగవరపుకోట, ఆగస్టు 20 ప్రభాతవార్త :

కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్‌నాయుడును శ్రీకాకుళం లోని ఆయన స్వగృహంలో ఎస్.కోట ఎమ్మెల్యే కోళ్ళ లలితకుమారి మంగళవారం మర్యాద పూర్వకంగా కలిసి దన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర టీడీపీ కార్యనిర్వాహక కార్యదర్శి కోళ్ళ అప్పల రాంప్రసాద్, ఎస్.కోట మండల టీడీపీ పార్టీ అధ్యక్షుడు జీఎస్ నాయుడు, ఎల్.కోట మాజీ ఎంపిపి కె.రమణమూర్తి, మాజీ వైస ఎంపిపి ఎం.రామకృష్ణ, మాజీ సర్పంచ్ ఆర్.చంద్రశేఖర్, నాయకులు కె.విజయకుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ప్రపంచ దోమల దినోత్సవం



శృంగవరపుకోట, ఆగస్టు 20 ప్రభాతవార్త :

ప్రపంచ దోమల నివారణ దినోత్సవం కార్యక్రమాన్ని కొట్టాం పిహెచ్‌సి ఆధ్వర్యంలో మంగళవారం ఎస్.కోటలో ఘనంగా నిర్వహించారు. ముందుగా ర్యాలీ నిర్వహిస్తూ అనంతరం దేవిబొమ్మ జంక్షన్ వద్ద దోమల నివారణ నిర్మూలన కోసం తనవంతు బాద్యత నిర్వహిస్తామని ఈ సందర్భంగా పిహెచ్‌సి వైద్య సిబ్బంది ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ ఎం. అరుణకుమారి, సి.హెచ్.సి వైద్యాధికారులు హారిక, శిరీష్, సబ్ యూనియన్ అధికారి శ్రీనివాసరావు, ఆరోగ్య పర్యవేక్షకులు రామసత్యం, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల్లో అవగాహనతో వ్యాధులు దూరం



పార్వతీపురం, ఆగస్టు 20 ప్రభాతవార్త :

దోమల వ్యాప్తిని అరికట్టడానికి పాటించాల్సిన జాగ్రత్తలపై ప్రజల్లో విస్తృతంగా అవగాహన కల్పించాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి డాక్టర్ కె.విజయపార్వతి అన్నారు. ప్రపంచ దోమల దినోత్సవం సందర్భంగా మలేరియా కార్యాలయంలో మంగళవారం ఏర్పాటు చేసిన అవగాహన సదస్సులో సర్ రోనాల్డ్ రాస్ చిత్ర పటానికి డిఎంహెచ్ఒ, వైద్యఆరోగ్యశాఖ అధికారులు, సిబ్బంది పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా డాక్టర్ విజయ పార్వతి మాట్లాడుతూ దోమల ద్వారా వ్యాపించే మలేరియా, డెంగ్యూ, ఫైలేరియా తదితర వ్యాధులు హాని కరమన్నారు.ప్రజల్లో అవగామన పెంపొందించాలని, ప్రతీ ఒక్కరూ పరిసరాల పరిశుభ్రత డ్రైడే పాటించాలని తద్వారా ఇలాంటి వ్యాధులకు దూరంగా ఉండవచ్చుని తెలిపారు. దోమలు వృద్ధి చెందే ప్రదేశాలను గుర్తించడం వివిధ శాఖల సమన్వయంతో నివారణ చర్యలు తరుచుగా చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్బీఎస్‌కె ప్రోగ్రాం అధికారి రఘుకుమార్, నోడల్ అధికారి ఎం.వినోద్, పివిడి కన్సల్టెంట్ రామచంద్ర, డెమెలు యోగీశ్వరెడ్డి, సన్యాసిరావు, మలేరియా కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## రాజీవ్ గాంధీ దేశానికి చేసిన సేవలు మరువలేనివి



శృంగవరపుకోట, ఆగస్టు 20 ప్రభాతవార్త :

మాజీ ప్రధానమంత్రి దివంగత నేత రాజీవ్ గాంధీ దేశానికి చేసిన సేవలు మరువలేనివని ఎస్.కోట నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి గేదెల తిరుపతి తెలిపారు. మంగళవారం రాజీవ్ గాంధీ జయంతిని పురస్కరించుకుని ఎస్.కోట లోని సుబ్బిరామిరెడ్డి కల్యాణ మండపంలో ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన రాజీవ్‌గాంధీ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ప్రధానమంత్రిగా దేశాభివృద్ధిఓ రాజీవ్‌గాంధీ కీలకమైన పాత్ర పోషించారని అందువల్ల ప్రజలు హృదయాల్లో రాజీవ్‌గాంధీ ఎప్పుడు చిరస్థాయిగా నిలిచిపోతారని గేదెల తిరుపతి తెలిపారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు హనుమాలి శెట్టి నానాజీ, సి.హెచ్.ఈశ్వరరావు, ఎం.వీరభద్రరావు, సీతంనాయుడు, వి.గోపి తదితరులు పాల్గొన్నారు.

## గరివిడి పీఠంలో శబరిమల పాదయాత్ర భక్తులు పూజలు



గరివిడి, ఆగస్టు 20 ప్రభాతవార్త :

చీపురుపల్లి మండలంలోని పి.కె.పాల వలసకు చెందిన ముగ్గురు అయ్యప్ప భక్తులు 55 రోజులు పాటు 1488 కిలోమీటర్ల పాద యాత్ర చేసి శబరిమాల అయ్యప్పస్వామిని దర్శించుకున్నారు. తిరిగి పాదయాత్ర ముగించుకుని వచ్చిన భక్తులు స్థానిక పీఠంలో పూజలు నిర్వమించి పునీతులయ్యారు. కాగా పాదయాత్ర చేసిన భక్తులకు స్థానిక అయ్యప్ప స్వామి భక్తులు పైడినాయుడు, నాగరాజు, శీరపు శ్రీను, వల్లిరెడ్డి లక్ష్మణ్ సన్నిదానంలో అతిద్యమిచ్చారు. శబరిమలకు కాలినడకన వెళ్లి తిరగి వచ్చిన భక్తులకు పలువురు అభినందించారు.

## నాయుడు జ్ఞాపకార్థం బహుమతి ప్రదానం



మెరకముడిదాం, ఆగస్టు 20 ప్రభాతవార్త :

మండలంలో గరుగుబిల్లి జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో పదోతరగతిలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు గ్రామానికి చెందిన రిటైర్డ్ ఐపిఎస్ అధికారి సి.ఎస్.నాయుడు జ్ఞాపకార్థంగా ప్రధమ బహుమతిగా రూ. మూడు వేలు, ద్వితీయ బహమతిగా 2,500 నగదును విద్యార్థులకు అందజేశారు. గ్రామానికి చెందిన పొగిరి నాగభూషణరావు అనే విద్యార్థికి 600 మార్కులకి 540 మార్కులు సాఇంచి ప్రధమస్థానంలో నిలవగా ఇదే గ్రామానికి చెందిన రేగాన బార్గవి 600 మార్లుకు గాను 525 మార్కులు సాధించి ద్వితీయ స్థానాన్ని పొందింది. సి.ఎస్.నాయుడు సోదరుడు చిరంజీవి నాయుడు, ఎంపిటిసి, హెచ్.ఎం చేతుల మీదుగా విద్యార్థులకు నగదు ప్రోత్సహకం అందించారు. ఈ సందర్భంగా విద్యార్థులను ఉపాధ్యాయ సిబ్బంది గ్రామస్తులు అభినందించారు.

## జీతాల బకాయిలు చెల్లించాలి



పార్వతీపురం, ఆగస్టు 20 ప్రభాతవార్త :

రాష్ట్ర ప్రభుత్వం వైద్య సంస్థలైన వైద్య కళాశాలలు, బోదనాసుపత్రులు, జిల్లా ఆసుపత్రులు, ప్రాంతీయ ఆసుపత్రులు, సామాజిక వైద్య ఆరోగ్య కేంద్రాలలో పారిశుద్యం, భద్రతా, చెద పురుగులు నివారణ, సూపర్‌వైజర్లను నిర్వహిస్తన్న కాంట్రాక్ట్ ఏజెన్సీల ఆరాచకాలకు అడ్డు అదుపు లేకుండా పోయిందని ఎఐటియుసి పార్వతీపురం మన్యం జిల్లా కార్యదర్శి ఆర్.వి.ఎస్ కుమార్ అన్నారు. మంగళవారం పార్వతీపురం జిల్లా ఆసుపత్రిలో శానిటేషన్, సెక్యూరిటీ సిబ్బంది, సూపర్‌వైర్లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కుమార్ మాట్లాడుతూ జిల్లా ఆసుపత్రిలో ఉన్న శానిటేషన్, సెక్యూరిటీ, చెద పురుగులు నివారణ సిబ్బందికి గత కొన్నాళ్ళుగా నాలుగు నెలలు జీతాలు బకాయిలు ఉంటే అడిగితే ఒక నెల మాత్రమే జీతం బిక్షగా వేసి ఊరుకుంటుందన్నారని, పిఎఫ్ బకాయిలలో దోపిడీలు, ఇఎస్ఐ కార్డులు అందజేయడకపోవడం ఇలా కార్మికుల శ్రమ దోపిడికి గురవుతున్నారన్నారు. 2021 నుంచి ఎన్నిసార్లు అధికారులకు మొరపెట్టుకున్నా ఫలితం దక్కలేదని, కాబట్టి కార్మికులు చవరికి విసిగి వేశారిపోయే వరకు దశలవారీగా ఆందోళన కార్యక్రమాలు చేపడతామనే నిర్ణయంతో మంగళవారం శానిటేషన్, సెక్యూరిటీ సిబ్బందికి సంబందించిన ఆ కాంట్రాక్ట్ ఏజెన్సీ వారు ఎఐటియుసి రాష్ట్రనాయకులతో మాట్లాడారని బకాయి ఉన్న సిబ్బంది జీతాలను మూడు నెలలు జీతాలు పెండిగ్ ఉన్నవారికి రెండు నెలలు బకాయిని, అలాగే రెండు నెలల జీతాలు బకాయి ఉన్నవారికి ఒక నెల జీతం సాయంత్రంలోగా చెల్లించుటకు అలాగే మిగిలిన పెండింగ్ జీతాలను ఈ నెలాఖుకు చెల్లింపులు చేసేందుకు నిర్ణయించారని ఈ విషయమై ఏరియా ఆసుపత్రిలోని శానిటేషన్ సెక్యూరిటీ సిబ్బంది, సూపర్‌వైజర్లకు తెలిపి చర్చించడం జరుగుతుందని కుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎఐటియు పార్వతీపురం మన్యం జల్లా అద్యక్షుడు సింహాద్రి దుర్గారావు, కార్యవర్గ సభ్యులు అలజంగి కుమారమ్మ, సెక్యూరిటీ శానిటేషన్ సూపర్‌వైజర్లు సంచాన శంకరరావు, ఎం.చంద్రమౌళి, బాలకృష్ణ, కావ్య తదితరులు ఉన్నారు.

## ఓపెన్ టెన్త్ ఇంటర్ అడ్మిషన్లు ప్రారంభం



కురుపాం, ఆగస్టు 20 ప్రభాతవార్త :

ఆంధ్రప్రదేశ్ సార్వత్రిక విద్యాపీఠం దూర విద్యా విధానం పాఠశాల విద్యాశాఖ ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం ఓపెన్ టెన్త్, ఇంటర్మీడియట్ అడ్మిషన్స్ 2024-25కి ప్రారంభమైనట్లు మన్యం జిల్లా కోఆర్డినేటర్ ఎం.సుధాకర్ తెలిపారు. మంగళవారం కురుపాం మండల రీసోర్స్ కేంద్రంలో పోస్టర్‌ను విడుదల చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ 14 సంవత్సరాల నుంచి చదవగలిగిన, రాయగలిగిన పరిజ్ఞానం కలవారు అందరూ అర్హులేనన్నారు. పదోతరగతి పెయిల్ అయిన వారికి బడి మద్యలో మానేసి 14 సంవతసరాలు నిండిని వారికి పదోతరగతి చదువుకునే అవకాశం ఉందన్నారు. ఇంటర్మీడియట్ 15 సంత్సరాల నుంచి పదోతరగతి పూర్తయిన వారందరూ ఇంటర్మీడియట్ కోర్స్ చదుకునే అవకాశం, ఇంటర్మీడియట్ మాసిన వారికి ఫెయిల్ అయిన వారికి ఇంటర్మీడియట్ చదుకునే అవకాశం ఉందన్నారు. ఆగస్టు 31 వరకు ఫీజు చెల్లించడానికి టైం ఉందని జడ్పీహెచ్ఎస్ కురుపాం, జె.జె కళాశాల కురుపాంలో ఫీజు చెల్లించవచ్చునని తెలిపారు. ఈ కార్యక్రమంలో కురుపాం మండల విద్యాశాఖాధికారులు ఎస్.సత్యనారాయణ, రాధాకృష్ణమూర్తి, ప్రత్యామ్నాయ పాఠశాల అధికారి బి. అప్పలనాయుడు, మాజీ డి.సి చొక్కాపు శ్రీనివాసరావు పాల్గొన్నారు.

## ప్రపంచ దోమలు దినోత్సవ అవగాహన ర్యాలీ



కొత్తవలస, ఆగస్టు 20 ప్రభాతవార్త :

పరిసరాల పరిశుభ్రతతోనే దోమలు నిర్మూలన వైద్యాధికారి డాక్టర్ గోపాలకృష్ణ అన్నారు. పిహెచ్‌సి వియ్యంపేట పరిధిలో గల దేవాడ సచివాలయ పరిధిలో మసివానిపాలెం ఫ్యామిలీ డాక్టర్ ప్రోగ్రామ్‌లో ప్రపంచ దోమలు దినోత్సవం అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ కారక్రమంలో హెల్త్ సూపర్ వైజర్ ఈశ్వరరావు పాల్గొని ప్రసంగించారు. ఈ కారక్రమంలో హెల్త్ అసిస్టెంట్ సతారావు, ఎంఎల్‌హెచ్‌పి నాగజ్యోతి, ఏఎన్ఎం విజయలక్ష్మి, ఆశ వర్కర్ వరలక్ష్మి, 104 సిబ్బంది శైలజ, గౌస్‌లు పాల్గొన్నారు.

## ప్లాస్టిక్‌తో మానవ మనుగడకు ముప్పు



మెంటాడ, ఆగస్టు 20 ప్రభాతవార్త :

ప్లాస్టిక్‌తో మానవ మనుగడకు ముప్పు ఏర్పడుతుం దని రాష్ట్ర ప్రభుత్వం అధికారు లతో పాటు జిల్లా ఉన్నతాధికారులు ప్లాస్టిక్ నిషేధాన్ని పాటించాలంటూ గగ్గోలు పెడుతున్నారు. మండల స్థాఇ అధికారులు పట్టించుకోక పోవడంతో బహిరంగ ద్రేశాల్లోనూ విచ్చలవిడిగా ప్లాస్టిక్ గ్లాసులు, ప్లాస్టిక్ కవర్లు దర్శనమిస్తున్నాయి. మండలంలోని చాలా మంది దగ్గు, జ్వర పీడితులు కనిపిస్తున్నారు. అలాగే చిన్న చినన టీ షాప్ నుంచి పెద్ద పెద్ద వ్యాపారులు వరకు ప్లాస్టిక్ కవర్లను విచ్చలవిడిగా అమ్ముతున్నారు. ప్లాస్టిక్ నిషేధంపై కనీసం మండల స్థాయి కూడా ప్రజలకు అవగాహన కల్పించడం లేదని సామాన్యుల నుంచి పెద్దల వరకు గగ్గోలు పెడుతున్నారు. అధికారులు దీనిపై దృష్టి సారించక పోవడం విడ్డూరంగా ఉందని మండల ప్రజలు అంటున్నారు. జిల్లా అధికారులు పర్యవేక్షణ కొరవడటంతో మండల స్థాయి అధకిఆరులు చెప్పిందే వేదం, చేసిందే న్యాయం అంటూ విధులు నిర్వహిస్తున్నారని మండల ప్రజలు విమర్శిస్తున్నారు. ఇప్పటికైనా జిల్లా ఉన్నతాధికారులు స్పందించి ప్లాస్టిక్ గ్లాసులను, ప్లాస్టిక్ కవర్లను, సిసి కాలవువల్లో పేరుకుపోయిన ప్లాస్టిక్ సీసాలను, మురుగు నీటిని తొలగించే విధంగా చర్యలు చేపట్టాలని మండల ప్రజలు వేడుకుంటున్నారు.

## జూనియర్ డాక్టర్ హత్య కేసులో నిందితులను శిక్షించాలి




రామభద్రపురం, ఆగస్టు 20 ప్రభాతవార్త :

కోల్‌కటాలో పి.జి వైద్య విద్యార్థినిపై హత్యాచార నిందితులను పట్టుకుని బహిరంగ ఉరి శిక్ష వేయాలని కారుణ్య పౌండేషన్ చైర్మన్ జి.సి.రాజు డిమాండ్ చేశారు. మంగళవారం నాయుడువలస గ్రామంలో బాలికలు మహిళలు, మహిళవైద్యులపై జరుగుతున్న అత్యాచారాలను, హత్యలను నిరసిస్తూ సామాజిక సంస్థ కారుణ్య పౌండేషన్ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా నిందితులను కఠినంగా శిక్షించాలని, బాదిత కుటుంబానికి న్యాయం చేయాలని, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు బాద్యతల వహించాలని పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. జెసి రాజు మాట్లాడుతూ మహిళలపై అత్యాచారాలు, లైంగిక వేదింపులు, దాడులు, హత్య జరుగుతున్నా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు నిందితులపై కఠిన చర్యలు తీసకోవడం లేదన్నారు. ప్రజల ప్రాణాలను కాపాడుతునన వైద్యురాలిని అత్యాచారం చేసే హత్య చేస్తే ఈ రోజు కూడా పూర్తిస్థాయిలో నిందితులను పట్టుకోకపోవడం సిగ్గు చేటన్నారు. సుప్రీంకోర్టు కేసును సుముటోగా స్వీకరించటం బాధితురాలికి న్యాయం జరుగుతుందన్న ఆశక కలుగుతున్నదని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ మహిళలు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఆసుపత్రి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలి



గజపతినగరం, ఆగస్టు 20 ప్రభాతవార్త :

ఆసుపత్రి పరిసరాలను నత్యం పరిశుభ్రంగా ఉంచాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బాస్కరరావు అన్నారు. మంగళ వారం ఆయన మండలంలోని మరుపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ముందుగా ఆయన ఆసుపత్రి పరిసరాలను క్షుణ్ణంగా పరిశీలించారు. అనంతరం ఆసు పత్రిలో గల ఓపీ విభాగం, ల్యాబ్‌లను కూడా పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైద్యులకు పలు సూచనలు చేశారు. ఆసుపత్రిలో పరిశుభ్రత పాటించాలని, రోగులకు మరింత మెరుగైన వైద్య సేవలు అందే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. ర్యాలీలో అన్ని రకాల పరీక్షలు జరగే విధంగా చూడాలన్నారు. ఆరోగ్య కార్యక్రమాలు ప్రచార సామాగ్రిని సద్వినియోగపరుచు కోవాలని అన్నారు. ప్రగతి సూచికలో అన్ని అంశాలు ముందుండే విధంగా అసైన్డ్ రిపోర్ట్‌లో ఉండాలన్నారు. వైద్యాధికారి డాక్టర్ సాయి కృష్ణరెడ్డిని ఆదేశించారు. అలాగే జాతీయ ఆరోగ్య కార్యక్రమాలపైన సమీక్ష నిర్వహించి పలు సూచనలు చేశారు. కార్యక్రమంలో డాక్టర్ సాయి కృష్ణరెడ్డి, డాక్టర్ అంజలి తదితరులు పాల్గొన్నారు.

పార్వతీపురం మన్యం విజయనగరం
వార్త
25 Glorious years

## అక్టోబర్ 15న శ్రీ పైడితల్లి అమ్మవారి సిరిమానోత్సవం



విజయనగరం, ఆగస్టు 20 ప్రభాతవార్త ప్రతినిధి :

విజయనగరం ఇలవేల్పు, ఉత్తరాంధ్రా కల్పవల్లి శ్రీశ్రీశ్రీ పైడితల్లి అమ్మవారి జాతర మహోత్సవాలు ఈ ఏడాది సెప్టెంబర్ 20వ తేదీ నుంచి ప్రారంభ మవుతాయని ఆలయ కార్య నిర్వహణాధికారి డి.వి.వి.ప్రసాదరావు వెల్లడించారు. సెప్టెంబర్ 20వ తేదీ ఉదయం 8 గంటలకు చదురుగుడి వద్ద పందిరి రాట, మండల దీక్షతో ఉత్సవాలు ప్రారంభమవుతాయని తెలిపారు. మంగళవారం ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ అమ్మవారి ఉత్సవాలకు సంబంధించిన వివరాలను పూజారి బంటుపల్లి వెంకటరావుతో కలిసి వెల్లడించారు. సెప్టెంబరు 20వ తేదీ ఉదయం 11 గంటలకు ఉత్సవాలకు సంబంధించిన కార్యక్రమాలు ప్రారంభమవుతాయని పేర్కొన్నారు. అక్టోబర్ 30వ తేదీన వనం గుడి వద్ద ఉదయం 8 గంటలకు నిర్వహించే చండీ హోమం, పూర్ణాహుతి, దీక్ష విరమణతో ఉత్సవాలు యుగియనున్నాయని పేర్కొన్నారు. అక్టోబర్ 14వ తేదీ సోమవారం తొలేళ్ళ ఉత్సవం జరుగుతుందని, అమ్మవారి పండుగలో ప్రధాన ఘట్టమైన సిరిమాను సంబరం అక్టోబర్ 15వ తేదీ మంగళవారం జరుగుతుందని తెలిపారు. అమ్మవారి అర్థ మండల దీక్షలు అక్టోబర్ 10 నుంచి ప్రారంభమవుతాయని పేర్కొన్నారు. అక్టోబర్ 22న పెద్ద చెరువులో తెప్పోత్సవం నిర్వహిస్తామని, 29న ఉయ్యాల కంబాల ఉత్సవం నిర్వహిస్తామని చెప్పారు. అక్టోబరు 27న కలశ జ్యోతి ఊరేగింపు వనంగుడి వద్ద నుంచి జరుగుతుందని తెలిపారు. పైడితల్లి అమ్మవారి సిరిమాను జాతర ఉత్సవాలను రాష్ట్ర పండుగగా ప్రభుత్వం 2019లోనే గుర్తించి ప్రకటించిందని, దీనిపై 108 నెంబరుతో జీవో కూడా జారీ చేసిందని పేర్కొన్నారు. ప్రభుత్వం తరపున అమ్మవారికి పట్టు వస్త్రాలను సమర్పించడం జరుగుతుందని, తిరుమల తిరుపతి దేవస్థానం నుంచి కూడా పట్టు వస్త్రాలు సమర్పిస్తారని చెప్పారు. అమ్మవారి జాతర ఉత్సవాల గురించి ఆలయ అనువంశిక ధర్మకర్త, ఆలయ ట్రస్టు బోర్డు చైర్మన్ పూసపాటి అశోక్ గజపతిరాజు, ఎమ్మెల్యే అదితి గజపతిరాజు, జిల్లా కలెక్టర్ బి.ఆర్.అంబేద్కర్‌లకు ఇప్పటికే తెలియజేశామని వెల్లడించారు. అమ్మవారి జాతర ఉత్సవాలను అత్యంత వైభవంగా నిర్వహించేందుకు జిల్లా యంత్రాంగం, దేవాదాయ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాట్లు చేయనున్నట్లు ఈవో చెప్పారు. ఉత్సవాల సందర్భంగా అమ్మవారిని దర్శించుకునేందుకు లక్షలాది భక్తులు తరలి వస్తారని అంచనా వేస్తున్నామని, అందుకు తగ్గ ఏర్పాట్లు చేయనున్నట్లు తెలిపారు. పూజారి బంటుపల్లి వెంకట్రావు మాట్లాడుతూ తాను ఎనిమిదోసారి సిరిమాను అధిరోహిస్తున్నట్లు తెలిపారు.

## గంజాయి తరలిస్తున్న ముగ్గురు అరెస్టు



విజయనగరం, ఆగస్టు 20, ప్రభాతవార్త ప్రతినిధి :

గంజాయి ప్యాకింగ్ చేసి డిల్లీకి తరలిస్తున్న ముగ్గురు వ్యక్తులను అరెస్టు చేసినట్లు ఎస్పీ వకుల్ జిందల్ చెప్పారు. వారి నుంచి 22.7 కిలోల గంజాయి సీజ్ చేసినట్లు ఆయన తెలిపారు. దీనికి సంబందించిన వివరాలు ఆయన మంగళవారం ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో వెల్లడించారు. సదరు వ్యక్తులు విజయనగరం మండలం దర్మపురి పంచాయతీ పరిధిలోని వసంత్‌విహార్ లేఅవుట్‌లో ఒక విల్లాను అద్దెకు తీసుకుని గంజాయిని వేర్వేరు ప్రాంతాలకు రవాణా చేస్తున్నారని తెలిపారు. ఈ ముగ్గురు వేర్వేరు ప్రాంతాల నుంచి ఇక్కడకు వచ్చి గంజాయి రవాణాకు పాల్పడ్డారని తెలిపారు. ఈ వ్యవహారానికి సంబంధించి విజయనగరం రూరల్ పోలీసులకు సమాచారం అందిందని జిందల్ చెప్పారు. ఈ మేరకు విజయనగరం రూరల్ ఇన్‌చార్జి సిఐ జి.రామకృష్ణ ఆధ్వర్యంలో రూరల్ పోలీసులు సదరు ఇంటిపై రైడ్ చేసి ముగ్గురు వ్యక్తులను అరెస్టు చేయడంతో పాటు గంజాయి స్వాదీనం చేసుకున్నారని తెలిపారు. ఈ ముగ్గురిలో ఒక మహిళ కూడా ఉన్నారని చెబుతూ గుర్తు తెలియని వ్యక్తులకు ఇల్లు అద్దెకు ఇచ్చేముందు వారి పూర్వపరాలు తెలుసుకోవాలని ఎస్పీ వకుల్ జిందల్ ఈ సందర్భంగా సూచించారు. విజయనగరం డిఎస్పీ గోవిందరావు విజయగరం రూరల్ సిఐ రామకృష్ణ, ఎస్.ఐలు వాసుదేవ్, శ్యామల కూడా పాత్రికేయుల సమావేశంలో పాల్గొన్నారు.

## కోల్‌కత్తా ఘటనపై నిరసన తెలియజేస్తూ బొబ్బిలి ర్యాలీ



బొబ్బిలి, ఆగస్టు 20ప్రభాతవార్త :

కోల్‌కత్తా వైద్యరాలుపై జరిగిన అఘాయిత్యాన్ని కండిస్తూ బొబ్బిలిలో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బొబ్బిలి ఎమ్మెల్యే ఆర్వీఎస్‌కెకె రంగా రావు (బేబినాయన)ఆద్వర్యంలో ఎన్‌డిఎ కూటమి సభ్యులు రాజా కళాశాల, వాసుకాలేజి,తదిరత కళాశాలు విద్యార్దులతో స్థానిక కోటనుంచి తెలుగు దేశం పార్టీ మహిలలు ,కార్యకర్తతో భారీర్యాలీ నిర్వహించారు. మహిళలకు రక్షణ కల్పించాలని నినాదాలు చేస్తూ భారీ ర్యాలీ నిర్వహించారు. ఆసుపత్రి వైద్యలుతో కలసి మౌనం పాటించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ శశిభూషనరావు మాట్లాడుతూ మహిళలకు ప్రత్యేక చట్టాలు కల్పించాలని సీనియర్ నాయకులు రౌతు రామమూర్తినాయుడు, రాబంర్కి శరత్, పువ్వలశ్రీనివాస్,రిరడ అప్పలస్వామి,బీజేపి మరిశర్ల రామారావు, జనసేన కార్యదర్శి బాబు పాలూరి తదితరులు పాల్గొన్నారు.

## శిథిలావస్థలో రెవెన్యూ కార్యాలయం



చీపురుపల్లి, ఆగస్టు 20 ప్రభాతవార్త :

రెవెన్యూ డివిజన్ హోదా కలిగిన చీపురుపల్లి పట్టణ ప్రదాన కేంద్రంలో గల తహశీల్దార్ కార్యా లయం శిథిలావస్థకు చేరుకోవడంతో అందులో పని చేస్తున్న ఉద్యోగులు బిక్కు బిక్కుమంటూ కాలం గడుపుతున్నారు. ప్రధానంగా గత నాలుగు రోజులుగా కురుస్తున్న వర్షాలు కారణంగా ఇప్పటికే శిథిలావస్థకు చేరకున్న తహశీల్దార్ కార్యాలయం పెచ్చులు ఊడిపోవడంతో పాటు వివిధ విభాగాలలో వర్షపు నీరు చుక్కలు చుక్కలుగా పడటం రెవెన్యూ రికార్డులు సైతం చెదలు పట్టి ఎందుకు పనికి రాకుండా పోతున్నాయి. ప్రత్యేకించి కంప్యూటర్ విభాగంలో విద్యుత్ వైర్లు, ఫ్యాన్లు కూడా వర్షపు దాటికి కిందకి వేలాడుతుండటంతో అందులో పని చేస్తున్న ఉద్యోగులు ప్రాణాలు అరచేతిలో పట్టుకుని పని చేస్తున్నారు. ఏదో పెద్ద ప్రమాదం ముంచుకోస్తే తప్పా పాలకులు పట్టించు కోరంటున్నారు అర్జీదారులు. గత 15 ఏళుళగా ఈ భవనం శిథిలావస్థకు చేరుకుందంటూ పలువురు అధికారులు ప్రజాప్రతినిధులు ఫిర్యాదుల చేస్తున్నప్పటికీ ఎటువంటి పరిష్కారం లభించలేదంటూ ఉద్యోగులు వాపోతున్నారు. గత ప్రభుత్వం నూతన భవనం నిర్మాణం కోసం నిధులు మంజూరైనప్పటికీ నేటి వరకు పనులు ప్రారంభించకపోవడం పట్ల పలు అభ్యంతరాలు వ్యక్తం చేస్తున్నారు. రికార్డులు సక్రమంగా ఉన్న చోటే ఎన్నో రకాల భూ వివాదాలు తలెత్తుతున్నప్పటికీ వర్షాలు కారణంగా ఏమాత్రం పాడైన మండలంలో రెవెన్యూకి సంబందించిన పలు భూ వివాదాలు పెరిగే ప్రమాదం ఉందనడంలో అతిశయోక్తి లేదు. ఇప్పటికే పలు ప్రాంతాలలో రెవెన్యూ రికార్డులు కార్యాలయాలతో సహా అగ్ని ప్రమాదాలకు గురవుతుండటం, రికార్డులు దహనం కావడం వంటి సంఘటనలు కోకొల్లలు. ఈ నేపథ్యంలో చీపురుపల్లి రవెఎన్యూ కార్యాలయంలోని రికార్డులు వర్షార్పణం, చెదలకు అర్పణం, కాకుండా చూడాలంటూ పలువురు అభిప్రాయపడుతున్నారు.

## గోతులమయమైన వెంకటాపురం రోడ్డు



**సంతబొమ్మాళి, ఆగస్టు 20 ప్రభాతవార్త :**
మండల కేంద్రం సంతబొమ్మాళి గ్రామ పంచాయతీ పరిధిలోని వెంకటాపురం రోడ్డు గోతులమయమైంది. సంత బొమ్మాళి గ్రామం నుంచి కేవలం అరకిలోమీటరు దూరం ఉండే వెంకటాపురం గ్రామానికి రహదారి అడుగుకో గొయ్యి దర్శనం ఇస్తోంది. ఈ గ్రామానికి పోలీస్‌స్టేషన్ సమీపంలో నుంచి సీసీ రోడ్డు ఉన్నప్పటికి గ్రామస్తులు ఎక్కువగా గోతుల పడిన రహదారి వెంబడి గ్రామస్తులు నిత్యం రాకపోకలు సాగిస్తుంటారు. సంత బొమ్మాళి మార్కెట్, ఇతర అవసరాలకు దగ్గరగా ఉన్న ఈ రహదారినే వినియోగం చేస్తున్నారు. ఇప్పటికే గోతులమయమైఔన ఈ రహదారి ఇటీవల కురిసిన వర్షాలకు బురద గుంటగా మారి పాదచారులకు ఇబ్బందిగా మారింది. ఇప్పటికైనా పాలకులు, అధికారులు చొరవ చూపి పాడైన రహదారిని బాగు చేయాలని గ్రామస్తులు కోరుతున్నారు.

## టైర్ పేలి ఆయిల్ డబ్బాలతో వెళుతున్న లారీ బోల్తా

**కోటబొమ్మాళి, ఆగస్టు 20 ప్రభాతవార్త :**



మండలం జాతీయ రహదారి తర్లిపేట గ్రామ సమీపంలో మంగళవారం సన్‌డ్రాప్ ఆయిల్ డబ్బాలు, నూనె ప్యాకెట్లుతో వెళ్తున్న అశోక్ లేల్యాండ్ మినీ వ్యాన్ వెనుక టైర్ పేలిపోవడంతో అదుపు తప్పి రోడ్డుకు అడ్డంగా లారీ బోల్తాపడింది. హైవే పెట్రోలింగ్ సిబ్బందికి సమాచారం ఇవ్వగా వారు సంఘటనా స్థలానికి చేరుకుని ట్రాఫిక్‌ను క్లియర్ చేశారు. అయితే ఈ ప్రమాదంలో వ్యాన్ డ్రైవర్, క్లీనర్‌కు ఎలాంటి ప్రమాదం జరగలేదు.

## శ్రీవారి సన్నిధిలో అలరించిన బృందగానం



**ఇచ్ఛాపురం, ఆగస్టు 20 ప్రభాతవార్త :**
తిరుమల తిరుపతి దేవస్థానం వెంకటేశ్వర స్వామి సన్నిధిలో చిన్నా గురుస్వామి బృందగానం అలరించింది. వెంకటేశ్వర పట్నాయక్, జయలక్ష్మి దంపతులు, లాబాల వెంకటరావు, సుమలత దంపతులు, హైమా, కుమారి, గుణ గాత్రాలతో అలరించారు. హేమంత్ బాడిత్య కీబోర్డు, నిత్యానంద బాడిత్య తబల వాయిద్య సహకారం అందించారు. వెంకటేశ్వరస్వామి గీతాలతో ఆకట్టుకున్నారు.

## రేపు సంతబొమ్మాళి మండల సమావేశం

**సంతబొమ్మాళి, ఆగస్టు 20 ప్రభాతవార్త :**



సంతబొమ్మాళి మండల పరిషత్ సర్వసభ్య సమావేశం గురువారం నిర్వహిస్తున్నట్లు ఎంపీడీఓ సిహెచ్ ప్రేమలీల ఒక ప్రకటనలో తెలిపారు. స్థానిక మండల పరిషత్ సమావేశ మందిరంలో ఉదయం 10 గంటలకు ఎంపీపీ మేరుగు రాజేశ్వరి అధ్యక్షతన జరగనున్న ఈ సమావేశానికి సభ్యులంతా సమయానికి హాజరు కావాలని ఆమె కోరారు. అలాగే మండలస్థాయి అధికారులు అంతా పూర్తి సమాచారంతో విధిగా హాజరు కావాలని ఆమె తెలిపారు. ఈ సమావేశానికి అధికారులు గైర్హాజరు అయితే క్రమశిక్షణ చర్యలు కోసం ఉన్నతాధికారులకు సిఫార్సు చేస్తామని ఎంపీడీఓ పేర్కొన్నారు.

## ఎమ్మెల్సీ బొత్సను కలిసిన ఫాస్టర్లు



**ఇచ్ఛాపురం, ఆగస్టు 20 ప్రభాతవార్త :**
ఉమ్మడి విశాఖ జిల్లా స్థానిక సంస్థల ఎమ్మెల్సీగా బొత్స సత్యనారాయణ ఏకగ్రీవంగా ఎన్నిక కావడంతో స్థానిక ఫాస్టర్లు అభినందనలు తెలియజేశారు. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా క్రిస్టియన్ మైనార్టీ సెల్ అధ్యక్షులు ప్రత్తి అన్వేష్ పర్యవేక్షణలో ఆలిండియా క్రిస్టియన్ కౌన్సిల్ మెంబర్లు, ఫాస్టర్లు బిమ్మో బెహరా, జాడుపూడి ఆనంద్, ఏసుదాసులు అభినందనలు తెలియజేశారు.

## గ్రామ సభలు నిర్వహణ పక్కాగా నిర్వహించాలి : ఎంపిడిఓ

**ఆముదాలవలస, ఆగస్టు 20 ప్రభాతవార్త :**



మండలంలో అన్ని గ్రామ పంచాయతీల్లో ఆగస్టు 23న పక్కాగా గ్రామసభలు నిర్వహించాలని ఎంపీడీఓ ఎస్.వాసుదేవరావు సూచించారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఉపాధిహామీ సిబ్బందితో మంగళవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు ఉపాధిహామీ గ్రామసభలు నిర్వహించి గ్రామాలకు అవసరమైన పనులను గుర్తించాలని తెలిపారు. గ్రామసభలను పారదర్శకంగా నిర్వహించాలని తెలిపారు. గ్రామాల్లో చేపట్టాల్సిన పనుల వివరాలను పంచాయతీ కార్యాలయాల ఆరవణలో ఫ్లేక్సీల రూపంలో ఏర్పాటు చేయాలని తెలిపారు. వ్యవసాయ రంగానికి ఉపయోగపడే పనులను గుర్తించి నివేదికలు సిద్ధం చేయాలని అన్నారు. ఈ సమావేశంలో ఏపీఓ లక్ష్మీనరసమ్మ, ఈసీ రాము, పంచాయతీ కార్యదర్శులు, టెక్నికల్ అసిస్టెంట్లు, ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

## చరిత్ర పరిశోధకులు డాక్టర్ కె.ముత్యంకు విప్లవ జోహార్లు



**కాశీబుగ్గ, ఆగస్టు 20 ప్రభాతవార్త :**
చరిత్ర పరిశోధకులు డాక్టర్ కె.ముత్యం తన నివాస గృహంలో హైదరాబాద్‌లో ఆయన అమరత్వం చెందారు. తన మరణం ప్రజా ఉద్యమాలకు తీరని లోటు. సాంస్కృతిక రంగంలో చరిత్ర అధ్యాపకుడిగా ఆయన ఎన్నో రచనలు చేశారు. ఉత్తర తెలంగాణ, నిజామాబాద్‌లో 1952లో జన్మించారు. ఉస్మానియా విశ్వ విద్యాలయంలో ఎమ్మెస్సీ తెలుగు విద్యార్థిగా ఉన్న రోజుల్లో పీడిఎస్‌యు విప్లవ విద్యార్థి సంఘానికి అధ్యక్షుడుగా ఎన్నికైన దగ్గర నుంచి ఆయన మరణించే వరకు పీడిత, తాడిత ప్రజానీకం కోసం తన జీవితాన్ని అంకితం చేశారు. బెనారస్ విశ్వవిద్యాలయంలో పీహెచ్‌డి చేశారు. శ్రీకాకుళం సాహిత్యం మీద పిహెచ్‌డి చేశారు. ప్రజల పక్షపాతిగా పీడిత ప్రజల పక్షాన తాను నిరంతరం స్పందించేవారు. తెలంగాణలో కూడా అనేక ప్రజా ఉద్యమాల్ని వెలుగులోకి తీసుకొచ్చారు. నాటి చరిత్రను వెలుగులోకి తీసుకొచ్చారు. కామ్రేడ్ ముత్యం మరణం బాధాకరం. ఆయనకు విప్లవ జోహార్లను అర్పిస్తున్నాం. వంకల మాధవరావు సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి, మద్దిల రామారావు సిపిఐ ఎంఎల్ లిబరేషన్ జిల్లా నాయకులు, పౌరహక్కుల సంఘం జిల్లా అధ్యక్షుడు పత్తిరి దానేసు, లిబరేషన్ జిల్లా కార్యదర్శి తామాడ సన్యాసిరావు, తెప్పల ఢిల్లీరావు, వైకుంఠరావు, జుత్తు వీరాస్వామి, పి.నాగేశ్వరరావు, వంకల అప్పయ్య, తదితరులు నివాళులు అర్పిస్తూ సంతాపం తెలిపారు.

## వెంకటరావు కుటుంబాన్ని పరామర్శించిన తిలక్

**కోటబొమ్మాళి, ఆగస్టు 20 ప్రభాతవార్త :**



మండలం కొత్తపేట గ్రామానికి చెందిన వైఎస్సార్ సీపీ నాయకులు దుక్క వెంకటరావు ఇటీవల అనారోగ్యంతో మృతి చెందడంతో ఆయన కుటుంబానికి మాజీ కళింగ కార్పోరేషన్ చైర్మన్ వైఎస్సార్‌సీపీ నాయకులు పేరాడ తిలక్ మంగళవారం పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అలాగే కుటుంబాన్ని పరామర్శించి కుటుంబానికి వైకాపా పార్టీ ఎప్పుడు అండగా ఉంటుందని ఆయన భరోసా ఇచ్చారు. ఆయనతో పాటు జెడ్పీటీసీ దుబ్బ వెంకటరావు, నందిగా ఎంపీపీ ఎన్.శ్రీరామ్మూర్తి, వైస్ ఎంపీపీ దుక్క రోజారామకృష్ణ, సర్పంచ్‌లు అన్నెపు రామారావు, పేడాడ వెంకటరావు, వైకాపా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పాతపట్నం నూతన ఎస్ఐగా బైరిశెట్టి లావణ్య

**పాతపట్నం, ఆగస్టు 20 ప్రభాతవార్త :**
పాతపట్నం నూతన ఎస్సైగా బైరిశెట్టి లావణ్య త్వరలో జాయిన్ అవ్వనున్నారు. ఈమె మన్యం జిల్లా నుంచి ఇక్కడకు వస్తున్నారు. ప్రస్తుతం ఎస్సై మహమ్మద్ యాసిన్ హిరమండలం బదిలీపై వెళ్లనున్నారు.

## పేదల కడుపు కొట్టడానికి కూటమి ప్రభుత్వం సిద్ధం

### - పలు కారణాలు చూపి పెన్షన్ తొలగింపు : మాజీ ఎమ్మెల్యే రెడ్డి శాంతి



**పాతపట్నం/హిరమండలం, ఆగస్టు 20 ప్రభాతవార్త :**
రాష్ట్ర వ్యాప్తంగా కూటమి ప్రభుత్వం పేద వృద్ధులు, మహిళలు, వికలాంగులు తదితర పెన్షన్లను తొలగింపునకు సిద్ధమైంది. జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వ హయాంలో ఎటువంటి తారతమ్యాలు లేకుండా అర్హత ప్రామాణికంగా తీసుకుని ప్రతి ఒక్కరికి పెన్షన్ అందించిన తీరును చంద్రబాబు నాయుడు ప్రభుత్వం పూర్తి వ్యతిరేకంగా వ్యవహరించడం బాధాకరమని పాతపట్నం మాజీ ఎమ్మెల్యే రెడ్డి శాంతి అన్నారు. ఒకటో తారీఖు రాగానే జగనన్న వాలంటీర్ల ద్వారా అర్హులైన ప్రతి ఒక్క పింఛనుదారులకు ఇంటి వద్దకే అందజేసేవారు. అర్హత కలిగిన పింఛనుదారులపై కూడా వివక్ష చూపుతూ పెన్షన్‌దారులకు నోటీసులు ఇచ్చి పెన్షన్లు తొలగించే ప్రక్రియను కూటమి ప్రభుత్వం మొదలుపెట్టడంబాధాకరమని, ఇటువంటి దుశ్చర్యలకు పాల్పడడం సరికాదని అన్నారు. పెన్షన్ల పైనే ఆధారపడిన ఎంతో మంది పేద ప్రజల ఉసురు పోసుకుంటే చంద్రబాబునాయుడుకు మంచి జరగదని ఆమె ఎద్దేవా చేశారు. సూపర్‌సిక్స్ పేరుతో ఇచ్చిన హామీలను ఒకటి కూడా అమలు చేయకపోగా పేద ప్రజల పెన్షన్లపై కూడా పిడుగు వేసి వారికి జగనన్న పెద్దకొడుకుగా ఇచ్చిన భరోసాను సైతం వెనక్కి లాక్కోవడం చంద్రబాబుకే చెల్లిందన్నారు. ఇటువంటి ఆరాచకాలకు పాల్పడితే ప్రజలు చూస్తూ ఊరుకోరని తెలుసుకోవల్సిన సమయం ఆసన్నమైందని అన్నారు.

## సెప్టెంబర్ 14న లోక్ అదాలత్

**కాశీబుగ్గ, ఆగస్టు 20 ప్రభాతవార్త :**



సెప్టెంబర్ 14వ తేదీన జరగబోయే లోక్ అదాలత్‌ను కక్షిదారులు సద్వినియోగం చేసుకోవాలని పలాస జూనియర్ సివిల్ జడ్జి (ఇన్‌చార్జ్) బిఎంఆర్ ప్రసన్నలత తెలియజేశారు. మంగళవారం పలాస జూనియర్ సివిల్ జడ్జి కోర్టులో న్యాయవాదులు మరియు పోలీస్ అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జడ్జి ప్రసన్నలత మాట్లాడుతూ కక్షిదారులు కేసులు నుంచి శాశ్వతంగా విముక్తి పొందడానికి లోక్ అదాలత్‌లు చక్కని వేదిక అని ఈ అవకాశంను సద్వినియోగం చేసుకోవాలని జడ్జి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సూపరింటెండెంట్ కృష్ణ, న్యాయవాదులు, పోలీసులు పాల్గొన్నారు.

## బెల్లుపడలో ఎయిడ్స్‌పై 'నీకు తెలుసా' అవగాహన కార్యక్రమం



**ఇచ్ఛాపురం, ఆగస్టు 20 ప్రభాతవార్త :**
రాష్ట్ర ఎయిడ్స్ నియంత్రణ సంస్థ ఆదేశాల మేరకు బెల్లుపడ అర్బన్ పిహెచ్‌సి ఆవరణలో నీకు తెలుసా అవగాహన కార్యక్రమం నిర్వహించారు. మెడికల్ ఆఫీసర్ అఖిల్ మనోహర్ అవగాహన కల్పించారు. ప్రచార మార్గాల ద్వారా ఎయిడ్స్ పై అవగాహన కల్పించాలని పోస్టర్ విడుదల చేశారు. కార్యక్రమంలో గిన్ని రవికుమార్, రఘునాథ్, దేవకి, అప్పల నర్సమ్మ, తులసమ్మ, వై.లింగరాజు, యూత్ క్లబ్ ఆఫ్ బెజ్జిపురం, ప్రోజెక్ట్ సిబ్బంది పాల్గొన్నారు.

### వసప కస్తూర్బా బాలికా విద్యాలయంలో

## బాలల హక్కులు, చట్టాలపై అవగాహన

**కొత్తూరు, ఆగస్టు 20 ప్రభాతవార్త :**



కొత్తూరు మండలం వసప కస్తూర్బా బాలికల విద్యాలయంలో మంగళవారం బాలల హక్కులు, చట్టాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించినట్లు కస్తూర్బా ప్రిన్సిపాల్ పల్ల రాధిక స్థానిక విలేకర్లకు తెలిపారు. ఈ అవగాహన కార్యక్రమంలో సహాయ కార్మికశాఖ అధికారి శైలేష్‌కుమార్, చైల్డ్ వెల్ఫేర్ అధికారి, కొత్తూరు ఐసీపీఎస్ జిల్లా సోషల్ వర్కర్ జనార్ధనరావులు మాట్లాడుతూబాల కార్మికుల రెస్క్యూలో భాగంగా 18 ఏళ్ల లోపు బాలలను పనిలో పెట్టరాదని, బడిఈడు పిల్లలంతా బడిలో ఉండాలని పనిలో కాదని వారంతా అవగాహన కల్పించారని ఆమె తెలియజేశారు. అలాగే బాలల హక్కులు, చట్టాలు, భద్రత తదితర అంశాల గురించి విద్యార్థినిలకు అవగాహన కల్పించారు. వీటితో పాటు డ్రాప్ అవుట్ బాలల వివరాలు అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో సహాయ కార్మికశాఖ అధికారి శైలేష్ కుమార్, చైల్డ్ వెల్ఫేర్ అధికారి కొత్తూరు ఐసీపిఎస్ జిల్లా సోషల్ వర్కర్ జనార్ధనరావు, చైల్డ్ హెల్ప్‌లైన్ కేసు వర్కర్ పి.వి.అప్పలనాయుడులతో పాటు బ్రెడ్స్ సేవాసంస్థ కోఆర్డినేటర్లు గువ్వాడ జగన్నాథం, మామిడి పోలయ్య తదితరులు పాల్గొన్నారు.

## వైద్యురాలి హత్య ఘటనపై జనసేన నిరసన ర్యాలీ



**ఆముదాలవలస, ఆగస్టు 20 ప్రభాతవార్త :**
కలకత్తా సమీపంలో మహిళ వైద్య విద్యార్థినిపై మత్యాయత్నం సంఘటనపై జనసేన నియోజకవర్గం ఇన్‌చార్జ్ పేడాడ రామ్మోహన్‌రావు ఆధ్వర్యంలో మంగళవారం గాంధీ విగ్రహం నుంచి నిరసన ర్యాలీ కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా రామ్మోహన్‌రావు మాట్లాడుతూ వైద్యురాలిపై హత్యాయత్నం చేసిన నిందితుల్ని ఎంతటి వారినైనా కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఎవరైనా నిందితులు మహిళలను చూడాలంటే భయపడే విధంగా చట్టాలు తేవాలని డిమాండ్ చేశారు. నిందితులను కఠినంగా శిక్షించాలని, బాధిత కుటుంబాలను ఆదుకుని రక్షణ కల్పించాలని కోరారు. దోషుల కోసం ప్రత్యేక న్యాయస్థానాలు ఏర్పాటు చేసి వారికి కఠిన శిక్షలు పడే విధంగా చూడాలని కోరారు. అంతకు ముందు కొవ్వొత్తులతో నిరసన ర్యాలీ నిర్వహించి రైల్వేస్టేషన్ ఆవరణలో మాట్లాడారు. ఈ కార్యక్రమంలో జనసేన మండల పార్టీ నాయకుడు వీరగొట్టపు బాల మురళి, జనసైనికులు, వీర మహిళలు పాల్గొన్నారు.

## లోక కళ్యాణార్థం అష్టాదశ శక్తిపీఠాలను దర్శిస్తున్నా

**కోటబొమ్మాళి, ఆగస్టు 20 ప్రభాతవార్త :**



లోక కళ్యాణార్థం పాదయాత్రగా కాలినడకన అష్టాదశ శక్తిపీఠాలను దర్శిస్తున్నానని విశ్వహిందూ పరిషత్, రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘంకు చెందిన శ్రీ ప్రబోదనందస్వామి అన్నారు. ఆయన మంగళ వారం కొత్తపేట కూడలిలో స్థానిక విలేకర్లతో మాట్లా డుతూ ఉత్తరాధిలో బయలుదేరి 1507 రోజులుగా 14 రాష్ట్రాల్లో పాదయాత్ర పూర్తి చేసి ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్‌లో పాదయాత్ర కొనసాగుతుందని ఆయన తెలిపారు. సోమవారం ఉదయం నరసన్నపేటలో పాదయాత్ర ప్రారంభించి సాయంత్రం కొత్తపేట జంక్షన్ వద్ద ముగించానని, మండలం ఊడికలపాడు గ్రామంలో గల శ్రీరామకృష్ణరమణ కరుణ గీతాశ్రమంలో రాత్రి విడిది చేసి మరల ఇప్పుడు పాదయాత్ర మొదలు పెడుతున్నానని ఆయన తెలిపారు. ఆయనకు ఆర్‌ఎస్‌ఎస్ ప్రతినిధులతో పాటు శ్రీరామభక్తులు, భగవద్గీత ప్రచారకారులు తదితరులు కలిసి పాదయాత్రలో పాల్గొని మద్ధతు తెలిపారు.



## రైతన్నలకు అండగా శంకరన్న

**శ్రీకాకుళం, ఆగస్టు 20 ప్రభాత వార్త :**
కూటమి ప్రభుత్వం ఏర్పాటైన నుంచి శ్రీకాకుళం నియోజకవర్గంలో రైతన్నలకు ఏ కష్టం వచ్చినా వారికి చేదోడు వాదోడుగా నిలుస్తూ వారికి అన్నివిధాలా అండగా నిలుస్తున్నారు శ్రీకాకుళం ఎమ్మెల్యే గొండు శంకర్. కుడి ప్రధాన కాలువకు ఆనుకొని ఉన్నపల్లివలస వద్ద పిల్లకాలువ పూర్తిగా పూడికలతో నిండిపోయింది. దీంతో రైతులు సమస్య పరిష్కరించాలని ఎమ్మెల్యే శంకర్‌కు కోరడంతో ఆయన ఆదేశాల మేరకు మంగళవారం పల్లివలస డంపింగ్ యార్డు సమీపంలోని కుడి ప్రధాన కాలువ 29ఎల్ డిస్ట్రిబ్యూటరీ జంగిల్ క్లియరెన్స్, సిల్ట్ తొలగింపు పనులు ప్రారంభించారు. దీని వలన సింగుపురం గ్రామ పరిమితికి నీటి సరఫరా అందుతుందని తెలిపారు. ఈ పనులను మంగళవారం ఎమ్మెల్యే గొండు శంకర్ పర్యవేక్షించి అధికారులకు, స్థానిక నాయకులు పలు సూచనలు చేశారు. అదేవిధంగా కుడి ప్రధానకాలువ 27ఎఆర్ డిస్ట్రిబ్యూటరీలో కూడా జంగిల్ క్లియరెన్స్, సిల్ట్ తొలగింపులను ప్రారంభించారు. ఈ పిల్లకాలువల ద్వారా రూరల్ మండల పరిధిలోని ఐదు గ్రామాలు లంకం, లింగాలవలస, గూడెం, చంద్రయ్యపేట, పాత్రునివలసలకు సుమారు వేలాది ఎకరాలకు సాగునీరు అందుతుందని తెలిపారు. తాము అధికారంలోకి వచ్చిన వెంటనే ప్రధాన కాలువలతో పాటు పిల్లకాలువల్లోని పూడికలు తొలగించి రైతుల మోముల్లో ఆనందం నింపామన్నారు.

శ్రీకాకుళం వార్త



## అనుమతులు లేకుండా వాటర్ ప్లాంట్‌లు నిర్వహణ

### - అధికారుల ఆదేశాలు బేఖాతరు చేసిన నిర్వాహకులు





**రాజాం, ఆగస్టు 20 ప్రభాతవార్త :**
రాజాం పట్టణ పరిధిలో అనుమతులు లేకుండా వాటర్ ప్లాంట్‌లు నిర్వహిస్తున్న యాజమాన్యాలపై కనీసం చర్యలు తీసుకోకపోవడంపై సర్వత్రా విమర్శలు వ్యక్తం అవుతున్నాయి. మినరల్స్ అండ్ వాటర్ ప్యూరిఫైర్ ఆర్‌ఓ ఐఎస్ఐ స్టాండర్డ్ కలిగి ఉన్న వాటికి మాత్రమే కలెక్టర్ అనుమతులు ఇచ్చారు. రాజాంలో మాత్రం సుమారుగా పది పదిహేను వరకు వాటర్ ప్లాంట్‌లు పుట్టగొడుగుల్లా వెలసియున్నాయి. వాటిలో కొన్నింటికి మాత్రమే అనుమతులు ఉన్నాయి. మరి కొన్నింటికి పూర్తిగా ఎటువంటి అనుమతులు లేవు. అనుమతి లేని వాటర్ ప్లాంట్ యాజమాన్యం విచ్చలవిడిగా వాటర్ ప్యాకెట్లు, క్యాన్లు అమ్ముకుంటూ అధికారులు ఇచ్చిన ఆదేశాలను బేఖాతరు చేశారు. గతంలో కూడా అనుమతి లేని వాటర్ ప్లాంట్‌లను నిర్వహిస్తే సీజ్ చేస్తామని స్థానిక ఎమ్మార్వో ఆదేశాలు జారీ చేసినా కనీసం యాజమాన్యం ఇవేమీ పట్టించుకోకుండా వాళ్ల ఇష్టం వచ్చినట్లుగా వ్యాపారాలు కొనసాగిస్తున్నారు. దీనిపై స్థానిక రెవెన్యూ అధికారులు దృష్టి పెట్టి అనుమతి లేని వాటర్ ప్లాంట్‌ను సీజ్ చేసి ప్రజారోగ్యంపై దృష్టి సారిస్తారని స్థానికులు కోరుతున్నారు.

## పలాస ప్రభుత్వ కార్యాలయాల్లో పవన్ కళ్యాణ్ ఫొటోలు



**కాశీబుగ్గ, ఆగస్టు 20 ప్రభాతవార్త :**
ప్రభుత్వ కార్యాలయాల్లో, ప్రభుత్వ కార్యక్రమాల్లో డిప్యూటీ సీఎం పవన్‌కళ్యాణ్ ఫోటో కూడా ఏర్పాటు చేయాల్సిందిగా సీఎం చంద్రబాబు జూన్ నెలలోనే ఆదేశించారు. అయినప్పటికీ ప్రభుత్వ కార్యాలయాల్లో ఆ దిశలో కార్యరూపం దాల్చలేదు. ఆ బాధను తట్టుకోలేక జనసైనికులే కార్యరంగంలోకి దిగాం. మా నాయకునికి గౌరవానికి భంగం కలిగినప్పుడు సహానానికి తావులేదు. ప్రతి కార్యాలయంలో ఇకనైనా అధికారులు ఉప ముఖ్యమంత్రి చిత్రపటం పెడతారని ఆశిస్తున్నాం అని జనసైనికులు అన్నారు. పలాస ఆర్‌డిఓ కార్యాలయంలో ఆర్‌డిఓ భరత్ నాయక్‌కు, తహశీల్దార్ కార్యాలయం బి.సత్యం, పోలీస్‌స్టేషన్‌లో పవన్ కళ్యాణ్ ఫోటోలు మున్సిపాలిటీ జనసేన నాయకుడు నందిగాం ధర్మారావు సొంత ఖర్చులతో ఫోటోలు వితరణ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు దువ్వాడ వంశీ కృష్ణచౌదరి, దీన పాత్రో, బంగారి కేదారనాథ్, పట్టి ఉదయ్‌కిరణ్, దిలీప్ పాత్రో, కొల్లి చక్రపాణి, తోట ప్రశాంత్, సకలాబత్తుల శశి, సురంగి సురేష్, ఆదర్శ్ తదితరులు పాల్గొన్నారు.

## బడి బయట పిల్లలను తిరిగి బడిలో చేర్పించే కార్యక్రమం

**పాతపట్నం, ఆగస్టు 20 ప్రభాతవార్త :**



పాతపట్నం మండలంలో మండల చైల్డ్ లేబర్ ఆఫీసర్ వై.ఎస్.కుమార్ ఆధ్వర్యంలో కౌమర దశలో ఉన్న బాలలను, బడి బయట బాలలను తిరిగి బడిలో చేర్పించే కార్యక్రమంలో భాగంగా పాతపట్నం మండల స్థాయి అధికారులు బ్రెడ్స్ మరియు కెఎస్‌సిఎఫ్ సిబ్బంది జి.జగన్ మరియు పోలయ్య ఐసిపిఎస్ శాఖ నుంచి జనార్ధనరావు మరియు వైకుంఠరావు, మండలస్థాయి సిఆర్‌పిలు, జిల్లాస్థాయి రెస్క్యూ టీమ్ మరియు పాతపట్నం పోలీసు శాఖ నుంచి టి.శ్రీనివాసరావు, బ్రెడ్స్ కైలాస్ ప్రత్యర్థి, చిల్డ్రన్ ఫౌండేషన్ కార్యకర్త జి.జగన్, సిడబ్ల్యుపీఓ, మండలస్థాయి విద్యాశాఖ సిబ్బంది తదితరులు ఉన్నారు.

## పెద్ద శ్రీరాంపురం గ్రామాన్ని రెవెన్యూ విలేజ్‌గా మార్చాలి



**కంచిలి, ఆగస్టు 20 ప్రభాతవార్త :**
కంచిలి మండలం పెద్దశ్రీరాంపురం గ్రామాన్ని రెవెన్యూ గ్రామంగా మార్పు చేయాలని మంగళారం ఇచ్ఛాపురం ఎమ్మెల్యే బెందాళం అశోక్‌తో కలిసి మాదిన రామారావు జిల్లా కలెక్టర్‌ను కోరారు. అలాగే తలతంపర పంచాయతీ లొండపుట్టుగ గ్రామంలో గత సంవత్సరం మే నెలలో పిడుగు పాటుకు గురై చనిపోయిన లొండ ప్రశాంత్ కుటుంబానికి ఎక్స్‌గ్రేషియా ప్రకటించాలని కోరారు.

## రక్తదాన శిబిరానికి విశేష స్పందన

**వీరఘట్టం, ఆగస్టు 20 ప్రభాతవార్త :**



పాలకొండ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఆవరణలో మంగళవారం ఏపీ ఎన్జీవో సంఘం, రెవెన్యూ అసోసియేషన్ ఆధ్వర్యంలో కళాశాల ప్రిన్సిపాల్ ఆధ్వర్యంలో ఎన్ఎస్ఎస్ 1, 2 ఆధ్వర్యంలో జరిగిన రక్తదాన శిబిరానికి విశేష స్పందన లభించింది. సుమారు 105 మంది రక్తదాతలు హాజరు కాగా, 84 మంది రక్తదానం చేశారు. డిగ్రీ కళాశాల విద్యార్థులతో పాటు రెవెన్యూ, ఇతర ఉద్యోగులతో సత్యసాయి జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ శ్రీనివాసరావు ఆధ్వర్యంలో పెద్దఎత్తున విద్యార్థులు స్వచ్ఛందంగా రక్తదానం చేయడానికి ముందుకు వచ్చారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన డీఎస్పీ కృష్ణారావు శిబిరాన్ని ప్రారంభించారు. బృహత్తర కార్యక్రమాన్ని కొనియాడారు. ఇలాంటి కార్యక్రమాలు అన్ని సంఘాలు చేపట్టాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమాన్ని నిర్వహించిన వారిని అభినందించారు. ఉమ్మడి జిల్లా ఎన్‌జీఓ సంఘం అధ్యక్షులు హనుమంతు సాయిరాం మాటత్లాడుతూ రక్తనిల్వలు తక్కువగా ఉన్న సమయంలో ఈ కార్యక్రమం చేపట్టడం ఎంతో గొప్ప విశేషమన్నారు. ఇలాంటి మంచి కార్యక్రమాలు ఉద్యోగులు మరిన్ని చేపట్టాలన్నారు. డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ శ్యాంబాబు మాట్లాడుతూ రక్తహీనతతో చాలా మంది బాధ పడుతున్నారని, ఈ విషయాన్ని గ్రహించిన ఎన్‌జీఓ సంఘం శిబిరం చేపట్టడం మంచిదన్నారు. కళాశాలలో ఎన్ఎస్ఎస్ యూనిట్ పీఓ బి.రాజు ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం చేపట్టడం అభినందనీయమన్నారు. ఎన్జీఓ గౌరవ అధ్యక్షులు లిల్లీ పుష్పనాథం మాట్లాడుతూ తన పిలుపునకు వైద్యశిబిరంనకు ఉద్యోగులు రావడం ఆనందంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో పార్వతీపురం మన్యం జిల్లా ఎన్జీవో అధ్యక్షులు కిశోర్, కోఆపరేటివ్ ఉద్యోగుల సంఘం జిల్లా నాయకులు జానకిరాం, ఆర్డీఓ కార్యాలయం ఏఓ నర్సింహమూర్తి, డివిజన్ అధ్యక్షులు రంగాచారి, ప్రధాన కార్యదర్శి పైల ఈశ్వరరావు, సహ అధ్యక్షులు రమేష్‌కుమార్, ఎన్జీఓ ఉద్యోగ సంఘ నాయకులు వెంకటేష్, రాజా, పాతపట్నం ఎన్ఎస్ఎస్ యూనిట్ బాలరాజు ఉన్నారు. రక్తదాన శిబిరాన్ని ఏరయా ఆసుపత్రి సూపరింటెండెంట్ నాగభూషణరావు, వైద్యులు రవీంద్రకుమారి, రెడ్‌క్రాస్ ప్రతినిధి చైతన్యకుమార్, వీరఘట్టం రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ లక్ష్మన్నాయుడు తదితరులు సేవలందించారు.

21-8pg10.qxd:21-8pg10.qxd 1/1/02 5:57 AM Page 1





## ఎటిపి 250 టోర్నీలో సుమిత్ ఔట్

**ఢిల్లీ:** అసోసియేషన్ ఆఫ్ టెన్నిస్ ప్రొఫెషనల్స్ (ఎటిపి)-250 టోర్నీలో భారత్ టాప్ ర్యాంకు టెన్నిస్ ప్లేయర్ సుమిత్ నాగల్ తొలి రౌండ్‌లోనే నిష్క్రమించాడు. యునైటెడ్ స్టేట్స్ ఆఫ్ అమెరికాలోని నార్త్ కరోలినా వేదికగా జరుగుతున్న విన్స్‌టన్ సేలం ఎటిపి టోర్నీలో నాగల్ తడబడ్డాడు. పురుషుల సింగిల్స్ మొదటి రౌండ్‌లో నాగల్ 4-6, 2-6తో క్రొయేషియాకు చెందిన బోర్న కోరిచ్ చేతిలో పరాభవం పాలయ్యాడు. గంటా పది నిముషాల పాటు జరిగిన ఈ మ్యాచ్‌లో తొలి సెట్‌లో కాస్త ప్రతిఘటించిన నాగల్ రెండో సెట్‌లో మాత్రం చేతులెత్తేశాడు




## ఇండియన్ బాక్సింగ్ లీగ్‌కు డబ్ల్యుబిసి ఆమోదం

**ఢిల్లీ:** ఇండియన్ ప్రొఫెషనల్ బాక్సింగ్ లీగ్ (ఐపిబిఎల్) మరియు 12 ఆర్ ఫాంటసీ బాక్సింగ్ యాప్‌కు వరల్డ్ బాక్సింగ్ కౌన్సిల్ (డబ్ల్యుబిసి) అధికారిక ఆమోదం లభించింది. ఇండియన్ ప్రొఫెషనల్ బాక్సింగ్ లీగ్ భారత్‌లో డబ్ల్యుబిసి గుర్తింపు పొందిన ఏకైక ప్రొఫెషనల్ బాక్సింగ్ లీగ్‌గా గుర్తింపు తెచ్చుకుంది. ఫలితంగా ఐపిబిఎల్ ద్వారా ఔత్సాహిక భారతీయ బాక్సర్‌లకు విశ్వవ్యాప్త గుర్తింపు దక్కే అవకాశం కలిగింది.

ఈ డీల్‌ను ఐపిబిఎల్ సామర్థ్యాన్ని ప్రపంచానికి పరిచయం చేస్తుందని లీగ్ అడ్వైజర్ దగ్గుబాటి రానా అన్నాడు. భారత్‌లో బాక్సింగ్‌ను ప్రముఖ కీడగా మార్చేందుకు ఐపిబిఎల్ బృందంతో కలిసి పని చేసేందుకు ఆసక్తిగా ఉన్నానని తెలిపాడు. ఇండియన్ బాక్సింగ్ కౌన్సిల్ (ఐబిసి) వరల్డ్ బాక్సింగ్ కౌన్సిల్‌తో కలిసి చాలా కాలంగా భారత్‌లో బాక్సింగ్ ఎదుగుదలకు పనిచేస్తుందని ఐపిబిఎలన సహ వ్యవస్థాపకుడు ప్రశాంత్ సింగ్ అన్నాడు. ఐబిసి రెండు వేల మంది క్రియాశీల బాక్సర్‌లకు మద్దతు ఇస్తుందని తెలిపాడు.

# ఐదుగురు ప్లేయర్లు ఔట్

### ఇంగ్లండ్ ఓటమిలో వీరే కీలకం
### బంగ్లా టెస్టు సిరీస్‌కు మాత్రం దూరం
### టీమిండియాలో భారీ ఛేంజ్


**ఢిల్లీ:** వచ్చేనెల నుండి బంగ్లాదేశ్, టీమిండియాకు మధ్య సిరీస్ ప్రారంభం కానున్నాయి. చెన్నై వేదికగా సెప్టెంబరు 19 నుండి భారత్ వర్సెస్ బంగ్లాదేశ్ మధ్య 2-టెస్టుల సిరీస్‌ను నిర్వహించనున్నారు. ఇటువంటి పరిస్థితుల్లో సిరీస్ దృష్ట్యా ఇంకా టీమిండియా ఆటగాళ్ల పేర్లను ఇంకా అధికారికంగా ప్రకటించ లేదు. బంగ్లాదేశ్‌తో తలపడే టీమిండియా జట్టు కూర్పుకు ముందు ప్రస్తుతం ఉన్న టీమ్ సభ్యుల్లో భారీ స్థాయి లో మార్పులు చేయాలని భారత్ క్రికెట్ కంట్రోల్ బోర్డుకు చెందినసెలక్టర్లు నిర్ణయించుకున్నారు.

బంగ్లా దేశ్ టెస్ట్ సిరీస్‌లో పాల్గొనే టీమిండియాలో ఎవరిని ఉంచాలి, ఎవరనిని తొలగించాలనే దానిపై తర్జన భర్జనలు జరుగుతున్నాయి. ఇందులో భాగంగా ఇటీ వల జరిగిన 5-టెస్టు మ్యాచ్‌ల సిరీస్‌లో ఇంగ్లండ్‌ను ఓడించడంలో టీమిండియాలో కీలకంగా వ్యవహరించిన 5గురు ప్లేయర్లను బంగ్లాదేశ్‌తో తలపడే భారత్ జట్టు నుండి తొలగించే ఆలోచన చేస్తున్నట్లు సమాచారం. అటువంటి తొలగించే జాబితాలో సర్ఫ రాజ్ ఖాన్‌ను చేర్చినట్లు తెలుస్తోంది. దేశ వాళీ క్రికెట్ లో సూపర్ ప్రదర్శన, సుదర్ఘ నిరీక్షణ తర్వాత, ఇంగ్లండ్‌తో జరిగిన భారత్‌టెస్టు జట్టులో చేరిన సర్ఫరాజ్ అద్భుతంగా బ్యాటింగ్ చేశాడు. 3 మ్యాచ్‌లలో 5 ఇన్నింగ్స్‌లలో




200 పరుగులు, 3 అర్ధ సెంచరీలు చేశాడు. ఈ కాలంలో సర్ఫరాజ్ సగటు 50గా ఉంది.. అయితే ఇంత అద్భుత ప్రదర్శన చేసినప్పటికీ బాంగ్లాదేశ్‌తో జరిగే టెస్టు సిరీస్‌లో అతడిని భర్తీ చేయడం కష్టం. అలాగే ఐపీఎల్‌లో రాయల్ ఛాలెంజర్స్ బెంగుళూరు కోసం అద్భుతమైన ఇన్నింగ్‌లు ఆడిన తర్వాత రజత్ పాటిదార్‌ను ఇంగ్లాండ్‌తో జరిగిన టెస్టు జట్టులో చేర్చారు. అయితే ఇప్పుడు బాంగ్లాదేశ్‌తో జరిగే టెస్ట్ సిరీస్‌కు భారత్ జట్టు నుండి రజత్ పాటిదార్‌కు ఉద్వాసన పలికే చాన్స్ ఉంది. అలాగే ఇంగ్లండ్‌తో జరిగిన టెస్టు సిరీస్‌లో రిషబ్ పంత్ స్థానంలో వికెట్ కీపర్ బ్యాట్స్‌మెన్ కెఎస్ భరత్‌ని జట్టులోకి తీసుకున్నారు. అయితే ఈ మ్యాచ్‌లో మంచి ప్రదర్శన చేసినా బ్యాటింగ్‌లో ఎలాంటి ప్రత్యేక మార్కును వదలక పోవడంతో పాటు, రిషబ్ పంత్ పునరాగమనంతో బంగ్లా టెస్టు సిరీస్‌కు భారత్ టీమ్‌లో భరద్‌ను ఎంపిక చేయడం అంత సులభం కాదు. ఇక ఇండియన్ ప్రీమియర్ లీగ్‌లో తన అద్భుతమైన బ్యాటింగ్ తర్వాత వెలుగులోకి వచ్చిన దేవదత్ పడిక్కల్ ఇంగ్లాండ్‌తో జరిగిన చివరి టెస్టు సిరీస్‌లో ఆడిన ఏకైక మ్యాచ్‌లో 65 పరుగులు చేశాడు. అయితే టీమిండియాలోకి కీలక ఆటగాళ్లు తిరిగి వచ్చిన నేపథ్యంలో దేవదత్ ఎంపిక చాలా కష్టమే అవుతుంది.

కాగా ఇంగ్లాండ్‌తో జరిగిన అరంగేట్రం మ్యాచ్‌లో మూడు అద్భుత వికెట్లు తీసిన భారత్ యువ బౌలర్ ఆకాశ్‌దీప్‌కు బంగ్లాదేశ్‌తో జరిగే టెస్టు సిరీస్‌లో భారత్ స్క్వాడ్‌లోకి తిరికి రావడం చాలా కష్టం. వాస్తవానికి ఇంగ్లాండ్‌ప అద్భుత ప్రదర్శన చేసిన ఆకాశ్‌ను బంగ్లా సిరీస్ సమయానికి సీనియర్ బౌలర్ల పురాగమనం కారణంగా భారత్ జట్టు నుండి తొలగించేందుకు రంగం కూడా సిద్ధమైంది.



## వరల్డ్ ఛాంపియన్‌షిప్‌లో స్వర్ణానికి చేరువలో భారత్ రెజ్లర్ దహియా

**ఢిల్లీ:** అండర్-17 వరల్డ్ ఛాంపియన్‌షిప్‌లో భారత్ యంగ్ రెజ్లర్ రోనక్ దహియా స్వర్ణపతకానికి చేరువయ్యాడు. జోర్డాన్ లోని



అమన్‌లో జరుగుతున్న ఈ టోర్నీలో మన దేశం నుండి పోటీ పడుతున్న ఏకైక గ్రీకో రోమన్ రెజ్లర్ అయిన రోనక్ 10 కేజీల విభాగంలో సెమీ ఫైనల్స్‌కు దూసుకెళ్లాడు. క్వార్టర్ ఫైనల్లో అతను టెక్నికల్ సుపీరియారిటీ డానిల్ మస్లాకొను చిత్తు చేశాడు. అంతకు ముందు 8-1తో అర్జున్ మన్వేలియాను ఓడించాడు. సెమీస్‌లో దహియా హంగేరికి చెందిన జోల్టన్ జకోతో పోటీ పడనున్నాడు.

## ఫుట్‌బాల్ ఛాంపియన్‌షిప్‌లో భారత్ శుభారంభం

### భూటాన్‌ను ఓడించి భారత్‌ను గెలిపించిన మునీరుల్




**ఢిల్లీ:** అండర్-20 ఛాంపియన్‌షిప్‌లో భారత్ శుభారంభం చేసింది. దక్షిణాసియా ఫుట్‌బాల్ సమాఖ్య (శాఫ్) అండర్-20 ఛాంపియన్‌షిప్‌లో గ్రూప్ బిలో భాగంగా నేపల్‌లోని లలిత్‌పూర్‌లో జరిగిన తొలి లీగ్ మ్యాచ్‌లో భారత్ 1-0 గోల్ తేడాతో భూటాన్‌ను ఓడించింది. భారత్ తరపున మునీరుల్ మౌలా 37వ నిముషంలో ఏకైక గోల్ సాధించి జట్టు విజయంలో కీలక పాత్ర పోషించాడు. తొలి అర్ధభాగంలోనే గోల్ చేసి ఆధిక్యంలోకి దూసుకెళ్లిన భారత్ చివరి వరకూ దాన్ని కాపాడుకుంది. అయితే ఒత్తిడికి గురైన భూటాన్ ఆటగాళ్లు పదే పదే భారత్ ప్లేయర్లతో వాగ్వాదానికి దిగారు. దీన్ని తిప్పికొట్టే ప్రయత్నంలో భారత్ ఆటగాళ్లు ధీటుగా బదులిచ్చారు. ఈ నేపథ్యంలో ఇద్దరు భారత్ ఆటగాళ్లు, ఓ భూటాన్ ప్లేయర్‌కి రిఫరీ రెడ్ కార్డు చూపి మైదానం నుండి బయటకు పంపించివేశాడు.

ఫలితంగా ఆట 67వ నిముషం తర్వాత బారత్ కేవలం 9 మంది ప్లేయర్లతోనే ఆదిక్యాన్ని కాపాడుకుంటూ రావడం విశేషం. ఇక ఈ నెల 23వ తేదీన జరిగే రెండో లీగ్ మ్యాచ్‌లో మాల్దీవులతో భారత్ ఆడనుంది. ఇక గ్రూప్ ఎ లో బంగ్లాదేశ్, నేపాల్, పాకిస్థాన్, శ్రీలంక జట్లు ఉన్నాయి.

## ఒకే ఓవర్‌లో 39 పరుగులు

### అంతర్జాతీయ టి 20ల్లో సరికొత్త వరల్డ్ రికార్డు

**ఢిల్లీ:** అంతర్జాతీయ టీ 20ల్లో సరికొత్త ప్రపంచ రికార్డు నమోదైంది. ఇంటర్నేషనల్ క్రికెట్ కౌన్సిల్ (ఐసీసీ) పురుషుల టీ 20 ప్రపంచ కప్ సబ్ రీజినల్ ఈస్ట్ ఆసియా-పసిఫిక్ క్వాలిఫైయిర్-ఎ పోటీల్లో భాగంగా సమోవా దేశంతో జరిగిన మ్యాచ్‌లో వనాటు దేశ సీమర్ నలిన్ నిపికో ఈ చరిత్ర సృష్టించాడు. ఈ మ్యాచ్‌లో నలిన్ నిపికో ఒకే ఓవర్‌లో 39 పరుగులు సమర్పించుకున్నాడు. నిపికో బౌలింగ్‌లో సమోవా దేశ బ్యాటర్ డేరియన్ విస్సర్ 6 బంతుల్లో 6 సిక్సర్లు కొట్టాడు. నిపికో మూడు నో బాల్స్ వేశాడు. ఫలితంగా ఓ ఓవర్‌లో 39 పరుగులు వచ్చాయి. అంతర్జాతీయ టీ 20ల్లో ఇది సరికొత్త ప్రపంచ రికార్డుగా లిచంచబడింది. 2007 ఇంటర్నేషనల్ క్రికెట్ కౌన్సిల్ పురుష టీ 20 ప్రపంచ కప్‌లో ఇంగ్లండ్ బౌలర్ స్టువర్డ్ బ్రాడ్, 2021లో శ్రీలంక బౌలర్ ధనంజయ, 2024 ఐసీసీ మెన్స్ ప్రీమియర్ కప్ టీ 20 టోర్నీలో ఖతార్ బౌలర్ కక్రమాన్ ఖాన్ ఒకే ఓవర్‌లో 6 సిక్సర్లు కొట్టి 36 పరుగులు సమర్పించుకున్నారు. బ్రడ్ బౌలింగ్‌లో యువరాజ్ సింగ్, ధనంజయ బౌలింగ్‌లో కీరన్ పోలార్డ్, కమ్రాన్ ఖాన్ బౌలింగ్‌లో దీపేంద్ర సింగ్ ఎయిర్ ఒకే ఓవర్‌లో 6 సిక్సర్ల ఘనత సాధించాడు. ఇక నిపికో బౌలింగ్‌లో ఒకే ఓవర్‌లో 6 సిక్సర్లు కొట్టిన డేరియన్ విస్సర్ ఇన్నింగ్స్ మొత్తంలో ఏకంగా 14 సిక్సర్లు బాదాడు. ఈ మ్యాచ్‌లో 62 బంతుల్లో 132 పరుగులు చేసిన విస్సర్ సమోవా దేశం తరపున శతకం సాధించిన తొలి ఆటగాడిగా రికార్డు నెలకొల్పాడు.

# వాణిజ్యం


# లాభాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు

**ముంబై, ఆగస్టు 20:** దేశీయ స్టాక్ మార్కెట్లు మంగళవారం లాభాల్లో ముగిసాయి. అంతర్జాతీయ మార్కెట్ల నుంచి సానుకూల సంకేతాలతో సూచీలు రాణించాయి. ముఖ్యంగా ఐటి, బ్యాంకింగ్ షేర్లలో కొనుగోళ్ల సూచీలకు దన్నుగా నిలిచాయి. అమెరికా ఫెడరల్ రిజర్వ్ తరలో వడ్డీరేట్లు తగ్గిస్తుందన్న అంచనాలు,ప్రపంచ మార్కెట్లతో పాటు మన మార్కెట్లు రాణించడానికి కారణమయ్యాయి. సెన్సెక్స్ ఉదయం 80,722.54 పాయింట్ల వద్ద లాభాల్లో ప్రారంభమైంది. ఆద్యంతం లాభాల్లోనే కొనసాగింది. ఇంట్రాడేలో80,942.96 పాయింట్ల వద్ద గరిష్టానికి చేరిన సూచీ చివరికి 378.18 పాయింట్లు పెరిగి 80,802.86 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ 126.20 పాయింట్లు పెరిగి 24,698.85 పాయింట్ల వద్ద స్థిరపడింది. డాలరుతో మారకంలో రూపాయి విలువ రూ.84.80గా ఉంది. సెన్సెక్నస 30 సూచీలో బజాజ్ ఫిన్‌సర్వ్, ఇండస్ ఇండ్ బ్యాంకు, టెక్ మహీంద్రా, బజాజ్ ఫైనాన్స్, కోటాక్ మహీంద్రా బ్యాంకు వంటి షేర్లు లాభాల్లో ముగిసాయి. భారతీ ఎయిర్‌టెల్, ఐటిసి, అదానీ పోర్ట్స్, జెఎస్‌డబ్ల్యూ స్టీల్, అల్ట్రాటెక్ సిమెంట్ వంటి షేర్లు నష్టాల్లో ముగిసాయి. అంతర్జాతీయ విపణిలో బ్రెంట్ క్రూడాయిల్ బ్యారెల్ ధర 77.67 డాలర్లు వద్ద కొనసాగింది.





## ఇన్ఫోసిస్ కీలక ప్రకటన..

**ముంబై, ఆగస్టు 20:** గత కొంత కాలంగా నిరుద్యోగులు కఠిన పరిస్థితులు ఎదుర్కొంటున్నారు. రెండో అతిపెద్ద దేశీయ టెక్ దిగ్గజం ఇన్ఫోసిస్ కీలక ప్రకటన చేసింది. ఫ్రెషర్ల నియామకానికి సంబంధించి కొత్త ప్రోగ్రాం రూపొందిస్తున్నట్లు తెలిపింది. ఇందులో భాగంగా హైర్ చేసుకునే సిబ్బందికి ప్రారంభంలోనే 9 లక్షల వరకు ప్యాకేజ్ ఆఫర్ చేయనున్నట్లు స్పష్టం చేసింది. సాధారణ ఫ్రెషర్స్ హైరింగ్‌కు ఇది పూర్తి భిన్నంగా ఉండనున్నట్లు వెల్లడించింది. ముఖ్యంగా క్యాంపస్ ప్లేస్‌మెంట్‌ల కోసం ఈ విధానాన్ని ప్రవేశ పెట్టనున్నట్లు వివరించింది. సాధారణంగా ఇన్ఫోసిస్ ఫ్రెషర్లకు 3నుంచి 3.5లక్షల మేర వార్షిక వేతన ప్యాకేజ్ ఇస్తుంది. అయితే లేటెస్ట్ టెక్నాలజీలు రాజ్యమేలుతున్న ప్రస్తుత తరుణంలో ప్రతిభ కలిగిన ఫ్రెషర్లను ఆకర్షించడం కోసం ఈ వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. ప్రోగ్రామింగ్, కోడింగ్, సాఫ్ట్‌వేర్‌లో సవాళ్లను గుర్తించగలిగే నైపుణ్యం కలిగిన కొత్త వారికి ఇందులో అవకాశం కల్పించనుంది. ఈ మేరకు రాతపరీక్షలు, ఇంటర్వ్యూలు నిర్వహించనున్నట్లు చెప్పింది. వీరి వేతనాలు 4.5లక్షల నుంచి ప్రారంభమై 9 లక్షల మధ్యలో ఉంటాయని అనౌన్స్ చేసింది. ఇదేరంగంలో అగ్రగామిగా వెలుగొందుతున్న టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ కూడా గతేడాది ఇదే తరహా ప్లాన్ రోల్ అవుట్ చేసింది. ప్రైమ్‌గా పిలువబడే ఈ ప్రాజెక్టులో సాఫ్ట్‌వేర్ డెవలపర్‌గా ఎంపికైన వారికి 9-11 లక్షల ప్యాకేజీ అందించాలని నిర్ణయించింది. ప్రస్తుత బూమింగ్ టెక్నాలజీస్ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, మెషీన్ లెర్నింగ్, జనరేటివ్ ఏఐ వంటి సాంకేతి కతల్లో ప్రావీణ్యులకు ఈ మేరకు జీతభత్యాలు ఆఫర్ చేయాలని భావించింది. ఇదేకాకుండా నింజా, డిజి టల్ పేరిట కూడా 3.6, 7.5లక్షల ప్యాకేజీతో టిసిఎస్ ఫ్రెషర్స్ నియామకాలు చేపడుతోంది.




## గరిష్ట స్థాయిలో యుఎస్ సెక్యూరిటీ హోల్డింగ్స్

**వాషింగ్టన్, ఆగస్టు 20:** జూన్ నెలలో భారత్ గరిష్టంగా 241.0 బిలియన్ డాలర్ల అమెరికా సెక్యూరిటీ హోల్డింగ్‌లను కలిగి ఉందని తాజాగా విడుదలైన నివేదిక వెల్లడించింది. ఇది గత యేడాది జూన్ నెలలో 235.4 బిలియన్ డాలర్లుగా ఉంది. అమెరికా ట్రెజరీ డిపార్ట్‌మెంట్ విడుదల చేసిన డేటా ప్రకారం, అత్యధికంగా జపాన్ దేశం 1.11 లక్షల కోట్ల డాలర్లకుపైగా విలువైన అమెరికా సెక్యూరిటీ బిలియన్లతో మూడో స్థానంలో యునైటెడ్ కింగ్‌డమ్ ఉన్నాయి. ఈ జాబితాలో ఇండియా 241.9 బిలియన్ డాలర్లతో 12వ స్థానంలో ఉంది. ఇది మేలో నమోదైన 237.8 బిలియన్ డాలర్ల విలువ కంటే ఎక్కువ. మార్చి నెలలో 240.6 బిలియన్ డాలర్ల నుంచి ఏప్రిల్‌లో … 233.5 బిలియన్ డాలర్లకు క్షీణించింది. జాబితాలో కెనడా 374.8 బిలియన్ డాలర్లతో ఐదవ స్థానంలో ఉంది. అధిక ద్రవ్యోల్బణం, భౌగోళిక రాజకీయ ఉద్రిక్తతలు, ఇతర సవాళ్ల కారణంగా ప్రపంచ ఆర్థిక వ్యవస్థలో అనిశ్చితి కనిపిస్తుందని నివేదిక పేర్కొంది. జూన్ త్రైమాసికంలో యునైటెడ్ స్టేట్స్‌లో వాస్తవ జిడిపి వార్షిక రేటు 2.8శాతంతో విస్తరించింది. ఇది 2024 మొదటి మూడు నెలల్లో చూసిన 1.4 శాతం కంటే ఎక్కువగా ఉంది. జులైలో విడుదల చేసిన వరల్డ్ ఎకనామిక్ ఔట్‌లుక్ అప్‌డేట్‌లో, అంతర్జాతీయ ద్రవ్యనిధి ప్రపంచ ఆర్థిక వ్యవస్థ స్టికీ స్పాట్‌లో ఉందని, ఈ సంవత్సరానికి 3.2శాతం వృద్ధిని అంచనా వేసింది.



## పాజిట్రాన్ ఎనర్జీ లిస్టింగ్ భేష్

**ముంబై, ఆగస్టు 20:** దేశీయ స్టాక్ మార్కెట్లు ఎలా ఉన్నప్పటికీ ఐపిఒలు మాత్రం తమ పని తాము చేసుకుపోతూనే ఉన్నాయి. దీంతో ఇన్వెస్టర్లు కూడా ఈక్విటీ మార్కెట్లలో బెట్టింగ్ కంటే ఐపిఒల్లో బెట్టింగ్ మంచి రాబడులను తెచ్చి పెడుతుందని భావిస్తున్నారు. పాజిట్రాన్ ఎనర్జీ ఎన్ఎస్ఇ ఎస్ఎంఇ కేటగిరీలో మంగళ వారం కంపెనీ షేర్లు బలమైన లిస్టింగ్ నమోదు చేశాయి. ఈ క్రమంలో 90శాతం ప్రీమియం ధర రూ.475 వద్ద మార్కెట్లోకి అడుగు పెట్టాయి. వాస్తవానికి కంపెనీ ఇష్యూ సమ యంలో ఒక్కోషేరును గరిష్టంగారూ.250 రేటుకు విక్రయించిన విషయం విదితమే. అలాగే లిస్టింగ్ తర్వాత కూడా ఇన్వెస్టర్ల నుంచి కొనుగోళ్లు వెల్లువెత్తడంతో షేర్లు 5శాతం అప్పర్ సర్క్యూట్‌కు చేరాయి. దీంతో షేర్ల ధర ఏకంగా రూ.498.75 స్థాయికి చేరాయి. పాజిట్రాన్ ఎనర్జీ ఐపిఒకోసం సబ్‌స్క్రిప్షన్ కోసం ఆగస్టు 8 నుంచి ఆగస్టు 12 వరకు రిటైల్ ఇన్వెస్టర్ల కు అందుబాటులో ఉంచబడింది. ఈ క్రమంలో కంపెనీ షేర్ ప్రైస్ బ్యాండ్ ధరను రూ.238 -250గా నిర్ణయించింది. అలాగే లాట్ పరిమాణాన్ని 600 షేర్లుగా ఉంచింది. పాజిట్రాన్ ఎనర్జీ ఐపిఒ సబ్‌స్క్రిప్షన్ బిడ్డింగ్ చివరి రోజున 414.86 రెట్లుగా నమోదైంది. ఈ క్రమంలో మొత్తం రిటైల్ కేటగిరీ 351.9 సార్లు, క్వాలిఫైడ్ ఇన్‌స్టిట్యూషనల్ బయ్యర్స్ కేటగిరీ 231.4 సార్లు, నాన్-ఇన్‌స్టిట్యూషనల్ ఇనెస్టర్స్ కేటగిరీ 805.8సార్లు బుక్ చేయబడింది. కంపెనీ తాజా ఐపిఒ ద్వారా సమీకరించిన నిధులను ప్రధానంగా వర్కింగ్ కేపిటల్ అవసరాలకు, సాధారణ కార్పొరేట్ ప్రయోజనాల కోసం వినియోగించనుంది. యాంకర్ ఇన్వెస్టర్ల నుంచి ఆగస్టు 9న ఐపిఒ రూ.14.6 కోట్లు సమీకరించింది. పాజిట్రాన్ ఎనర్జీ 2008లో స్థాపించబడింది. కంపెనీ దేశంలోని చమురు అండ్ గ్యాస్ పరిశ్రమకు నిర్వహణ, సాంకేతిక సలహా సేవలను అందిస్తోంది.




## ఇన్వెస్టర్లకు లాభాలు పంచిన ఐపిఒ

**ముంబై, ఆగస్టు 20:** సన్‌లైట్ రీసైక్లింగ్ ఇండస్ట్రీస్ కంపెనీ ఐపిఒ స్టాక్ మార్కెట్లలో 90శాతం ప్రీమియం ధరకు అద్భుతమైన జాబితాను నమోదు చేశాయి. వాస్తవానికి ఇష్యూ సమయంలో ఒక్కో షేరుకు కంపెనీ గరిష్టంగా రూ.105 ధరకు విక్రయించినప్పటికీ అవి రూ.199రేటుకు మార్కెట్లోకి అడుగుపెట్టాయి. గ్రేమార్కెట్ అంచనాలకు అనుగుణంగా ఐపిఒషేర్లు పేలుడు లిస్టింగ్‌చూశాయి. దీని తర్వాత కంపెనీ షేర్లు అప్పర్ సర్క్యూట్‌అయ్యాయి. లిస్టింగ్ తర్వాత మార్కెట్లో కంపెనీషేర్లకు ఇన్వెస్టర్ల నుంచి కొనుగోలు స్పందన రావడంతో కొన్ని నిమిషాల్లోనే 5శాతం అప్పర్ సర్క్యూట్‌కు చేరాయి. దీంతో ఎన్ఎస్ఇ ఎస్ఎంఇ కేటగిరీలో మార్కెట్లోకి వచ్చిన స్టాక్ ధర ఇంట్రాడేలో రూ.209.45కి చేరుకున్నాయి. ఐపిఒ ఇన్వెస్టర్ల సబ్‌స్క్రిప్షన్ కోసం ఆగస్టు 16నుంచి ఆగస్టు 20 వరకు తెరచి ఉంది. ఈ క్రమంలో కంపెనీ ఒక్కో షేరు ప్రైస్ బ్యాండ్ ధరను రూ.100 నుంచి రూ.105గా నిర్ణయించింది. అలాగే లాట్ పరిమాణాన్ని 1200షేర్లుగా నిర్ణయించింది. దీంతో ఐపిఒలో పాల్గొన్న వ్యక్తులు కనీసం ఒక లాటు కొనుగోలు కోసం రూ.1.26లక్షలు వెచ్చించాల్సి వచ్చింది. తాజా ఐపిఒద్వారా కంపెనీ మార్కెట్ల నుంచి రూ.30.24కోట్లను విజయవంతంగా సమీకరించింది. అలాగే యాంకర్‌ఇన్వెస్టర్ల నుంచి రూ.8.59కోట్లను పొందింది. ఈ ప్రక్రియలో 28.80లక్షల తాజా ఈక్విటీ షేర్లను విక్రయించిన కంపెనీ ఐపిఒ 3 రోజుల సబ్‌స్క్రిప్షన్ వ్యవధిలో ఐపిఒ 310 కంటే ఎక్కువ సార్లు సబ్‌స్క్రైబ్ చేయబడింది. సన్‌లైట్ రీసైక్లింగ్‌ఇండస్ట్రీస్ 2012లో స్థాపించబడింది. విద్యుత్‌ఉత్ప త్తి, ప్రసారం, పంపిణీ, ఎలక్ట్రానిక్ పరిశ్రమల కోసం తయారు చేస్తోంది.

## రిలయన్స్ పవర్ షేర్ల ర్యాలీ

**ముంబై, ఆగస్టు 20:** అనిల్ అంబానీ ఒక దివాలా తీసిన బిలియనీర్ అనేది ఒకప్పటి కథ. ఇప్పుడు పరిస్థితులు పూర్తిగా మారిపోయాయి. ఎందుకంటే అనిల్ తిరిగి మార్కెట్లో వ్యాపారవేత్తగా బౌన్స్ బ్యాక్ కావడానికి చేస్తున్న ప్రయత్నాలు ఆయన కంపెనీ షేర్లను పెంచుతున్నాయి. అనిల్ అంబానీకి చెందిన రిలయన్స్ పవర్ షేర్లు గడచిన కొన్ని ట్రేడింగ్ సెషన్ల నుంచి రాకెట్ వేగంతో వృద్ధి చెందుతున్నాయి. ఈ క్రమంలో మంగళ వారం పవర్ స్టాక్ 5శాతం అప్పర్ సర్క్యూట్ అయి రూ.34.45 స్థాయికి చేరుకున్నాయి. తాజా పెరుగుదలతో కంపెనీ షేర్లు తమ యేడాది గరిష్టానికి అతి చేరువలోకి వచ్చాయి. వరుసగా ఈ వారం రెండో రోజు కూడా అప్పర్ సర్క్యూట్‌కి చేరిన రిల యన్స్ పవర్ గడచిన కొన్నేళ్లుగా దీర్ఘకాలిక పెట్టుబడిదారులకు 2900 శాతం కంటే ఎక్కువ రాబడిని అందించాయి. ఈ ప్రయాణంలో కంపెనీ షేర్ల ధర ఒక్కోటి రూ.1.13స్థాయి నుంచి రూ.34 కి చేరాయి. కంపెనీవేగంగా తన రుణాల పరిష్కారానికి చేస్తున్న చర్యలతో షేర్ ధర గత యేడాది కాలంలో 110శాతం కంటే ఎక్కువ పెరిగింది. ఆగస్టు 21, 2023న కంపెనీ షేర్లు రూ.16.37 వద్ద ఉండగా, ప్రస్తుతం అది ఒక్కోటి రూ.34.45కి చేరాయి. అలాగే 2024లో ఇప్పటి వరకు కంపెనీ షేర్లు తమ పెట్టుబడిదారులకు దాదాపు 44శాతం రాబడిని అందించాయి. కంపెనీ తన ఇన్వెస్టర్లకు 2008 మే నెలలో ఒకసారి 3:5 నిష్పత్తిలో బోనస్ షేర్లను కూడా అందించిన విషయం విదితమే.



Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at Flat.No. 22, G Block ,Industrial park Auto Nagar , Gajuwaka, Visakhapatnam-530 012, Phones:2706784,2706785,2706786,2706787,2706622, Fax: 2706522, RNI No.64864/96, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.No. H/SD/337/12-14.